# LATEST UPDATED NOTES

## APPSC

## Group -II

## (Paper-III)

# INDIAN ECONOMY

## Class Notes Of

## NAGARJUNA's STUDY CIRCLE

## By

NAGARJUNA SIR....


**NAGARJUNA's STUDY CIRCLE**

**SRT 346, OPP: BANK ATM & ANDHTA BANK ATMs**
**ASHOK NAGAR MAIN ROAD HYD-20**

**9989104111, 9959867979.040-27604111**

# APPSC : GROUP II - ECONOMY (3rd Paper) Syllabus

## INDIAN ECONOMY

**UNIT-1: భారత పంచవర్ష ప్రణాళికలు (Indian Five Years Plans)**

★ పేదరికం (Poverty)

★ నిరుద్యోగం (Unemployment)

★ భారత పంచవర్ష ప్రణాళికలు

**UNIT-2: పారిశ్రామిక విధానాలు - ఆర్థిక సంస్కరణలు (Industrial Policies - Economic Reforms)**

★ పారిశ్రామిక విధానాలు (1948, 1956, 1977, 1991)

★ ఆర్థిక సంస్కరణలు (LPG)

★ నవరత్నాలు

★ భారత్‌లో పెద్ద తరహా పరిశ్రమలు

★ భారత్‌లో చిన్న తరహా పరిశ్రమలు

★ పారిశ్రామిక విత్తం (Industrial Finance)

**UNIT-3: జనాభా (Population)**

★ జనాభా పరిణామ సిద్ధాంతం (Theory of Demographic Transition)

★ ప్రపంచ జనాభా

★ భారత జనాభా

★ జనాభా లెక్కలు-2011

★ వృత్తుల వారి వ్యవస్థ (Occupational Structure)

**UNIT-4: ద్రవ్యం-బ్యాంకింగ్-పబ్లిక్ ఫైనాన్స్ - అంతర్జాతీయ వ్యాపారం (Money, Banking, Public Finance, International Trade)**

ఎ) ★ ద్రవ్యం - రకాలు (Types of Money)

★ ద్రవ్య సప్లై కొలమానాలు (Measures of Money Supply)

★ ద్రవ్యోల్బణం (Inflation)

బి) ★ బ్యాంకింగ్ - వాణిజ్య బ్యాంకుల విధులు

★ పరపతి సృష్టి (Credit Creation)

★ ద్రవ్య విధానం (Monetary Policy)

★ R.B.I

సి) ★ ప్రభుత్వ విత్తం (Public Finance)

★ పన్నులు-రకాలు

★ VAT

★ బడ్జెట్ (Budget

★ కోశ విధానం (Fiscal Policy )

డి) ★ అంతర్జాతీయ వ్యాపారం

★ అంతర్జాతీయ చెల్లింపుల శేషం (BOP)

★ వర్తక విధానం (Trade Policy)

★ భారత విదేశీ వ్యాపారం (India's Foreign Trade )

★ IMF, IBRD, GATT, WTO

**UNIT-5: వృద్ధి - అభివృద్ధి (Growth & Development)**

★ అభివృద్ధి మాపణులు (Development Indicators)

★ అభివృద్ధి భావనలు (Development Concepts)

★ అభివృద్ధి సిద్ధాంతాలు (Theories of Development)

★ ~~సాంఖ్యక శాస్త్ర ప్రాథమిక భావనలు~~

(Basic Concepts of Statistics)

**UNIT-6: జాతీయాదాయం (National Income)**

★ జాతీయాదాయం - లెక్కింపు పద్ధతులు

★ జాతీయాదాయానికి సంబంధించిన భావనలు

★ భారత్‌లో జాతీయాదాయపు అంచనాలు

★ ఆంధ్రప్రదేశ్ GSDP అంచనాలు

## AP ECONOMY

**UNIT-1: ఆంధ్రప్రదేశ్-పంచవర్ష ప్రణాళికలు**

**UNIT-2: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగం**

★ వ్యవసాయ విధానం - హరిత విప్లవం

★ భూకమతాలు (Land Holdings)

★ భూ సంస్కరణలు (Land Reforms)

★ భూమి వినియోగం (Land Utilization)

★ వర్షపాతం, నీటి పారుదల - ప్రాజెక్టులు

★ పంటల తీరు (Cropping Pattern)

★ వ్యవసాయ ధరల విధానం - PDS

★ వ్యవసాయ మార్కెటింగ్

★ వ్యవసాయ పరపతి - ఆధారాలు (Agriculture Credit-Source)

★ సహకార పరపతి వ్యవస్థ

**UNIT-3: ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగం**

★ ఆంధ్రప్రదేశ్ లో పారిశ్రామిక రంగం కూర్పు - వృద్ధి

★ రాష్ట్ర పారిశ్రామిక విధానాలు

★ రాష్ట్రంలో ముఖ్యమైన పరిశ్రమలు

**UNIT-4: ఆంధ్రప్రదేశ్ సేవా రంగం**

★ ఆంధ్రప్రదేశ్ సేవారంగం కూర్పు - వృద్ధి

★ రవాణా, సమాచారం, విద్యుత్, పర్యటన, I.T రంగం

## REFERENCE BOOKS

**INDIAN ECONOMY**

1. భారత ఆర్థిక వ్యవస్థ - సమస్యలు volume 1 & 2 (లేదా) భారత ఆర్థికాభివృద్ధి - సమస్యలు (పోటీ పరీక్షల ప్రత్యేకం-తెలుగు అకాడమి)
2. స్థూల అర్థశాస్త్రం (తెలుగు అకాడమి లేదా ఓపెన్ యూనివర్సిటీ)
3. అభివృద్ధి అర్థశాస్త్రం (తెలుగు అకాడమి)
4. ఆర్థిక గణాంక శాస్త్రం (తెలుగు అకాడమి)
5. Indian Economic Survey 2015-16 by Oxford Publishers

**AP ECONOMY**

1. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ - అభివృద్ధి (తెలుగు అకాడమి)
2. ఆంధ్రప్రదేశ్ దర్శిని by Krishna Rao & others
3. AP Socio Economic Survey 2015-16 by Dept of Planning & Development

పేదరికం UNIT-I 19/3/16

# POVERTY

→ కనీస అవసరాలు కూడా తీరని స్థితిని పేదరికం అంటారు.

→ భారతదేశంలో పేదరికాన్ని లెక్కించే అధికారిక సంస్థ NSSO.
(National survey organisation)

→ భారతదేశంలో పేదరికాన్ని సుమారు ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి NSSO వారు లెక్కిస్తారు.

→ NSSO వారి అంచనాలను ధృవీకరించే ప్రభుత్వ సంస్థ ప్రణాళిక సంఘం. ఇక ముందు నీతి ఆయోగ్.

→ NSSO వారి ప్రకారం కనీస అవసరాలు అనగా: ఆహారం మరియు మరో 5 ఆహారేతర అంశాలు. అవి:-

a. వస్త్రాలు clothing
b. గృహవసతి Housing
c. పాదరక్షలు Foot wear
d. మన్నిక గల వస్తువులు Durable goods.
e. విద్య మరియు వ్యవస్థాపక వైద్య ఖర్చులు.

→ పేదరికం రెండు రకాలు:

1. నిరపేక్ష పేదరికం (Obsolute poverty)
2. సాపేక్ష పేదరికం (Relative poverty)

→ కనీస అవసరాలు కూడా తీరని స్థితిని లేదా కనీస వినియోగం కూడా పొందలేని స్థితిని నిరపేక్ష పేదరికం (Obsolute poverty) అంటారు.

→ కనీస అవసరాలు తీరినప్పటికీ అధిక ఆదాయం గల వారి కన్నా తక్కువ ఆదాయం గల వారి జీవన ప్రమాణ స్థాయి తక్కువగా వుంటుంది. ఇలా జీవన ప్రమాణ స్థాయిని పోల్చడం ద్వారా తక్కువ జీవన ప్రమాణం గల వారిని పేదవారిగా గుర్తిస్తే దానిని సాపేక్ష పేదరికం (Relative poverty) అంటారు.

→ అధిక ఆదాయం గల 5% to 10% జనాభా యొక్క జీవన ప్రమాణ స్థాయితో తక్కువ ఆదాయం గల 5% to 10% జనాభా యొక్క జీవన ప్రమాణ స్థాయిని పోల్చి పేదవారిగా గుర్తించడాన్ని సాపేక్ష పేదరికం (Relative poverty) అంటారు.

20/3/16

→ సాధారణంగా పేదరికం అనగా నిరపేక్ష పేదరికం.

→ భారత్‌లో గల పేదరికం నిరపేక్ష పేదరికం.

→ అభివృద్ధి చెందిన దేశాలలో కూడా వుండే పేదరికం సాపేక్ష పేదరికం.

→ ఒక దేశంలో ప్రజలందరి ఆదాయాలలో సమానత్వం సాధించినప్పుడు సాపేక్ష పేదరికం అదృశ్యమవుతుంది.

→ ఒక దేశంలో ప్రజలు వినియోగించే వస్తువుల సంఖ్య, వాటి నాణ్యాల పై జీవన ప్రమాణ స్థాయి ఆధారపడి వుంటుంది.

→ జీవన ప్రమాణ స్థాయిని నిర్ణయించే అంశం

⇒ ఆదాయం ⇒ వినియోగం

⇒ జాతీయాదాయం ⇒ తలసరి వినియోగం

⇒ తలసరి ఆదాయం ⇒ తలసరి వినియోగ వ్యయం

⇒ తలసరి నెలసరి వినియోగ వ్యయం (MPCE) monthly per capita consumption expenditure.

→ ఒక దేశంలో జనాభా ఒత్తిడి పెరిగితే జీవన ప్రమాణ స్థాయి తగ్గుతుంది.

→ జీవన ప్రమాణ స్థాయిని పోల్చడం ద్వారా సంపన్నత, పేదరికాన్ని లెక్కించవచ్చు.

→ భారతదేశంలో పేదరికాన్ని అంచనా వేయడానికి ప్రణాళికా సంఘం వారు Poverty line పేదరికపు రేఖ లేదా దారిద్ర్య రేఖను ఉపయోగిస్తున్నారు.

→ Poverty line ను రూపొందించినది ⇒ దండేకర & రథ్

(డా॥ V.M. దండేకర్ & నీలకంఠ రథ్)

→ Poverty in India గ్రంథకర్తలు – దండేకర & రథ్.

→ Poverty & un British rule in India – దాదాభాయ్ నౌరోజీ.

→ Planning and the poor – మిన్‌హాస్ మిన్హాస్

→ Dass Capital – కార్ల్ మార్క్స్

→ Asian Drama – గున్నార్ మిర్థల్.

→ Planned Economy for India – మోక్షగుండం విశ్వేశ్వరయ్య.

→ Wealth of Nations – ఆడమ్ స్మిత్ (Father of Economics)

→ General theory of employement money & Interest – JM. keynes (Father of Modern Economics)

→ Choice of Techniques – AK. సేన్.

→ ఒక వ్యక్తికి రోజుకు 2250 కేలరీల శక్తినిచ్చే ఆహారాన్ని ప్రమాణంగా తీసుకొని గ్రామాలలో ఒక వ్యక్తికి నెలకు 15/-, పట్టణాలలో ఒక వ్యక్తికి నెలకు 22.5/- కనీస వినియోగ వ్యయంగా నిర్ణయించి దానిని పేదరికపు రేఖగా భావించి [1960 - 61 లో దండేకర & రథ్‌లు అంచనా వేయగా భారతదేశంలో 41% జనాభా పేదరికంలో వున్నారు.

21/3/16

→ దండేకర & రథ్‌లు యొక్క పేదరికపు రేఖను అధికారికంగా ఉపయో-గించుటకు సంబంధించి ప్రణాళికా సంఘంచే 1962లో నియమించ-బడిన పరిశీలనా బృందం (Study group) & 1979లో నియమించబడిన Task force group (YK అలగ్ కమిటీ) వారు కొన్ని మార్పులను సూచించారు.

→ 1979లో (5 వ ప్రణాళిక అనంతరం లేదా 6వ ప్రణాళిక కాలం లేదా నిరంతర ప్రణాళిక సమయంలో) ప్రణాళిక సంఘంచే నియమించ-బడిన Task force group వారు పేదరికపు రేఖకు ప్రమాణంగా గ్రామాలలో ఒక వ్యక్తికి రోజుకు 2400 కెలరీలు, పట్టణాలలో ఒక వ్యక్తికి 2100 కెలరీలు (సగటున 2300 కెలరీలు) శక్తినిచ్చే ఆహారాన్ని మరియు ఆహారేతర కనీస అవసరాలను పరిగణలోకి తీసుకున్నారు.

→ వీటి కోసం ఒక వ్యక్తికి ఎంత ఖర్చు అవుతుందో అప్పటికప్పుడు మారుతున్న మార్కెట్ ధరల ప్రకారం లెక్కించి దానిని Poverty line-గా భావిస్తున్నారు.

→ Poverty line లేదా పేదరికపు రేఖ అనగా

⇒ కనీస వినియోగం (లేదా)

⇒ కనీస వినియోగ స్థాయి (లేదా)

⇒ కనీస వినియోగ వ్యయం (లేదా)

⇒ తలసరి నెలసరి కనీస వినియోగ వ్యయం [Min. MPCE].

(or)

⇒ తలసరి నెలసరి కనీస వినియోగ వ్యయాన్ని చేయగలిగే ఆదాయ స్థాయి.

[Min. MPCE as proxy for Income]

→ భారత్‌లో పేదరికాన్ని ప్రధానంగా వినియోగాన్ని బట్టి లెక్కిస్తారు. అనగా వినియోగాన్ని చేయగలిగే ఆదాయాన్ని బట్టి.

→ భారత్‌లో పేదరికపు రేఖను ప్రమాణంగా తీసుకుంటున్న MPCE విలువ (NSSO వారి రౌండ్ల ప్రకారం)

| | Rural | Urban |
|---|---|---|
| ⇒ 1973 - 74 NSSO 27th round | 49/- | 57/- |
| → 1993 - 94 NSSO 50th round | 211/- | 275/- |
| → 1999 - 2000 NSSO 55th round | 328/- | 454/- |
| → 2004 - 05 NSSO 61st round | 356/- | 539/- |
| → 2009 - 10 NSSO 66th round | 673/- | 860/- |
| → 2011 - 12 NSSO 68th round | 816/- | 1000/- |

→ 1993-94లో ప్రణాళిక సంఘంచే నియమించబడిన "<u>లక్డావాలా</u>" కమిటీ పేదరికపు విలువను నిర్ధారించుటకు రాష్ట్రాల స్థాయిలో కనీస వినియోగ వ్యయాన్ని ప్రత్యేకంగా లెక్కించాలని సూచించింది.

భారతదేశంలో పేదరికం: (NSSO జాతీయ నమూనా సర్వే సంస్థ ప్రకారం (అంచనాలు))

| | | | Rural | Urban |
|---|---|---|---|---|
| ⇒ 1973-74 | – 55% | ⇒ | 56.4% | 49% |
| ⇒ 1993-94 | – 36% | ⇒ | 37.3% | 32.4% |
| ⇒ 1999-2000 | – 26.1% | ⇒ | 27.1% | 21.6% |
| ⇒ 2004-05 | – 27.5% | ⇒ | 28.3% | 25.7% |
| ⇒ 2009-10 | – 29.8% | ⇒ | 33.8% | 20.9% |
| ⇒ 2011-12 | – 21.9% | ⇒ | 25.7% | 13.7% |

→ భారతదేశంలో పట్టణ పేదరికం కన్నా గ్రామీణ పేదరికం ఎక్కువ.

→ భారతదేశంలో 1973-74 నుండి 2011-12 నాటికి పేదరికం సాపేక్షికంగా ఎక్కువగా తగ్గింది.

→ భారతదేశంలో పేదరికంలో తగ్గుదల గ్రామాలలో కంటే పట్టణాలలో ఎక్కువగా తగ్గింది.

→ 2004-05 NSSO 61వ round లో పేదరికాన్ని రెండు పద్ధతులలో లెక్కించారు. అవి:-

1. URP పద్ధతి Uniform Recall Period for 30 days Cycle.
2. MRP పద్ధతి Mixed Recall Period for 365 days cycle.

→ 2004-05 లో భారతదేశంలో పేదరికం

| | | Rural | Urban |
|---|---|---|---|
| URP పద్ధతిలో | ⇒ 27.5% | 28.3% | 25.7% |
| MRP పద్ధతిలో | ⇒ 21.8% | 21.8% | 21.7% |

→ 2011-12 NSSO నివేదిక ప్రకారం :

⇒ భారతదేశంలో పేదరికం ఎక్కువగా గల రాష్ట్రం

1. ఛత్తీస్ గఢ్ – 39.93%
2. ఝార్ఖండ్ – 36.9%

⇒ భారతదేశంలో పేదరికం తక్కువగా గల రాష్ట్రం

1. గోవా – 5.09%
2. కేరళ – 7.05%

⇒ పేదరికం ఎక్కువగా గల కేంద్రపాలిత ప్రాంతం

1. దాద్రా నగర్ హవేలి – 39.3%

→ పేదరికం తక్కువగా గల కేంద్రపాలిత ప్రాంతం

1. అండమాన్ & నికోబార్ – 1%

<u>భారతదేశ పేదవారి సంఖ్య</u> :-

1. 1973 - 74 — 321 millions.
2. 1993 - 94 — 320 millions.
3. 1999 - 2000 — 260 millions.
4. 2004 - 2005 — 301.7 millions.
   (MRP method — 238.5 millions)
5. 2009 - 10 — 354.6 millions.
6. 2011 - 12 — 269.3 millions.
   (Rural – 216.5 millions ; urban – 52.58 millions)

## సంయుక్త ఆంధ్ర ప్రదేశ్‌లో పేదరికం:-

→ 1973-74 ⇒ 49.25%

→ 1993-94 ⇒ 22.02%

→ 1999-2000 ⇒ 15.77%

→ 2004-05 ⇒ 15.8% (MRP method ⇒ 11.1%)

→ 2009-10 ⇒ 21.1%

→ 2011-12 ⇒ 9.2% (R → 10.96% ; U → 5.81%)

→ 2011-12లో సంయుక్త APలో పేదరికపు రేఖకు ప్రమాణంగా తీసుకున్న MPCE విలువ Rural - 860/- ; Urban - 1009/-

→ 2011-12 నాటికి సంయుక్త APలో పేదవారి సంఖ్య - 78.78 లక్షలు (గ్రామాలలో - 61.80 లక్షలు
పట్టణాలలో - 16.98 లక్షలు)

→ సంయుక్త APలో గ్రామీణ పేదరికం ఎక్కువ, పట్టణ పేదరికం తక్కువ.
(2004-05 అంచనా ప్రకారం సంయుక్త APలో గ్రామీణ పేదరికం తక్కువ, పట్టణ పేదరికం ఎక్కువ)

## సురేష్ టెండూల్కర్ కమిటీ:-

→ భారతదేశంలో పేదరికపు అంచనా పద్ధతిని సమీక్షించుటకు ప్రణాళిక సంఘం 2005 decలో సురేష్ టెండూల్కర్ కమిటీని నియమించింది.

→ ఈ కమిటీ ఇకముందు పేదరికపు అంచనాలను MRP పద్ధతిలో మాత్రమే చేయాలని సూచించింది.

→ ST కమిటీ 2004-05 సంవత్సర పేదరికపు అంచనాల పేదరికపు రేఖకు ప్రమాణంగా తీసుకున్న MPCE విలువ
(గ్రామాలలో ⇒ 446/- ; పట్టణాలలో ⇒ 578/-

→ ST కమిటీ అంచనా ప్రకారం 2004-05 నాటికి భారతదేశంలో పేదరికం ⇒ 37.2% (R ⇒ 41.8% ; U ⇒ 25.7%)

→ ST కమిటీ అంచనా ప్రకారం 2004-05 నాటికి భారతదేశంలో పేదవారి సంఖ్య ⇒ 407.1 millions.
(Rural ⇒ 326.3 millions ; Urban ⇒ 80.8 millions)

→ 2004-05 సంవత్సర అంచనాలలో NSSO వారి అంచనా కన్నా ST కమిటీ అంచనాలలో పేదరికం ఎక్కువ, పేదవారి సంఖ్య ఎక్కువ. కారణం పేదరికపు రేఖకు ప్రమాణంగా తీసుకున్న MPCE విలువ ఎక్కువ.

2011-12 ST కమిటీ అంచనా ప్రకారం:-

→ భారతదేశంలో పేదరికపు రేఖకు ప్రమాణంగా తీసుకున్న MPCE విలువ
R — 816/- ; U — 1000/-)

→ భారతదేశంలో పేదరికం — 21.9% (R ⇒ 25.7% ; U ⇒ 13.7%)

→ భారతదేశంలో పేదవారి సంఖ్య — 269.3 millions
(R ⇒ 216.5 millions ; U ⇒ 52.8 Millions)

→ NSSO వారు 2011-12 68th round అంచనాకు సురేష్ టెండూల్కర్ కమిటీ అనుసరించిన methodology తీసుకొని 2013లో అంచనాలు ప్రకటించారు. అందుకే 2011-12 అంచనాలు NSSO కి మరియు ST కమిటీకి ఒకే రకంగా ఉంటాయి.

## రంగరాజన్ కమిటీ (RR):-

→ భారతదేశం పేదరికాన్ని లెక్కించే పద్ధతిని సమీక్షించే నిపుణుల కమిటీకి ST మరణం కారణంగా చైర్మన్‌గా డా॥ C. రంగరాజన్‌ను 2012లో నియమించారు.

→ రంగరాజన్ కమిటీ 2014లో నివేదికను ఇచ్చింది. (ఈ నివేదిక కన్నా ముందే NSSO వారు తమ 68 వ round అంచనాలు ప్రకటించారు)

→ RR కమిటీలో :

↳ chairman : డా॥ C. రంగరాజన్

↳ conviner : K.L. దత్

↳ Members : 1. మహేంద్ర దేవ్.
2. K. సుదర్శన్.
3. మహేష్ వ్యాస్. (Tot : 5 mems.)

→ RR కమిటీ తమ నివేదికలో 2011-12 సం॥పు పేదరికపు అంచనాలను విడుదల చేసింది.

→ RR కమిటీ ప్రకారం భారతదేశం పేదరికపు రేఖకు ప్రమాణంగా తీసుకున్న MPCE విలువ :

Rural ⇒ 972/- (5గురు సభ్యులు గల కుటుంబానికి నెలకు 4860/-)
Urban ⇒ 1407/- (5గురు సభ్యులు గల కుటుంబానికి నెలకు 7035/-)

→ RR కమిటీ అంచనా ప్రకారం 2011-12 నాటికి భారతదేశం పేదరికం - 29.5% (R ⇒ 30.9% ; U ⇒ 26.4%)

→ భారతదేశం పేదవారి సంఖ్య 363 millions.
(R ⇒ 260.5 millions ; 102.5 millions)

→ RR కమిటీ అంచనా ప్రకారం 2011-12 నాటికి భారతదేశంలో అధికంగా గల రాష్ట్రం.

1. ఛత్తీస్‌గఢ్ — 47.9%
2. మణిపూర్ — 46.7%
3. ఒడిస్సా — 45.9%

→ భారతదేశంలో పేదరికం తక్కువగా గల రాష్ట్రం.

1. గోవా — 6.3%
2. హిమాచల్ ప్రదేశ్ — 10.9%

→ RR కమిటీ అంచనా ప్రకారం 2011-12 నాటికి భారతదేశంలో అధికంగా గల కేంద్రపాలిత ప్రాంతం

1. దాద్రా నగర్ హవేలీ ⇒ 35.6%

→ పేదరికం తక్కువగా గల కేంద్రపాలిత ప్రాంతం

1. అండమాన్ & నికోబార్ ⇒ 6%

→ RR కమిటీ అంచనా ప్రకారం 2011-12 నాటికి సంయుక్త AP లో పేదరికపు రేఖను ప్రామాణికంగా తీసుకున్న MPCE విలువ

R ⇒ 1031.74 రూ/- ; U ⇒ 1370.84 రూ/-

→ సంయుక్త AP లో పేదరికం — 13.7%

R ⇒ 12.7% ; U ⇒ 15.6%)

(RR కమిటీ అంచనా ప్రకారం సంయుక్త AP లో గ్రామీణ పేదరికం కన్నా పట్టణ పేదరికం ఎక్కువ)

→ RR కమిటీ అంచనా ప్రకారం సంయుక్త AP లో పేదల సంఖ్య — 11.7 mill. (R ⇒ 7.15 mill ; U ⇒ 4.57 mill)

World Bank అంచనా :-

→ రోజుకు ఒక వ్యక్తికి 1$ ను కనీస వ్యయంగా భావించి World bank పేదరికాన్ని అంచనా వేయగా భారతదేశ పేదరికం :

⇒ 1983 - 84 — 42.5%

⇒ 1993 - 94 — 37%

⇒ 2004 - 05 — 34.7%

(2$ తీసుకొని చూడగా 79.9%)

→ ప్రస్తుతం పేదరికపు అంచనాకు ప్రపంచ బ్యాంకు రోజుకు ఒక వ్యక్తికి కనీస వ్యయంగా $ 1.25 ను తీసుకుంటుంది.

→ దీని ప్రకారం 2009-10 లో భారతదేశ పేదరికం :- 32.7%

(2 $ తీసుకుంటే - 68.7%

5$ తీసుకుంటే - 96.9%)

→ భవిష్యత్ పేదరికపు అంచనాలకు World bank వారు రోజుకు ఒక వ్యక్తికి కనీస వ్యయంగా అనగా International Poverty line కు ప్రమాణంగా 1.9 $/day per head తీసుకోవాలని నిర్ణయించారు.

→ ప్రపంచ బ్యాంకు అంచనాలలో 1993-94 అంచనాకు ప్రాముఖ్యత కలదు.

→ 1993-94లో ప్రపంచ బ్యాంకు రోజుకు ఒక వ్యక్తికి కనీస వ్యయంగా 1$ ను పరిగణించి అంచనా వేయగా ప్రపంచంలో 100cr మంది పేదవారు ఉన్నారు. అందులో సగానికి పైగా

SAARC దేశాలలోనే వున్నారు. అందులో సగానికి పైగా ఒక్క భారతదేశంలోనే వున్నారు. అందులో 1/5 వ వంతు ఒక్క UP లోనే వున్నారు.

## జనాభా లెక్కల ప్రకారం:-

→ 1991 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో పేదరికం ⇒ 29.9%

→ 2001 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో పేదరికం ⇒ 26%

→ 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో పేదరికం ⇒ 22%

## పేదరికాన్ని లెక్కించే పద్ధతులు:-

→ పేదరికాన్ని లెక్కించే పద్ధతిలో ప్రధానమైన పద్ధతులు:

1. HCR Method (Head Count Ratio method) తల లెక్కించే పద్ధతి.
2. P-Index (or) Sen Index
3. Poverty Gap Index.
4. GINI Index.

## 1. HCR Method:-

→ ఈ పద్ధతిని రూపొందించినది — దండేకర్ & రథ్.

→ HCR పద్ధతిలో పేదరికపు రేఖ ఆధారంగా పేదవారి సంఖ్యను లెక్కించి వారిని మొత్తం జనాభాలో శాతంగా చెప్తారు.

$$\text{పేదరికం} = \frac{\text{పేదవారి సంఖ్య}}{\text{మొత్తం జనాభా}} \times 100.$$

→ నిరపేక్ష పేదరికాన్ని లెక్కించుటకు HCR పద్ధతిని ఉపయోగిస్తారు.

→ భారత్‌లో పేదరికాన్ని లెక్కించుటకు ప్రస్తుతం అధికారికంగా HCR పద్ధతినే ఉపయోగిస్తున్నారు.

→ పేదరికాన్ని లెక్కించే పద్ధతులలో ఉత్తమమైనది HCR పద్ధతి.

## P-Index (or) Sen Index :-

→ ఈ పద్ధతిని రూపొందించినది — అమర్త్య కుమార్ సేన్.

→ HCR పద్ధతిలోని లోపాలను నివారించడానికి అమర్త్యసేన్ P-Index ను రూపొందించారు.

→ పేదరిక (BPL) ఆదాయంలో వుండే వ్యత్యాసాల ఆధారంగా పేదరికపు పొందలను లెక్కించుటకు P-Index ఉపయోగపడుతుంది.

→ పేదరికపు రేఖ దిగువన అట్టడుగు వర్గాల వారికి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా ఆదాయాలను బదిలీ చేస్తే పేదరికపు తీవ్రతను తగ్గించవచ్చని P-Index సూచిస్తుంది.

→ పేదలలో నిరుపేదలను గుర్తించుటకు P-Index ఉపయోగపడుతుంది.

→ అమర్త్యసేన్‌కు 1998లో అర్థశాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది.

→ నోబెల్ బహుమతి పొందిన భారతీయులలో AK సేన్ 6వ వ్యక్తి. (Total - 8 memR)

→ అర్థశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందిన మొదటి భారతీయుడు, మొదటి ఆసియా వాసి — AK సేన్.

→ అర్థశాస్త్ర విభాగాలలో సంక్షేమ అర్థశాస్త్రంకు (Welfare Economics) సంబంధించి అమర్త్యసేన కృషి చేశాడు.

→ అమర్త్య సేన్ యొక్క ప్రముఖ గ్రంథం
- Choice of Techniques.

## Poverty Gap Index (PGI):-

→ దీనిని రూపొందించినది — మార్టిన్ రావాలియన్ & గౌరవ్ దత్.
(ప్రపంచ బ్యాంకుకు చెందిన ఆర్థిక నిపుణులు).

→ పేదరికపు రేఖ విలువకు, వివిధ రాష్ట్రాలలోని BPL ప్రజల సగటు MPCE కి మధ్యగల వ్యత్యాసాన్ని బట్టి పేదరికపు తీవ్రతను రాష్ట్ర స్థాయిలో తెలియజేయుటకు Poverty gap Index ఉపయోగపడుతుంది.

$$PGI = \frac{\text{పేదరికపు రేఖ విలువ} - \text{ఒక రాష్ట్రంలో BPL ప్రజల సగటు MPCE}}{\text{పేదరికపు రేఖ విలువ}}$$

→ HCR పద్ధతి, P-Index, PGI ల ద్వారా నిరపేక్ష పేదరికాన్ని తెలియజేయవచ్చు.

## GINI INDEX:-

→ GINI INDEX రూపకర్త ⇒ GINI

→ GINI INDEX ను అభివృద్ధి / ప్రాచుర్యంలోకి తెచ్చినది ⇒ లారెంజ్.

→ GINI INDEX ఆధారంగా లారెంజ్ వక్రరేఖను నిర్మించారు.

→ లారెంజ్ వక్రరేఖ ఆదాయ అసమానతలను తెలియజేస్తుంది.

→ లారెంజ్ వక్రరేఖ అనేది ఆదాయ వాస్తవ పంపిణీ రేఖ.
(ఆదాయ సమ పంపిణీ రేఖ కాదు)

→ కుటుంబాల ఆదాయాలలోని వ్యత్యాసాల ఆధారంగా సాపేక్ష పేదరికాన్ని లెక్కించుటకు GINI INDEX ఉపయోగపడుతుంది.

→ GINI INDEX యొక్క స్కేలు విలువ 0 – 1 వుంటుంది.

→ GINI INDEX యొక్క విలువ '0' వుంటే ఆ దేశంలో ఆదాయాలు సర్వ సమానత్వం వుందని అర్థం.

→ GINI INDEX యొక్క విలువ 1 కి దగ్గరగా వుంటే ఆదాయ అసమానతలు ఎక్కువగా వున్నాయని అర్థం.

→ GINI INDEX యొక్క విలువ 0 కి దగ్గరగా వుంటే ఆదాయ అసమానతలు తక్కువగా వున్నాయని అర్థం.

# -: నిరుద్యోగం :-

పనిచేయాలనే ఆసక్తి ఉండి, పనిచేయగలిగే శక్తి ఉండి పని దొరకని స్థితిని నిరుద్యోగిత అని, పనిదొరకని వ్యక్తిని నిరుద్యోగి అని అంటారు.

## నిరుద్యోగంలో రకాలు / భావనలు :-

### సంఘర్షణ నిరుద్యోగిత / ఒరిపిడి నిరుద్యోగిత / ఒత్తిడి నిరుద్యోగిత (frictional un employement) :-

శ్రామికుడు ఒక రంగం నుండి మరొక రంగానికి లేదా ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి ఒక పరిశ్రమ నుండి మరొక పరిశ్రమలు మారే మధ్యకాలంలో ఏర్పడే నిరుద్యోగాన్ని ఏర్పడే నిరుద్యోగిత అంటారు. సంఘర్షణ నిరుద్యోగిత అంటారు.

శ్రామికులు మెరుగైన ఉపాధి కోసం ప్రయత్నిస్తున్నప్పుడు కొంతకాలం నిరుద్యోగిగా ఉండవలసి వస్తే దానిని సంఘర్షణ నిరుద్యోగిత అంటారు.

సంఘర్షణ నిరుద్యోగిత అనేది అభివృద్ధి చెందిన దేశాలలో ఏర్పడే తాత్కాలిక నిరుద్యోగిత.

### కాలిక నిరుద్యోగిత / ఋతు సంబంధ నిరుద్యోగిత (seasional unemployement)

సంవత్సర కాలంలో కొంతకాలం పనివుండి మరికొంత కాలం పనిలేకపోవడాన్ని కొన్ని ఋతువులలో పనివుండి మరికొన్ని ఋతువులలో పనిలేకపోవడాన్ని కాలిక నిరుద్యోగిత అంటారు.

→ భారతలో గ్రామీణ మొత్తం శ్రామంత వ్యవసాయంపై ఆధారపడిన వారు చెరకు ఫ్యాక్టరీలలో, కాటన్ జిన్నింగ్ మిల్లులలోను, జనపనార మిల్లులలోను పనిచేసే శ్రామికులు ఎదుర్కొనే నిరుద్యోగాన్ని కాలిక నిరుద్యోగితగా చెప్పవచ్చు.

1969 దంతెవాలా కమిటీ అభిప్రాయం ప్రకారం భారత్‌లో దాగిన నిరుద్యోగిత ఎక్కువగా వుంది (~~1977~~)

* <u>చక్రీయ నిరుద్యోగిత</u> :- (Cyclicle <u>unemployement</u>) :-

పెట్టుబడి దారీ ఆర్థిక వ్యవస్థలలో వ్యాపార చక్రాలు వలన ఏర్పడే నిరుద్యోగితను చక్రీయ నిరుద్యోగిత అంటారు. ఆర్థిక మాంద్యం కాలంలో ఏర్పడే నిరుద్యోగితను చక్రీయ నిరుద్యోగిత అని అంటారు.

-> సార్థకమయిన డిమాండ్ (effective demand) లోపించినప్పుడు ఏర్పడే నిరుద్యోగమే చక్రీయ నిరుద్యోగిత అంటారు. సార్థకమయిన డిమాండ్ పెరిగితే చక్రీయ నిరుద్యోగిత అదృశ్యమవుతుంది

-> సౌభాగ్య కాలంలో (Boom / prosperity) చక్రీయ నిరుద్యోగిత అదృశ్యమవుతుంది.

-> చక్రీయ నిరుద్యోగిత అనేది అభివృద్ధి చెందిన దేశాలలో ఏర్పడే తాత్కాలిక నిరుద్యోగిత.

<u>వ్యవస్థాపూర్వక</u> <u>నిరుద్యోగిత</u> :- నిర్మాణాత్మక నిరుద్యోగిత. /
Instutional unemployement / Structural unemployement
దీర్ఘకాలిక నిరుద్యోగిత / శాశ్వత నిరుద్యోగిత / లేదా ప్రత్యక్ష నిరుద్యోగిత)
(Chronic unemployement)

బహిర్గత నిరుద్యోగిత (opened unemployement) లేదా సాధారణ స్థితి నిరుద్యోగిత usual statuy unemployement) :-

ఒక ఆర్థిక వ్యవస్థలో శ్రామిక వర్గము ఎక్కువగా వుండి శ్రామికుల డిమాండ్ తక్కువగా వుంటే

ఏర్పడే నిరుద్యోగాన్ని "వ్యవస్థాపూర్వక నిరుద్యోగిత" అంటారు.

జనాభా విస్ఫోటనం వలన ఏర్పడే నిరుద్యోగమే వ్యవస్థాపూర్వక నిరుద్యోగిత

ఒక సం॥ కాలంలో కనీసం వారం రోజులు రోజుకు 2 గం॥ చొప్పున కూడా పని దొరకని వారిని సాధారణ స్థితి నిరుద్యోగిత/ వ్యవస్థాపూర్వక నిరుద్యోగిత అంటారు.

భారత్‌లో మూలధన కొరత, సాంకేతిక విజ్ఞానం లోపం కారణంగా పెట్టుబడిరేటు తక్కువగా ఉండటంతో ఉపాధి అవకాశాలు వేగంగా పెరగక అవగా జనాభా విస్ఫోటనం వలన శ్రామికుల పెరుగుదల త వేగంగా ఉపాధి అవకాశాలు పెరగక వ్యవస్థాపూర్వక నిరుద్యోగిత

భారత్‌లో అధికంగా ఉన్న నిరుద్యోగిత – వ్యవస్థాపూర్వక నిరుద్యోగిత

→ ఈ నిరుద్యోగాన్ని శ్రీమతి జాన్ రాబిన్‌సన్ అనే ఆర్థికవేత్త మార్క్సియన్ నిరుద్యోగితగా పేర్కొన్నది.

ప్రచ్ఛన్న నిరుద్యోగిత / ఆగంతుక నిరుద్యోగిత / అంతర్గత నిరుద్యోగిత

disguised unemployment /(మరుగున పడిన నిరుద్యోగిత / గుప్త నిరుద్యోగిత / కనపడని నిరుద్యోగిత consealed unemployment)

ఒక పనిని చేయవలసిన శ్రామికుల సంఖ్య కన్నా అదనపు శ్రామికులు ఆ పని చేస్తూ ఉన్నట్లు అయితే దానిని ప్రచ్ఛన్న నిరుద్యోగిత అంటారు.

ప్రచ్ఛన్న నిరుద్యోగులను ఆ పని నుండి తొలగించినప్పటికీ మొత్తం ఉత్పత్తిలో మార్పు ఉండదు.

ప్రచ్ఛన్న నిరుద్యోగుల ఉపాంత ఉత్పాదకత – శూన్యం.

భారత వ్యవసాయ రంగంలో ప్రచ్ఛన్న నిరుద్యోగిత అధికంగా ఉంది.

భారత్‌లో ప్రభుత్వం ఉద్యోగితను కల్పించడంలో అసమర్థమైన పద్ధతిని అవలంభించిన వలన ప్రచ్ఛన్న నిరుద్యోగిత లేదా కనబడని నిరుద్యోగిత ఏర్పడుతుంది.

ప్రచ్ఛన్న నిరుద్యోగితను గురించి తెలియచేసిన ఆర్థికవేత్తలు - రాగ్నర్ నర్క్స్ and ఆర్థర్ లూయిస్.

→ శ్రీమతి జోన్ రాబిన్ సన్ ప్రకారం ప్రచ్ఛన్న నిరుద్యోగుల ఉపాంత ఉత్పాదకత ~~శూన్య~~ ఋణాత్మకం

ఇచ్ఛాపూర్వక నిరుద్యోగిత / ఐచ్ఛిక నిరుద్యోగిత (optional unemployement) లేదా స్వతంత్ర్య నిరుద్యోగిత) :- స్వచ్ఛంద నిరుద్యోగిత voluntary unemployement) :-

తన సామర్థ్యం లేదా తన నైపుణ్యం కన్నా తక్కువ స్థాయి ఉద్యోగమైనప్పుడు వదులుకొని నిరుద్యోగిగా ఉండటం లేదా

→ మార్కెట్లో ఉన్న వేతనస్థాయి కన్నా అధిక వేతనాన్ని కోరుకొని నిరుద్యోగిగా ఉండటం లేదా

→ విశ్రాంతి కొరకు వేతన రహిత సెలవుల్లో నిరుద్యోగిగా ఉండటాన్ని ఐచ్ఛిక నిరుద్యోగిత అంటారు.

→ భారీ ధనవంతులు, అధిక విద్యావంతులు, సోమరులు, బిచ్చగాళ్ళు మొదలగు వారిని ఐచ్ఛిక నిరుద్యోగులుగా చెప్పవచ్చు.

** సంపూర్ణ ఉద్యోగిత స్థితివద్ద కూడా ఐచ్ఛిక నిరుద్యోగిత ఉంటుంది

**అస్వేచ్ఛ నిరుద్యోగిత / అస్వతంత్ర్య నిరుద్యోగిత / అస్వచ్ఛంద / అనిచ్ఛాపూర్వక నిరుద్యోగిత (unvoluntary unemployement) :-**

పనిచేయగలిగే శక్తి ఉండి పనిచేయాలనే ఆసక్తి ఉండి పని దొరకని స్థితిని అస్వేచ్ఛ నిరుద్యోగిత అంటారు.

* సాధారణంగా నిరుద్యోగిత అనగా అస్వేచ్ఛ నిరుద్యోగిత అంటారు
* సాధారణ స్థితి నిరుద్యోగిత అనగా వ్యవస్థాపూర్వక నిరుద్యోగిత అంటారు.

**అల్ప ఉద్యోగిత (under employement) :-**

తన సామర్థ్యం లేదా నైపుణ్యం కన్నా తక్కువ స్థాయి పనిచేస్తూ ఉండటాన్ని అల్ప ఉద్యోగిత అంటారు (లేదా) కనీస అవసరాలు కూడా తీరని వేతనాలు గల పని లోనే ఉండటాన్ని అల్ప ఉద్యోగిత అంటారు.

✓ కాలిక నిరుద్యోగితను కూడా అల్పఉద్యోగితగా భావించవచ్చు.

**విద్యావంతుల నిరుద్యోగిత :-**

విద్యావంతులయిన వారికి ఉపాధి లభించని స్థితిని విద్యావంతుల నిరుద్యోగిత అంటారు.

మానవ వనరులను వినియోగించే విధానం సక్రమంగా లేకపోవడం, వృత్తి విద్య సాంకేతిక విద్య ఉపాధికల్పనాత్మక విద్య తగినంత లేకపోవడం వలన విద్యావంతుల సంఖ్యకంటే ఉపాధి అవకాశాలు తక్కువగా లభించడంతో విద్యావంతుల నిరుద్యోగిత ఏర్పడుతుంది.

భారత్‌లో పట్టణ ప్రాంతాలలో విద్యావంతుల నిరుద్యోగిత అధికంగా కలదు.

## పారిశ్రామిక నిరుద్యోగిత :-

పరిశ్రమలలో ఉపాధికోసం ప్రయత్నించే వారికి ఉపాధి లభించక పోవడమే పారిశ్రామిక నిరుద్యోగిత అంటారు. వ్యవసాయ రంగంలో పనులు తగ్గిపోయినపుడు గ్రామాలలోని శ్రామికులు పట్టణాలలో పరిశ్రమలు వైపు తరలిపోతారు.

కాని పరిశ్రమలలో స్తబ్దత స్థితి, కాయిలా స్థితి, మూలధన సాంద్రత పద్ధతులు వాడటం వలన పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు వృద్ధి చెందక పారిశ్రామిక నిరుద్యోగిత ఏర్పడుతుంది.

భారత్‌లో పట్టణాలలో గల నిరుద్యోగులలో పారిశ్రామిక నిరుద్యోగిత కూడా కలదు.

## సాంకేతిక నిరుద్యోగిత :-

సాంకేతిక ప్రగతి వలన అనగా ఆర్థిక వ్యవస్థలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం వలన (Ex:- యంత్రాలు వాడటం, కంప్యూటర్లు వాడటం etc--) ఏర్పడే నిరుద్యోగాన్ని సాంకేతిక నిరుద్యోగిత అంటారు.

సాంకేతిక విద్యను అభ్యసించి కూడా నిరుద్యోగులుగా ఉండటాన్ని సాంకేతిక నిరుద్యోగిత అంటారు.

→ అభివృద్ధి చెందిన దేశాలలో ప్రధానంగా ఉండే నిరుద్యోగిత

1) చక్రీయ నిరుద్యోగిత
2) సంఘృష్ట నిరుద్యోగిత
3) ఇచ్ఛా నిరుద్యోగిత
4) అనిచ్ఛా నిరుద్యోగిత.

* అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రధానంగా ఉండే నిరుద్యోగిత

1. వ్యవస్థా పూర్వక నిరుద్యోగిత
2. కాలిక నిరుద్యోగిత
3. ప్రచ్ఛన్న నిరుద్యోగిత
4. విద్యావంతుల నిరుద్యోగిత

* భారత్ లో అధికంగా గల నిరుద్యోగిత

1. వ్యవస్థా పూర్వక
2. కాలిక నిరుద్యోగిత
3. ప్రచ్ఛన్న
4. విద్యావంతుల
5. సాంకేతిక

→ భారత గ్రామీణ ప్రాంతాలలో అధికంగా ఉండే నిరుద్యోగం.

1. కాలిక నిరుద్యోగిత
2. ప్రచ్ఛన్న నిరుద్యోగిత

→ భారత పట్టణ ప్రాంతాలలో అధికంగా గల నిరుద్యోగం

1. విద్యావంతుల నిరుద్యోగిత
2. పారిశ్రామిక నిరుద్యోగిత

→ భారత వ్యవసాయ రంగంలో అధికంగా గల నిరుద్యోగిత — ప్రచ్ఛన్న నిరుద్యోగిత.

భారత పారిశ్రామిక రంగంలో అధికంగా గల నిరుద్యోగిత - పారిశ్రామిక నిరుద్యోగిత

→ భారత వివిధ రంగాలలో గల ఉద్యోగాల గల నిరుద్యోగిత → సాంకేతిక నిరుద్యోగిత

## నిరుద్యోగిత భావనలు :-

15y - 59y మధ్య వయస్సు గల వారిని శ్రామిక వర్గం (Labour force) అంటారు. ఇందులో పనిచేస్తున్న వారిని శ్రామికులు (workers) లేదా శ్రామిక జనాభా (work force) అని అంటారు.

→ (ILO) వారి సూచన ప్రకారం అభివృద్ధి చెందిన దేశాలలో 15y - 64y వరకు గల జనాభాను శ్రామిక వర్గంగా పరిగణించనున్నారు.

→ శ్రామికులు 2 రకాలు
1. ప్రధాన శ్రామికులు (main workers)
2. ఉపాంత శ్రామికులు (marginal workers)

✓ సంవత్సర కాలంలో 6 నెలలు లేదా అంతకన్నా ఎక్కువ కాలం పనిచేసిన వారిని ప్రధాన శ్రామికులు అంటారు. (main workers)

సంవత్సర కాలంలో 6 నెలలు కన్నా తక్కువ కాలం పనిచేసిన వారిని ✓ ఉపాంత శ్రామికులు marginal workers అంటారు.

→ శ్రామిక వర్గం — శ్రామిక జనాభా = నిరుద్యోగుల సంఖ్య (U)

Labour force − work force = number of un Employes

$$\text{నిరుద్యోగిత రేటు} = \frac{\text{నిరుద్యోగుల సంఖ్య}}{\text{శ్రామిక వర్గం}} \times 100$$

(లేదా)

$$\text{నిరుద్యోగిత రేటు} = \frac{\text{నిరుద్యోగుల సంఖ్య}}{15y - 59y \text{ జనాభా}} \times 100$$

(లేదా)

$$\text{నిరుద్యోగిత రేటు} = \frac{LF - WF}{LF} \times 100$$

$$\text{నిరుద్యోగిత రేటు ప్రతి 1000 కి} = \frac{LF - WF}{LF} \times 1000$$

→ భారత్‌లో నిరుద్యోగితను అంచనా వేసే అధికారిక సంస్థ NSSO (national sample survey organization)

NSSO అంచనాలను ప్రచురించి ప్రకటించే సంస్థ – ప్రణాళికా సంఘం. ఇక ముందు నీతి ఆయోగ్.

→ NSSO భారత్‌లో నిరుద్యోగాన్ని సుమారు ప్రతి 5 సం॥ లకొకసారి లెక్కిస్తుంది.

→ ప్రారంభంలో భారత్‌లో నిరుద్యోగిత అంచనాలు నేరుగా ప్రణాళికా సంఘమే గణించేది. 1977 నుండి నిరుద్యోగిత అంచనాల బాధ్యత NSSO కి అప్పగించారు.

→ ప్రణాళికా సంఘం అంచనా ప్రకారం భారత్‌లో నిరుద్యోగుల సంఖ్య

| | |
|---|---|
| 1951 | 3.3 మి॥ |
| 1956 | 5.3 మి॥ |
| 1961 | 7.1 మి॥ |
| 1966 | 9.6 మి॥ |
| 1969 | 23 మి॥ |

→ 1969 లో నిరుద్యోగిత అంచనాల కోసం ML దంతవాలా కమిటీని నియమించారు. ఇది అసంపూర్ణ నివేదికను సమర్పిస్తూ భారత్‌లో కాలిక నిరుద్యోగం తెలుస్తుంది గాని, ప్రచ్ఛన్న నిరుద్యోగం తెలుసుకోలేమని అభిప్రాయ పడింది.

→ 1973 లో B. భగవతి అధ్యక్షతన నిరుద్యోగ అంచనాల కై నిపుణుల సంఘంను నియమించారు.

భగవతి కమిటీ అంచనాల ప్రకారం 1971 నాటికి భారత్ లో 18.7 మి॥ నిరుద్యోగులు ఉన్నారు. అనగా నిరుద్యోగిత రేటు 10.4% కలదు.

→ భగవతి కమిటీ నిరుద్యోగితను అంచనా వేయుటకు 3 పద్ధతులను / కొలమానాలను సూచించింది. అవి.

1. సాధారణ స్థితి నిరుద్యోగిత (usually status unemployment) before 1 year
2. వారం వారీ " (weekly status " ) before 7 days
3. రోజు వారీ " (current daily status " ) [illegible] 1 వారం

* సాధారణ స్థితి నిరుద్యోగత :-

సర్వే జరిపే సం॥లో కొద్ది రోజులు కూడా అనగా కనీసం వారం రోజులు రోజుకు 2 గం॥ చొప్పున కూడా పనిదొరకని వారిని నిరుద్యోగులుగా పరిగణిస్తారు.

* వారం వారం స్థితి నిరుద్యోగత :-

సర్వే జరిపే వారంలో ఏ ఒక్క రోజు కూడా పని దొరకని వారిని నిరుద్యోగులుగా పరిగణిస్తారు.

వారం రోజులు లో కనీసం ఒక గంట పని దొరికిన ఈ పద్ధతిలో నిరుద్యోగిగా పరిగణించబడడు.

* రోజు వారీ స్థితి నిరుద్యోగిత :-

సర్వే జరిపే వారంలో పని లేని దినాలు

మొత్తం [illegible] దినాలను మొత్తాల వ్యక్తి-పని నిరుద్యోగుల దినాలు

తద్వారా నిరుద్యోగిత రేటును కొలుస్తారు. ఇందులో 8 గం॥ పనికాలాన్ని ఒక ప్రామాణిక దినంగా పరిగణిస్తారు.

4 గం॥ పనికాలాన్ని half day గా భావిస్తూ వారం రోజుల్లో 28 గం॥ కూడా పనిదొరకని స్థితిని <u>అల్ప ఉద్యోగిత</u> అంటారు. (under employment)

→ రోజుకు 8 గం॥ పనికాలం చొప్పున సం॥లో 273 రో॥ పని ఒక మాన వ సం॥ లేదా ప్రామాణిక మానవసం॥ (SPY) standard person year). లేదా <u>ప్రామాణిక ప్రాథ సంవత్సరం</u> అంటారు.

→ ప్రస్తుతం భారత్‌లో నిరుద్యోగిత రేటును అధికారంగా కొలిచేందుకు <u>CDS</u> (current daily status) పద్ధతిని ఉపయోగిస్తున్నారు.

→ * రోజువారీ స్థితి నిరుద్యోగితనే <u>సమగ్ర నిరుద్యోగిత</u> (comprehesive un-employement)

→ NSSO వారి అంచనాలు ప్రకారం భారత్‌లో నిరుద్యోగిత రేటు (CDS) ఎంత ఉంది

| | | |
|---|---|---|
| 1983 - 84 | 8.33% | |
| 1993 - 94 | 5.99% | |
| 1999 - 00 | 7.32% | |
| 2004 - 05 | 8.28% | → (NSSO 61 వ round. మరియు 62వ round లో సవరణ) |
| 2009 - 10 | 6.6% | → 66వ round |
| 2011 - 12 | 5.6% | → 68వ " |

(male - 5.3%, female - 6.6%)

ప్రస్తుతం (2011-12) భారత్‌లో నిరుద్యోగిత రేటు అధికారంగా గల అంశం →

1. నాగాలాండ్

2. త్రిపుర

3. కేరళ

నిరుద్యోగిత రేటు తక్కువగా గల రాష్ట్రం – మేఘాలయ
2nd రాజస్థాన్
3rd గుజరాత్

భారత్‌లో గ్రామాలలో నిరుద్యోగిత రేటు 2004 – 05 లో

2004 – 05 — 8.2%

2009 – 10 — 6.8%

2011 – 12 — 5.7% (male – 5.5%, female – 6.2%)

భారత్‌లో పట్టణాలలో నిరుద్యోగిత రేటు →

2004 – 05 . 8.3%

2009 – 10 5.8%

2011 – 12 5.5% (male – 4.9%, female – 8.0%)

భారత్‌లో పట్టణ ప్రాంతాలలో నిరుద్యోగిత రేటు కన్నా గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగిత రేటు ఎక్కువ.

భారత్‌లో పురుషులలో నిరుద్యోగిత రేటు కన్నా స్త్రీలలో నిరుద్యోగిత రేటు ఎక్కువ.

పట్టణాలలో పురుషుల " " గ్రామాలలో పురుషుల నిరుద్యోగిత రేటు ఎక్కువ.

→ భారత్‌లో పట్టణాలలో స్త్రీల నిరుద్యోగిత రేటు కన్నా గ్రామాలలో స్త్రీల నిరుద్యోగిత రేటు తక్కువ

NSSO వారి అంచనాల ప్రకారం భారత్‌లో నిరుద్యోగుల సంఖ్య

| | |
|---|---|
| 1983 - 84 | 24.3 మిలియన్లు |
| 1993 - 94 | 20.27 మి॥ |
| 1999 - 00 | 26.58 మి॥ |
| 2004 - 05 | 34.74 మి॥ |
| 2009 - 10 | 28.1 మి॥ |
| 2011 - 12 | 24.7 మి॥ |

భారత్‌లో విద్యావంతుల నిరుద్యోగిత రేటు

| | |
|---|---|
| 1999 - 00 | 9.6 % |
| 2004 - 05 | 9.8 % |
| 2011 - 12 | 6.9 % ( male - 5.7 %, F - 13.6 % ) |

భారత్‌లో గల నిరుద్యోగానికి గల కారణాలు :-

1) జనాభా పెరుగుదల ( శ్రామిక వర్గం పెరుగుదల.
2) వ్యవసాయంపై అధికంగా ఆధారపడటం.
3) సాంప్రదాయ విద్యా విధానం.
4) సాంకేతిక విద్య, వృత్తి విద్య, ఆధునాతన విజ్ఞానం కొరత
5) మూలధన వనరుల పూర్తి స్థాయిగా వాడటం
6) మానవ శక్తి ప్రణాళిక లేకపోవడం.
7) శిక్షణ వసతుల కొరత.

నిరుద్యోగ నియంత్రణ చర్యలు :-

జనాభా నియంత్రణ.

వ్యవసాయాన్ని పునః వ్యవస్థీకరించటం ద్వారా ఉపాధి అవకాశాలు ఎక్కువగా పెంచటం

శ్రమ సాంద్రతుల పద్ధతులు వాడటం.

పారిశ్రామిక వృద్ధిని వేగవంతం చేయడం.

విద్యా వ్యవస్థలో పునర్వ్యవస్థీకరించడం.

→ గ్రామీణ పట్టణ ప్రాంతాల వసతుల లభ్యతలలో వ్యత్యాసాలను తొలగించడం మరియు PURA (Providing urban eminities in rural areas) నమూనా అమలు చేయడం. 2004 Feb 14.

→ ప్రత్యక్షంగా ప్రభుత్వం ఉపాధి కార్యక్రమాలను అమలు చేయడం.

* పేదరికం, నిరుద్యోగ నిర్మూలనకు ప్రభుత్వ కృషి :-

పేదరికం, నిరుద్యోగం, నిర్మూలించడానికి 1970 వరకు ట్రికిల్‌డౌన్ - ఎఫెక్ట్ సిద్ధాంతాన్ని అనుసరించారు.

→ 1970 తరువాత Target group approach (లక్ష్య వర్గాల పద్ధతిని అనుసరించి పేదరికాన్ని లక్ష్యాన్ని చేసుకొని ప్రత్యక్షంగా పేదరిక నిర్మూలను పథకాలను అమలుచేస్తున్నారు.

→ దేశంలో ఆర్థిక వృద్ధి జరుగుతూ ఉంటే పెరిగే తలసరి ఆదాయం క్రిందికి ప్రవహించి పేదవర్గాలకు (అట్టడుగు వర్గాలకు చేరి) పేదరికం దానంతట అదే తగ్గుతుందని ట్రికిల్‌డౌన్ ఎఫెక్ట్ సిద్ధాంతం తెలియజేస్తుంది

→ మనదేశంలో వృద్ధిరేటు తక్కువగా ఉండటం వలన Trickle down effect పనిచేయలేదు. అందుకే Target group approach లోకి మారాము.

→ పేదరికం, నిరుద్యోగం నిర్మూలనకు అమలు చేయబడిన ప్రభుత్వ పథకాలు 3 రకాలు 1. స్వయం ఉపాధి పథకాలు.

PMRY, PMEGP, SGSY, TRYSEM

② వేతన ఉపాధి పథకాలు. (wage employment

NREGS, FFWS, JRY, etc...

③ సామాజిక భద్రతా పథకాలు. (social security programs)

Ex:- అన్నపూర్ణ, మెటర్నిటీ బెనిఫిట్ స్కీమ్, AABY etc

# భారత పంచవర్ష ప్రణాళికలు

కొంత నిర్ణీత కాలంలో కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి సత్ఫలితాలను సాధించే ప్రక్రియను ప్రణాళిక అంటారు.

→ ప్రభుత్వం ఆలోచనాత్మకంగా ఉద్దేశ్యపూర్వకంగా కొన్ని ఆర్థిక ప్రాధాన్యత క్రమాలను ఎంపిక చేసుకొని సాధించడమే ప్రణాళికా అంటారు. — బార్బరా ఊటన్.

→ ఏ వస్తువులను ఎంత పరిమాణంలో ఉత్పత్తి చేయాలో ఏ విధంగా ఉత్పత్తి చేసి ఎవరికి ఎట్లా కేటాయించాలి అనే ముఖ్య నిర్ణయాలను ఆర్థిక వ్యవస్థను సమగ్రంగా పరిశీలించి నిర్దేశించే పద్ధతి.

• ఇది ఒక కేంద్ర అధికార సంస్థ ఉద్దేశ్యపూర్వకంగా నిర్ణయించిన విధానమే. ప్రణాళిక. — ఆచార్య డికిన్సన్.

→ లభ్యమయ్యే వనరులను కొన్ని నిర్దిష్ట లక్ష్యాలను సాధించుటకు ప్రభుత్వం సమర్థవంతంగా ఉద్దేశ్యపూర్వకంగా సాలోచనగా కేటాయించి సాధించే ప్రక్రియను ప్రణాళికా అంటారు. → భారత ప్రణాళికా సంఘం.

ప్రణాళికలు — రకాలు.

1) భౌతిక ప్రణాళికలు (physical

వివిధ వస్తువుల భౌతిక ఉత్పత్తి లక్ష్యాల ప్రాతిపదికగా భౌతిక వనరులను కేటాయిస్తూ రూపొందించబడిన ప్రణాళికను భౌతిక ప్రణాళిక అంటారు.

Ex:- చైనా

ఆర్థిక ప్రణాళిక :- ఆర్థిక లక్ష్యాల ప్రాతిపదికగా వివిధ పెట్టుబడుల మార్గాంతరాలు ఆర్థిక వనరుల కేటాయింపుతో రూపొందించబడిన ప్రణాళికను ఆర్థిక ప్రణాళిక అంటారు.

ఆర్థిక ప్రణాళిక అనే భావనను మొట్టమొదట వివరించిన 1910లో రష్యాకు చెందిన ప్రొఫెసర్ క్రిస్టియన్ షోనేడర్.

ప్రస్తుతం భారత్‌లో అనుసరిస్తున్న ప్రణాళికలు ఇతర ప్రణాళికలు.

ప్లాన్ పీరియడ్ :- అనగా ప్రణాళికా నడిచే లేదా వ్యవధి లేదా కాలం / పొడవు.

ప్రణాళికా వ్యవధిని బట్టి ప్రణాళికలు 3 రకాలు. అవి

స్వల్పకాలిక ప్రణాళికలు:- ప్రణాళికా వ్యవధి 1-2 సం|| వరకు ఉండేటువంటి స్వల్ప కాలిక ప్రణాళికలు అంటారు.

✓ మధ్యకాలిక ప్రణాళిక:- ప్రణాళికా వ్యవధి 3-5 సం|| వరకు ఉండేటువంటి మధ్య కాలిక ప్రణాళికలు అంటారు medium term planning.

దీర్ఘ ప్రణాళికలు:- ప్రణాళికా వ్యవధి 10 సం|| లేదా అంతకన్నా ఎక్కువగా (10 to 20 years) ఉండేటువంటి దీర్ఘకాలిక ప్రణాళికలు అంటారు.

- భారత్‌లో అమలు చేయబడుతున్నది మధ్యకాలిక ప్రణాళిక అనగా పంచవర్ష ప్రణాళికలు.

కేంద్రీయ ప్రణాళిక :-

పై నుండి ప్రణాళికా రచన చేయడం అనగా దేశం - రాష్ట్రం - జిల్లా వంటి వ్యవస్థలలో దేనికి అంతటికి ప్రణాళికను రూపొందించడాన్ని కేంద్రీయ ప్రణాళిక అంటారు.

వికేంద్రీకరణ ప్రణాళిక:- క్రింద నుండి ప్రణాళికా రచన చేయడం అనగా జిల్లా - రాష్ట్రం - దేశం వంటి స్థాయిలు నుండి ప్రణాళికను రూపొందిస్తే దానిని వికేంద్రీయ (de centralized plan) ప్రణాళిక అంటారు

✓ భారత్‌లో అనుసరిస్తున్న ప్రణాళికలు కేంద్రీయ ప్రణాళికా విధానం.

నిరంతర ప్రణాళిక :-

ప్రణాళికా కాలంలో గతించిన సంవత్సరాన్ని వదిలేసి రాబోయే సంవత్సరాన్ని ప్రణాళికా వ్యవధిలో కలుపుకుంటూ సాధించిన విజయాలను పరిశీలించి సాధించవలసిన లక్ష్యాలను నిర్ణయించారు

→ నిర్ణయించి ప్రతి సం॥ వీటి 5 సం॥ వాటి సాధనను ప్రణాళికా పద్ధతిని నిరంతర ప్రణాళిక (Rolling plan) అంటారు.

→ భారత్‌లో 1978 – 80 వరకు నిరంతర ప్రణాళిక అమలు పరచబడింది.

→ నిరంతర ప్రణాళికా విధానం యొక్క రూపకర్త – గున్నార్ మిర్డాల్

→ భారత్‌లో నిరంతర ప్రణాళికను అమలు చేసిన ప్రభుత్వం – జనతా ప్రభుత్వం.

→ అప్పటి ప్రణాళికా సంఘం చైర్మన్ – మొరార్జీ దేశాయ్.

→ అప్పటి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చైర్మన్ – డా లక్డావాలా

→ నిరంతర ప్రణాళికను ప్రపంచంలో మొట్టమొదట నెదర్లాండ్స్‌లోని ఫిలిప్స్ కంపెనీలను తరువాత అమెరికాలోని స్టాండర్డ్ ఆటోమొబైల్ కంపెనీలను ఉపయోగించారు.

→ భారత్‌లో 6 వ ప్రణాళికా కాలంలో అమలు చేయబడిన ఒక ఆదర్శవంతమైన భావనే నిరంతర ప్రణాళిక.

దీర్ఘందర్శి ప్రణాళిక (perspective plan) :-

దీర్ఘకాలాన్ని దృష్టిలో ఉంచుకొని లక్ష్యాలను రూపొందించే ప్రణాళికను దీర్ఘందర్శి ప్రణాళిక అంటారు.

భారత్‌లో 3 వ ప్రణాళిక మరియు 7 వ ప్రణాళిక దీర్ఘందర్శి ప్రణాళికలుగా రూపొందించారు.

3 వ ప్రణాళికా ప్రాధాన్యతా అంశములను స్వీకరించిన 4, 5, 6, 7 ప్రణాళిక వరకు కొనసాగింది.

సూచనాత్మక ప్రణాళిక / indicative plan :-

ప్రభుత్వం తన పరిధిలో లేని రంగాలకు సైతం వృద్ధి లక్ష్యాలను సూచిస్తూ వాటి సాధనకు కావలసిన వనరుల సదుపాయాలను ప్రభుత్వమే కల్పిస్తూ లక్ష్యాల సాధనకు ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రోత్సహించే పద్ధతిలో రూపొందించబడే ప్రణాళికను సూచనాత్మక ప్రణాళిక (indicative plan) అంటారు.

మిశ్రమ ఆర్థిక వ్యవస్థలకు ఇది అనుకూలం. ఇది భారత్‌లో 8వ ప్రణాళిక నుండి సూచనాత్మక ప్రణాళికను అమలు చేశారు. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా ప్రభుత్వ నియంత్రణను తగ్గించుకొని ప్రైవేటు రంగానికి స్వేచ్ఛను ప్రాధాన్యతను ఇస్తూ మార్కెట్ ఆర్థిక వ్యవస్థలో అమలు పరచబడే సూచనాత్మక ప్రణాళికనే మార్కెట్ ప్రణాళిక అని కూడా అంటారు.

ఆదేశాత్మక ప్రణాళిక / నిర్దేశాత్మక /(Imperative plan)

ఆర్థిక వ్యవస్థ కార్యకలాపాలు నిర్వహణ వనరుల వినియోగం అన్నీ ప్రభుత్వ ప్రణాళికల ప్రకారమే జరుగుతూ ప్రణాళికలు పూర్తిగా ప్రభుత్వ దిశానిర్దేశాలకు లోబడి అమలుచేయబడుతూ ఉంటే దానిని నిర్దేశాత్మక ప్రణాళిక అంటారు.

ఇందులో లక్ష్యాల సాధనకు ఒత్తిడి ఉంటుంది. మరియు ఆర్థికవ్యవస్థ పూర్తిగా ప్రభుత్వ నియంత్రణలో ఉంటుంది.

✓ నిర్దేశాత్మక ప్రణాళిక పూర్తి సామ్యవాద దేశాలలో సాధ్యపడుతుంది.

ప్రపంచంలో మొట్టమొదట ప్రణాళికలు అమలుచేసిన దేశం - రష్యా.

భారత్‌లో ప్రణాళిక రచనలో రష్యాను ఆదర్శంగా తీసుకుంటుంది. భారత్‌లో

✓ ప్రణాళికల పట్ల మొదట ఆలోచన కల్పించినది. మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇతడు 1934 లో "planned economy for India" అనే గ్రంథాన్ని రచించాడు.

భారత ప్రణాళికా పిత → <u>మో. విశ్వేశ్వరయ్య</u>.

భారత ప్రణాళికలకు మార్గదర్శి లేదా దార్శనికుడు – <u>J. నెహ్రూ.</u>

1938లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీవారు నెహ్రూ అధ్యక్షతన జాతీయ ప్రణాళికా కమిటీని నియమించారు. (1948 లో Report ఇచ్చింది)

→ భారత్‌కి ఒక ప్రణాళికా సంఘం కావాలని మొట్టమొదట సూచించింది <u>1938లో సుభాష్ చంద్రబోస్</u>

⇒ 1943-45 లో Indiaలో అనేక వ్యక్తిగత ప్రణాళికలు రూపొందించబడ్డాయి. వాటిలో ముఖ్యమైనవి 3.

1. బొంబాయి ప్రణాళిక
2. ప్రజా ప్రణాళిక.
3. గాంధీ ప్రణాళిక

∴ బొంబాయికి చెందిన 8 మంది పారిశ్రామిక వేత్తలు 1943లో భారత్ ఆర్థికాభివృద్ధికై ప్రణాళిక అనే పేరుతో బొంబాయి plan ని రూపొందించి 1944లో ముద్రించారు.

ఇది 10,000 కోట్ల రూపాయల అంచనా పెట్టుబడితో 15 years వ్యవధికి చెందినది.

Bombay plan లక్ష్యం <u>తలసరి ఆదాయాన్ని</u> రెట్టింపు చేయడం. అందులో వ్యవసాయ రంగం 130%, పారిశ్రామిక రంగం 500%. సేవారంగం 200% వృద్ధి చెందాలని ఉందని భావించారు.

Bombay plan <u>మౌలిక వస్తు పరిశ్రమలకు</u> ప్రాధాన్యతను ఇచ్చింది.

## ప్రజా ప్రణాళిక :-

1944-45 లో Indian labour federation కు చెందిన నాయకుడు M.N. రాయ్ ప్రజా ప్రణాళికను రూపొందించారు. ఇది 15000 కోట్ల రూపాయల అంచనా పెట్టుబడితో 10సం|| వ్యవధికి సంబంధించినది.

ఇందులో వినియోగ వస్తువు పరిశ్రమలు, వ్యవసాయానికి ప్రాధాన్యత. Bombay plan పెట్టుబడిదారి ఉద్దేశ్యాలకు సంబంధించినది కాగా ప్రజా ప్రణాళిక సామ్యవాద భావాలకు చెందినది.

## గాంధీ ప్రణాళిక :-

గాంధీ గారి సిద్ధాంతాలను దృష్టిలో ఉంచుకొని శ్రీమన్నారాయణ అగర్వాల్ (S.N Agarwal) 3,500 Cr రూ||ల పెట్టుబడి అంచనాతో 1944-45లో గాంధీ ప్రణాళికను రూపొందించారు. ఇది వ్యవసాయం, చిన్నతరహా పరిశ్రమలకు ప్రాధాన్యతను ఇచ్చింది.

వికేంద్రీకరణ, గ్రామీణ స్వయం సమృద్ధి (self certaining growth) గాంధీ ప్రణాళికా యొక్క లక్ష్యాలు.

- (1950 Jan లో జయప్రకాశ్ నారాయణ సర్వోదయ ప్రణాళికను రూపొందించి ముద్రించారు. కాని ప్రభుత్వం దానిని ఆమోదించారు.

-> 1944లో British Govt. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి అవసరమైన స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలను తయారు చేయుటకు

- A. దలాల్ అధ్యక్షతన ప్రణాళిక మరియు అభివృద్ధి శాఖను ఏర్పాటు చేసింది.

-> స్వాతంత్ర్యం అనంతరం 1948 April 6th న మొదటి పారిశ్రామిక విధాన తీర్మానం ప్రకటించారు. దీని ప్రకారం భారత ఆర్థిక వ్యవస్థను

మిశ్రమ ఆర్థిక వ్యవస్థగా ప్రకటించారు.

మిశ్రమ ఆర్థిక వ్యవస్థ అనగా ప్రభుత్వ private రంగాల కలయిక లేదా పెట్టుబడిదారీ, సామ్యవాద వ్యవస్థల మధ్యేమార్గం.

- మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో ఆటంకాలను అధిగమించి ఆర్థికాభివృద్ధిని సాధించుటకు వనరుల కేటాయింపు మరియు వాటి వినియోగానికి (Alecation and utilization of resources) సంబంధించిన దానిని ప్రణాళికా లేదా development plan అంటారు.

plan లో 3 అంశాలు ముఖ్యం.

1. దేశంలో లభించే వనరులను అంచనా వేయడం.
2. దేశ సమస్యల తీవ్రతను బట్టి నిర్ణీత కాలంలో సాధించవలసిన లక్ష్యాల నిర్ణయం.
3. లక్ష్యాల సాధనకు పటిష్టమైన వ్యూహం.

భారత్‌లో ఆర్థికాభివృద్ధి కొరకు పంచవర్ష ప్రణాళికలు అమలు చేయాలని నిర్ణయించారు.

→ 1950 march 15th న కేంద్ర మంత్రి మండలి యొక్క తీర్మానం ద్వారా ప్రణాళిక సంఘాన్ని ఏర్పాటు చేశారు.

→ ప్రణాళికా సంఘం రాజ్యాంగబద్ధమైనది కాదు. ఇది రాజ్యాంగేతర సంస్థ.

→ ప్రణాళికా సంఘం శాసనబద్ధమైనది కాదు, చట్టబద్ధమైనది కాదు అనగా non-stapetary body

ప్రణాళికా సంఘం ఒక సలహా సంఘం మాత్రమే. an advisory

→ planning commission కు అధికార హోదా (ex-officio) చైర్మన్ — pm.

కొత్త విధానాలు కోసం పరిపాలనా సౌలభ్యం కోసం ఒక డిప్యూటీ చైర్మన్ ను నామినేట్ చేస్తారు.

ఇతనికి క్యాబినేట్ హోదా కల్పించబడుతుంది

✓ భారత ప్రణాళికా సంఘం యొక్క మొట్టమొదటి చైర్మన్ -> జవహర్‌లాల్ నెహ్రూ.

✓ మొట్టమొదటి డిప్యూటీ చైర్మన్ – గుల్జారీలాల్ నందా
(తెలుగువారు – V.T. కృష్ణమాచారి)

భారత ప్రణాళికా సంఘం యొక్క చిట్టచివరి చైర్మన్ – నరేంద్ర మోడి.

చిట్టచివరి డిప్యూటీ చైర్మన్ – మాంటెక్ సింగ్ అహ్లువాలియా

-> భారత ప్రణాళికా సంఘం దేశంలో లభించే వనరులను అంచనా వేసి వాటిని సమర్థవంతంగా సంతులనంగా కేటాయించి ఉపయోగించుటకు అవసరమైన ప్రణాళికలను తయారు చేసి దాని ముసాయిదాను (Draft / rough copy) ఆమోదం కొరకు కేంద్ర కాబినేట్‌కు, తర్వాత NDC (జాతీయ అభివృద్ధి మండలి) పంపి వాటి ఆమోదం అనంతరం సాంప్రదాయంగా పార్లమెంట్ ఆమోదానికి పంపుతుంది. ఆ తరువాత ప్రణాళికా యొక్క నిజ ప్రతిని సిద్ధపరిచి అమలుకోసం వివిధ శాఖాలకు పంపుతుంది.

మరియు ప్రణాళికా అమలును పర్యవేక్షిస్తుంది. ప్రణాళికా ముసాయిదా యొక్క ఆమోదప్రక్రియ సరైన వరుస క్రమం కి
కేంద్రమంత్రిమండలి — NDC — parliament.

-> ప్రణాళికలను రూపొందించేది ప్రణాళికా సంఘం కాగా
" అంతిమంగా ఆమోదించేది — NDC.

Indiaలో 1952 Aug 6 న National development council) (జాతీయాభివృద్ధి మండలి - NDC) ను ఏర్పరిచారు.

NDC chairman - prime minister.

NDC లో సభ్యులు - ప్రణాళికా సంఘం సభ్యులు
అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు
1967 నుండి కేంద్ర కేబినెట్ మంత్రులు
కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు.

1951 April 1 నుండి Indiaలో పంచవర్ష ప్రణాళికల అమలు ప్రారంభం జరిగింది.

NITI AYOG (నీతి

2014 may 29 న ప్రణాళికా సంఘం స్థానంలో కొత్త సంస్థను ఏర్పాటు చేయనున్నట్లుగా ప్రకటించారు.

<u>2014 Aug 17</u> న ప్రణాళికా సంఘాన్ని రద్దు చేశారు.

2014 Dec 7 న నీతి ఆయోగ్ means - National institution for transforming india - ~~NITI~~ AYOG) ను ఏర్పాటు చేయనున్నట్లు అధికారంగా నిర్ణయించారు.

2015 January 1st న కేంద్ర మంత్రిమండలి తీర్మానం ప్రకారం NITI AYOG ను ఏర్పాటు చేశారు. General meeting Feb 6 - ఢిల్లీ పాలక మండలి న.

NITI AYOG ఆయోగ్ మొదటి సమావేశం 2015 Feb 8 న జరిగింది.

NITI AYOG ఆయోగ్.

చైర్మన్ - ప్రధానమంత్రి నరేంద్రమోడి
వైస్ చైర్మన్ - <u>అరవింద్ పనగారియా</u>
C.E.O - <u>అమితాబ్ కాంత్</u> (upto Dec 2015
<u>సింధుశ్రీ ఖుల్లర్</u>

Full time mamber — 3 members of experts.

1. విబేక్ దేవరాయ్ · (ప·బ)

2. V.K. సారస్వత్

3. రమేష్ చంద్.

Ex-officio members — 4 members from union minister

1. రాజ్‌నాథ్ సింగ్

2. అరుణ్ జైట్లీ

3. సురేష్ ప్రభు

4. రాధా మోహన్ సింగ్.

Special invities — 3 members

1. నితిన్ గడ్కరీ.

2. స్మృతి ఇరానీ

3. తావర్ చంద్ గెహ్లాట్.

Governing council — అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు. and కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు

అవసరాన్ని బట్టి నీతి ఆయోగ్‌లో ఇద్దరు part time members ని ప్రముఖ University ల నుండి తీసుకోవచ్చు

## భారత పంచవర్ష ప్రణాళికల లక్ష్యాలు :-

1) జాతీయ ఆదాయం తలసరి ఆదాయం గరిష్టం చేయుట. (గరిష్ట ఆర్థికాభివృద్ధి.

2) త్వరితగతిన పారిశ్రామిక రంగాను సాధించుట (శీఘ్ర పారిశ్రామికీ)

3) ఆహారం, ముడిసరుకులలో స్వయం సమృద్ధిని సాధించుట.

4) పేదరికాన్ని నిర్మూలించి ఆర్థిక అసమానతలను తగ్గించటం.

5) ప్రాంతీయ అసమానతలను తొలగించటం. (సంతులిత ప్రాంతీయ అభివృద్ధి).

6) ఉపాధి అవకాశాలను పెంపొందించడం. (నిరుద్యోగ నిర్మూలన)

7) ఆధునీకరణ / నవీకరణను సాధించడం.

ఇవి గాక భారత ప్రణాళికల ముఖ్యలక్ష్యంగా 1955 - అవడి కాంగ్రెస్ సమావేశంలో సామ్యవాద రీతి సమాజ స్థాపన (Socialistic establish Society)
అనే లక్ష్యాన్ని ఏర్పరుచుకుని 1956 - అమృతసర్ సమావేశంలో రీతి అనే పదాన్ని తొలగించి 1964 - భువనేశ్వర్ సమావేశంలో దానిని ప్రజాస్వామ్య సామ్యవాదంగా మార్చారు.

** → భారత ప్రణాళికల అంతిమ లక్ష్యం → సాంఘిక శ్రేయస్సును పెంచి సామాజిక న్యాయాన్ని సాధించడం.

## వనరుల సమీకరణ financing of resources

ప్రణాళికలకు అవసరమైన నిధులను మూడు మార్గాల ద్వారా సమీకరిస్తారు

1. దేశీయ బడ్జెట్ వనరులు (DBR. Domestic budgetary resources.

2. → రెండు రెవెన్యూలో మిగిలిన ఖాతాను.

balance from current revenue.

b) ప్రభుత్వ రంగ సంస్థల నుండి రాబడిలు.

c) దేశీయ పొదుపులు (domestic savings - private పొదుపు మార్కెట్ ఋణాలు, చిన్న మొత్తాల పొదుపులు, ప్రావిడెంట్ ఫండ్ జమలు)

d) <u>అదనపు పన్నులు</u>, ప్రభుత్వ రంగ సంస్థల ఉత్పత్తుల ధరలను పెంచడం ద్వారా వచ్చే రాబడి.

② <u>విదేశీ సహాయం</u> : a) విదేశీ గ్రాంట్లు మరియు విరాళాలు.

(b) విదేశీ ఋణాలు.

③ <u>లోటు ద్రవ్య విధానం</u> (Deficit financing) → అనగా కొత్తగా ద్రవ్యం ముద్రించి ఖర్చు చేయడం.

→ దేశీయ బడ్జెట్ వనరుల ద్వారా అధిక నిధులు సమకూర్చుకోవడం <u>ఉత్తమం</u>.

→ విదేశీ సహాయంపై అధికంగా ఆధారపడితే కొత్త ఋణాలు పాతఋణాలపై వడ్డీ చెల్లించడానికే సరిపోయి దేశం విదేశీ ఋణాల ఊబిలో చిక్కుకుంటుంది.

→ విదేశీ గ్రాంట్లు, విరాళాలపై అధికంగా ఆధారపడితే దేశ <u>సార్వభౌమత్వానికి</u> ఇబ్బంది ఏర్పడుతుంది.

→ ప్రస్తుతం భారత్‌కు విదేశీ ఋణం అధికంగా లభిస్తున్న మార్గం <u>world bank</u> (భారత విదేశీ ఋణాలలో సగానికి పైగా world bank నుండి లభిస్తుంది. world bank యొక్క అతిపెద్ద ఋణ గ్రహీత - <u>India</u>).

→ ప్రస్తుతం భారత్‌కు విదేశీ గ్రాంట్లను అధికంగా అందజేస్తున్న దేశం

1. <u>జపాన్</u>
2. <u>బ్రిటన్</u>
3. <u>USA</u>.

* లోటు ద్రవ్యవిధానంను అధికంగా ఉపయోగించడం వలన దేశంలో ద్రవ్యసప్లయి పెరిగి ద్రవ్యోల్బణ పరిస్థితులు ఏర్పడతాయి.

* సుఖమోయ్ చక్రవర్తి కమిటీ (1982) సూచనమేరకు 1997-98 నుండి (9th plan నుండి) ప్రణాళిక నిధుల సమీకరణాల లోటు ద్రవ్య విధానాన్ని ఉపయోగించడం లేదు.

-> దేశీయ బడ్జెట్ వనరుల ద్వారా అధికశాతం నిధుల సమకూర్చు ప్రణాళిక 8th plan -> 86% - DBR

DBR అతి తక్కువ ఉపయోగించి ప్రణాళిక 2nd plan - 56%.

-> విదేశీ సహాయాన్ని అధిక శాతం ఉపయోగించిన ప్రణాళిక - 3rd plan - 28%

-> విదేశీ సహాయం అతి తక్కువ శాతం ఉపయోగించిన ప్రణాళిక - 8th plan - 5% -

-> లోటు ద్రవ్య విధానాన్ని అధిక శాతం ఉపయోగించిన ప్రణాళిక 2nd plan - 20.4%.

-> లోటు ద్రవ్యవిధానం అతితక్కువ శాతం ఉపయోగించిన ప్రణాళిక 5th plan - 3.8%.

-> ప్రస్తుతం భారత ప్రణాళిక వనరుల సమీకరణాల అధిక భాగం దేశీయ బడ్జెట్ వనరుల నుండే సమీకరిస్తున్నారు.

1,2,3,

1st - 2378cr - 1960 cr

10th - 15,25,639

16,18,460 cr.

ఆర్థిక వ్యయం తగ్గింది - 1, 2, 6, 11

పెరిగింది - 3, 7, 8, 9, 10

ప్రణాళికా వ్యయం = ప్రాధాన్య వ్యయం - 6.

1st 1,09,292

9th - 8,59,200 - 9,41,041

11th - 36,44,718

35,82,767

అత్యధిక వాటా
- వ్యవసాయం - 1, 4
- పరిశ్రమలు/ఖనిజాలు - 5
- రవాణా - 2, 3, 9
- శక్తి - 6, 7, 8
- సాం. సే. - 10, 11, 12 34.7%

(విద్య, ఆరోగ్యం, ఇళ్లు, ...)

V 1977 FFWS → VI 1980 NREGP 50:50 → VI 1983 RLEGP

2001 FFWP - summer programme

VII 1989 - JRY - 80% + 20% - 30% reservation

IX 1999 - JGSY 75:25 → IX 2001 Sep 25 SGRY

1993 - EAS

FFWP IX → X 2004 march -14 NFFWP

X 2006 NREGS → 2009 MGNREGS

A.P. లో పథకాలు → S.C ST Sub plan, ...

## మొదటి పంచవర్ష ప్రణాళిక

☆ ప్రణాళిక కాలం : 1951, ఏప్రిల్ 1 నుండి 1956, మార్చి 31

☆ 1951 జూలైలో మొదటి ప్రణాళిక ముసాయిదా ప్రతిపాదించబడి 1952 డిసెంబర్‌లో NDC ఆమోదం పొందింది.

☆ ప్రణాళిక రూపకర్త : మోక్షగుండం విశ్వేశ్వరయ్య

☆ ప్రణాళికకు అనుసరించిన వ్యూహం : హరడ్ – డోమర్ నమూనా

☆ ప్రాధాన్యత అంశం : వ్యవసాయం

☆ వృద్ధిరేటు లక్ష్యం : 2.1%

☆ అంచనా వ్యయం (లేదా) పరివ్యయం (లేదా) ప్రభుత్వ పెట్టుబడులు (లేదా) ప్రభుత్వ కేటాయింపులు (లేదా) Total outlay : 2378 కోట్లు

☆ వాస్తవ వ్యయం : 1960 కోట్లు

☆ అధిక వ్యయం చేసినది:

| | |
|---|---|
| 1. వ్యవసాయం & నీటిపారుదల | : 31% |
| 2. రవాణా & సమాచారం | : 27% |
| 3. సాంఘీక సేవలు | : 22% |
| 4. విద్యుత్ లేదా శక్తి | : 13% |
| 5. పరిశ్రమలు & ఖనిజాలు | : 6% |

### ఫలితం :

☆ సాధించిన వృద్ధి రేటు : 3.6% (success)

☆ తలసరి ఆదాయ వృద్ధి రేటు : 1.8%

☆ ధరలు 13% తగ్గాయి (ధరలు తగ్గిన ఏకైక ప్రణాళిక)

☆ ప్రకృతి అనుకూలత వలన ప్రణాళిక విజయవంతమైనది

☆ బాక్రానంగల్, దామెదర్ వ్యాలీ, నాగార్జున సాగర్, హీరాకుడ్ ప్రాజెక్టుల నిర్మాణం ప్రారంభించారు.

☆ సింద్రీలో ఎరువుల కర్మాగారం, చిత్తరంజన్‌లో రైలు ఇంజన్‌ల కర్మాగారం, దుర్గాపూర్‌లో హిందుస్థాన్ కేబుల్స్, వైజాగ్‌లో హిందుస్థాన్ షిప్‌యార్డ్, మైసూర్‌లో హెచ్.ఎం.టి., బెంగుళూరులో Indian Telephone Industry, కలకత్తాలో Instrument Factory లను మొదటి ప్రణాళికలో స్థాపించారు.

☆ భారత్‌లో భూ సంస్కరణలను మొదటి ప్రణాళిక నుండి ప్రారంభించారు. (జమిందారీ పద్ధతి రద్దు)

అభివృద్ధి కార్యక్రమాలు:

1. CDP : 1952, October 2 సమాజ అభివృద్ధి కార్యక్రమాలు (Community Development Programme)

☆ మహాత్మాగాంధీ భావాలకు అనుగుణంగా ప్రజల భాగస్వామ్యంతో గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధిని సాధించుటకు గ్రామాలలో ప్రాథమిక సౌకర్యాలను కల్పించే కార్యక్రమం. దీనిలో భాగంగా 1952 నుండి కుటుంబ నియంత్రణ కార్యక్రమంను ప్రారంభించారు.

2. NES : 1953 జాతీయ విస్తరణ సేవా పథకం (National Extension Services Scheme)

☆ ప్రభుత్వ సేవలను మరిన్ని రంగాలకు విస్తరించే కార్యక్రమం

## 2వ పంచవర్ష ప్రణాళిక

☆ ప్రణాళిక కాలం : 1956 – 61

☆ ప్రణాళిక రూపకర్త : డా॥ పి.సి. మహలనోబిస్

☆ ప్రణాళికకు అనుసరించిన వ్యూహం : మహలనోబిస్ యొక్క 4 రంగాల నమూనా (లేదా) మెహల్నొబిస్ యొక్క భారీ పరిశ్రమల వ్యూహం

☆ ప్రాధాన్యత అంశం : పారిశ్రామిక రంగం

☆ వృద్ధిరేటు లక్ష్యం : 4.5%

☆ అంచనా వ్యయం : 4800 కోట్లు

☆ వాస్తవ వ్యయం : 4672 కోట్లు

☆ అధిక వ్యయం చేసినది

| | |
|---|---|
| 1. రవాణా & సమాచారం | : 27% |
| 2. పరిశ్రమలు & ఖనిజాలు | : 24.1% |
| 3. వ్యవసాయం & నీటి పారుదల | : 20.9% |
| 4. సాంఘీక సేవలు | : 18.3% |
| 5. విద్యుత్ | : 9.7% |

☆ నెహ్రూ ఆలోచన, మెహల్నొబిస్ వ్యూహంతో రూపొందడం వలన 2వ ప్రణాళికను నెహ్రూ – మెహల్నొబిస్ ప్రణాళిక అని అంటారు.

☆ భారీ పెట్టుబడులకు ప్రాధాన్యత ఇవ్వడం వలన Bold Plan ధైర్యంతో కూడుకున్న ప్రణాళిక అని పిలుస్తారు.

☆ అధిక కేటాయింపుల దృష్ట్యా 2వ ప్రణాళికను రవాణా & పరిశ్రమల ప్రణాళిక అని పిలుస్తారు.

☆ నిధుల సమీకరణకు అన్ని ప్రణాళికల కన్నా అధిక శాతం లోటు ద్రవ్య విధానాన్ని అనుసరించారు మరియు అన్ని ప్రణాళికల కన్నా తక్కువ శాతం దేశీయ బడ్జెట్ వనరులను ఉపయోగించారు.

**ఫలితం :**

☆ సాధించిన వృద్ధి రేటు : 4.21% (Failure)

☆ తలసరి ఆదాయ వృద్ధి రేటు : 1.9%

☆ 1957-58, 1959-60 అనావృష్టి సం॥లు. అందుకే ధరలు 30% పెరిగాయి.

☆ 1956లో సూయిజ్ కాలువ మూసివేత వల్ల భారత్ విదేశీ వ్యాపారం దెబ్బతిని విదేశీ మారక నిల్వలు 7 మి.డా లకు పడిపోయాయి.

☆ 2వ ప్రణాళికలో 10 లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యం గల 3 ఇనుము - ఉక్కు కర్మాగారాలను స్థాపించారు. అవి.

1. పశ్చిమ జర్మనీ సహకారంతో ఒరిస్సాలో రూర్కెల ఇనుము - ఉక్కు కర్మాగారం

2. రష్యా సహకారంతో మధ్యప్రదేశ్‌లో భిలాయ్ (ప్రస్తుతం ఛత్తీస్‌ఘడ్)

3. బ్రిటన్ సహకారంతో పశ్చిమ బెంగాల్‌లో దుర్గాపూర్ ఇనుము - ఉక్కు కర్మాగారం మరియు పెరంబూర్‌లో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, నైవేలీలో లిగ్నైట్ కార్పొరేషన్, రాంచీలో భారీ ఇంజనీరింగ్ పరికరాల సంస్థలను ప్రారంభించారు.

## 3వ పంచవర్ష ప్రణాళిక

☆ ప్రణాళిక కాలం : 1961 - 66

☆ ప్రణాళిక రూపకర్త : పీతాంబర సేన్ & అశోక్ మెహతా

☆ ప్రణాళిక వ్యూహం : హారడ్ - డోమర్ నమూనా (అశోక్ మెహతా నమూనా)

☆ ప్రాధాన్యత అంశం : స్వావలంబన స్వయం సంవృద్ధి

☆ వృద్ధిరేటు లక్ష్యం : 5.6%

☆ అంచనా వ్యయం : 7500 కోట్లు

☆ వాస్తవ వ్యయం : 8577 కోట్లు

☆ **అధిక వ్యయం చేసినది**

| | | |
|---|---|---|
| 1. రవాణా & సమాచారం | : | 24.6% |
| 2. వ్యవసాయం & నీటి పారుదల | : | 20.5% |
| 3. పరిశ్రమలు & ఖనిజాలు | : | 20.1% |

☆ నిధుల కేటాయింపులలో వ్యవసాయం, పరిశ్రమల మధ్య సమతూకం పాటించారు.

☆ 3వ ప్రణాళికను దీర్ఘదర్శి ప్రణాళికగా రూపొందించారు.

**ఫలితం :**

☆ సాధించిన వృద్ధి రేటు : 2.7% (Heavy Failure)

☆ తలసరి ఆదాయ వృద్ధి రేటు : 0.2% (తలసరి ఆదాయం ఏ మాత్రం పెరగని ప్రణాళిక)

☆ ధరలు 36.4% పెరిగాయి

☆ 1962లో చైనా యుద్ధం, 1965లో పాకిస్థాన్ యుద్ధం మరియు అనావృష్టి వలన 1965-66లో జాతీయాదాయం తగ్గింది.

☆ 1964లో రష్యా సహకారంతో బీహార్‌లో బొకారో ఇనుము, ఉక్కు కర్మాగారంను స్థాపించారు.

☆ భారత ప్రణాళికలన్నింటిలో అత్యంత విఫలమైన ప్రణాళిక ఇదే..

### ప్రణాళిక సెలవు (Plan Holiday)

☆ 3వ ప్రణాళిక విఫలమవడం, నిధుల కొరత, ద్రవ్యోల్బన ఒత్తిడి కారణంగా 1966 నుండి 1969 మధ్య ప్రణాళిక సెలవు (Plan Holiday) లేదా ప్రణాళిక విరామం లేదా ప్రణాళిక విశ్రాంతి (Plan Interval) ను ప్రకటించి వార్షిక ప్రణాళికలను (Annual Plans) అమలు చేశారు.

☆ వార్షిక ప్రణాళికల కాలంలో 1966-67 నుండి (1966 ఖరీఫ్) భారత్‌లో వ్యవసాయ ఉత్పత్తిని పెంచడం కోసం ముఖ్యంగా ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచడం కోసం నూతన వ్యవసాయక వ్యూహం పేరుతో హరిత విప్లవాన్ని (Green Revolution) ప్రారంభించారు.

## 4వ పంచవర్ష ప్రణాళిక

☆ ప్రణాళిక కాలం : 1969 - 74

☆ ప్రణాళిక రూపకర్త : డి.ఆర్. గాడ్గిల్

☆ ప్రణాళికకు అనుసరించిన వ్యూహం : మన్నే & రుద్ర నమూనా (ఏ.ఎస్. మన్నే & అశోక్ రుద్ర)

☆ ప్రాధాన్యత అంశం : ఆర్థిక స్థిరత్వం, స్వావలంబన (ఆహార పదార్థాల విషయంలో) స్థిరత్వం ఆర్థిక వృద్ధి

☆ వృద్ధిరేటు లక్ష్యం : 5.7%

☆ అంచనా వ్యయం : 15,902 కోట్లు

☆ వాస్తవ వ్యయం : 15,779 కోట్లు

☆ **అధిక వ్యయం చేసినది**

| | | |
|---|---|---|
| 1. వ్యవసాయం & నీటి పారుదల | : | 28.3% |
| 2. పరిశ్రమలు & ఖనిజాలు | : | 19.7% |
| 3. రవాణా & సమాచారం | : | 19.5% |
| 4. సాంఘీక సేవలు | : | 18.9% |

☆ 4వ ప్రణాళిక చివరి సం॥లో ఇందిరా గాంధీ "గరీబీ హటావో" అనే నినాదాన్నిచ్చారు.

ఫలితం :

☆ సాధించిన వృద్ధి రేటు : 3.4%

తలసరి ఆదాయ వృద్ధి రేటు : 1%

☆ 1969లో జూలై 19 వాణిజ్య బ్యాంకులను జాతీయం చేశారు.

అభివృద్ధి కార్యక్రమా:

1. SFDA & MFAL : 1969 - 70

చిన్న రైతుల అభివృద్ధి ఏజెన్సీ

**(Small Farmers Development Agency)**

**(Marginal Farmers and Agricultural Labour Agency)**

ఉపాంత రైతుల మరియు వ్యవసాయ కూలీల అభివృద్ధి ఏజెన్సీ.

☆ ఋతు సంబంధ నిరుద్యోగాన్ని నిర్మూలించి తక్కువ ఆదాయ స్థాయిలో వున్న వర్గాల స్థితిని మెరుగుపరచుటకు ప్రభుత్వం SFDA, MFAL పథకాలను 1969-70లో ప్రకటించి 1972-73 నుండి అమలును ప్రారంభించింది.

☆ కాలిక నిరుద్యోగాన్ని అనుభవించే చిన్న రైతులు, ఉపాంత రైతులు, వ్యవసాయ కూలీలకు నీటి పారుదల సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవడానికి, వ్యవసాయ పరికరాలను కొనుగోలు చేసుకొనుటకు మరియు తమ ఖాళీ సమయంలో అదనపు ఆదాయాన్ని పొందుటకు పశువులు, కోళ్ళు, చేపల పెంపకం కొరకు 25% సబ్సిడీతో కూడిన ఋణ సౌకర్యాన్ని కల్పిస్తారు.

2. CSRE : 1971 శీఘ్రతర గ్రామీణ ఉపాధి కార్యక్రమం

**(Crash Scheme for Rural Employment)**

☆ గ్రామీణ ప్రాంతాలలో ప్రతి జిల్లాలో 1000 మందికి సం॥లో 10 నెలలు పని కల్పించడం కొరకు ఈ పథకాన్ని అమలు-చేశారు.

3. DPAP : 1973 **(Drought Prone Area Programme)**

మెట్ట ప్రాంతాల (లేదా) కరువు ప్రాంతాల (లేదా) వర్షాభావ ప్రాంతాల (లేదా) క్షామ పీడిత ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమం.

☆ భూమి, నీటి వనరులను అభివృద్ధి పరుస్తూ పర్యావరణ సమతుల్యాన్ని సాధించుట కొరకు మెట్ట ప్రాంతాలలో వాటర్ షెడ్‌లను నిర్మిస్తారు. దీనికయ్యే వ్యయాన్ని కేంద్ర రాష్ట్రాలు 50 : 50 నిష్పత్తిలో భరిస్తాయి.

## 5వ పంచవర్ష ప్రణాళిక

☆ ప్రణాళిక కాలం : 1974 - 78

(జనతా ప్రభుత్వం ఒక సం॥ ముందుగానే 5వ ప్రణాళికను రద్దు చేసింది)

☆ ప్రణాళిక రూపకర్త : డి.పి. ధర్

☆ ప్రాధాన్యత అంశం : పేదరిక నిర్మూలన, ఆర్థిక స్వావలంబన

☆ వృద్ధిరేటు లక్ష్యం : 4.4% (మొదట 5.5%గా నిర్ణయించారు)

☆ వాస్తవ వ్యయం : 39,426 కోట్లు

☆ అధిక వ్యయం చేసినది

| | |
|---|---|
| 1. పరిశ్రమలు & ఖనిజాలు | : 24.3% |
| 2. విద్యుత్ | : 18.8% |
| 3. రవాణా & సమాచారం | : 17.4% |
| 4. సాంఘీక సేవలు | : 17.3% |

☆ అన్ని ప్రణాళికల కన్నా అతి తక్కువ శాతం (Deficit Financing) లోటు ద్రవ్య విధానంను అనుసరించిన ప్రణాళిక ఇది.

☆ 5వ ప్రణాళికను పేదరికపు ప్రణాళిక అని పిలుస్తారు.

ఫలితం :

☆ సాధించిన వృద్ధి రేటు : 4.83%

తలసరి ఆదాయ వృద్ధి రేటు : 2.7%

☆ 1975 అక్టోబర్‌లో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను ప్రారంభించారు.

☆ 1975 జూలైలో పేదరిక నిర్మూలనకు ముఖ్యమైన 20 అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ 20 సూత్రాల కార్యక్రమం (20 points formula) ను ప్రారంభించారు.

☆ దీనినే ఇందిరా గాంధీ 20 సూత్రాల కార్యక్రమం లేదా ప్రధాన మంత్రి 20 సూత్రాల కార్యక్రమం అని పిలుస్తారు.

అభివృద్ధి కార్యక్రమాలు:

1. MNP : 1974 **(Minimum Needs Programme)**

కనీస అవసరాల కార్యక్రమం

☆ పేదరిక నిర్మూలనకు గ్రామీణ ప్రజల ఆదాయ స్థాయిని పెంచుతూనే గ్రామాలలో కనీస అవసరాలైన త్రాగునీరు, విద్యా, వైద్యం, రహదారులు, పారిశుధ్యంలను కల్పిస్తారు.

2. DDP : 1977-78 **(Desert Development Programme)**

ఎడారి ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమం

☆ రాజస్థాన్, కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ వంటి 7 రాష్ట్రాలలోని 36 జిల్లాల్లో పర్యావరణ సమతుల్యంతో పాటు భూ సామర్థ్యం, నీటి పారుదలను పెంచడానికి సామాజిక అడవుల పెంపకం, పచ్చిక బయళ్ళ పెంపకం, వాటర్ షెడ్‌ల నిర్మాణం వంటి పనులు చేపడతారు.

☆ ప్రారంభంలో పూర్తి కేంద్ర ప్రభుత్వ నిధులతో అమలు పరచబడిన ఈ పథకాన్ని 1995-96 నుండి నిధులను కేంద్ర, రాష్ట్రాలు 75:25 నిష్పత్తిలో భరిస్తున్నాయి.

☆ ఈ పథకంలో ఆంధ్రప్రదేశ్ నుండి ఎంపిక చేయబడిన ఏకైక జిల్లా అనంతపురం.

3. **అంత్యోదయ కార్యక్రమం (1977)**

☆ గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేదలు (Poorest of the poor) ఆర్థిక స్వతంత్రాన్ని సాధించుట కొరకు మొదట రాజస్థాన్‌లోనూ, అనంతరం ఆంధ్రప్రదేశ్‌లోనూ ప్రారంభించబడి ఆ తరువాత దేశ వ్యాప్తంగా అమలులోకి వచ్చింది.

4. **FFWS : 1977 (Food for Work Scheme)**
**పనికి ఆహార పథకం**

☆ గ్రామీణ పేదరికాన్ని నిర్మూలించుటకు, ఆహార భద్రతను కల్పించుటకు వేతనంతో కూడిన ఉపాధి కార్యక్రమంగా 1977లో FFWS ను మొదట రాజస్థాన్‌లో ప్రారంభించి అనంతరం దేశ వ్యాప్తంగా అమలు చేశారు.

☆ వ్యవసాయదారులకు, వ్యవసాయ కూలీలకు పని కల్పించి వేతనాన్ని ఆహార ధాన్యాల రూపంలో రోజుకు 2 1/2 kg ల బియ్యం గానీ, గోధుమలు గానీ అందజేస్తారు.

☆ నీటి పారుదల, రోడ్లు ఇతర సామాజిక ఆస్తులను నిర్మించుటకు నిధులను పూర్తిగా కేంద్రమే భరిస్తుంది.

☆ 1980లో దీనిని కొద్ది మార్పులతో NREP (National Rural Employment Program) గా మార్చారు.

☆ కానీ 2001 ఫిబ్రవరి నుండి FFWP (Food For Work Program) పేరుతో తాత్కాలికంగా అమలులోకి వచ్చి 2004, నవంబర్ 14 నుండి NFFWP (National Food For Work Program) జాతీయ పనికి ఆహార పథకంగా శాశ్వతంగా అమలు అవుతూ 2006, ఫిబ్రవరి 2 నుండి NREGS/P (National Rural Employment Guarantee Scheme) లో అంతర్భాగంగా మారింది.

## 6వ పంచవర్ష ప్రణాళిక

☆ ప్రణాళిక కాలం : 1980 - 85

☆ 5వ ప్రణాళికను జనతా ప్రభుత్వం ఒక సం॥ ముందుగానే రద్దు చేసి 6వ ప్రణాళికను 1978 నుండి నిరంతర ప్రణాళిక పద్ధతిలో ప్రారంభించింది. ఇది 1980 వరకు అమలైంది.

☆ 1978-80 వరకు భారత్‌లో నిరంతర ప్రణాళిక కాలం. 6వ ప్రణాళిక 1978-80 వరకు నిరంతర ప్రణాళిక పద్ధతిలో ఒకసారి 1980-85 వరకు పంచవర్ష ప్రణాళిక పద్ధతిలో మరొకసారి ఇలా రెండుసార్లు ప్రకటించబడింది.

☆ ప్రాధాన్యత అంశం : ఉపాధి కల్పన, సాంకేతిక స్వావలంబన (నిరుద్యోగ నిర్మూలన)

☆ వృద్ధి రేటు లక్ష్యం : 5.2%

☆ అంచనా వ్యయం & వాస్తవ వ్యయం : 1,09,292 కోట్లు

☆ అధిక వ్యయం చేసినది :

| | |
|---|---|
| 1. శక్తి | : 28.1% |
| 2. పరిశ్రమలు & ఖనిజాలు | : 15.5% |
| 3. సాంఘిక సేవలు | : 14.6% |

**ఫలితం :**

☆ సాధించిన వృద్ధి రేటు : 5.54% (Success)
తలసరి ఆదాయ వృద్ధి రేటు : 3.2%

☆ 1980లో 6 వాణిజ్య బ్యాంకులను జాతీయం చేశారు. 1985 జూలై 12న NABARD ను స్థాపించారు.

1. **TRYSEM : 1979**
**(Training to Rural Youth for Self Employment)**
**గ్రామీణ యువకుల స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమం**

☆ దారిద్ర్య రేఖ దిగువన వున్న గ్రామీణులలో విద్యావంతులైన 18-35 సం॥ యువకులకు స్వయం ఉపాధి కోసం స్టైఫండ్‌తో కూడిన శిక్షణ ఇస్తారు. 1979, ఆగస్టు 15 నుండి ప్రకటింపబడిన ఈ పథకం IRDP తో అనుసంధానం చేయబడి శిక్షణ పూర్తి చేసుకున్న యువకులకు DRDA (District Rural Development Agency) (జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ) ద్వారా సబ్సిడీతో కూడిన ఋణ సౌకర్యం కల్పించబడుతుంది. దీనికయ్యే వ్యయాన్ని కేంద్ర రాష్ట్రాలు 50 : 50 నిష్పత్తిలో భరిస్తాయి.

☆ 1999, ఏప్రిల్ 1 నుండి TRYSEM ను SGSY Swarna Jayanthi Gram Swarozgar Yojana లో విలీనం చేశారు.

2. **NREP : 1980, October 2nd**
**(National Rural Employment Programme)**
**జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమం**

☆ ఉద్యమిత్వ లక్షణాలు లేని గ్రామీణ పేదవారికి వేతన ఉద్యోగిత కల్పించి గ్రామీణుల ఆదాయాలను మరియు పోషకాహార స్థితిని మెరుగుపరుచుటకు గతంలో వున్న FFWS కు కొద్ది మార్పులతో (NREP)ని ప్రారంభించారు.

- ☆ 50% నిధులను కేంద్రం ఆహార ధాన్యాల రూపంలో అందజేస్తుంది.
- ☆ ఈ పథకం ద్వారా గ్రామీణ సామాజిక ఆస్తులను, మౌళిక సదుపాయాలను కల్పిస్తారు.
- ☆ పని దినాలలో సగం వేతనం ఆహార ధాన్యాల రూపంలో మిగిలినది నగదు రూపంలో చెల్లిస్తారు.
- ☆ 1989లో NREP ని RNEGP ని కలిపి JRY ని ప్రారంభించారు.

### 3. IRDP : 1980, October 2nd

**(Integrated Rural Development Programme)**

**సమీకృత / ఏకీకృత / సమగ్ర / సంఘటిత గ్రామీణాభివృద్ధి కార్యక్రమం**

- ☆ గ్రామీణ పేదరికంపై ప్రత్యక్ష ప్రభావం చూపే విధంగా గ్రామీణ ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరిచి వారిని BPL స్థాయిని దాటించి ఆదాయ స్థాయిని పెంచడానికి స్వయం ఉపాధి కొరకు బ్యాంకులు మరియు ద్రవ్య సంస్థల ద్వారా సబ్సిడీతో కూడిన ఋణాలు ఇచ్చుటకు గ్రామీణ పేదరిక నిర్మూలన కార్యక్రమాలన్నింటినీ ఒకే వ్యవస్థ ద్వారా అమలు చేస్తూ మొట్టమొదట 1978-79లో 2300 Block లలో ప్రారంభించి 1980, అక్టోబర్ 2 నుండి దేశ వ్యాప్తంగా IRDP ని అమలులోకి తెచ్చారు.
- ☆ 6వ ప్రణాళికలో అతి ప్రధానమైన ఈ ఉపాధి హామీ పథకానికి అయ్యే వ్యయాన్ని కేంద్ర - రాష్ట్రాలు 50 : 50 నిష్పత్తిలో భరిస్తాయి.
- ☆ 1999, ఏప్రిల్ 1 నుండి IRDP ని SGSY లో విలీనం చేశారు.

### 4. DWCRA : 1982, Sept.

**(Development of Women and Child in Rural Areas.)**

**గ్రామీణ మహిళల & శిశువుల అభివృద్ధి కార్యక్రమం**

- ☆ గ్రామీణ మహిళల, శిశువుల జీవనంలో గుణాత్మకమైన మార్పు తేవడం కోసం ఉత్పాదక విషయాలలో స్త్రీలకు శిక్షణను ఇవ్వడం వారికి స్వయం ఉపాధిని కల్పించడం ద్వారా మహిళల సామాజిక, ఆర్థిక జీవన స్థాయిని పెంచడం కోసం IRDP లో అంతర్భాగంగా DWCRA ను ప్రారంభించారు.
- ☆ 10-15 మంది మహిళలు ఒక బృంధంగా ఏర్పడితే వారి స్వయం ఉపాధి కోసం 25,000/- వరకు Revolving Fund ను ఏర్పాటు చేస్తారు మరియు సబ్సిడీతో కూడిన ఋణ సౌకర్యాన్ని కల్పిస్తారు.
- ☆ గ్రామాలలో శిశు అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేస్తారు.
- ☆ ఈ పథకం ప్రారంభంలో 25% నిధులను UNISEF వారు సమకూర్చగా అనంతరం కేంద్ర, రాష్ట్రాలు 50:50 నిష్పత్తిలో నిధులను భరిస్తున్నాయి.
- ☆ DWCRA గ్రూపుల సంఖ్య దృష్ట్యా సంయుక్త ఆంధ్రప్రదేశ్ దేశంలో 1వ స్థానంలో ఉండేది.
- ☆ 1999, ఏప్రిల్ 1 నుండి DWCRAను SGSYలో విలీనం చేశారు.

### 5. RLEGP : 1983

**(Rural Landless Employment Guarantee Programme)**

**భూమి లేని గ్రామీణుల ఉపాధి హామీ పథకం**

- ☆ భూమి లేని గ్రామీణ కుటుంబాలలో ఒకరికి సం॥లో 100 రోజుల పాటు పని కల్పించుటకు RLEGP ని ప్రారంభించారు.
- ☆ పని కావల్సినవారు తమ తహసీలు ఆఫీసులో పేరు నమోదు చేసుకుంటే 15 రోజులలోపల తమ నివాసానికి 5 కి.మీ పరిధిలోపల పని కల్పిస్తూ బలహీన వర్గాల గృహ నిర్మాణ, రోడ్ల నిర్మాణం, సామాజిక అడవుల పెంపకం వంటి పనులను పూర్తి కేంద్ర ప్రభుత్వం నిధులతో చేపడతారు.
- ☆ నిధుల కొరత వలన ఈ పథకంలో హామీ అనే భాగం అమలు కాలేదు.
- ☆ 1989లో RLEGP ని NREP తో కలిపి JRY గా మార్చారు.

### 5. SEEUY : 1983

**(Self Employment for Educated Urban Youth)**

**పట్టణ విద్యావంతులైన యువకుల స్వయం ఉపాధి పథకం.**

- ☆ 10,000 లోపు జనాభా గల పట్టణాలలోని 10,000/- లోపు సంవత్సరిక ఆదాయం గల 18-35 సం॥ పట్టణ విద్యావంతులైన నిరుద్యోగ యువకులకు కేంద్ర ప్రభుత్వం సహాయంతో 25% సబ్సిడీతో కూడిన ఋణాల నిచ్చి స్వయం ఉపాధిని కల్పిస్తారు.

## 7వ పంచవర్ష ప్రణాళిక

- ☆ ప్రణాళిక కాలం : 1985 - 90
- ☆ ప్రణాళిక వ్యూహం : వకీల్ బ్రహ్మానంద్‌ల వేతన వస్తువుల వ్యూహం

☆ ప్రాధాన్యత అంశం : ఆహారం, ఉత్పత్తి, ఉద్యోగితలను పెంచడం ద్వారా దారిద్ర్య నిర్మూలన మరియు వృద్ధి, ఆధునీకరణ, సామాజిక న్యాయ విదేశీ వ్యాపారంలో స్వావలంబన

☆ వృద్ధిరేటు లక్ష్యం : 5%

☆ అంచనా వ్యయం : 1,80,000 కోట్లు

☆ వాస్తవ వ్యయం : 2,18,730 కోట్లు

☆ అధిక వ్యయం చేసినది

1. శక్తి : 28.1%

2. సాంఘీక సేవలు : 18%

3. రవాణా & సమాచారం : 17.4%

☆ అధిక కేటాయింపుల దృష్ట్యా (31%) 7వ ప్రణాళికను శక్తి ప్రణాళికగా పిలుస్తారు.

☆ 7వ ప్రణాళికను దీర్ఘదర్శి ప్రణాళికగా రూపొందించారు.

**ఫలితం :**

☆ సాధించిన వృద్ధి రేటు : 6% (Success )

తలసరి ఆదాయ వృద్ధి రేటు : 3.7%

**అభివృద్ధి కార్యక్రమాలు:**

**1. IAY : 1985-86**

**(Indira AAwas Yojana)**

**ఇందిరా ఆవాస్ యోజన**

☆ SC, ST లు వెట్టి చాకిరీ నుండి విముక్తులైనవారు, వితంతువులు, పేదవారికి ఇంటి వసతిని కల్పించుటకు RLEGP తో భాగంగా IAY ప్రారంభంచబడింది.

**2. SEPUP : 1986, Sept**

**(Self Employment Programme for Urban Poor)**

**పట్టణ పేదల స్వయం ఉపాధి పథకం**

☆ 10,000 కన్నా ఎక్కువ జనాభా గల పట్టణాలలో నివశించే పేదల స్వయం ఉపాధి కోసం 25% సబ్సిడీతో కూడిన ఋణ సదుపాయాన్ని కల్పిస్తారు.

☆ 1992-93 నుండి దీనిని NRY లో విలీనం చేశారు.

**3. CAPART : 1986, Sept 1st**

**(Council for Advancement of People's Action and Rural Technology)**

☆ గ్రామీణ ప్రాంతాల సౌభాగ్యం కొరకు వివిధ కార్యక్రమాలను చేపట్టే స్వచ్ఛంద సేవా సంస్థలకు 25 లక్షల వరకు నిధులను సమకూరుస్తూ సహాయపడే సంస్థ.

☆ ఇది ఢిల్లీ ప్రధాన కేంద్రంగా గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో పని చేస్తుంది.

**4. MWS : 1988**

**(Million Wells Scheme)**

☆ గ్రామీణ ప్రాంతాలలో చిన్నరైతులు, ఉపాంత రైతులు, SC, ST లు వెట్టి చాకిరి విముక్తులకు నీటి పారుదల వసతులను కల్పించుటకు million బావులను ఉచితంగా త్రవించే కార్యక్రమం.

☆ దీనికయ్యే ఖర్చును కేంద్రం – రాష్ట్రాలు 80 : 20 నిష్పత్తిలో భరిస్తాయి.

☆ 1999, ఏప్రిల్ 1 నుండి MWS ను SGSY లో విలీనం చేశారు.

**5. JRY - 1989, Apr 1st**

**(Jawahar Rojgar Yojana)**

☆ గ్రామీణ ప్రాంతాలలో మౌళిక సదుపాయాలను కల్పిస్తూ వేతన ఉద్యోగిత ద్వారా ప్రతి గ్రామ పంచాయితీలో 440 కుటుంబాలలో కనీసం కుటుంబానికి ఒకరికి సం॥లో 100 రోజులు పని కల్పిస్తూ, సామాజిక ఆస్తులను నిర్మిస్తూ గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను పెంచడానికి గతంలో వున్న NREP, RLEGP పథకాలను కలుపుతూ JRY ని ప్రారంభించారు.

☆ దీనికయ్యే వ్యయాన్ని కేంద్ర, రాష్ట్రాలు 80 : 20 నిష్పత్తిలో భరిస్తాయి.

☆ నిధులు నేరుగా గ్రామ పంచాయితీలకే అందజేస్తారు.

☆ వేతన ఉపాధిని అందించడంలో మహిళలకు 30% రిజర్వేషన్ వర్తింపజేస్తారు.

☆ 1999లో కేంద్ర రాష్ట్రాల నిధుల వాటాను 75 : 25గా మారుస్తూ JRY ని JGSY (Jawahar Grama Samrudhi Yojana) గా మార్చారు.

☆ 2001 సెప్టెంబర్‌లో JGSY ని EAS ని కలిపి SGRY గా మార్చారు.

**6. NRY : 1990**

**(Nehru Rojgar Yojana)**

☆ పట్టణ పేదలు, నిరుద్యోగులకు స్వయం ఉపాధి, వేతన ఉపాధి గృహ వసతిని, కల్పించి వారి జీవన పరిస్థితులను మెరుగుపరుచుటకు NRY ని 1989లో JRY తో పాటుగా ప్రకటించి 1990 నుండి అమలు చేస్తున్నారు. ఇది 3 పథకాల కలయిక. అవి:

1. చిన్న వ్యాపారులను ప్రోత్సహించుటకు Scheme of Urban Micro Enterprises

2. వేతనంతో కూడిన ఉపాధిని కలిస్తూ సామాజిక ఆస్తులను నిర్మించుటకు Scheme of Wage Employement

3. గృహవసతిని కల్పించుటకు మరియు మెరుగుపరుచుటకు Scheme of housing and shelter upgradation.

☆ NRY ని 1997, డిసెంబర్ 1 నుండి SJSRY (Swarna Jayanthi Shehari Rojgar Yojana) గా మర్చారు.

## 8వ పంచవర్ష ప్రణాళిక

☆ ప్రణాళిక కాలం : 1992, ఏప్రిల్ 1 నుండి 1997, మార్చి 31

☆ రాజకీయ అస్థిరత్వం, ఆర్థిక సంక్షోభం కారణంగా భారత్‌లో 1990–92 మధ్య పంచవర్ష ప్రణాళిక అమలు కాలేదు. వార్షిక ప్రణాళికలు అమలు చేశారు. కానీ ఇది అధికారిక ప్రణాళిక సెలవు కాదు.

(భారత్‌లో ప్రణాళిక సెలవు 1966–69 మాత్రమే. భారత్‌లో వార్షిక ప్రణాళికల కాలం 1966–69 & 1990–92 భారత్‌లో నిరంతర ప్రణాళిక కాలం 1978–80)

☆ 8వ ప్రణాళికను సూచనాత్మక ప్రణాళికగా (Indicative Plan) రూపొందించారు.

☆ 8వ ప్రణాళిక సరళీకృత ఆర్థిక విధానాలు (ఆర్థిక సంస్కరణలు)లో భాగంగా ప్రైవేటు రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ అమలు చేయబడింది.

☆ ప్రాధాన్యత అంశం : మానవ వనరుల అభివృద్ధి & ఉపాధి కల్పన, గ్రామీణాభివృద్ధి

☆ వృద్ధిరేటు లక్ష్యం : 5.6%

☆ అంచనా వ్యయం : 3,61,000 కోట్లు

☆ వాస్తవ వ్యయం : 4,34,100 కోట్లు

☆ అధిక వ్యయం చేసినది

1. శక్తి : 26.6%

2. రవాణా & సమాచారం : 18.4%

3. సాంఘీక సేవలు : 18.2%

**ఫలితం :**

☆ సాధించిన వృద్ధి రేటు : 6.7%

తలసరి ఆదాయ వృద్ధి రేటు : 4.6%

☆ భారత ప్రణాళికలన్నింటిలో అత్యంత విజయవంతమైన ప్రణాళిక 8వ ప్రణాళిక

అభివృద్ధి కార్యక్రమాలు:

**1. SITRA : 1992 - July**

**(Supply of Improved Toolkits to Rural Artisans.)**

☆ గ్రామీణ ప్రాంతాలలోని చేతి వృత్తుల వారు వారి ఉత్పత్తుల నాణ్యతను పెంచుకొని అధిక ఆదాయాన్ని పొందుటకు ఆధునిక పనిముట్లను పంపిణీ చేసే కార్యక్రమం.

☆ ప్రారంభంలో IRDP లో అంతర్భాగంగా వున్న దీనిని 1999, ఏప్రిల్ 1 నుండి SGSYలో విలీనం చేశారు.

**2. EAS : 1993**

**(Employment Assurance Scheme)**

**ఉపాధి హామీ పథకం**

☆ దేశంలో మొట్టమొదటి సారిగా 1972–73లో మహారాష్ట్రలో ప్రారంభించబడిన Employment Guarantee Scheme of Maha Rastra ను ఆదర్శంగా తీసుకొని కేంద్ర రాష్ట్రాలు 75:25 నిష్పత్తిలో నిధులు సమకూర్చే విధంగా EAS ను ప్రారంభించారు.

☆ ఆశక్తి గల గ్రామీణులకు సం॥లో 100 రోజులకు తగ్గకుండా లాభదాయకమైన ఉపాధిని కల్పించే ఈ పథకాన్ని DRDA వారు అమలు చేస్తారు.

☆ 2001 సెప్టెంబర్ 25 నుండి EASను JGSY తో కలిపి SGRY గా మార్చారు.

**3. MSY : 1993, Oct 2nd**

**(Mahila Samvrudhi Yojana)**

**మహిళ సమృద్ధి యోజన**

☆ గ్రామీణ మహిళలలో పొదుపు ప్రవృద్ధిని పెంచి వారికి ఆర్థిక భద్రతను కల్పించి అభివృద్ధి పరుచుటకు MSY ప్రారంభించబడింది.

☆ 18 సం॥ వయస్సు దాటిన మహిళలు తమ దగ్గరలోని Post Office లో రోజుకు 1/- కు తగ్గకుండా పొదుపు చేసి ఆ డబ్బును సం॥ కాలం పాటు నిల్వ ఉంచితే కేంద్ర ప్రభుత్వం 25% ప్రోత్సాహకాన్ని జమ చేస్తుంది.

☆ 2001 జూలై 12 నుండి MSY ని MSSY గా పేరు మార్చారు. Mahila Swayam Sidda Yojana

**4. PMRY : 1993, Oct 2nd**

**(Prime Minister Rojgar Yojana)**

☆ విద్యావంతులైన నిరుద్యోగ యువకులకు స్వయం ఉపాధిని ఒక లక్ష నుండి 2 లక్షల వరకు (Partners ఉంటే 10 lakhs వరకు) ఋణాలను మంజూరు చేస్తారు.

☆ సంస్థ స్థాపనకయ్యే వ్యయంలో 5% లబ్ధిదారుడు భరించాలి. 15% subsidy ఉంటుంది. ఒకరికి subsidy గరిష్ఠంగా రూ. 15,000/-

☆ లబ్ధిదారుల ఎంపికలో SC, ST లకు 22.5%, BC లకు 27% రిజర్వేషన్ కల్పిస్తారు.

☆ 2008లో PMRYని PMEGP (Prime Minister Employment Generation Programme) గా మార్చారు.

**5. MPLADS : 1993, Dec 23rd**

**(Members of Parliament Local Area Development Scheme)**

☆ MP లకు తమ నియోజక వర్గ అభివృద్ధి కొరకు సం॥నికి ఒక కోటి రూ॥ కేటాయించే ఈ పథకంలో నిధులను 1998 నుండి 2 కోట్లకు, 2011 నుండి 5 కోట్లకి పెంచారు.

☆ ఒక పనికి ప్రస్తుతం 50 లక్షలకు మించకుండా (1st లో 10 lakhs కు మించకుండా) MP సిఫారసు చేస్తే నిధులను జిల్లా కలెక్టర్ మంజూరు చేస్తారు.

☆ ఈ పథకం పై వచ్చిన వివాదాల కారణంగా 2010 ఫిబ్రవరి నుండి రద్దు చేస్తున్నట్లుగా ప్రభుత్వం ప్రకటించినప్పటికి సుప్రీంకోర్టు జోక్యంతో ఇప్పటికి అమలులోనే ఉంది.

**6. NMMS : 1995, Aug 15th**

**(National Mid-day Meals Scheme)**

**జాతీయ మధ్యాహ్న భోజన పథకం**

☆ ప్రభుత్వ పాఠశాలలో నమోదు నిష్పత్తిని, హాజరు శాతాన్ని పెంచుతూ, పిల్లలలో పోషకాహార స్థితిని మెరుగుపరుచుటకు మరియు సమానత్వపు భావనను కల్పించుటకు ఈ పథకాన్ని ప్రారంభించారు.

☆ 1 నుండి 8వ తరగతి వరకు చదివే పిల్లలకు రోజుకు 450 కేలరీల నుండి 700 కేలరీల వరకు శక్తిని ఇవ్వగలిగే ఆహారాన్ని మధ్యాహ్న భోజన సమయంలో పాఠశాలలో ఉచితంగా అందజేస్తారు.

**7. NSAP : 1995, Aug 15th**

**(National Social Assistance Programme)**

**జాతీయ సామాజిక సహాయక పథకం**

☆ ఆర్థిక సహాయం అందించడం ద్వారా దేశ వ్యాప్తంగా పేదలకు సాంఘీక భద్రతను అందించే కార్యక్రమం ఇది.

☆ దీనిలో భాగంగా ఏదిక్కు లేని (Destitute) 65 సం॥ దాటిన పేద వృద్ధులకు నెలకు రూ. 200/- చొప్పున పెంక్షన్ ఇచ్చే National Old-Age Pension Scheme అమలు పరచబడింది.

**8. GKY : 1997, Feb**

**(Ganga Kalyan Yojana)**

☆ రైతులకు నీటి పారుదల వసతిని కల్పించుటకు లేదా మెరుగు పరుచుట కొరకు సబ్సిడీతో కూడిన ఋణ సౌకర్యాన్ని కల్పిస్తారు.

☆ కేంద్ర-రాష్ట్రాలు లు 80 : 20లో భరిస్తారు.

☆ 1999 నుండి GKY ని SGSY లో విలీనం చేశారు.

## 9వ పంచవర్ష ప్రణాళిక

☆ ప్రణాళిక కాలం : 1997 - 2002

☆ ప్రాధాన్యత అంశం : సాంఘీక న్యాయంతో కూడిన అభివృద్ధి (Growth with distributive justice )

☆ వృద్ధిరేటు లక్ష్యం : 6.5% (మొదట 7% గా నిర్ణయించారు)

☆ అంచనా వ్యయం : 8,59,200 కోట్లు

☆ వాస్తవ వ్యయం : 9,41,041 కోట్లు

☆ అధిక వ్యయం చేసినది

1. రవాణా & సమాచారం : 25.1%
2. శక్తి : 23.3%
3. సాంఘీక సేవలు : 20.1%

**ఫలితం :**

☆ సాధించిన వృద్ధి రేటు : 5.6%

☆ తలసరి ఆదాయ వృద్ధి రేటు : 3.4%

**9వ ప్రణాళిక ఇతర లక్ష్యాలు - సాధించినవి**

1. GDP లో పొదుపు రేటు లక్ష్యం : 26%
   సాధించినది : 23.3%
2. GDPలో పెట్టుబడి రేటు లక్ష్యం : 28.2%
   సాధించినది : 24.2%

3. ఎగుమతుల వృద్ధిరేటు లక్ష్యం : 11.8%

సాధించినది : 5.6%

4. దిగుమతుల వృద్ధి రేటు లక్ష్యం : 10.8%

సాధించినది : 4.1%

5. ICOR లక్ష్యం : 5.35%

సాధించినది : 4.53%

**ICOR - Incremental Capital Output Ratio**

**మూలధన ఉత్పాదక వృద్ధి నిష్పత్తి**

☆ అదనపు మూలధనం వల్ల అదనంగా వచ్చిన ఉత్పత్తికి మధ్యగల నిష్పత్తినే ICOR అంటారు.

$$ICOR = \frac{\Delta K}{\Delta O}$$

$$COR = \frac{K}{O}$$

☆ మూలధన ఉత్పాదక వృద్ధి నిష్పత్తి

= మూలధనంలో పెరుగుదల / ఉత్పత్తిలో పెరుగుదల

☆ ICOR ను ఎంత తగ్గించగలిగితే అంత అనుకూలం.

☆ ఒక దేశంలో ఆర్థికాభివృద్ధి జరుగుతున్నప్పుడు సాధారణంగా ICOR క్రమంగా తగ్గుతూ వుంటుంది.

**అభివృద్ధి కార్యక్రమాలు:**

1. **SJSRY : 1997, Dec 1st**

**(Swarna Jayanthi Shehari Rojgar Yojana)**

☆ NRY లాంటి పట్టణ ప్రాంత ఉపాధి మరియు అభివృద్ధి కార్యక్రమాలన్నింటినీ కలిపి SJSRY ని ప్రారంభించాయి

☆ పట్టణ ప్రాంత నిరుద్యోగులకు, అల్ప ఉద్యోగులకు ఈ పథకం క్రింద స్వయం ఉపాధిని మరియు వేతన ఉపాధిని కల్పిస్తారు.

☆ దీనికయ్యే వ్యయాన్ని కేంద్ర : రాష్ట్రాలు 75:25 నిష్పత్తిలో భరిస్తాయి.

☆ లబ్ధిదారుల ఎంపికలో మహిళలకు 30%, వికలాంగులకు 3%, SC, ST లకు ఆయా పట్టణ జనాభాలో వారి నిష్పత్తిని బట్టి రిజర్వేషన్ వర్తింపజేస్తారు.

☆ దీనిని 2014, జనవరిలో NULM (National Urban Livelyhood Mission) జాతీయ పట్టణ జీవనోపాధి కార్యక్రమంగా మార్చారు.

2. **SGSY : 1999, Apr 1st**

**(Swarna Jayanthi Grama Swarojgar Yojana)**

☆ గతంలో వున్న IRDP, TRYSEM, DWCRA SITRA, MWS, GKY పథకాలన్నింటినీ స్వయం ఉపాధి పథకాలుగా మార్చుతూ వీటన్నింటి కలయికగా SGSY ను ప్రారంభించారు.

☆ నిధులను కేంద్ర – రాష్ట్రాలు 75 : 25 నిష్పత్తిలో భరిస్తాయి.

☆ లబ్ధిదారులకు 30%-50% వరకు సబ్సిడి గల రుణాలను బ్యాంకుల ద్వారా అందజేస్తారు.

☆ లబ్ధిదారుల ఎంపికలో SC, ST లకు 50%, మహిళలకు 40%, వికలాంగులకు 3% రిజర్వేషన్ కల్పిస్తారు.

☆ ఈ పథకం యొక్క అమలును DRDA వారు పర్యవేక్షిస్తారు.

☆ 2011లో దీనిని NRLM (National Rural Livelyhood Mission) జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ (లేదా) ఆ జీవిక పథకంగా మార్చారు.

3. **PMGY : 2000, Apr 1st**

**(Prime Minister Gramodhaya Yojana)**

☆ గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యం గల ఆరోగ్యం, ప్రాథమిక విద్య, త్రాగునీరు, గృహవసతి, గ్రామీణ రోడ్లు అనే 5 అంశాల అభివృద్ధి ద్వారా గ్రామీణ ప్రజల జీవన స్థితి గతులను మెరుగుపరుచుటకు 100% కేంద్ర ప్రభుత్వ నిధులతో కృషి చేస్తారు.

4. **PMGSY : 2000, Oct 2nd**

**(Pradhana Mantri Gram Sadak Yojana)**

☆ 500 జనాభాను మించిన గ్రామాలన్నింటినీ అనుసంధానం చేయుటకు గ్రామీణ రహదారుల అభివృద్ధి కోసం 2000, అక్టోబర్ 2న ప్రకటించి 2001, డిసెంబర్ 25 నుండి అమలులోకి తెచ్చారు.

5. **SGRY : 2000, Sept 25th**

**(Sampoorna Grameena Rojgar Yojana)**

☆ అప్పటికే అమలులో వున్న JGSY, EAS లను కలుపుతూ SGRY ని ప్రారంభించారు.

☆ అదనంగా వేతన ఉపాధిని కల్పిస్తూ ఆహార భద్రతను కల్పించడం కోసం గ్రామ పంచాయితీల ఆధ్వర్యంలో శాశ్వత ఆస్తులు నిర్మిస్తారు.

☆ 50% నిధులను కేంద్ర ప్రభుత్వం ఆహార ధాన్యాల రూపంలో అందజేస్తుంది.

☆ ఈ పథకానికయ్యే వ్యయాన్ని కేంద్ర – రాష్ట్రాలు 75:25 నిష్పత్తిలో భరిస్తాయి.

☆ 2006, అక్టోబర్ 2 నుండి SGRY ని NREGS లో అంతర్భాగంగా అమలు పరుస్తున్నారు.

6. **VAMBAY : 2001, Dec**

**(Valmiki Ambedkar Avas Yojana)**

☆ పట్టణ ప్రాంత మురికి వాడల వారికి గృహాలు, సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం ద్వారా పట్టణాలలో ఆరోగ్యాన్ని, పర్యావరణ నాణ్యతను పెంచుటకు VAMBAY కార్యక్రమాన్ని అమలు చేశారు.

☆ దీనికయ్యే వ్యయాన్ని కేంద్ర – రాష్ట్రాలు 50:50 నిష్పత్తిలో భరిస్తాయి.

☆ 2005 నుండి దీనిని JNNURM లో భాగంగా IHSDP (Intergrated Housing & Slum Development Program) గా మార్చారు.

## 10వ పంచవర్ష ప్రణాళిక

☆ ప్రణాళిక కాలం : 2002 – 2007

☆ ప్రాధాన్యత అంశం : వ్యవసాయం, పేదరికం

☆ వృద్ధిరేటు లక్ష్యం : 8%

☆ అంచనా వ్యయం : 15,25,639 కోట్లు

☆ వాస్తవ వ్యయం : 16,18,460 కోట్లు

☆ అధిక కేటాయింపులు

1. శక్తి : 26.5%
2. సాంఘీక సేవలు : 22.8%
3. రవాణా & సమాచారం : 21.3%
4. వ్యవసాయం & నీటిపారుదల : 18.7%
5. పరిశ్రమలు & ఖనిజాలు : 3.9%

**10వ ప్రణాళిక వాస్తవ వ్యయం తీరు**

1. సాంఘీక సేవలు : 27%
2. శక్తి : 22.4%
3. రవాణా & సమాచారం : 21.4%
4. వ్యవసాయం & నీటి పారుదల : 20.2%
5. పరిశ్రమలు & ఖనిజాలు : 4%
6. Science & Technology మరియు పర్యావరణం : 1.8%
7. ప్రభుత్వ పాలన, ప్రత్యేక ప్రాంతాల అభివృద్ధి & ఇతర సేవలు : 3.2%

**10వ ప్రణాళిక ఇతర లక్ష్యాలు**

1. వ్యవసాయరంగ వృద్ధి రేటు లక్ష్యం : 4%
2. పారిశ్రామిక రంగ వృద్ధి రేటు లక్ష్యం : 8.9%
3. సేవారంగ వృద్ధి రేటు లక్ష్యం : 9.4%
4. GDP లో పొదుపు రేటు లక్ష్యం : 26.8%
5. GDP లో పెట్టుబడి రేటు లక్ష్యం : 28.4%
6. ఎగుమతుల వృద్ధి రేటు లక్ష్యం : 12.4%
7. దిగుమతుల వృద్ధిరేటు లక్ష్యం : 17.1%
8. ICOR లక్ష్యం : 3.58%
9. ప్రస్తుత ఖాతా లోటు GDPలో : 1.6% నికి పరిమితం చేయాలి.
10. అక్షరాస్యత రేటును 75%నికి పెంచాలి.
11. అటవీ విస్తీర్ణమును 25%నికి పెంచాలి.
12. పేదరికాన్ని 5% పాయింట్లు తగ్గించాలి.
13. శిశు మరణాల రేటును 45కు తగ్గించాలి
14. ప్రసూతి మరణాల రేటును (లేదా) మాతా మరణాల రేటు ప్రతి 1000కి 2కు తగ్గించాలి. (ప్రతి లక్షకు 200కి తగ్గించాలి)
15. పన్ను GDP నిష్పత్తిని 10.3%నికి పెంచాలి.
16. సగటు వార్షిక ద్రవ్యోల్బణ రేటును 5%నికి మించకుండా చూడాలి.
17. ప్రతి సం॥ సగటున 7.5 బిలియన్ డాలర్ల FDI లను సమీకరించాలి.

**ఫలితం:**

- సాధించిన వృద్ధి రేటు : 7.6%
- తలసరి ఆదాయ వృద్ధి రేటు : 5.9%
- వ్యవసాయ రంగ వృద్ధిరేటు : 3.42%
- పారిశ్రామిక రంగ వృద్ధి రేటు : 8.74%
- సేవారంగ వృద్ధి రేటు : 9.3%
- GDP లో పొదుపు రేటు : 23.31%
- GDP లో పెట్టుబడి రేటు : 28.1%
- ప్రస్తుత ఖాతా లోటు GDP లో : 2.4%
- సగటు వార్షిక ద్రవ్యోల్బణ రేటు : 5.02%
- ICOR : 4.2%

**10వ ప్రణాళిక కాలంలో వార్షిక వృద్ధిరేటు**

- 2002-03 → 3.8%
- 2003-04 → 8.5%
- 2004-05 → 7.7%
- 2005-06 → 9.2%
- 2006-07 → 9.1%
- Plan Avg → 7.6%

అభివృద్ధి కార్యక్రమాలు:

1. **PURA : 2004 Feb 14th**

**(Providing Urban Emilities in Rural Areas )**

**నవ్య గాంధీ నమూనా**

☆ Dr. APJ Abdul Kalam గారి నవ్యగాంధీ నమూనా ఆధారంగా గ్రామాలను ప్రతిష్ఠపరుచుటకు పట్టణాలలోని సౌకర్యాలను గ్రామాలలో కల్పించడం ద్వారా 2020 నాటికి సంపూర్ణ గ్రామీణాభివృద్ధిని సాధించే ఉద్దేశ్యంతో PURA ను ప్రారంభించారు.

☆ కొన్ని Municipality లను ఎంపిక చేసి వాటి చుట్టూ 15 కి.మీ పరిధిలో గల గ్రామాలన్నింటిలో మున్సిపాలిటీ పట్టణ స్థాయి సౌకర్యాలను కల్పిస్తారు.

☆ ఇందుకోసం దేశవ్యాప్తంగా 5000 block లలో ప్రతి block కు 20,000 కోట్ల రూ॥లను ఖర్చు చేయాలని భావించారు.

2. **KGBVY : 2004 - July**

**(Kasturba Gandhi Balika Vidhyalaya Yojana)**

☆ SC, ST, OBC మైనారిటీ వర్గాలకు చెందిన బాలికల కోసం ప్రాథమికోన్నత స్థాయిలో గురుకుల పాఠశాలలను పూర్తి కేంద్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేస్తారు.

3. **RGGVY : 2005, Apr 4th**

**(Rajiv Gandhi Grameena Vidyudikaran Yojana)**

☆ గ్రామీణ పేద కుటుంబాల వారికి ఉచితంగా విద్యుత్ కనెక్షన్స్ ఇవ్వడం ద్వారా ప్రతి ఇంట్లో విద్యుత్ దీపం వెలిగించే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేశారు.

☆ ఇందుకోసం ప్రతి బ్లాక్‌లో ఒక Sub-station ను ఏర్పాటు చేశారు.

4. **JSY : 2005-Apr 11th**

**(Janani Suraksha Yojana)**

☆ దారిద్ర్య రేఖ దిగువన వున్న కుటుంబాలకు చెందిన గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలతో పాటు ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పిస్తారు.

☆ ఆడ శిశువు జన్మిస్తే ఆమె పేరుతో 5000/- బ్యాంకులో డిపాజిట్ చేస్తారు.

5. **NRHM : 2005 - Apr 12th**

**(National Rural Health Mission)**

**జాతీయ గ్రామీణ ఆరోగ్య కార్యక్రమం**

☆ గ్రామీణ ఆరోగ్య స్థాయి అధ్వానంగా గల 18 రాష్ట్రాలలో (వీటిలో United AP లేదు) ప్రజలకు సమర్థవంతమైన ప్రాథమిక ఆరోగ్యాన్ని కల్పించుటకు National Common Minimum Programme లో భాగంగా NRHM ను ప్రారంభించారు.

☆ దీనిలో గ్రామీణ పేద కుటుంబాలకు అవసరమైన ఆరోగ్య సేవలను గుర్తించదగిన స్థాయిలో స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో అందజేస్తారు.

6. **JNNURM : 2005, Dec 3rd**

**(Jawaharlal Nehru National Urban Renewal Mission)**

**జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ పట్టణ పునరుద్ధణ కార్యక్రమం**

☆ పట్టణాల పునరుద్ధణను JNNURM లో అంతర్భాగంగా రెండు పథకాలు ఉన్నాయి.

1. దేశంలో ఎంపిక చేయబడిన 65 పట్టణాలలో 7 సం॥ వ్యవధిలో పేదవారికి కనీస సౌకర్యాలు కల్పించడం కోసం BSUP (Basic Services for Urban Poor)

2. ఇతర పట్టణాలలో గతంలో వున్న VAMBAY ను మార్చుతూ గృహ నిర్మాణం, మురికి వాడల అభివృద్ధి కోసం IHSDP Integrated Housing and Slum Development Programme

JNNURM ను 2015 జూన్ 25న AMRUT గా మార్చారు.

7. **BNY : 2005, Dec 16th**

**(Bharath Nirman Yojana)**

☆ గ్రామీణ అవస్థాపన సౌకర్యాల పెరుగుదలకు A Step towards village (గ్రామాల వైపు అడుగులేద్దాం) అనే నినాదంతో 6 అంశాలను ఎంపిక చేసి మొదటి 4 సం॥లలో 1,74,000 కోట్ల రూ॥ ఖర్చు చేయాలనే నిర్ణయంతో BNYని ప్రారంభించారు.

☆ ఇందులో ఎంపిక చేయబడిన 6 అంశాలు

1. నీటిపారుదల (Irrigation)
2. త్రాగునీరు (Drinking Water)
3. గృహవసతి (Housing)
4. గ్రామీణ రోడ్లు (Rural Roads)
5. టెలిఫోన్ (Telephone)
6. విద్యుత్ (Electricity)

☆ 2012-13 ఆర్థిక సం॥లో BNY కోసం రూ. 58,000 కోట్ల రూ॥లను కేటాయించడం గుర్తించదగిన విషయం.

**8. NREGP / NREGS : 2006, Feb 2nd**

**(National Rural Employment Guarantee Programme / Scheme)**

**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం**

☆ దేశంలో చట్టబద్ధత కలిగిన ఏకైక పథకంగా NREGP ప్రారంభించబడింది.

☆ దీనికి సంబంధించి NREG Act ను 2005, సెప్టెంబర్ 7న చేశారు.

☆ గతంలో వున్న NFFWP, SGRY పథకాలను NREGS కి అంతర్భాగంగా చేస్తూ మొదట ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం జిల్లా బండ్లపల్లి గ్రామంలో అప్పటి ప్రధానమంత్రి డా॥మన్మోహన్‌సింగ్‌చే ప్రారంభించబడింది.

☆ ప్రారంభంలో సంయుక్త ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలలో మొదలై 2008 నాటికి అన్ని జిల్లాలకు (Except Hyd) విస్తరించబడింది.

☆ సంయుక్త ఆంధ్రప్రదేశ్‌లో చెంచులు & ఇతర గిరిజనులకు నెలకు రూ. 1000/- తగ్గకుండా ఆదాయాన్ని కల్పించే ఉద్దేశ్యంతో ఇది అమలుపరచబడింది.

☆ దేశవ్యాప్తంగా 200 జిల్లాలలో మొదలైన ఈ పథకం 2008, ఏప్రిల్ నాటికి దేశంలోని అన్ని జిల్లాలకు (హైదరాబాద్ లాంటి 100% పట్టణ జనాభా గల జిల్లాలు తప్ప) విస్తరింపబడింది.

☆ 2014-15 నాటికి NREGS 652 జిల్లాలలో అమలవుతుంది.

☆ ఉద్యమిత్వ లక్షణాలు లేని గుర్తింపు పొందిన శ్రామికులకు సం॥లో కనీసం 100 రోజులు వేతన ఉపాధిని కల్పించడం ద్వారా గ్రామీణ సామాజిక ఆస్తులను వృద్ధి చేస్తారు.

☆ కూలీలను ఎంపిక చేసేటప్పుడు 1/3వ వంతు మహిళలు ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటారు.

☆ కూలీలుగా పేరు నమోదు చేసుకున్న 15 రోజులలోపు ఉపాధిని కల్పించాలి. పని కల్పించలేకపోతే ప్రభుత్వం హామీగా 50% వరకు వేతనాన్ని నష్టపరిహారంగా చెల్లించాలి. (మొదటి 30 రోజులు - 25%, ఆ తరువాత -50%)

☆ ఈ పథకం యొక్క అమలులో నిర్లక్ష్యం చేసిన అధికారులపై చట్టరీత్యా రూ. 1000/- వరకు జరిమానా విధిస్తారు.

☆ పని కల్పించే స్థలం, కూలీల నివాసానికి 5 కి.మీ దాటితే రవాణా & ఇతర ఖర్చుల కోసం 10% వేతనం అదనంగా చెల్లిస్తారు.

☆ పని దినాల సంఖ్య ప్రారంభంలో సం॥కి 100 రోజులు ఉండగా, క్రమంగా పెంచి 150 రోజులకు చేశారు.

☆ ప్రారంభంలో రోజు వారి వేతనం రూ. 80/- వుండేది. అనంతరం రూ. 100/- కి రూ. 120/-కి, రూ. 140/-కి, 2014 ఏప్రిల్ 01 నుండి రూ. 169/- కి, 2015, ఏప్రిల్ 1 నుండి తెలంగాణ & ఆంధ్రప్రదేశ్‌లలో రూ. 180/- కి, 2016, ఏప్రిల్ 1 నుండి రూ. 194/- కి పెంచారు.

☆ ప్రస్తుతం దేశంలో NREGS నందు ఎక్కువ వేతన రేటు గల రాష్ట్రం - హర్యానా రూ. 250/-/day

తక్కువ వేతన రేటు గల రాష్ట్రం - చత్తీస్‌గడ్ & మధ్యప్రదేశ్ రూ. 159/- /day

☆ నిధులను కేంద్ర, రాష్ట్రాలు 90:10 నిష్పత్తిలో భరిస్తాయి.

☆ పథకాన్ని అమలు చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలది.

☆ 2014-15 నాటికి దేశవ్యాప్తంగా సుమారు 13 కోట్ల Job cards జారీ చేశారు.

☆ NREGS ద్వారా దేశంలో అధిక అభివృద్ధిని సాధించిన రాష్ట్రం - గుజరాత్.

☆ NREGS ద్వారా అధికంగా ఉపాధిని కల్పించిన రాష్ట్రాలు
1. రాజస్థాన్ 2. సంయుక్త ఆంధ్రప్రదేశ్

☆ SC లకు అధికంగా ఉపాధిని కల్పించిన రాష్ట్రం - పంజాబ్

☆ ST లకు అధికంగా ఉపాధిని కల్పించిన రాష్ట్రం - మధ్యప్రదేశ్

☆ మహిళలకు అధికంగా ఉపాధిని కల్పించిన రాష్ట్రం- కేరళ

## 11వ పంచవర్ష ప్రణాళిక

☆ **ప్రణాళిక కాలం :** 2007 - 2012

☆ **ప్రాధాన్యత అంశం :** సమ్మిళితమైన అధిక వృద్ధి (Inclusive High Growth) & వ్యవసాయం, విద్య, వైద్యం

☆ 2007, డిసెంబర్ 19న 11వ ప్రణాళిక ముసాయిదాను NDC ఆమోదించింది.

**ప్రణాళిక ఉద్దేశ్యాలు**

☆ ఈ ప్రణాళిక 7 అంశాలపై విస్తృత దృష్టి (Broad Vision) పెట్టింది. అవి

1. సత్వర వృద్ధిని సాధించుటకు ఉపాధిని కల్పిస్తూ పేదరికాన్ని తగ్గించడం.
2. విద్య, వైద్య సేవలను పేదలకు చేరేలాగా అందించడం.
3. విద్యా నైపుణ్యాలను పెంచడం ద్వారా సాధికారతను సాధించడం.

4. NREGS ను మరింత విస్తరించి ఉపాధి అవకాశాలను పెంపొందించడం.
5. పర్యావరణ స్థితి కొనసాగింపును సాధించడం.
6. లింగ వ్యత్యాసాన్ని తగ్గించడం.
7. పరిపాలన ఉన్నతిని సాధించడం

**ప్రణాళిక లక్ష్యాలు**

☆ ఈ ప్రణాళికకు ప్రణాళిక సంఘం 6 అంశాలకు సంబంధించి 27 Monitarable Targets (సమీక్షించదగిన ప్రత్యేక లక్ష్యాలు/ప్రత్యేక ఉపలబ్ధులు)ను నిర్ణయించింది. ఇందులో ఆదాయం, పేదరికానికి సంబంధించినవి 6

| | |
|---|---|
| 1. పేదరికం, ఆదాయం | 6 |
| 2. ఆరోగ్యం | 5 |
| 3. విద్య | 5 |
| 4. పర్యావరణం | 4 |
| 5. అవస్థాపన | 4 |
| 6. స్త్రీలు & పిల్లలు | 3 |

**వీటన్నింటిలో ముఖ్యమైనవి..**

1. ప్రణాళిక వృద్ధిరేటు లక్ష్యం - 9% ప్రణాళిక చివరి సం॥లో 10% వృద్ధి రేటును సాధించాలి.
   (ఆర్థిక మాంద్యం కారణంగా 11వ ప్రణాళిక సగటు వార్షిక వృద్ధి రేటు లక్ష్యాన్ని 9% నుండి 8.1%నికి, చివరి సం॥పు లక్ష్యాన్ని 10% నుండి 9%నికి తగ్గించారు)
2. ప్రణాళిక కాలంలో తలసరి ఆదాయంలో 7.6% వృద్ధి రేటును సాధిస్తూ రాబోయే 10 సం॥లలో తలసరి ఆదాయాన్ని రెట్టింపు చేయాలి.
3. ప్రణాళిక కాలంలో 58 మిలియన్ల నూతన ఉద్యోగ అవకాశాలను కల్పించాలి.
4. పేదరికాన్ని 10% పాయింట్లు తగ్గించి 2017 నాటికి పేదరికాన్ని 10%నికి పరిమితం చేయాలి.
5. నిరుద్యోగాన్ని 5%నికి తగ్గించాలి.
6. అక్షరాస్యతను 85%నికి చేర్చాలి.
7. స్త్రీ, పురుషుల అక్షరాస్యత మధ్య వ్యత్యాసాన్ని 10% పాయింటు తగ్గించాలి.
8. ఉన్నత విద్యకు చేరేవారి శాతానికి ప్రస్తుతం వున్న 10% నుండి 15%నికి పెంచాలి.
9. School పిల్లల drop out రేటును ప్రస్తుతం ఉన్న 52.2% నుండి 2011-12 నాటికి 20%నికి తగ్గించాలి.
10. శిశు మరణాల రేటును 28కి తగ్గించాలి. (56 నుండి 28కి తగ్గించాలి)
11. ప్రసూతి మరణాల రేటును ప్రతి 1000కి 1కి తగ్గించాలి (ప్రతి లక్షకు 100కి)
12. TFR (Total Fertility Rate) సంతాన సాఫల్యత రేటును 2.1కి తగ్గించాలి.
13. 0-6 సం॥ల బాలబాలికలలో Sex Ratio ను 2011 నాటికి 935కి, 2017 నాటికి 950కి పెంచాలి.
14. 2017 నాటికి శక్తి రంగంలో సామర్థ్యాన్ని 20% పాయింట్లు పెంచుకోవాలి.
15. 2007-నవంబర్ నాటికి దేశంలో అన్ని గ్రామాలకు టెలిఫోన్ సౌకర్యం కల్పించి 2012 నాటికి అన్ని గ్రామాలకు Broad Band Connectivity ని కల్పించాలి.
16. 2009 నాటికి అందరికీ రక్షిత మంచి నీటిని అందించాలి.
17. 2009 నాటికి 1000 జనాభాను మించిన అన్ని ఆవాసాలకు రోడ్డు వసతిని కల్పించాలి.
18. 2012 నాటికి పట్టణ మురుగు నీటి సమస్యను పరిష్కరించి అన్ని నదులను శుభ్రపరచాలి.
19. అటవీ విస్తీర్ణాన్ని 5% పాయింట్లు పెంచుకొని 30%నికి చేర్చాలి.
20. 2012 నాటికి major పట్టణాలలో వాయు నాణ్యత విషయంలో WHO ప్రమాణాలను చేరాలి.

☆ ప్రణాళిక కాలంలో ప్రతి సం॥ సగటున 15 బిలియన్ డాలర్ల FDI లను సమీకరించాలి.

**ఇతర లక్ష్యాలు (స్థూల ఆర్థిక సూచికలు)**

**(Macro Economic Indicators)**

| | | |
|---|---|---|
| ☆ వ్యవసాయరంగ వృద్ధి రేటు లక్ష్యం | : | 4% |
| ☆ పారిశ్రామిక రంగ వృద్ధిరేటు లక్ష్యం | : | 10-11% |
| ☆ సేవారంగ వృద్ధి రేటు లక్ష్యం | : | 9-11% |
| ☆ GDP లో పొదుపు రేటు లక్ష్యం | : | 34.8% |
| ☆ GDPలో పెట్టుబడి రేటు లక్ష్యం | : | 36.7% |
| ☆ ICOR లక్ష్యం | : | 4.1% |

☆ ప్రస్తుత ఖాతాలోటును GDP లో 1.88%కి మించకుండా చూడాలి.

☆ అంచనా వ్యయం : 36,44,718 కోట్లు (10వ ప్రణాళిక కన్నా 120% ఎక్కువ)

☆ 11వ ప్రణాళిక అంచనా వ్యయంలో కేంద్ర ప్రణాళిక వాటా : 59.2%

☆ రాష్ట్రాల ప్రణాళిక వాటా : 40.8%

☆ 11వ ప్రణాళికలో కేంద్ర రాష్ట్రాల వాటాల నిష్పత్తి 59:41

☆ వనరుల కేటాయింపులు :

| | |
|---|---|
| 1. సాంఘీక సేవలు | : 30.3% |
| 2. శక్తి | : 23.4% |
| 3. వ్యవసాయం & నీటిపారుదల | : 18.5% |
| 4. రవాణా & సమాచారం | : 18.3% |
| 5. పరిశ్రమలు & ఖనిజాలు | : 4.2% |

6. పర్యావరణం మరియు Science & Technology : 2.4%

7. ప్రభుత్వ పాలనా, ప్రత్యేక ప్రాంతాల అభివృద్ధి & ఇతర సేవలు : 2.9%

☆ సాంఘీక సేవలు అనగా విద్య, వైద్యం, ఆరోగ్యం, త్రాగునీరు, పారిశుధ్యం, గృహవసతి, పట్టణాభివృద్ధి etc.

☆ ఆర్థిక సేలు అనగా శక్తి, రవాణా & సమాచారం, పరిశ్రమలు & ఖనిజాలు, వ్యవసాయం & నీటిపారుదల etc.

☆ సాంఘీక సేవలలో భాగమైన విద్యకు : 9.5%

ఆరోగ్యంకు : 5%

పట్టణాభివృద్ధి : 4.2% నిధులు కేటాయించారు.

☆ విద్యకు ఇచ్చిన ప్రాధాన్యత దృష్ట్యా 11వ ప్రణాళికను అప్పటి ప్రధానమంత్రి Dr. Manmohan Singh విద్యా ప్రణాళికగా పేర్కొన్నాడు. (10వ ప్రణాళిక కన్నా విద్యకు 125% అధికంగా నిధులు కేటాయించారు.)

☆ **11వ** ప్రణాళిక వాస్తవ వ్యయం : 35,82,767 కోట్లు (అంచనా వ్యయం కన్నా తక్కువ)

☆ ఇందులో

| | | |
|---|---|---|
| సాంఘీక సేవలు | : | 32.7% |
| రవాణా & సమాచారం | : | 18.6% |
| వ్యవసాయం & నీటిపారుదల | : | 18.6% |
| శక్తి | : | 18.2% |
| పరిశ్రమలు & ఖనిజాలు | : | 5.0% |
| పర్యావరణం మరియు Science & Technology | : | 1.9% |
| ప్రత్యేక ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వ పాలన & ఇతర సేవలు | : | 5.0% |

ఫలితం:

| | | |
|---|---|---|
| ☆ సాధించిన వృద్ధి రేటు | : | 7.8% |
| తలసరి ఆదాయ వృద్ధి రేటు | : | 6.0% |
| వ్యవసాయ రంగ వృద్ధి రేటు | : | 3.0% |
| పారిశ్రామిక రంగ వృద్ధి రేటు | : | 7.4% |
| సేవారంగ వృద్ధి రేటు | : | 10.0% |

☆ 11వ ప్రణాళిక కాలంలో వార్షిక వృద్ధి రేటు

| | | |
|---|---|---|
| 2007–08 | : | 10.1% |
| 2008–09 | : | 3.0% |
| 2009–10 | : | 8.1% |
| 2010–11 | : | 9.8% |
| 2011–12 | : | 6.5% |

అభివృద్ధి కార్యక్రమాలు:

**1. RSBY : 2007, Oct 1st**

**(Rashtriya Swasth Bheema Yojana)**

☆ అవ్యవస్థీకృత రంగంలో పనిచేసే BPL కుటుంబాలకు సం॥నికి 30,000/- వరకు ఆరోగ్య భీమా (Health Insurance) కల్పిస్తారు.

☆ ప్రతి కుటుంబానికి సం॥నికి రూ. 750/- ప్రీమియం వుంటుంది. దీనిని 75:25 నిష్పత్తిలో కేంద్ర రాష్ట్రాలు Health Insurance Company కి చెల్లిస్తాయి.

☆ లబ్ధిదారులకు ఒక Smart Card ఇవ్వబడుతుంది. దీనితో వారు నగదు లేకుండానే గుర్తింపు పొందిన Hospitals నుండి ఆరోగ్య సేవలను పొందవచ్చు.

**2. AABY : 2007, Oct 2nd**

**(Aam Admi Bheema Yojana)**

☆ గ్రామీణ ప్రాంతాలలో భూమి లేని పేద కుటుంబ యజమానులకు రూ. 75,000/- వరకు భీమా కల్పిస్తారు.

☆ సం॥నికి ఒక వ్యక్తికి రూ. 200/- Premium వుంటుంది. దీనిని కేంద్ర – రాష్ట్రాలు 50 : 50 నిష్పత్తిలో భరిస్తాయి.

☆ ఈ పథకాన్ని నిర్వహించే బాధ్యత LIC వారికి అప్పగించారు.

☆ భీమా కల్పించబడిన వ్యక్తికి ప్రమాద మరణం కానీ, శాశ్వత అంగవైకల్యం కానీ సంభవిస్తే రూ. 75,000/-, పాక్షిక అంగవైకల్యం సంభవిస్తే రూ. 37,500/-

☆ సహజ మరణం సంభవిస్తే రూ. 30,000/- అతని కుటుంబానికి భీమా సంస్థ చెల్లిస్తుంది.

**3. IGNOAPS : 2007, Nov 19th**

**(Indira Gandhi National Old Age Pension Scheme)**

☆ 1995లో ప్రారంభించబడిన NOAPS ను 2007 నుండి IGNOAPS గా మార్చారు.

☆ గతంలో 65 సం॥ల వయస్సు దాటిన ఏ దిక్కు లేని పేద వృద్ధులకు మాత్రమే నెలకు రూ. 200/- చెల్లించేవారు.

☆ IGNOAPS గా మార్చిన తరువాత 65 సం॥ వయస్సు దాటిన పేద వృద్ధులందరికీ పెన్షన్ చెల్లిస్తున్నారు.

☆ 2011-12 నుండి నెల వారీ పెంక్షన్‌ను 200 నుండి 300కి పెంచారు.

☆ భవిష్యత్‌లో 60 సం॥ దాటిన పేద వృద్ధులకు మరియు యువ వితంతువులకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేయనున్నారు.

**4. PMEGP : 2008, Aug 15th**

**(Prime Minister Employment Generation Programme)**

**ప్రధానమంత్రి ఉపాధి కల్పనా కార్యక్రమం**

☆ గతంలో వున్న PMRY, REGP (Rural Employment Generation Program - 1995) పథకాలను కలుపుతూ 37 లక్షల మందికి ఉపాధిని కల్పించే లక్ష్యంతో PMEGP ని ప్రారంభించారు.

☆ దీనిలో నిరద్యోగ యువతకు వ్యాపార రంగ సంస్థ స్థాపనకు 10 లక్షల వరకు, ఉత్పత్తి రంగ సంస్థ స్థాపనకు 25 లక్షల వరకు సబ్సిడీతో కూడిన ఋణాలను ఇస్తారు.

☆ లబ్ధిదారులను సాధారణ, ప్రత్యేక కేటగిరీలుగా విభజిస్తారు.

☆ ప్రత్యేక కేటగిరి అనగా SC, ST, OBC, Women, మైనారిటీ, PHC, Ex-Service Men ఈశాన్య కొండ ప్రాంతాల వారు.

☆ సంస్థ స్థాపనకయ్యే వ్యయంలో సాధారణ కేటగిరి వారు 10% ప్రత్యేక కేటగిరి వారు 5% సొంత పెట్టుబడిని భరించాలి.

☆ గ్రామీణ ప్రాంతాలలో సాధారణ కేటగిరి వారికి 25% ప్రత్యేక కేటగిరి వారికి 35% సబ్సిడీ వుంటుంది.

☆ పట్టణ ప్రాంతాలలో సాధారణ కేటగిరి వారికి 15% ప్రత్యేక కేటగిరి వారికి 25% సబ్సిడీ వుంటుంది.

**5. స్వావలంబన్ : 2010, Apr 1st**

☆ స్వావలంబన్‌ను-2010, ఏప్రిల్‌లో ప్రకటించి 2011, ఏప్రిల్ నుండి లబ్ధిదారుల పేర్ల నమోదును ప్రారంభించారు.

☆ అసంఘటిత రంగంలో పని చేసే శ్రామికులలో పొదుపు ప్రవృతిని పెంచి ఆర్థిక భద్రత కల్పించడానికి వృద్ధాప్యంలో పింఛన్ చెల్లించడం ఈ పథకం ఉద్దేశ్యం.

☆ కొత్త జాతీయ పింఛన్ పథకంలో పేరు నమోదు చేసుకొని సం॥కు 1000 నుండి 12 వేల వరకు పొదుపు చేస్తే దానికి ప్రతి సం॥నికి కేంద్ర ప్రభుత్వం 1000 జమ చేస్తుంది.

☆ దీనిని 2015, జూన్ 01 నుండి APY (Atal Pension Yojana) లో విలీనం చేశారు.

**6. JSS : 2011, June 1st**

**(Janani Sishu Suraksha)**

☆ శిశు మరణాలు ప్రసూతి మరణాలను తగ్గించే ఉద్దేశ్యంతో గర్భిణీ స్త్రీలకు ఉచితంగా పౌష్టిక ఆహారం మరియు Medicines అందజేయడంతో పాటూ ప్రసవ ఖర్చులను కూడా ప్రభుత్వమే భరిస్తుంది.

**7. RAY : 2011, June 2nd**

**(Rajiv Awas Yojana)**

☆ ఎంపిక చేయబడిన 250 పట్టణాలలో మురికి వాడల వారికి గృహ నిర్మాణం మరియు ప్రాథమిక సౌకర్యాలను కల్పించే కార్యక్రమం.

**8. NRLM, 2011, June 3rd**

**(National Rural Livelyhood Mission)**

**జాతీయ గ్రామీణ జీవనోపాధి పథకం / ఆజీవిక పథకం**

☆ గతంలో గల SGSY పథకాన్ని NRLM గా పునర్ వ్యవస్థీకరించారు.

☆ మహిళ స్వయం సహాయక బృంధాల ద్వారా పేదలకు ఉపాధి కల్పించడం దీని ఉద్దేశ్యం.

☆ నిధులను కేంద్ర - రాష్ట్రాలు లు 75:25 నిష్పత్తిలో భరిస్తాయి.

☆ ప్రతి పేద కుటుంబంలో ఒక మహిళను స్వయం సహాయక సంఘాల Network పరిధిలోకి తేవాలనేది ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం.

☆ గ్రామీణ పేద కుటుంబాలకు సుస్థిరమైన జీవనోపాధి పద్ధతులు, మెరుగైన ఆర్థిక సేవలు అందుబాటులోకి తెచ్చుటకు నవకల్పనలను ప్రోత్సహిస్తూ నైపుణ్యాన్ని వృద్ధి చేసుకొనుటకు తగిన శిక్షణను ఇస్తూ వడ్డీ సబ్సిడీతో కూడిన ఋణ సహాయాన్ని కల్పిస్తూ స్వయం ఉపాధిని అందిస్తారు.

☆ 2014, సెప్టెంబర్ 25న SGSY ను DDUGKY (Dheen Dhayal Upadhyaya Grameena Kousalya Yojana) గా పేరు మార్చారు.

☆ ఇందులో స్వయం ఉపాధిని కల్పించుటకు అవసరమైన Skill Development కు శిక్షణను ఇస్తారు.

## 12వ పంచవర్ష ప్రణాళిక

☆ ప్రణాళిక కాలం : 2012 - 2017

☆ 12వ ప్రణాళిక ముసాయిదా పత్రాన్ని 2011, సెప్టెంబర్ 14న ప్రణాళిక సంఘం ప్రతిపాదించింది.

☆ దీనిని 2011, అక్టోబర్ 19న NDC ఆమోదించింది. దీని ప్రకారం 2012, ఏప్రిల్ 1 నుండి 12వ పంచవర్ష ప్రణాళిక అమలులోకి వచ్చింది.

☆ 2012, డిసెంబర్ 21న 12వ ప్రణాళిక ముసాయిదాను (Draft) ఆమోదించింది.

**ప్రాధాన్యత అంశం :**

సత్వరమైన, మరింత సమ్మిళితమైన కొనసాగించగల వృద్ధి & మౌళిక వస్తు రంగం, ఆరోగ్యం, విద్యలకు ప్రాధాన్యత ఇచ్చారు.

☆ ఉత్పత్తిలో శ్రామికుల సామర్థ్యాన్ని మరియు వారి వాటాను పెంచుటకు నైపుణ్య నిర్మాణం (లేదా) నైపుణ్య అభివృద్ధిని సాధించడానికి ప్రాముఖ్యతను ఇవ్వాలని నిర్ణయించారు.

**లక్ష్యాలు**

☆ 12వ ప్రణాళికకు ప్రణాళిక సంఘం 25 (Moniterable Targets) నిర్ణయించింది. అవి:

1. ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు లక్ష్యం : 8.1%
2. వ్యవసాయ రంగ వృద్ధి రేటు లక్ష్యం : 4%
3. పారిశ్రామిక రంగ వృద్ధి రేటు లక్ష్యం : 8.1%
4. సేవా రంగ వృద్ధి రేటు లక్ష్యం : 9.1%
5. పారిశ్రామిక రంగంలో భాగమైన ఉత్పత్తి రంగంలో వృద్ధి రేటు లక్ష్యం : 10%
6. పేదరికాన్ని 10% పాయింట్లు తగ్గించాలి
7. 50 మిలియన్ల నూతన ఉద్యోగ అవకాశాలను కల్పించాలి.
8. Mean Years of Schooling (MYS) ను 7 సం॥లకు పెంచాలి.
9. నైపుణ్య నిర్మాణం కోసం ఉన్నత విద్యలో 2 మిలియన్ల అదనపు సీట్లను కల్పించాలి.
10. బాలబాలికలు, SC, ST లు, ముస్లింల విషయంలో స్కూల్ నమోదు నిష్పత్తి వ్యత్యాసాన్ని తగ్గించాలి.
11. శిశు మరణాల రేటును 25 కి తగ్గించాలి
12. ప్రసూతి మరణాల రేటును ప్రతి 1000కి 1కి తగ్గించాలి.
13. TFR ను 2.1కి తగ్గించాలి.
14. 0-6 సం॥ Child Sex Ratio 9.0 కి పెంచాలి.
15. 0-3 సం॥ల పిల్లలలో పోషకాహార లోపాన్ని నివారించాలి.
16. నీటి పారుదల గల భూమి 90 మిలియన్ హెక్టార్ల నుండి 103 మిలియన్ హెక్టార్లకు పెంచాలి.
17. Rural Tele Density ని 70%నికి పెంచాలి.

☆ ప్రతి సం॥ ఒక మిలియన్ హెక్టార్ పరిధిలో అటవీ విస్తీర్ణాన్ని పెంచాలి.

☆ అదనంగా 30 వేల మెగా వాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలి.

☆ 90% భారతీయులకు బ్యాంకింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తేవాలి.

☆ GDP లో పొదుపు రేటు లక్ష్యం : 36.3%

☆ GDP లో పెట్టుబడి రేటు లక్ష్యం : 38.8%

☆ ఎగుమతుల వృద్ధి రేటు లక్ష్యం : 16%

☆ దిగుమతుల వృద్ధి రేటు లక్ష్యం : 25.2%

☆ ప్రస్తుత ఖాతా లోటును GDP లో 3.4% మించకుండా చూడాలి.

☆ అంచనా వ్యయం : 76,69,807 కోట్లు

దీనిలో కేంద్ర రాష్ట్రాల ప్రణాళిక వాటా 52:48

**వనరుల కేటాయింపు:**

| | |
|---|---|
| 1. సాంఘీక సేవలు | : 34.7% |
| 2. శక్తి | : 18.8% |
| 3. రవాణా & సమాచారం | : 16.8% |
| 4. వ్యవసాయం & నీటి పారుదల | : 16.2% |
| 5. పరిశ్రమలు & ఖనిజాలు | : 4.9% |
| 6. Sci & Tech మరియు పర్యావరణం | : 2.2% |
| 7. ప్రత్యేక ప్రాంతాల అభివృద్ధి, ప్రభుత్వ పాలన మరియు ఇతర సేవలు | : 6.4% |

**ఫలితం :**

☆ ఇప్పటి వరకు పూర్తయిన నాలుగు ఆర్థిక సం॥లలో సాధించిన వృద్ధి రేట్లు (2015-16 ప్రకారం)

2012-13 → 5.6%

2013-14 → 6.6%

2014-15 → 7.2%

2015-16 → 7.6% (Advanced Estimates)

అభివృద్ధి కార్యక్రమాలు:

1. **నగదు బదిలీ పథకం : 2013, జనవరి 1st**

☆ స్కాలర్ షిప్‌లు, పెంక్షన్‌లు, సబ్సిడీలు మొ॥ ప్రభుత్వ ప్రయోజనాలు పొందే వారికి 36 పథకాలను సంబంధించి నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు నగదును బదలీ చేసే కార్యక్రమం.

☆ ఈ పథకం యొక్క అమలును Aadhar Card తో అనుసంధానం చేశారు.

2. **రోష్నీ : 2013, June 7th**

☆ దేశంలో అత్యంత నక్సల్స్ ప్రభావిత జిల్లాలలో 50 వేల మంది గిరిజన యువతీ యువకులకు స్వయం ఉపాధి కోసం శిక్షణ ఇచ్చే కార్యక్రమం.

☆ లబ్ధిదారుల ఎంపికలో మహిళలకు 50% రిజర్వేషన్‌ను వర్తింపజేస్తారు.

☆ ఈ కార్యక్రమానికయ్యే వ్యయాన్ని కేంద్ర - రాష్ట్రాలు లు 75:25 నిష్పత్తిలో భరిస్తాయి.

3. **PMJDY : 2014, Aug 15th**

**(Prime Minister Jan Dhan Yojana)**

☆ దేశంలో ప్రతీ కుటుంబాన్ని ముఖ్యంగా మహిళలను ఆర్థిక సమగ్రతలో భాగస్వాములను చేయుటకు అందరినీ బ్యాంకులతో అనుసంధానం చేయుటకు PMJDY ప్రారంభించబడింది.

☆ ఈ Scheme లలో భాగంగా ఖాతా open చేసే వారికి ఒక లక్ష వరకూ ప్రమాద భీమా మరియు రూ. 30,000/- వరకు జీవిత భీమా సౌకర్యాన్ని ఉచితంగా కల్పిస్తూ zero balance accounts ను open చేస్తారు & RUPAY అనే Debit Card లను జారీ చేస్తారు.

☆ ప్రభుత్వం నుండి వచ్చే నగదు ప్రయోజనాలన్నీ నేరుగా బ్యాంకు ఖాతాకి జారీ చేస్తారు.

☆ బ్యాంకు ఖాతా Open చేసిన 6 నెలల నుండి రూ. 5000/- వరకు Over Draft సౌకర్యాన్ని బ్యాంకులు కల్పిస్తాయి.

☆ 2014, ఆగస్టు 23 నుండి 29 వరకు ఒకే వారంలో అత్యధిక బ్యాంకు ఖాతాలు Open చేయబడిన దృష్ట్యా ఈ పథకానికి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు వారి గుర్తింపు లభించింది.

4. **DDUAY : 2014, Sept 25th**

దీన్ దయాల్ ఉపాధ్యాయ అంత్యోదయ యోజన

☆ గతంలో వున్న NULM (SJSRY) నే NDA ప్రభుత్వం పట్టణ పేదల సంక్షేమం కోసం దిన్ దయాళ్ ఉపాధ్యాయ అంత్యోదయ యోజనగా మార్చింది.

☆ దీనిలో పట్టణాలలో 6 అంశాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తారు. అవి:

1. Skill Development
2. Self Employment
3. పట్టణ పేదలకు శిక్షణ
4. స్వయం సహాయక బృందాల ఏర్పాటు
5. పట్టణాలలో విక్రయ మార్కెట్ల అభివృద్ధి
6. శాశ్వత నివాస వసతి & ఇతర సేవలు

5. **PMSBY : 2015, May 9th**

**(Prime Minister Suraksha Bheema Yojana)**

ప్రధానమంత్రి సురక్షా భీమా యోజన

☆ 18-70 సం॥ల వయస్సు గల అసంఘటిత రంగ శ్రామికులకు ప్రమాద భీమా రక్షణ కల్పించుటకు PMSBY ని 2015, మే 09న ప్రకటించి 2015, జూన్ 1 నుండి అమలులోకి తెచ్చారు.

☆ ఆసక్తి గల వారు తమ బ్యాంకు పొదుపు ఖాతా ద్వారా సం॥నికి రూ. 12/- Premium చెల్లింపుతో రూ. 2 లక్షల వరకు ప్రమాద భీమా రక్షణ పొందవచ్చు.

☆ బ్యాంకులతో జనరల్ ఇన్సురెన్స్ సంస్థలను అనుసంధానం చేసిన ఈ పథకం ద్వారా భీమా రక్షణ పొందే వ్యక్తికి ప్రమాద మరణం కానీ, శాశ్వత అంగ వైకల్యం కానీ సంభవిస్తే రూ. 2 లక్షలు, పాక్షిక అంగవైకల్యం సంభవిస్తే రూ. 1 లక్ష పరిహారంగా చెల్లిస్తారు.

6. **PMJJBY : 2015, May 9th**

**(Prime Minister Jeevan Jyothi Bheema Yojana)**

☆ 18-50 సం॥ల వయస్సు గల బ్యాంకు ఖాతాదారులకు సం॥నికి రూ. 330/- అతి తక్కువ ప్రీమియంతో 55 సం॥ వయస్సు వచ్చే వరకు రూ. 2 లక్షల జీవిత భీమా కల్పించే ఈ పథకాన్ని 2015, మే 9న ప్రకటించి, 2015, జూన్ 01 నుండి అమలు చేస్తున్నారు.

☆ LIC మరియు ఇతర జీవిత భీమా సంస్థలను బ్యాంకులతో అనుసంధానం చేస్తూ ఈ పథకం నిర్వహించబడుతుంది.

☆ ప్రతి సం॥ భీమా ప్రీమియం బ్యాంకు పొదుపు ఖాతా నుండి Auto debit విధానం ద్వారా ఇన్సురెన్స్ కంపెనీకి చెల్లింపబడుతుది.

## 7. APY : 2015, June 1st (Atal Pension Yojana)

☆ అసంఘటిత రంగంలో పని చేసే శ్రామికులకు గతంలో ఉన్న స్వావలంభన్‌ను మార్చుతూ APY ని ప్రవేశపెట్టారు.

☆ 18 సం॥ నుండి 40 సం॥ మధ్య వయస్సు గల వారు దీనిలో నెలవారీ చందా చెల్లింపుతో 60 సం॥ వయస్సు వచ్చే వరకు పొదుపు చేస్తే అప్పటి నుండి నెలకు 1000/- నుండి 5000/- వరకు పింఛను పొందవచ్చు.

☆ మొదటి 5 సం॥ల వరకు చెల్లించవలసిన చందాలో 50% వరకు (ఒకరికి గరిష్ఠంగా సం॥నికి 1000/- వరకు) కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది.

☆ ఆదాయపు పన్ను పరిధిలోకి రానివారు ఏదేని ఇతర సామాజిక భద్రతా పథకంలో లేని అసంఘటిత శ్రామికులు మాత్రమే దీనికి అర్హులు.

☆ జాతీయ పింఛను పథకంలో భాగమైన దీనిలో వరుసగా 24 నెలలు పాటూ చందా చెల్లించనట్లయితే వారిని Scheme నుండి రద్దు చేస్తారు.

☆ ఆసక్తి గల వారు Form ను బ్యాంకులో ఇవ్వడం ద్వారా ప్రతి నెల వారి పొదుపు ఖాతా నుండి Auto debit సౌకర్యంతో చందా చెల్లించబడుతుంది.

## 8. AMRUT : 2015, June 25th (Atal Mission for Rejuvenation & Urban Transformation)

**అటల్ పట్టణ పునరుద్ధరణ మరియు రూపాంతరీకరణ పథకం**

☆ గతంలో వున్న JNNURM పథకాన్ని మార్చి AMRUT గా ప్రారంభించారు.

☆ దేశ వ్యాప్తంగా ఒక లక్ష జనాభాను మించిన పట్టణాలు, నగరాలలో ప్రజలకు సుఖవంతమైన జీవనాన్ని అందజేయుటకు కావల్సిన మౌళిక సదుపాయాలను కల్పిస్తారు.

☆ Water Supply, డ్రైనేజ్, పార్కులు-పచ్చదనం, విద్యుత్, Communications, విద్య, పట్టణ రవాణా, వేతన ఉపాధి మొ॥ అంశాలను వృద్ధి చేయుటకు 5 సం॥లలో కేంద్ర ప్రభుత్వం 50 వేల కోట్లు ఖర్చు చేయనుంది.

☆ AMRUT పథకంలో దేశ వ్యాప్తంగా 500 పట్టణాలు & నగరాలు ఎంపిక చేశారు. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కి చెందినవి-31, తెలంగాణకు చెందినది - 15

## 9. SCM : 2015, June 25th (Smart Cities Mission) ఆకర్షణీయ నగరాల పథకం

☆ దేశంలో 100 నగరాలను ఎంపిక చేసి ప్రపంచస్థాయి సౌకర్యాలతో అన్ని విధాలా అభివృద్ధి చేసి ప్రజలకు నాణ్యమైన జీవనాన్ని అందించే పథకం.

☆ ప్రజలకు కావల్సిన అన్ని రకాల జీవన సౌకర్యాలను ఉత్తమమైన స్థాయిలో కల్పిస్తూ IT, Connectivity తో నగరాలను Digitalization చేస్తారు.

☆ ఈ పథకం క్రింద నగరాల మధ్య పోటీ ద్వారా ఎంపిక చేయబడిన ఒక్క నగరానికి సం॥నికి రూ. 100 కోట్ల చొప్పున రాబోయే 5 సం॥లపాటు కేంద్ర ప్రభుత్వం నిధులను అందిస్తుంది.

☆ ఇందుకోసమని కేంద్ర ప్రభుత్వం 5 సం॥లలో రూ. 48,000 కోట్ల రూపాయలను ఖర్చు చేయనుంది.

☆ Smart Cities పథకంలో ప్రాథమిక పోటీకి ఎంపిక చేయబడిన అత్యధిక నగరాలు

1. ఉత్తరప్రదేశ్ : 13
2. తమిళనాడు : 12
3. మహారాష్ట్ర : 10
4. గుజరాత్ : 6
5. కర్ణాటక : 4 ఎంపికయ్యాయి

☆ Smart Cities పథకంలో ఆంధ్రప్రదేశ్ నుండి విశాఖపట్నం, తిరుపతి, కాకినాడ (మొత్తం 3), తెలంగాణ నుండి వరంగల్, హైదరాబాద్ (మొత్తం 2) ప్రాథమిక పోటీకి ఎంపిక చేయబడ్డాయి.

☆ అనంతరం హైదరాబాద్ స్థానంలో కరీంనగర్‌ను ఎంపిక చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది.

☆ పరిశీలన అనంతరం 2016, జనవరి 28న మొదటి విడతగా కేంద్ర ప్రభుత్వం 20 నగరాలను ఎంపిక చేసింది. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కి చెందిన విశాఖపట్నం, కాకినాడలు ఎంపికయ్యాయి. తెలంగాణ నగరాలు మొదట విడత జాబితాలో ఎంపిక కాలేదు

☆ 2016 మే లో రెండవ విడతలో ఎంపికైన 13 నగరాలలో తెలంగాణకు చెందిన "వరంగల్" కలదు.

**10. SPMRM : 2015, Sept 16th**

**Syam Prasad Mukharji Rurban (Rural Urban) Mission**

☆ గతంలో వున్న PURA పథకాన్ని మెరుగుపరిచి NDA ప్రభుత్వం SPMRM ను 2015, సెప్టెంబర్ 16న ప్రారంభించి, 2016, ఫిబ్రవరి 21 నుండి అమలును ప్రారంభించింది.

☆ గ్రామీణ ప్రాంతాలలో ఆర్థిక, సామాజిక, భౌగోళిక మౌళిక సదుపాయాలను కల్పిస్తూ సమర్ధవంతమైన కొనసాగే వృద్ధిని సాధించుటకు గ్రామాల నుండి పట్టణాలకు వలసలను నిరోధించుటకు గ్రామాలలో పట్టణాలలోని మౌళిక సదుపాయాల కల్పనతో పాటూ, నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాల ద్వారా గ్రామాలను సంవృద్ధి పరచుటకు కృషి చేస్తారు.

☆ రాబోయే 3 సం॥లలో దేశ వ్యాప్తంగా 300 క్లస్టర్ గ్రామాలను (Smart villages) ఎంపిక చేసి వాటిలో 2020 నాటికి 14 అంశాలను అభివృద్ధి పరుస్తారు.

ఉదా : Digital Connectivity, Skill Development, Road Connectivity, Health ... etc

☆ ఈ పథకాన్ని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ వారు అమలు చేస్తారు.

☆ భౌగోళికంగా దగ్గరగా ఉండే గ్రామ పంచాయితీలను కలిపి ఒక క్లస్టర్‌గా ఎంపిక చేస్తారు. ఇందుకు మైదాన ప్రాంతం లేదా తీర ప్రాంతాలలో 25,000 నుండి 50,000 జనాభాకు, పర్వత, గిరిజన, ఎడారి ప్రాంతాలలో 5000 నుండి 10 వేల జనాభాకు ఒక క్లస్టర్‌గా ఎంపిక చేస్తారు.

**11. PMUY : 2016, Mar 10th** న ప్రకటించి జూన్ 1st 2016 నుండి అమలు.

**(Prime Minister Ujwal Yojana)**

☆ దారిద్ర్య రేఖ దిగువన గల కుటుంబాలకు ఉచితంగా వంట గ్యాస్ కనెక్షన్‌ను మంజూరు చేసే ఈ పథకాన్ని 2016-17 నుండి 2018-19 వరకు 3 సం॥లు అమలు చేస్తారు.

☆ దీనిలో 1.5 కోట్ల కుటుంబాలకు వంట గ్యాస్ కనెక్షన్ కొరకు రూ. 1600/- చొప్పున ప్రభుత్వం మంజూరు చేస్తుంది.

☆ IOC తో అనుసంధానం చేయబడిన ఈ పథకాన్ని భవిష్యత్‌లో 5 కోట్ల కుటుంబాలకు వర్తింపజేయాలని ప్రభుత్వం భావిస్తుంది.

**భారత పంచవర్ష ప్రణాళికలు – సమీక్ష :**

☆ భారత పంచవర్ష ప్రణాళికలు విజయవంతమైనాయి. కానీ పాక్షికంగా విఫలమయ్యాయి. (పూర్తిగా విజయవంతం కాదు, పూర్తిగా విఫలం కాదు.)

☆ భారత ప్రణాళికలలో విజయవంతమైన ప్రణాళికలు 1, 5, 6, 7, 8

☆ విఫలమైన ప్రణాళికలు : 2,3,4,9,10,11

☆ అత్యంత విజయవంతమైన ప్రణాళిక : 8, 1

☆ అత్యంత విఫలమైన ప్రణాళిక : 3, 4

☆ అత్యధిక వృద్ధి రేటును సాధించిన ప్రణాళిక : 11 (7.8%)

☆ అతి తక్కువ వృద్ధి రేటును సాధించిన ప్రణాళిక : 3

☆ వ్యవసాయరంగంలో మంచి ఫలితాలు సాధించిన ప్రణాళికలు : 1, 6

☆ పారిశ్రామిక రంగంలో మంచి ఫలితాలు సాధించిన ప్రణాళికలు : 10,11

☆ సేవారంగంలో మంచి ఫలితాలు సాధించిన ప్రణాళికలు : 11,10

**భారత ప్రణాళికల విజయాలు**

☆ జాతీయాదాయం, తలసరి ఆదాయంలో పెరుగుదల

☆ వ్యవసాయరంగం, పారిశ్రామిక రంగాల వృద్ధి

☆ అవస్థాపనా సౌకర్యాల వృద్ధి

☆ ఎగుమతి, దిగుమతుల వైవిధ్యం సాధించాం.

☆ శాస్త్ర, సాంకేతిక రంగాలలో పురోగాభివృద్ధి.

☆ అతి పెద్ద విద్యా వ్యవస్థ

☆ పొదుపు, పెట్టుబడి రేట్లలో పెరుగుదల

**ప్రణాళికల వైఫల్యాలు**

☆ పేదరికం, నిరుద్యోగంను తొలగించలేకపోవడం.

☆ ఆదాయ అసమానతలు ఇంకా తగ్గలేదు

☆ నల్ల ద్రవ్య నియంత్రణలో లోపం

☆ ఆర్థిక స్థోమత కేంద్రీకరణ ధోరణులను నియంత్రించ లేకపోవడం.

☆ భూ సంస్కరణల అమలులో లోపం

# ఆర్థిక సంస్కరణలు - పారిశ్రామిక విధానాలు

ప్రజలు తమ కోరికలను తృప్తి పరుచుకొనుటకు తమను తాము వివిధంగా వ్యవస్థీకరించుకుంటారు ఈ విధానాన్ని ఆర్థిక వ్యవస్థ అంటారు. economic System

→ దేశంలో వస్తుసేవల ఉత్పత్తి, పంపిణీలను ఎవరు నిర్వహించాలో నిర్ణయించే పద్ధతినే ఆర్థిక వ్యవస్థ అంటారు.

→ ఏ వస్తువులను ఉత్పత్తి చేయాలి, ఎంత పరిమాణంలో ఉత్పత్తి చేయాలి, వాటిని ఎలా ఉత్పత్తి చేయాలి వాటిని ఎవరికోసం ఉత్పత్తి చేయాలి అనే విధానపరమైనటువంటి నిర్ణయాల సమాహారమే ఆర్థిక వ్యవస్థ.

→ ప్రపంచంలో 3 రకాల ఆర్థిక వ్యవస్థలు కలవు. అవి

1. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ (capatilistic e.system

   Ex:- USA, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ

2. సామ్యవాద ఆర్థిక వ్యవస్థ (socialistic

   Ex:- రష్యా, క్యూబా, వెనిజులా, చైనా

3. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ (mixed economic system

పెట్టుబడి దారీ ఆర్థిక వ్యవస్థ :-

వస్తుసేవల యొక్క ఉత్పత్తి, ఆ పంపిణీలను private వ్యక్తులే నిర్వహిస్తూ పూర్తి స్వేచ్ఛ, పూర్తి పోటీగల లాభార్జన ధ్యేయంతో నడిచే అనియంత్రిత ప్రభుత్వ రహిత వ్యవస్థను పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ అంటారు.

పెట్టుబడి దారీ ఆర్థిక వ్యవస్థలో ఆస్తిహక్కులు, వినియోగదారుని సార్వభౌమత్వం, వర్గసమాజం, వ్యాపారచక్రాలు ఉంటాయి.

పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో ధరల యంత్రాంగం ప్రముఖ పాత్ర వహిస్తుంది. ఈ ధరల యంత్రాంగాన్ని ఆడంస్మిత్ అనే ఆర్థికవేత్త అదృశ్యహస్తం లేదా అగోచర హస్తం invisible hand అని పిలిచాడు.

→ పె॥ దా॥ వ్య॥ లో ప్రభుత్వం యొక్క పాత్ర నామమాత్రంగా ఉంటుంది. దేశ రక్షణ, శాంతి భద్రతలు న్యాయాన్ని అందించడం మాత్రమే ప్రభుత్వ విధులు.

సామ్యవాద ఆర్థిక వ్యవస్థ :-

→ ఉత్పత్తి, పంపిణీని ప్రజాప్రయోజనము దృష్ట్యా ప్రభుత్వమే నిర్వహిస్తూ ఉత్పత్తి కారకాల యాజమాన్యం ప్రభుత్వ ఆధీనంలో జాతీయ ఆస్తిగా ఉండే ప్రణాళికాయుతమైన నియంత్రిత విధానమే సామ్యవాద ఆర్థిక వ్యవస్థ అంటారు.

→ సామ్యవాద ఆర్థిక వ్యవస్థలో ప్రైవేటు ఉత్పత్తి, ప్రైవేటు వాణిజ్యం ఉండవు.

సా॥ ఆ॥ వ్య॥లో కేంద్రీయ ప్రణాళికా సంఘం ప్రముఖ పాత్ర వహిస్తుంది.

మిశ్రమ ఆర్థిక వ్యవస్థ :-

ప్రభుత్వ, ప్రైవేటు రంగాల కలయికనే మిశ్రమ ఆర్థికవ్యవస్థ అంటారు. ఇది పెట్టుబడిదారీ సామ్యవాద వ్యవస్థల మధ్యేమార్గం.

మి॥ ఆ॥ వ్య॥ అయినప్పటికి ఆర్థిక సంస్కరణాలలో భాగంగా పెట్టుబడిదారీ వ్యవస్థ లక్షణాల ఆధిక్యతలో ప్రైవేటు రంగానికి అధిక ప్రాముఖ్యతను ఇచ్చే వ్యవస్థను మార్కెట్ ఆర్థిక వ్యవస్థ అంటారు.

1991 నుండి భారత్ మార్కెట్ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందుతూ ఉంది.

→ ఒక ఆర్థిక వ్యవస్థను 3 రంగాలుగా విభజించవచ్చును.

1. ప్రాథమిక రంగం / లేదా వ్యవసాయరంగం
2. ద్వితీయ రంగం / పారిశ్రామిక రంగం
3. తృతీయ రంగం / సేవారంగం.

→ ఒక ఆర్థిక వ్యవస్థగా ప్రాథమిక మరియు ద్వితీయ రంగాలు పునాది ఇస్తాయి. ఒక ఆ॥ వ్య॥ ను తృతీయరంగం ఆధునీకరణ చేస్తుంది.

→ పారిశ్రామిక విధాన తీర్మానాలు :-

పరిశ్రమలను స్థాపించడం, అభివృద్ధి పరచడాన్ని పారిశ్రామికీకరణ అంటారు. పారిశ్రామికీకరణ సంబంధించి కేంద్ర ప్రభుత్వం అనుసరించే పద్ధతినే పారిశ్రామిక విధాన తీర్మానం అంటారు.

→ భారత్‌లో స్వాతంత్ర్య అనంతరం ప్రకటించబడిన పారిశ్రామిక విధాన తీర్మానాలలో ముఖ్యమైనవి 4.

1) 1948
2) 1956
3) 1977
4) 1991.

I. 1948 మొదటి పారిశ్రామిక విధాన తీర్మానం :-

మొదటి పారిశ్రామిక విధాన తీర్మానాన్ని 1948 April 6 న ప్రకటించారు.

→ దీని ప్రత్యేకత భారత ఆర్థిక వ్యవస్థను మిశ్రమ ఆర్థిక వ్యవస్థగా ప్రకటించడం.

→ మొదటి పారిశ్రామిక విధాన తీర్మానం పరిశ్రమలను 4 రకాలుగా విభజించింది. అవి 1) ప్రభుత్వరంగ పరిశ్రమలు. (17)

ఉదా: అణుశక్తి, ఆయుధాలు, ఆయుధ సామాగ్రి, రైల్వేలు, etc.:

వీటిని ప్రభుత్వ రంగానికి పరిమితం చేశారు. అనగా ప్రైవేటు వాళ్ళు స్థాపించుటకు వీల్లేదు.

2) మిశ్రమ రంగ పరిశ్రమలు :- ఇనుము - ఉక్కు, బొగ్గు, టెలిఫోన్, టెలిగ్రాఫ్, విమానాల తయారీ etc.. వీటిని ఇకముందు private వారు స్థాపనకు వీల్లేదు.

ఇప్పటికే private వారు స్థాపించిన వాటిని ప్రభుత్వం రాబోయే 10 సం॥రాలలో జాతీయం చేస్తుందని ప్రకటించారు.

3. ప్రభుత్వ నియంత్రణ గల పరిశ్రమలు :-

చక్కెర
వస్త్రాలు
కాగితం
సిమెంట్
రసాయనాలు etc.

* వీటి ఉత్పత్తి మరియు ధర నిర్ణయంలో ప్రభుత్వ జోక్యం ఉంటుంది.

4. మిగిలినవి :- అనగా పై వాటిలో లేనివి. అనగా ప్రైవేటు రంగానికి వదిలి వేయబడినవి (· కావాలనుకుంటే ప్రభుత్వం ఏ పరిశ్రమనైన స్థాపించవచ్చు).

VI). 1956 2వ పారిశ్రామిక విధాన తీర్మానం :-

2వ పారిశ్రామిక విధాన తీర్మానాన్ని 1956 April 30

న ప్రకటించారు. దీని ప్రత్యేకత ప్రభుత్వ రంగానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వడం. అనగా భారీ కీలక పరిశ్రమలను ప్రభుత్వరంగంలోనే స్థాపించడంలో.

-> 2 వ పారిశ్రామిక విధాన తీర్మానాన్ని భారత ఆర్థిక రాజ్యాంగం (Financial constitution) అంటారు.

2 వ పారిశ్రామిక విధాన తీర్మానం ప్రకారం పరిశ్రమలను 3 భాగాలుగా విభజించారు. అవి 1)

1) షెడ్యూల్ - A -> ప్రభుత్వ రంగ పరిశ్రమలు. దీనిలో 17 రకాల పరిశ్రమలు కలవు. ఇవి ప్రభుత్వరంగానికి పరిమితం చేయబడినవి వీటిని private వారు స్థాపించుటకు వీల్లేదు.

2) షెడ్యూల్ - B -> మిశ్రమరంగ పరిశ్రమలు.

దీనిలో 12 రకాల పరిశ్రమలు ఉంటాయి.

వీటిని private వారు కాని, ప్రభుత్వం వారు కాని స్థాపించవచ్చు.

private వారితో ప్రభుత్వ జోక్యం ఉంటుంది.

3) షెడ్యూల్ - C -> మిగిలినవి అనగా పై రెండింటిలోను లేనివి private రంగానికి వదిలివేయబడినవి. C కావాలను కుంటే ప్రభుత్వం కూడా స్థాపించవచ్చు.

III. 1977 జనతా ప్రభుత్వ నూతన పారిశ్రామిక విధానం :-

→ జనతా ప్రభుత్వ పారిశ్రామిక విధానం 1977 Dec 23 న ప్రకటించారు.

దీని ప్రత్యేకత చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికి ప్రాధాన్యతను ఇవ్వడం. దీనిలో భాగంగా జిల్లా పారిశ్రామిక కేంద్రాలను (DIC's (District Industrial Centers) స్థాపించాలని, పారిశ్రామిక క్షేత్రాలను Industrial estates) ఏర్పాటు చేయాలని సూచించారు.

→ ఉత్సాహవంతులైన నూతన చిన్నతరహా పారిశ్రామిక వేత్తలకు పరిశ్రమల స్థాపనకు కావలసిన వివిధ సమాచారాలను అందించడానికి జిల్లా స్థాయిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన యంత్రాంగమే జిల్లా పారిశ్రామిక కేంద్రం అంటారు.

→ భారత్‌లో 1978 నుండి జిల్లా పారిశ్రామిక కేంద్రాల ఏర్పాటును ప్రారంభించారు.

→ ఒకే చోట అనేక చిన్నతరహా పరిశ్రమల స్థాపనకు కేటాయించబడిన విశాలమయిన ప్రాంతాన్ని పారిశ్రామిక క్షేత్రం లేదా Industrial estate అంటారు.

→ ఒకే చోట చిన్న ఏవి కేటాయించబడిన స్థలం 60 ఎకరాల కన్నా తక్కువగా ఉంటే దానిని పారిశ్రామిక వాడ

→ 60 ఎకరాల కన్నా ఎక్కువగా ఉంటే దానిని పారిశ్రామిక క్షేత్రం అంటారు. పారిశ్రామిక వాడల కలయికే పారిశ్రామిక క్షేత్రంగా పిలవవచ్చు.

→ భారతీలో 1979 may 2 నుండి పారిశ్రామిక క్షేత్రాలు స్థాపన ప్రారంభించారు. పారిశ్రామిక క్షేత్రాలు ఆధునిక రూపాలే ఇండస్ట్రియల్ పార్క్లు, ఇండస్ట్రియల్ కారిడార్స్, ఇ.పి.జోన్, SEZ, NMZ (national man facturing zones)

## ఆర్థిక సంస్కరణలు :-

1991 నాటికి భారత ఆర్థిక వ్యవస్థ సంక్షోభాన్ని ఎదుర్కొంది.
పారిశ్రామిక రంగ వృద్ధి రేటు 1% పడిపోయింది.
ద్రవ్యోల్బణ రేటు 13% చేరింది.
కోశ లోటు GDP లో 8% చేరింది.
ప్రభుత్వం యొక్క మొత్తం ఋణాలు GDP లో 49.8% చేరాయి.
ప్రభుత్వ మొత్త ఋణాలలో విదేశీ ఋణాలు 23% చేరాయి.
ప్రభుత్వ రాబడిలో 22% వడ్డీ చెల్లింపులకే పోతుంది.
కరెంటు ఖాతా లోటు GDP లో 3.9% చేరింది.

→ గల్ఫ్ సంక్షోభం కారణంగా భారత విదేశీ మారక నిల్వలు 1.2 బిలియన్లకు పడిపోయాయి. ఇలాంటి స్థితిలో అప్పుడు నూతన ఆర్థిక శాఖా మంత్రి డా॥ మన్మోహన్ సింగ్ IMF, IBRD లను 7 బి॥ డాలర్ల ఋణం కోసం అభ్యర్థించారు. అవి ఈ దేశంలో ఆర్థిక సంస్కరణలను ప్రవేశ పెట్టాలంటూ సూచించాయి.

→ ఆర్థిక వ్యవస్థ సామర్థ్యాన్ని పెంచి పారిశ్రామిక రంగంలో ఉత్పత్తి తోపాటు పోటీతత్వాన్ని పెంచుతూ, విదేశీ పెట్టుబడులను ఉదారంగా అనుమతించడము, ప్రభుత్వరంగ సామర్థ్యాన్ని పెంచడము, విత్తరంగాన్ని ఆధునీకరించడము అవసరమైన చర్యలు తీసుకోవాలన్నది ఈ

ఆర్థికమంత్రి IMF లు మెమోరాండమ్ సమర్పణ.

→ భారత్‌లో ఆర్థిక సంస్కరణలు ప్రధాన కారణం <u>ఆర్థిక సంక్షోభం</u>.
ఆర్థిక సంస్కరణలు తక్షణ కారణం విదేశీ మారక నిల్వల కొరత
భారత్‌లో <u>1991 నుండి</u> ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టారు.

→ భారత పరిశ్రమలను అంతర్జాతీయ పోటీని తట్టుకునే విధంగా చేయుటకు చట్టాలను, ఆర్థిక విధానాలలోను అవసరమైన మార్పులు చేసి, private రంగం పైనున్న అనవసరమైన నియంత్రణ, ఆంక్షలను తొలగించి, private రంగం ఎదగడానికి కావలసిన స్వేచ్ఛను ఇవ్వడాన్ని ఆర్థిక సంస్కరణలు లేదా సరళీకృత ఆర్థిక విధానాలు (economic reforms) లేదా స్థూల ఆర్థిక చర్యలు (macro economic activity) లేదా నిర్మాణాత్మక మార్పులు (

→ 1991 కి ముందు <u>లైసెన్స్ విధానం</u> (ప్రభుత్వ రంగానికి అధిక ప్రాముఖ్యత) ఉండేది.

→ 1991 నుండి <u>లిబరల్</u> (స్వేచ్ఛ) విధానంలోకి మారారు. 1991 కి ముందు LPQ విధానం ఉండేది (Licence, Permits, Quotas (కోటా))

→ 1991 నుండి LPG విధానంలోకి మారారు. (Liberalization, privatization, Globalization)

→ భారత్‌లో ఆర్థిక సంస్కరణలు 2 దశలుగా అమలు చేశారు.

1) 1990 దశకంలో మొదటితరం ఆర్థిక సంస్కరణలు

2) 2000 దశకంలో 2 వ తరం " " (ఇందులో ప్రధానమైనవి కార్మిక సంస్కరణలు, మరియు వ్యవసాయ సంస్కరణలు

ఆర్థిక సంస్కరణాలలో 3 అంశాలు ఉంటాయి.

1. L. Liberalization సరళీకరణ
   P. Privatization ప్రవేటీకరణ
   G. Globalization ప్రపంచీకరణ.

ప్రపంచీకరణ :-

ఒక ఆర్థిక వ్యవస్థను ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో మిళితం చేయడాన్ని ప్రపంచీకరణ అంటారు. ఒక ఆర్థికవ్యవస్థ ద్వారాలను ప్రపంచదేశాలకు తెరవడాన్ని ప్రపంచీకరణ అంటారు.

ప్రపంచీకరణలో 4 అంశాలు ఉంటాయి.

1. ఒకదేశం నుండి మరొకదేశానికి వస్తుసేవలు స్వేచ్ఛగా తరలడం.
2. ఒక దేశం నుండి మరొక దేశానికి మూలధనం స్వేచ్ఛగా తరలడం.
3. ఒక దేశం నుండి మరొకదేశానికి సాంకేతిక పరిజ్ఞానం స్వేచ్ఛగా తరడం.
4. ఒక దేశం " " శ్రామికులు స్వేచ్ఛగా తరలడం.

→ ప్రపంచీకరణలో 4వ అంశం అయిన శ్రామికుల స్వేచ్ఛను అభివృద్ధి చెందిన దేశాలుగాని, IMF and WTO లుగాని పెద్దగా ప్రస్తావించడం లేదు. అందుకే శ్రామిక వనరులు అధికంగా ఉన్న భారత్‌లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రపంచీకరణ యొక్క ప్రయోజనాలను పూర్తిగా పొందలేకపోతున్నాయి.

→ ప్రపంచీకరణ యొక్క లక్ష్యం 'వసుధైక కుటుంబము' సాధించడం.

→ భారత్‌లో అమలు పరచబడిన ఆర్థిక సంస్కరణాలలో ముఖ్యమైనవి

1. పారిశ్రామిక సంస్కరణలు
2. విదేశీ వ్యాపారానికి సంబంధించిన సంస్కరణాలు
3. బ్యాంకింగ్ సంస్కరణాలు.

4. బీమా సంస్కరణలు.

5. పన్ను సంస్కరణలు } కోశపరమైన సంస్కరణలు fiscal reforms -

6. ప్రభుత్వ వ్యయ సంస్కరణలు.

→ ఆర్థిక సంస్కరణలలో ప్రధాన భాగమైన పారిశ్రామిక సంస్కరణల కోసం 1991 నూతన పారిశ్రామిక విధాన తీర్మానాన్ని ప్రకటించారు.

1991 నూతన పారిశ్రామిక విధాన తీర్మానం :-

ఆర్థిక సంస్కరణల్లో భాగంగా 1991 July 24th న నూతన పారిశ్రామిక విధాన తీర్మానాన్ని ప్రకటించారు. Aug 6th న చిన్నతరహా పరిశ్రమలకు సంబంధించిన ఈ అనుబంధాన్ని జతచేశారు.

→ 1991 నూతన పారిశ్రామిక విధాన తీర్మానం ప్రైవేటురంగానికి అధిక ప్రాముఖ్యతను ఇచ్చింది. దీనిలో ముఖ్యాంశాలు :-

1. లైసెన్సు విధానం రద్దు.
2. ప్రభుత్వ రంగ కుదింపు.
3. MRPP, FERA చట్టాల సడలింపు.
4. ప్రైవేటీకరణ.
5. విదేశీ సాంకేతిక పరిజ్ఞానం, విదేశీ పెట్టుబడులకు సంబంధించి స్వేచ్ఛను ఇవ్వడం.

లైసెన్సింగ్ విధానం రద్దు :- భారత్‌లో 1951 లో పరిశ్రమల అభివృద్ధి క్రమబద్ధ చట్టం (IDRA) Industrial

దీని ద్వారా లైసెన్సింగ్ విధానం రూపొందించబడి 1952 may 2 నుండి అమలులోకి వచ్చింది.

దీని ప్రకారం భారత్‌లో ఏ పరిశ్రమలు స్థాపించాలన్నా ప్రభుత్వం వద్ద లైసెన్సును పొందాలి

లైసెన్సింగ్ విధానం private రంగంపై అనవసర నియంత్రణ, ఆర్థిక ~~[illegible]~~ పెరగడంవలన లైసెన్సింగ్ విధానంపై నియమించబడిన హజారీ కమిటీ (1966-67) & సుబిమల్ దత్ కమిటీ (1967-69)

లైసెన్సింగ్ విధాన పరిశీలన సంఘం, మరియు ఆర్థిక నిపుణులు అభిప్రాయపడ్డారు.
→ అధికారుల అజమాయిషీ, బంధుప్రీతి, అవినీతి, రాజకీయ జోక్యం ఉద్యోగ స్వామ్యం అన్నీ కలిసి private రంగానికి స్వేచ్ఛలేని పరిస్థితిని సృష్టించాయి. అయితే 1991 లో లైసెన్సింగ్ విధానాన్ని పూర్తిగా రద్దుచేశారు. కాని ఆహారపదార్థాలు ప్రమాదకర ఉత్పత్తులు ఆరోగ్య సంబంధ ఉత్పత్తులు, పర్యావరణ సంబంధిత ఉత్పత్తులు మొదలగు 18 రకాల వస్తువుల విషయంలో మాత్రం లైసెన్సింగ్ విధానం పాక్షికంగా కొనసాగేలా నిర్ణయించారు.

అనంతరం లైసెన్సింగ్ విధానాల పరిధిలో ఉత్పత్తుల సంఖ్యను క్రమంగా తగ్గిస్తూ 1993 నాటికి 18 – 15 కు

1998 నాటికి 8 కి

1999 నాటికి 6 కు తగ్గించారు.

ప్రస్తుతం లైసెన్సింగ్ విధాన పరిధిలోగల ఉత్పత్తుల సంఖ్య 6 మాత్రమే.

1. ఆల్కహాల్ ఉత్పత్తులు మరియు మత్తుపానీయాలు.
2. సిగరెట్లు మరియు పొగాకు ఉత్పత్తులు.
3. పేలుడు పదార్థాలు.
4. ప్రమాదకర రసాయనాలు.
5. ఎలక్ట్రానిక్, ఏరో, డిఫెన్స్ ఎక్విప్మెంట్స్
6. డ్రగ్స్ and ఫార్మాస్యూటికల్స్ (డీలర్ బల్క్ డ్రగ్స్ (పారాసిటమాల్) విషయంలో డీ లైసెన్సింగ్ చేశారు.

## ప్రభుత్వ రంగ కుదింపు :-

ప్రభుత్వ రంగానికి పరిమితం చేయబడిన పరిశ్రమల సంఖ్యను 1991 లో 17 నుండి 8 కి తగ్గించారు.

→ 1993 లో 6కు 1999 లో 4కు 2001 may లో 3కు తగ్గించారు.

ప్రస్తుతం ప్రభుత్వరంగానికి పరిమితం చేయబడిన పరిశ్రమలు సంఖ్య 3 మాత్రమే

అవి 1. రైల్వేలు

2. అణుశక్తి

3. 1953 భారత అణుచట్టంలో పొందుపరచబడిన ఖనిజాలు

Ex:- యురేనియం, ప్లూటోనియం, థోరియం.

## MRTP, FERA చట్టాలు సడలింపు :-

→ MRTP act means mono polish restrictive trade practises act (గుత్తస్వామ్యాల నియంత్రణ చట్టం)

→ పెట్టుబడి పెట్టేశక్తి లేదా కంపెనీల వాటాలు కొద్దిమంది చేతుల్లోనే ఉండటాన్ని ఆర్థిక స్తోమత కేంద్రీకరణ అంటారు.

ఆర్థిక స్తోమత కేంద్రీకరణ వలన ఆర్థిక అసమానతలు పెరుగుతాయి.

→ భారత్‌లో ఆర్థిక స్తోమతలు కేంద్రీకరణ తీరులను పరిశీలించుటకు 1960 లో నియమించబడిన P.C మహలనోబిస్ కమిటీ?

→ 1964 లో K.C దాస్‌గుప్తా అధ్యక్షతన నియమించబడిన గుత్తస్వామ్యాల పరిశీలన సంఘం సూచన మేరకు 1969 లో MRTP act ను చేసి 1970 June 1st నుండి అమలులోకి తెచ్చారు.

→ MRTP చట్టం వలన private రంగంపై నియంత్రణ, ఆంక్షలు ఎక్కువ అయినా అని భావించి 1991 నుండి MRTP చట్టాన్ని సడలిస్తూ పరిశ్రమల విలీనాలు మరియు పెట్టుబడుల విషయంలో స్వేచ్ఛను ఇచ్చారు.

→ 2000 లో నియమించబడిన రాఘవన్ కమిటీ సిఫారసు మేరకు MRTP చట్టాన్ని పూర్తిగా రద్దుచేసి దాని స్థానంలో సంస్థల మధ్య పోటీ తత్వాన్ని పెంచడానికి మరియు విలీనాలు, ~~టేకోవర్~~ take overలను నియంత్రించడానికి Compitition act 2002 ను చేసి 2003 నుండి అమలులోకి వచ్చింది

→ MRTP చట్టాన్ని అమలుచేయుటకు 1970 లో ఏర్పాటు చేయబడిన MRTP కమీషన్ స్థానంలో Compitation చట్టాన్ని అమలుచేయుటకు 2003 లో Compitition Comission of india ను స్థాపించారు.

→ <u>FERA</u> foreign exchange regulation act.
విదేశీ మారక నియంత్రణ చట్టం.

1947 లో చేయబడిన విదేశీ మారక చట్టానికి సవరణలు చేస్తూ 1973 లో పూర్తి స్థాయి మార్పులు చేశారు. ~~ఆర్థిక సంస్కరణల్లో~~

→ ఆర్థిక సంస్కరణల్లో భాగంగా 1991 నుండి FERA ను సడలిస్తూ, విదేశాలలో భారతీయులు జరిపే లావాదేవీలు విషయంలో స్వేచ్ఛనిచ్చారు. చివరగా దీనిని 1999 లో FEMA గా మార్చారు.

FEMA → Foreign exchange management act

FEMA ను <u>2001 June 1st నుండి</u> అమలులోకి తెచ్చారు.

## ప్రైవేటీకరణ :-

ప్రభుత్వరంగ పరిశ్రమలను పూర్తిగా గాని, పాక్షికంగా గాని, private వారికి అప్పగించడాన్ని privatization అంటారు.

భారత్‌లో ప్రైవేటీకరణను మొదట ప్రస్తావించినది రాజీవ్ గాంధీ 1985

భారత్‌లో " మొదట అమలు చేసినది 1991 నుండి P.V. నరసింహ రావ్ ప్రభుత్వం.

భారత్‌లో నాయిలాపడిన ప్రభుత్వరంగ సంస్థలలో పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా ప్రైవేటీకరణ చేయాలని నిర్ణయించారు.

ప్రభుత్వరంగ సంస్థలలో పనితీరు సరిగ్గా లేకపోవడం, స్వయంప్రతిపత్తి ఉపయోగించుకోలేకపోవటం. మూలధనం వృధా అవటం, అధిక వ్యయం, అధిక సిబ్బంది, అనుపయోగంగా ఉన్న యంత్ర సామాగ్రి, వసతులు లేకపోవడం మొదలైన కారణాల వలన ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించాలని నిర్ణయించారు.

సకాలంలో సరైన నిర్ణయాలు తీసుకోలేకపోవడం వలన ప్రభుత్వ ఉత్పాదక కార్యకలాపాలు నుండి వైదొలగి ప్రోత్సాహకుడిగా, మార్గదర్శిగా వ్యవహరించుటకు ప్రైవేటీకరణ చేయుటకు నిర్ణయించారు.

→ భారత్‌లో ప్రైవేటీకరణ అమలుచేయుచున్న మార్గం పెట్టుబడుల ఉపసంహరణ (dis investment)

→ ఒక సంస్థ యొక్క ఆస్తులకన్నా అప్పులు అధికమైతే దానిని నాయిలాపడిన సంస్థ (Sick Industry) అ

→ ఒక సంస్థ నిరంతరంగా నికర మిగుల్లు లేనట్లయితే దానిని నాయిలాపడిన సంస్థగా భావించవచ్చు.

ప్రభుత్వరంగ సంస్థలలో ప్రభుత్వానికి వున్న వాటాను ప్రజలకు, ప్రైవేటుసంస్థలు, మ్యూచువల్ ఫండ్లు అమ్మివేయడాన్ని పెట్టుబడుల ఉపసంహరణ అంటారు

→ N.D తివారీ కమిటీ సూచనమేరకు 1985లో SICA (Sick industrial company act) అనే నష్టాలు పడిన పరిశ్రమల చట్టంను చేశారు.

దీని అమలు చేయుటకు 1987లో BIFR (Board of Industrial finance and Reconstructions) ను ఏర్పాటుచేశారు.

→ (ప్రస్తుతం SICA స్థానంలో 2002లో Companies amendment act (కంపెనీల సవరణల చట్టం చేసి) 2003 నుండి అమలు చేశారు. మరియు BIFR స్థానంలో 2003లో NCLT - (National companies law tribunal) ని ఏర్పాటుచేశారు.)

→ నష్టాలు పడిన ప్రభుత్వరంగ సంస్థలను BIFR వారికి నివేదిస్తే ఆ ఆ సంస్థ యొక్క నష్టాలస్థితిని అంచనావేసి కొనసాగించాలో మూసివేయాలో ప్రైవేటీకరించాలో ఎంతమాత్రం ప్రైవేటీకరించాలో మొదలగు నిర్ణయాలను తీసుకుంటుంది.

→ నష్టాలు పడిన ప్రభుత్వరంగ సంస్థలలో వ్యయభారాన్ని తగ్గించుకొనుటకు ఉద్యోగుల స్వచ్ఛంద పదవీవిరమణ కోసం Golden shake hand scheme ను అమలుచేశారు.

→ నష్టాలు పడిన ప్రభుత్వరంగ సంస్థల మూసివేతకు సంబంధించిన విధానాన్ని 'ఎxit విధానం' అంటారు.

→ exit విధానం వలన నిరుద్యోగులు పాలైన అయిన శ్రామికుల సంక్షేమం కొరకు మరియు ప్రభుత్వరంగ సంస్థల ఆధునీకరణ కొరకు 1992 Febలో 2000 కోట్ల రూపాయలతో NRF National Renewable fund జాతీయ పునరుజ్జీవన నిధి) ని ఏర్పాటుచేశారు. (ఇది శ్రామికుల నష్టపరిహారాలే

సరిపోవడంతో 2000 Aug లో రద్దు చేశారు.

→ పెట్టుబడుల ఉపసంహరణాలు సంబంధించి విధివిధానాలను సూచించుటకు 1992 లో డా. C. రంగరాజన్ అధ్యక్షతన dis investment కమిటీని నియమించారు. ఇది 1993 Apr లో నివేదికను ఇచ్చినది.

→ ప్రభుత్వ రంగానికి కేటాయించబడిన ప్రభుత్వ రంగ సంస్థలలో 49% వరకు ఇతర ప్రభుత్వరంగ సంస్థలలో 74% వరకు dis investment చేయవచ్చు అని రంగరాజన్ కమిటీ సూచించింది.

→ రంగరాజన్ కమిటీ సూచనమేరకు dis investment ప్రక్రియను నిర్వహించుటకు పార్లమెంట్ స్థాయి సంఘాన్ని ఏర్పాటు చేశారు.

ఇది బహిరంగ వేలం పద్ధతిలో dis investment ను నిర్వహించింది.

→ Dis investment ప్రక్రియను క్రమబద్ధంగా నిర్వహించుటకు 1996 Aug లో G. రామకృష్ణ అధ్యక్షతన dis investment కమీషన్ ను ఏర్పాటు చేశారు.

→ Dis investment కమీషన్ వ్యూహాత్మక విక్రయం పద్ధతిలో dis investment ను మొదలుచేసింది.

→ వ్యూహాత్మక విక్రయం అనగా ప్రభుత్వరంగ సంస్థలలో వాటాల విక్రయంతో పాటు యాజమాన్య బదిలీ కూడా ఉంటుంది.

→ Dis investment Commission సూచనమేరకు ప్రభుత్వం 1999 లో ప్రభుత్వరంగ సంస్థలను 2 రకాలుగా విభజించింది. అవి.

1. వ్యూహాత్మక సంస్థలు Ex: రైల్వేలు, రక్షణ సామాగ్రి, రక్షణ పరికరాలు, యుద్ధవిమానాలు, యుద్ధనౌకలు, మొదలైన మార్కెట్ పై ఉన్నటువంటి ప్రభుత్వరంగ సంస్థలు.
2. వ్యూహాత్మకం కాని సంస్థలు → అనగా ఇతర ప్రభుత్వ రంగ సంస్థలు

→ వ్యూహాత్మక సంస్థలలో 49% వరకు వ్యూహేతర సంస్థలలో 49% – 74% వరకు Dis investment చేయవచ్చు అని dis investment కమీషన్ సూచించింది.

→ Dis investment ప్రక్రియను వేగవంతం చేయుటకు NDA ప్రభుత్వం 2000 లో Dis investment మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసింది. దీనికి మొట్టమొదటి మరియు చివరి మంత్రి అరుణ్ శౌరి.

→ ఇప్పటి వరకు dis investment చేసిన ప్రధాన సంస్థలు

100% Disinvestment చేసినవి.

1. BALCO → Bharat Alluminium Company limited
   - MFIL → modern Foods India limited
   - ITDC → Indian tourisam Development corporation
   - HHL → Hindustan Hotels limited
   - HZL → " Zinc limited
   - MUL → maruthi udhyoga limited
   - VSNL → videsh sanchar nigam limited
   - IPCL → indian petro chemicals limited
   - CMC → computers maintainace corporation.

100% కన్నా తక్కువ Dis investment చేసినవి (పాక్షికంగా జరిగిన disinvestment):

- IOC → indian oil corporation.
- HPCL → Hindustan petroleum limited.
- BPCL → Bharat " corporation
- IBP → Indo British petroleum

NTPC → National thurmal petrolium corporation

ONGC → oil and natural gas corporation

SAIL → steel Authority of india Limited.

GAIL → Gas Authority of india limited

MTNL → mahanagar telephone nigam limited.

BSNL → Bharat Sanchar nigam limited

NALCO → National Alluminium company limited

NMDC → national mineral development corporation

CIL → Coal india limited

PFC → power finance corporation limited

BHEL → Bharat Heavy electricals limited

PGCL → power grid corporation of india limited

REC → Rural electrification corporation

EIL → Engineers india limited

NMDC నుంచి EIL వరకు ఉన్నవి recently disinvestments చేసినవి.

పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా సమీకరించిన నిధులను సాంఘిక వ్యవస్థ పరమైన వాటికి సదుపాయాలు అనగా 75% మరియు ప్రభుత్వ రంగ సంస్థల సామర్థ్యం పెంచుటకు ఆధునీకరణ కొరకు 25% ఉపయోగించాలంటే ఉద్దేశ్యంతో 2005 లో NIF (National Investment fund జాతీయ పెట్టుబడుల నిధిని ఏర్పాటు చేశారు.

28 2007 oct 6th నుండి పని ప్రారంభించింది.

→ 1991 నుండి 2015 వరకు Disinvestment ద్వారా సమీకరించబడిన నిధుల మొత్తం 1,77,139 కో॥ ( Target లో సుమారు 50% మాత్రమే)

→ ఇటీవలి సం॥లలో Disinvestment ద్వారా సమీకరించబడిన నిధులు

| | |
|---|---|
| 2009 – 10 | 23,553 కో॥ |
| 2010 – 11 | 22,144 కో॥ (Target 25,000 cr) |
| 2011 – 12 | 13,894 కో॥ ( " 40,000 cr) |
| 2012 – 13 | 23 957 కో॥ ( " 30,000 cr) |
| 2013 – 14 | 15,819 కో॥ ( " 40,000 cr ) |
| 2014 – 15 | 24,349 కో॥ ( " 43,425 cr) |
| 2015 – 16 AE | 25,312 కో॥ ( 69,500 cr ) |

* 2016 – 17 Budget లో disinvestment target 56,500 cr.

<u>నవరత్నాలు</u> :-

ఏదైనా ఒక సంస్థను స్థాపించే సమయంలో దాని మొత్తం పెట్టుబడిలో 51% కంటే ఎక్కువ వాటాను కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు సమకూర్చినట్లైతే ఆ సంస్థను ప్రభుత్వరంగ సంస్థలు (PSU's) PSE's public Sector Units or public sector under Tacking or public sector Enterprises)

→* భారత్‌లో 1951 నాటికి PSU ల సంఖ్య 5 మాత్రమే.

2013 – 14 నాటికి PSU ల సంఖ్య = 290 ( 234 operated + 56 under construction)

→ PSU ల యొక్క మొత్తం పెట్టుబడి 1951లో → 29,000 కో.

→ 2013 – 14 నాటికి PSU ల మొత్తం పెట్టుబడి 9,92,971 కోట్లు

→ ప్రస్తుతం PSU లు 15 లక్షలమందికి ప్రత్యక్షంగా ఉపాధిని కల్పిస్తూ జాతీయ ఉత్పాదనలో 6.5% వాటాను కల్పిస్తున్నాయి.

→ ప్రస్తుతం (2013 – 14) అత్యధిక లాభాలను పొందుతున్న ప్రభుత్వరంగ సంస్థలు

1. ONGC.
2. Coal India limited
3. NTPC
4. IOC. Indian oil coporation.
5. NMDC

→ ప్రస్తుతం అత్యధిక నష్టాలు పొందుతున్న ప్రభుత్వరంగ సంస్థలు

1. BSNL
2. Air India limited.
3. Hindustan photo film manfacturing limited.
4. " cables limited
5. State radium corporation of India limited

→ అంతర్జాతీయ మార్కెట్లలో భారీగా అధిక లాభాలతో నడుస్తున్న 9 ప్రభుత్వరంగ సంస్థలకు పెట్టుబడి విషయాలలో వాటి పాలనా వ్యవహారాలలో స్వతంత్రతను కల్పిస్తూ నవరత్నాలుగా ప్రకటించారు 1991 లో నిర్ణయించి 1997 July లో 22 న ప్రకటించారు: 9

1. IOC
2. HPCL
3. BPCL
4. ONGC
5. NTPC
6. BHEL
7. SAIL
8. IPCL
9. VSNL

1998 – 99 లో మరో రెండు ప్రభుత్వరంగ సంస్థలు నవరత్న హోదా ఇచ్చారు.

1. GAIL
2. MTNL (mahanagar telephone nigam limited.

→ 2003 నాటికి 100 % Disinvestment చేసిన కారణంగా

* BSNL, IPCL లను నవరత్న జాబితాలోంచి తొలగించారు.

→ 2007 నాటికి
1. BEL
2. HAL
3. PFCL
4. NMDC లను

2008 may లో ...

1. power grid corporation of india limeted
2. Rural electrification of corporation
3. NALCO

2008 Dec లో

Shipping corpora of india limited

coal india Limited లను నవ రత్నలుగా

ప్రకటించారు.

* 2010 Feb లో

oil india limited.

నూతన RINL Rastriya Ispat nigam limited

(విశాఖ స్టీల్ ప్లాంట్) కు -

2011 April 11 న నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ లు

2014 June 26 న 1. Engineers India limited.

2. National building Construction Corporation limited లు.

2014 July 23 న Container Corporation of India లు నవరత్న హోదా ఇచ్చారు. త్వరలో మిశ్ర ధాతు నిగమ్ లు నవరత్న హోదా ఇవ్వనున్నారు.

→ 1997 లో అప్పటికి వరుస లాభాలలో నడుస్తున్న మరికొన్ని ప్రభుత్వ రంగ సంస్థలను మినీరత్నాలుగా గుర్తించడం ప్రారంభించారు.

→ ఒక ప్రభుత్వరంగ సంస్థ మినీరత్నగా గుర్తింపు పొందాలంటే...

(i) వరుసగా 3 సం॥ నుండి లాభాలను ఆర్జిస్తూ ఉండాలి.

ii) ఋణాలు తిరిగి చెల్లింపులో Default గా ఉండకూడదు.

iii) నిర్వహణ కష్టాల కోసం ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులపై ఆధారపడి ఉండరాదు.

వరుస 3 సం॥ లాభాలలో ఏదో ఒక సంవత్సరం లాభం 30 కో॥ దాటితే mini Ratna – I గా

తొలిత లాభం ఉంటే mini ratna – II గా గుర్తింపు

→ 1998 నుండి నవరత్నగా గుర్తింపు పొందాలంటే - - -

(i) అప్పటికే ఆ మినీరత్న హోదా

(ii) వరుస 3 సం॥ లాభాల్లో ఏదో ఒక సం॥లో లాభం 1 కోట్ల మించాలి.

→ నవరత్న సంస్థలలో అధిక లాభాలను ఆర్జిస్తున్న వాటిని అంతర్జాతీయ స్థాయి సంస్థలుగా వృద్ధి చెందుటకు పెట్టుబడి విధానాలలో

మరింత స్వేచ్ఛను కల్పిస్తూ 2009 నుండి మహారత్నాలుగా ప్రకటన

→ ఒక ప్రభుత్వరంగ సంస్థ మహారత్నగా గుర్తింపు పొందాలంటే

(i) అప్పటికే నవరత్న హోదా కలిగి ఉండాలి.

ii) వరుస 3 సం॥లు నుండి 2500 కో॥ రూ॥ పన్నుల తర్వాత లాభాలు ఆర్జించాలి.

iii) వార్షిక టర్నోవర్ 20,000 కోట్లను మించాలి.

iv) నికర ఆస్తుల విలువ 10,000 కోట్లు కలిగి ఉండాలి.

v) Stock market లో నమోదై దాని షేర్లు trading జరుగుతుండాలి

→ 2009 Dec 24 న ONGC, NTPC, SAIL లను

2010 Nov 16 న IOC ని

2011 April 11 న CIL

2013 Feb 1st న BHEL, GAIL లను మహారత్నాలుగా ప్రకటించారు.

→ ప్రస్తుతం మహారత్నాల సంఖ్య = 7.

ప్రస్తుతం నవరత్నాల సంఖ్య = 17. (26-2-7=17)

→ ప్రస్తుతం మినీరత్నాల సంఖ్య = 73. (56+17=73).

→ మినీరత్న, నవరత్న, మహారత్న హోదాలను కేంద్ర భారీ పరిశ్రమలు మరియు ప్రభుత్వరంగాల సంస్థల

→ ఒక ప్ర॥ సం॥ మినీరత్న – II గా గుర్తింపు పొందితే ఒక ఆర్థిక సం॥లో 300 కోట్ల రూ॥ వరకు పెట్టుబడి నిర్ణయాలలో స్వేచ్ఛ ఉంటుంది.

→ మినీరత్న I గా గుర్తింపు పొందితే ఒక ఆర్థిక సం॥లో 500 కోట్ల రూపాయలు వరకు పెట్టుబడి నిర్ణయాలలో స్వేచ్ఛ ఉంటుంది

→ నవరత్నగా గుర్తింపు పొందితే ఒక ప్రాజెక్టులో 1000 కో॥

→ రూపాయలు వరకు పెట్టుబడి నిర్ణయాలలో స్వేచ్ఛ ఉంటుంది. లేదా ఒక్కో సంస్థ ఆ నవరత్న యొక్క నికర ఆస్తులలో 15% వరకు పెట్టుబడి నిర్ణయాలలో స్వేచ్ఛ ఉంటుంది.

→ మహారత్నగా గుర్తింపు పొందితే ఒక ప్రాజెక్టులో 5000 కోట్ల రూపాయల వరకు లేదా ఒక సంస్థ ఆ మహారత్న యొక్క నికర ఆస్తులలో 15% వరకు పెట్టుబడి నిర్ణయాలలో స్వేచ్ఛ ఉంటుంది.

<u>విదేశీ సాంకేతిక పరిజ్ఞానం విదేశీ పెట్టుబడికి స్వేచ్ఛనివ్వడం</u> :-

ఆర్థిక సంస్కరణలలో భాగంగా 1991 తరువాత విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించే భారతీయ సంస్థలు ముందస్తు అనుమతిని తీసుకోవలసిన అవసరం లేదని ప్రకటించారు. మరియు విదేశీ టెక్నాలజీకి రాయల్టీని చెల్లించే పద్ధతిని ప్రవేశపెట్టారు.

→ 1992 may నుండి విదేశీ సంస్థలు తమ Trademark ద్వారా భారత్‌లో వ్యాపారం చేసుకునే అవకాశం కల్పించారు.

→ 1991 కి ముందు విదేశీ పెట్టుబడుల విషయంలో ప్రభుత్వం నియంత్రణ అధికారి, తనిఖీ అధికారి పాత్ర నుండి ప్రస్తుతం ప్రోత్సాహకారి, మార్గదర్శిగా మారింది.

→ 1991 కి ముందు కొన్ని రంగాలలో మాత్రమే గరిష్ఠంగా 49% వరకు విదేశీ పెట్టుబడులను అనుమతించేవారు.

→ 1991 నుండి ప్రాధాన్యత కలిగిన 34 రంగాలలో నేరుగా 51% నుండి 100% వరకు విదేశీ పెట్టుబడులను అనుమతిస్తున్నారు.

1992 Feb లో FIPB (Foreign investment promotion board) విదేశీ పెట్టుబడుల ప్రోత్సాహక మండలిని స్థాపించారు.

దీని ఉద్యోగాల్లో 2004 నుండి internet ద్వారా సైతం విదేశీ పెట్టుబడులను అనుమతిస్తున్నారు.

భారత్‌లో 100% విదేశీ పెట్టుబడులు అనుమతించే రంగాలు.

పవర్ జనరేషన్

ఆయిల్ రిఫైనరీస్

SEZ

Industrial parks

Non banking sector.

E-commerce

Air force

Tourism, Roads, Hotels

కొరియర్ సర్వీసెస్,

mass rapid transport system. (వేగంగా రవాణా చేసే సర్వీసులు)

Vencher capitals (mutual fund)

mines, printing; Real Estate, Agriculture

Animal husbandry, Live stock (పశుసంపత్తి)

తేయాకు తోటలు.

-> ఇతర రంగాలలో బీమారంగంలో -> 49%. 49%

print media -> 49%.

రక్షణ పరికరాల తయారీ -> 49%

private banking -> 74%.

Telicommunication - 74%.

multi brand wholesale - 26%.

( [illegible]

multi brand retaile → 51%
( చిన్న మొత్తాలలో )

Single brand retile → 100% (2014-15 నుండి)

విమానయానం → 49%

ప్రసార మాధ్యమాలు (T.V., FM) → 74%

pawer trading and exchange → 49%

విదేశీ పెట్టుబడులు 2 రకాలు :-

1. FIIs → Foreign institutional investment
విదేశీ సంస్థాగత పెట్టుబడులు లేదా విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు
అనగా stock market ద్వారా భారతీయ Companyల shares, వాటాలు, ఋణపత్రాలు కొనుగోలు, ADR (American depository Resepts), GDR (Global dipositary reciets) ద్వారా వచ్చే పెట్టుబడి

2. FDIs → Foreign direct investment (విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు) అనగా విదేశాలనుండి భారతీయ సంస్థలలో నేరుగా వచ్చే పెట్టుబడులు. ఇవి 2 రకాలు.

1. Green field investments
2. M & A పెట్టుబడులు (merges and aquititions) విలీనాలు మరియు కొనుగోళ్ల పెట్టుబడులు)

→ భారత్‌లో కొత్తగా 2వ సంస్థను విదేశీయులు స్థాపించినచో -అందుకయ్యే పెట్టుబడిని Green field investment అంటారు.

భారత్‌లో ఉన్న ఒక విదేశీ సంస్థ మరొక భారతీయ సంస్థను స్వాధీనం చేసుకుంటే దానిని medges అంటారు

విదేశీయులు నేరుగా (ఇక్కడే మొట్టమొదటగా) ఆ భారతీయ సంస్థను కొనడాన్ని Aquisitions (కొనుగోళ్లు)

FIIs తో పోల్చితే భారతీయ FDIs అనుకూలమైనది. అందులోను Green field పెట్టుబడులు మరింత అనుకూలమైనవి.

→ 10 వ ప్రణాళికా కాలంలో ప్రతిసంవత్సరం సగటున 7.5 బిలియన్ డాలర్ల FDI లను సమీకరించాలని లక్ష్యం.

→ 11 వ ప్రణాళికా కాలంలో ప్రతిసంవత్సరం సగటున 15 బిలియన్ FDIలను సమీకరించాలని లక్ష్యం.

→ భారతలోకి వస్తున్న విదేశీ పెట్టుబడులలో 2/3 వంతు FIIs లు ఉన్నాయి.

→ ఇటీవల సంవత్సరాలలో భారత్ లోకి వచ్చిన FDIs

| | | |
|---|---|---|
| 2003 - 04 | 4.32 బిలియన్ | |
| 2004 - 05 | 6.05 B$ | |
| 2005 - 06 | 8.96 B$ | |
| * 2006 - 07 | 22.83 B$ | |
| 2007 - 08 | 34.84 B$ | (Anual target = 30 B$) |
| 2008 - 09 | 41.87 B$ | ( " " = 35 B$) |
| 2009 - 10 | 37.75 B$ | ( " " = 35 B$) |
| 2010 - 11 | 34.85 B$ | ( " " = 35 B$) |
| 2011 - 12 | 46.56 B$ | ( |
| 2012 - 13 | 34.2 B$ | |
| 2013 - 14 | 36.4 B$ | |
| 2014 - 15 | 44.8 B$ | |

→ భారత్‌లోకి వస్తున్న విదేశీ పెట్టుబడులను అధికంగా అందజేస్తున్న దేశాలు ( 2000 – 2014)

1. మారిషస్ 36%
2. సింగపూర్ 12%
3. UK 9.5%
4. జపాన్ 7.5%
5. నెదర్లాండ్ 5.6%
6. USA 5.4%

→ 2014 -15 ఆర్థికసంవత్సరంలో భారత్‌కు వచ్చిన విదేశీ పెట్టుబడులలో అధికంగా అందజేసిన దేశం

1. మారిషస్
2. సింగపూర్
3. U.SA

→ 2015 – 16 ఆర్థిక సంవత్సరంలో భారత్‌లోకి వచ్చిన విదేశీ పెట్టుబడులలో అధికంగా అందజేసిన దేశాలు.

1. సింగపూర్
2. మారిషస్
3. USA

→ భారత్‌లోకి వస్తున్న విదేశీ పెట్టుబడులలో అధికంగా పొందుతున్న రాష్ట్రాలు

1. మహారాష్ట్ర (2000–14) 34.7%
2. కర్నాటక 6.3%
3. గుజరాత్ 5.5%
4. తమిళనాడు 5.3%

5th. United AP 4.5

* మహారాష్ట్ర తరువాతి స్థానం ఢిల్లీ గ్రూపు 19.6 %

ఢిల్లీ, హర్యానా (గుర్గావ్), UP (నోయిడా), చండీఘర్ లకు చెందిన ఒక ఇండస్ట్రియల్ జోన్ను ఢిల్లీ గ్రూపుగా వ్యవహరిస్తారు.

* 2014-15 మరియు 2015-16 ఆర్థిక సంవత్సరాలలో అత్యధిక FDI లను పొందిన రాష్ట్రాలలో
  1. మహారాష్ట్ర
  2. గుజరాత్
  3. AP.

* భారత్‌లోకి వస్తున్న విదేశీ పెట్టుబడుల్లో అధికంగా పొందుతున్న రంగాలు. (2000-2004)
  1. Service Sector 31%
  2. computer software and hardware 13%.
  3. Tellicommunication 12%.
  4. Housing and real estate 11%.
  5. constructions 10%.

UNCTAD means United nations conference on trade and development వారి world investment report (WIR) - 2006 ప్రకారం

ప్రపంచంలో విదేశీ పెట్టుబడులను అధికంగా ఆకర్షించే దేశాలలో భారత్ 10 వ స్థానంలో ఉంది. (1st చైనా).

WIR 2007 ప్రకారం భారత్ - 2 వ స్థానం

WIR 2008 ప్రకారం – 3 వ స్థానం.

WIR 2009 " – 3 వ

WIR 2010 " – 2 వ

WIR 2011 – 2 వ

" 2012 – 3 వ

" 2013 – 3 వ

" 2014 – 7 వ

" 2015 – 9 వ.

" 2016 ప్రకారం ప్రపంచంలో విదేశీ పెట్టుబడులను అధికంగా ఆకర్షించే దేశాలలో భారత్ 10 వ స్థానంలో ఉంది.

(1. U.SA 2. chaina 3. U.K)

-> ప్రపంచంలో అత్యధికంగా FDI లను పొందుతున్న దేశాలలో భారత్ స్థానం WIR 2009 ప్రకారం 8th place.

WIR 2010 – 14th

WIR 2011 – 8th

WIR 2012 – 14th

WIR 2013 – 15th

WIR 2014 – 9th

WIR 2015 – 10th

WIR 2016 – 15th

II. విదేశీ వ్యాపారానికి సంబంధించిన సంస్కరణలు :-

ఆర్థిక సంస్కరణలలో భాగంగా విదేశీ వ్యాపారానికి సంబంధించి చేసిన సంస్కరణలలో ప్రధానమైనవి 2.

1. మూల్య హీనీకరణ చేయడం.

2. రూపాయి మారకపు స్వేచ్ఛాయుతం (Rupee Convertibility)

మూల్య హీనీకరణం :-

అంతర్జాతీయ చెల్లింపుల శేషంలో అసమతుల్యాన్ని సరిదిద్దుకొనుటకు ఒక దేశం యొక్క చట్టబద్ధమైన ద్రవ్యపరమైన చర్యయే మూల్యహీనీకరణ (Devaluation).

ఒక దేశం తన కరెన్సీ యొక్క బహిర్గత విలువను డాలర్‌తో పోల్చిగాని బంగారంతో పోల్చిగాని స్వచ్ఛందంగా తగ్గించడాన్ని మూల్యహీనీకరణ అంటారు.

→ మూల్యహీనీకరణ వలన ఎగుమతులు పెరుగుతాయి. దిగుమతులు తగ్గుతాయి. చెల్లింపుల శేషంలో సరిదిద్దబడుతుంది.

→ భారత్‌లో స్వాతంత్ర్యం అనంతరం ఇప్పటివరకు 3 సార్లు మూల్యహీనీకరణ చేశారు.

1. 1949 Jun 6 → జాన్ మత్తయి ఆర్థికమంత్రిగా రూపాయి విలువను 30.5% మూల్యహీనీకరణ చేశారు.
2. ~~1966~~
3. ~~1991~~.

2. 1966 Sep 1 న సచీంద్ర చౌదరి ఆర్థికమంత్రిగా రూపాయి విలువను 57% మూల్యహీనీకరణ చేశారు.

3. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా 1991 July 1 మరియు 3 న డాక్టర్ మన్మోహన్‌సింగ్ ఆర్థికమంత్రిగా రూపాయి విలువను 20% (11+9%) మూల్యహీనీకరణం చేశారు. Aug నుండి అమలు వచ్చింది.

రూపాయి మారకపు స్వేచ్ఛ :- Rupee Convertibility.

భారతీయులు అర్జించిన విదేశీ మారక ద్రవ్యాన్ని రూపాయలలోకి మార్చుకోవడాన్ని రూపాయి మారకపు అంటారు.

1991 ఆర్థిక సంస్కరణల ముందు భారత్‌లో విదేశీ కరెన్సీని RBI వద్ద RBI నిర్ణయించిన ~~[illegible]~~. అధికారిక మారకపు రేటు ప్రకారం రూపాయి

బాగా మార్చుకోవాలి. (బహిరంగ మార్కెట్లో రూపాయి మారకానికి స్వేచ్ఛ లేదు).

→ 1992-93 budget నుండి వ్యాపారఖాతాలో రూపాయి పాక్షిక మార్పిడికి (60%) స్వేచ్ఛను ఇచ్చారు. (partial rupees convertibility in trade account). మిగిలిన 40% RBI వద్దనే మార్చుకోవాలి.

→ 1993-94 budget నుండి వ్యాపారఖాతాలో రూపాయి పూర్తి మార్పిడి స్వేచ్ఛ ఇచ్చారు.

→ 1994 Aug 19 నుండి ప్రస్తుత ఖాతాలో (దృశ్య + అదృశ్య) రూపాయి పూర్తి మార్పిడికి స్వేచ్ఛ ఇచ్చారు.

→ మూలధన ఖాతాలో రూపాయి మార్పిడికి సంబంధించి సూచనలు ఇవ్వడానికి తారాపూర్ కమిటీని 1997 నియమించారు. ఇది 1998లో నివేదికను ఇచ్చింది.

ఇది కొన్ని ప్రత్యేక నిబంధనలతో మూలధన ఖాతాలో రూపాయి మార్పిడి స్వేచ్ఛ నివ్వవచ్చని సూచించింది. ఆ నిబంధనలు

1. కోశలోటు GDP లో 3.5% మించరాదు.

ద్రవ్యోల్బణ రేటు " 3% — 5% మధ్య ఉండాలి.

భారత విదేశీ మారక నిల్వలు → 31 బిలియన్ ఉండాలి.

CRR (cash reserve ratio) → 3% ఉండాలి.

→ బ్యాంకుల NPA (non performing assets (మొండి బాకీలు)) 5% మించరాదు.

→ ప్రమాదాల పరిస్థితులు ఉన్నప్పటికీ లాటిన్ దేశాల అనుభవం దృష్ట్యా భారత్ నేటివరకు మూలధన ఖాతాలో రూపాయి మార్పిడికి స్వేచ్ఛను ఇవ్వలేదు.

ప్రస్తుతం భారత్‌లో రూపాయి మార్పిడి స్వేచ్ఛ ప్రస్తుత ఖాతాలో ఉంది మూలధన ఖాతాలో లేదు.

<u>ఇతర సంస్కరణలు</u> :- (బ్యాంకింగ్, బీమా, పన్ను సంస్కరణ, వ్యయ సంస్కరణలు)

బ్యాంకింగ్:

→ బ్యాంకింగ్ సంస్కరణల సంబంధించి <u>నరసింహమ్ కమిటీని</u> 1991 Aug 14 న నియమించారు. ఇది 1991 Nov 20 న నివేదిక సమర్పించింది.

* బ్యాంకులు మరియు విత్తసంస్థలకు సంబంధించి High level commitee గా నరసింహమ్ కమిటీని 1997 Dec లో మళ్లీ నియమించారు. 1998 April లో నివేదిక ఇచ్చింది.

→ నరసింహమ్ కమిటీ సూచనమేరకు ప్రభుత్వరంగ బ్యాంకులలో private పెట్టుబడులకు స్వేచ్ఛనిచ్చారు. మరియు కొత్త private రంగ బ్యాంకులు ప్రారంభించారు.

→ వీటిలో మొదటిది <u>1994 లో స్థాపించబడిన</u> <u>UTI bank</u> (దీనికి 2006 లో Axis bank గా పేరు మార్చారు.

నరసింహమ్ కమిటీ సూచనమేరకు CRR, SLR, బ్యాంకురేటులను వాటి అధిక స్థాయిల నుండి తగ్గించి బ్యాంకులకు స్వేచ్ఛనిచ్చారు. మరియు కొత్తగా <u>రెపోరేటు</u>, <u>రివర్స్ రెపోరేటులను</u> ప్రవేశపెట్టారు.

<u>బీమాసంస్కరణలు</u>:-

→ <u>బీమాసంస్కరణలు</u> సంబంధించి <u>1993 లో మల్హోత్రా కమిటీని</u> నియమించారు ఇది 1994 లో నివేదిక ఇచ్చింది.

ఈ కమిటీ సూచనమేరకు బీమారంగాలలో private పెట్టుబడులకు

స్వేచ్ఛ నిబంధనలు మరియు బీమా వ్యాపారాన్ని నియంత్రించేందుకు ఉద్దేశించి ఏర్పాటైన 1999 లో Hyderabad ప్రధాన కేంద్రంగా IRDA

Insurance regulatory and development Authority.

<u>పన్ను సంస్కరణలు</u> :-

→ పన్ను సంస్కరణలు సంబంధించి 1991 లో రాజా చెల్లయ్య అధ్యక్షతన పన్నుల సంస్కరణ సంఘాన్ని నియమించారు. వీరి సూచన మేరకు <u>పన్ను రేట్లను</u> తగ్గించారు.

2000-01 నుండి <u>CEN VAT</u> ను ప్రవేశపెట్టారు.

5% 1994 నుండి <u>సర్వీస్ ట్యాక్స్</u> ను ప్రవేశపెట్టారు. (31 రంగాలు విస్తరించారు)

2008-09-12%

1993 నుండి ఆదాయపు పన్ను విషయంలో ప్రిజంప్టివ్ ట్యాక్స్.

సంభావ్యత పన్నును ప్రవేశపెట్టారు. (40)

ప్రభుత్వ వ్యయ సంస్కరణలు :-

→ ప్రభుత్వ వ్యయ సంస్కరణలు సంబంధించి <u>గీతాకృష్ణన్ కమిటీ</u> (2004) సూచనమేరకు 2004 నాటికి ఖాళీగా ఉన్న <u>44000</u> కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలను రద్దుచేసి ప్రభుత్వ వ్యయభారాన్ని తగ్గించారు.

బాహ్య సంస్కరణలు – విదేశీ మారక నిల్వలు :-

భారత్ లో బాహ్య సంస్కరణలో భాగంగా విదేశీ పెట్టుబడులు స్వేచ్ఛావ్యాపారం FERA ను సడలించి FEMA గా మార్చడం, రూపాయి మార్పిడి స్వేచ్ఛనివ్వడం మొదలగు చర్యల వలన భారత్ కు వచ్చిన లాభాల ఫలితమే భారత విదేశీ మారక నిల్వలు పెరగడం

→ విదేశీ మారక నిల్వలు అనగా భారతదగ్గర <u>ఉన్న విదేశీ కరెన్సీ</u>, <u>బంగారం</u>, <u>SDR</u> (Special Drawing rights), <u>విదేశీ పెట్టుబడులు</u>.

* భారత విదేశీ మారక నిల్వలు 1951 Jan లో <u>1.2 బి॥డా॥</u>

1991 march 31 నాటికి 5.8 బి॥డా.

* 2003 Dec 23 " 100 బి॥డా॥ లను చేరి రికార్డ్

* విదేశీ మారక నిల్వలు కలిగిన దేశాలలో భారత్ <u>6 వ</u> స్థానాన్ని చేరింది.

* భారత్ విదేశీ మారకపు నిల్వలు 2008 march 31 నాటికి ~~3009~~ 309.6 బి.డా.

- → 2009 march 31 నాటికి 252 బి.డా
- → 2010 " " " 279.3 బి.డా.
- * 2011 march 31 నాటికి → 306 బి.డా
- 2012 " " " → 294.4 బి.డా
- 2013 " " " → 292 బి.డా
- 2014 " " → 304.2 బి.డా.
- 2014 Dec 31 నాటికి → 320.6 బి.డా.
- * 2015 march 31 నాటికి → 350.3 బి.డా.

→ ప్రపంచంలో అత్యధిక విదేశీ మారకపు నిల్వలు కలిగిన దేశాలలో భారత్ 8 వ స్థానంలో కలదు. (2014 Decm comparision)

- Ist → chaina 3840 బి.డా
- 2nd – Japan → 1312.1 బి.డా.
- 3rd – Switz → 526.6 బి.డా
- 4th – రష్యా → 388.5 బి.డా.
- * 5th – బ్రెజిల్ → 363.6 బి.డా
- * 6th – రిపబ్లిక్ ఆఫ్ చైనా 363.2 "
- 7th – హాంకాంగ్ 343.6 "
- 8th – ఇండియా 320.6 బి.డా

2013 లెక్క నాటికి ప్రపంచంలో అత్యధిక విదేశీ మారకద్రవ్య నిల్వలు గల దేశాలలో ...

1. చైనా
2. జపాన్
3. స్విట్జర్లాండ్
4. రష్యా
5. బ్రెజిల్
6. రిపబ్లిక్ ఆఫ్ కొరియా
7. హాంకాంగ్
8. ఇండియా

2012 లెక్క నాటికి భారత్ 8th place.
2011 లెక్క " భారత్ 6th place.
2010 " " " 4th place.

Service tax — 1994
ఎక్సైజ్ పన్ను — 1894
Customs duty — 1922
ఫ్రింజ్ — 2005-06 (09-10 రద్దు
వృత్తి పన్ను — 1938 - MP
సంభావ్యత పన్ను — 1993-94
Education cess — 2006-07 → corporation tax
సంపద పన్ను రద్దు — 2015-16 (ప్రవేశం - 1957
బహుమతి " → 1998. (1958)
స్వచ్ఛ భారత్ cess - 2015 nov. - Service tax → Education tax 2015-16 2%
కృషి కల్యాణ్ - 2016 June 1 ↗
→ 15%

ఆదాయపు పన్ను — 1798 England.
India — 1860 (1860 రద్దు)
— 1886

# భారత్‌లో పెద్ద తరహా పరిశ్రమలు

1. వస్త్ర పరిశ్రమ :- (జౌళి పరిశ్రమ)

- భారత్ లో పురాతన పరిశ్రమ చేనేత
- భారత్ లో పురాతన పెద్ద పరిశ్రమ వస్త్ర పరిశ్రమ.
- భారత్ లో మొట్ట మొదటి వస్త్ర మిల్లు 1818లో కలకత్తాలో స్థాపించబడిన Port Glaster Mill.
- భారత్‌లో వస్త్ర పరిశ్రమ కేంద్రీకృతమైన రాష్ట్రాలు.
    1. మహారాష్ట్ర
    2. Gujarath
    3. Tamilnadu.
- భారత్‌లో వస్త్ర పరిశ్రమ కేంద్రీకృతమైన ప్రాంతాలు.
    1. Bombay
    2. Ahmedabad
    3. Surat.
- బొంబాయిలో మొట్ట మొదటి వస్త్ర మిల్లు 1854లో స్థాపించబడిన Bombay Spinning and Weaving Company. ఇది భారత్‌లో మొట్ట మొదటి ఆధునిక వస్త్ర మిల్లు.
- అహ్మదాబాదులో మొట్టమొదటి వస్త్ర మిల్లు - 1858, సూరత్ లో మొట్టమొదటి వస్త్ర మిల్లు 1860లో స్థాపించారు.
- 1993లో వస్త్ర పరిశ్రమను De Licensing చేశారు.
- మూయిలా పడిన వస్త్ర మిల్లులను స్వాధీనం చేసుకొని అభివృద్ధి పరచుటకు 1968లో NTC (National Textiles Corporation) ను స్థాపించారు.

- 1990 దశకంలో భారత్‌కు అత్యధిక విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించి పెట్టిన పరిశ్రమ.
- ప్రస్తుత భారత జాతీయాదాయంలో సుమారు 4% పారిశ్రామిక ఉత్పత్తిలో
  సుమారు 14% → ఎగుమతులలో
  ఎగుమతులలో సుమారు 11% వస్త్ర పరిశ్రమ కలిగి ఉంది.
- వస్త్ర పరిశ్రమ ప్రస్తుతం 45 మి. మందికి ఉపాధి కల్పిస్తుంది.
- ప్రస్తుతం ప్రపంచంలో వస్త్రాలను అధికంగా ఎగుమతి చేసే దేశాలలో 3వ స్థానంలో కలదు.
- భారత్‌లో స్వావలంబన సాధించిన ఏకైక పెద్ద పరిశ్రమ - వస్త్ర పరిశ్రమ.
- ప్రస్తుతం ప్రపంచ పత్తి ఉత్పత్తిలో భారత్ - 2వ స్థానంలో కలదు.
  చైనా - 1వ స్థానం
  USA - 3వ
- చేనేత రంగానికి సంబంధించి 1997లో మీరాసేట్ కమిటీని నియమించారు. వీరు ఇచ్చిన సూచన మేరకు చేనేత కార్మికులకు ఆపద సమయంలో సాయం చేయుటకు 500 కోట్లతో చేనేత బీమా నిధిని ఏర్పాటు చేశారు.
- వస్త్ర పరిశ్రమ అభివృద్ధి కొరకు సత్యం కమిటి సిఫారసు మేరకు 2000 New Textiles Policy ని ప్రభుత్వం ప్రకటించి అమలు చేస్తుంది.

2. జనపనార పరిశ్రమ:-

Nagarjuna Study Circle 1 HYD

## భారత్‌లో పెద్ద తరహా పరిశ్రమలు

1. వస్త్ర పరిశ్రమ (Textile Industry): (జౌళి పరిశ్రమ)

→ భారత్‌లో పురాతన పరిశ్రమ చేనేత.

→ భారత్‌లో పురాతన పెద్ద పరిశ్రమ వస్త్ర పరిశ్రమ.

→ భారత్‌లో మొట్ట మొదటి వస్త్ర మిల్లు 1818లో కలకత్తాలో స్థాపించబడిన Port Glaster Mill. (పోరు గ్లాస్టర్ మిల్లు)

→ భారత్‌లో వస్త్ర పరిశ్రమ కేంద్రీకృతమైన రాష్ట్రాలు.

1. Maharastra 2. Gujarat 3. Tamil Nadu

→ భారత్‌లో వస్త్ర పరిశ్రమ కేంద్రీకృతమైన ప్రాంతాలు.

1. Bombay 2. Ahmedabad 3. Surat

→ బొంబాయిలో మొట్ట మొదటి వస్త్ర మిల్లు 1854 లో స్థాపించబడిన Bombay Spinning & weaving Company. ఇది భారత్‌లో మొట్ట మొదటి ఆధునిక వస్త్ర మిల్లు.

→ అహ్మదాబాదులో మొట్ట మొదటి వస్త్రమిల్లు 1858, సూరత్ లో మొట్ట మొదటి వస్త్రమిల్లు 1860లో స్థాపించారు.

→ 1993 లో వస్త్ర పరిశ్రమను De Licensing చేశారు.

→ ఖాయిలా పడిన వస్త్ర మిల్లులను స్వాధీనం చేసుకొని అభివృద్ధి పరచుటకు 1968లో NTC (National Textiles corporation)ను స్థాపించారు.

→ 1990 దశకంలో భారత్‌కు అత్యధిక విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించి పెట్టిన పరిశ్రమ - వస్త్ర పరిశ్రమ.

→ ప్రస్తుత భారత జాతీయాదాయంలో సుమారు 4% పారిశ్రామిక ఉత్పత్తిలో

సుమారు 14% → ఎగుమతులు

ఎగుమతులలో సుమారు 11% వస్త్ర పరిశ్రమ కలిగి ఉంది.

→ వస్త్ర పరిశ్రమ ప్రస్తుతం 45 మిలియన్ల మందికి ఉపాధిని కల్పిస్తుంది.

→ ప్రస్తుతం ప్రపంచంలో వస్త్రాలను అధికంగా ఎగుమతి చేసే దేశాలలో 3వ స్థానంలో కలదు. (1వ - చైనా, 2వ-European Union)

→ భారత్‌లో స్వావలంబనను సాధించిన ఏకైక పెద్ద పరిశ్రమ "వస్త్ర పరిశ్రమ".

→ ప్రస్తుతం ప్రపంచ పత్తి ఉత్పత్తిలో భారత్ 2వ స్థానంలో కలదు (1వ చైనా, 3వ - USA)

→ చేనేత రంగానికి సంబంధించి 1997లో మీరాసేట్ కమిటీని నియమించారు. వీరు ఇచ్చిన సూచన మేరకు చేనేత కార్మికులకు ఆపద సమయంలో సాయం చేయుటకు 500 కోట్లతో చేనేత ఋణ నిధిని ఏర్పాటు చేశారు.

→ వస్త్ర పరిశ్రమ అభివృద్ధి కొరకు సత్యం కమిటీ సిఫారసు మేరకు 2000లో New Textiles Policy ని ప్రభుత్వం ప్రకటించి అమలు చేస్తుంది.

2. జనపనార పరిశ్రమ (Jute Industry): -

→ భారత్‌లో మొట్ట మొదటి జనపనార మిల్లు 1859లో బెంగాల్‌లో "రిశ్రా" వద్ద స్థాపించబడింది.

→ విదేశీయుల చేత విదేశీ వ్యాపార ఉద్దేశ్యంతో స్థాపించబడిన పరిశ్రమ - జనపనార పరిశ్రమ.

→ జనపనార పరిశ్రమ కేంద్రీకృతమైనది West Bengalలో (దేశంలో గల 83 జనపనార మిల్లుల్లో 64 West Bengalలోనే ఉన్నాయి).

→ ప్రస్తుతం ఖాయిలాపడిన మిల్లులు అధికంగా గల పరిశ్రమ జనపనార పరిశ్రమ.

→ దేశ విభజన వల్ల అధికంగా నష్టపోయిన పరిశ్రమ - జనపనార.

→ దేశ విభజన సమయంలో భారత్ నుండి పాకిస్థాన్‌కు 18% జనాభా వెళ్ళగా సేద్యపు భూమి 31% కోల్పోయాం. దీని వలన జనుము పండే భూములలో 75% ప్రస్తుత బంగ్లాదేశ్‌కు వెళ్ళాయి.

→ జనపనార పరిశ్రమకు ప్రధాన పోటీ Polythin & cloth bags.

→ పోటీ నుండి జనపనార పరిశ్రమను కాపాడుటకు 1987లో ప్రభుత్వం Jute package materials Act చేసింది.

→ దీని ప్రకారం ఆహార పదార్థాలను ఉత్పత్తి చేసే వారు 60% Packingకు, పంచదార మిల్లులు తమ ఉత్పత్తిలో 50% Packing కు జనపనార సంచులనే వాడాలి.

→ జనపనార పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రభుత్వం మొట్ట మొదటిసారిగా 2005లో National Jute Policyని ప్రకటించి అమలు చేస్తుంది.

→ ప్రస్తుతం ప్రపంచ ముడి జనుము ఉత్పత్తిలోనూ, జనపనార ఉత్పత్తులలోనూ భారత్ 1వ స్థానంలో కలదు. కానీ జనుము ఉత్పత్తుల ఎగుమతిలో 2వ స్థానంలో కలదు. (1st బంగ్లాదేశ్)

3. పంచదార పరిశ్రమ (Sugar Industry) : -

→ భారత్‌లో మొట్ట మొదటి పంచదార మిల్లు 1903లో బీహార్‌లో స్థాపించబడింది.

→ భారత్‌లో పంచదార పరిశ్రమ కేంద్రీకృతమైన రాష్ట్రాలు.

1. UP 2. Bihar 3. Maha Rastra

4. United AP 5. Tamilnadu 6. Karnataka

మరియు ఇటీవల చెరకు ఉత్పత్తి పెరిగిన కారణంగా పంజాబ్ & హర్యానాలలో కూడా పంచదార మిల్లులు స్థాపించబడుతున్నాయి.

→ 1998లో పంచదార పరిశ్రమను De Licensing చేశారు.

→ 1979 నుండి పంచదార విషయంలో ద్వంద్వ ధరల విధానంను ప్రవేశపెట్టింది. దీని ప్రకారం ప్రతి పంచదార మిల్లు తన ఉత్పత్తిలో 40% ప్రభుత్వానికి ప్రభుత్వం నిర్ణయించిన ధరకు అమ్మాలి. (60%- మార్కెట్ ధర).

2

→ చక్కెర దిగుమతులు పెరగడం, చక్కెర ఉత్పత్తి పెరగడం వలన చక్కెర ధర తగ్గి మార్కెట్ ధరకు, ప్రజా పంపిణీ ధరకు వ్యత్యాసం తక్కువ అవడంతో ప్రతి చక్కెర మిల్లు ప్రభుత్వానికి ఇవ్వవలసిన ఉత్పత్తి వాటాను ఆర్థిక సంస్కరణల కాలంలో క్రమంగా తగ్గిస్తూ 2002 నుండి 10%గా మార్చారు.

→ ప్రస్తుతం ప్రపంచ చెరకు ఉత్పత్తిలో 3వ స్థానంలోనూ, పంచదార ఉత్పత్తిలో 2వ స్థానంలో, పంచదార వినియోగంలో 1వ స్థానంలో భారత్ కలదు.

**4. ఇనుము - ఉక్కు పరిశ్రమ (Iron-Steel-Industry) : -**

→ భారత్‌లో మొట్ట మొదటి ఇనుము - ఉక్కు కర్మాగారం 1907లో బీహార్‌లో జంషడ్‌పూర్ వద్ద (సాచీ అనే గ్రామం) జంషడ్ టాటాచే స్థాపించబడిన TATA ఇనుము ఉక్కు కర్మాగారం (TISCO).

→ దీనికంటే ముందే ఇనుమును మాత్రమే తయారు చేసే సంస్థ 1875 లోనే బెంగాల్‌లోని "బారా కరంగ్" వద్ద స్థాపించబడింది.

→ 1923లో కర్ణాటకలో భద్రావతి వద్ద విశ్వేశ్వరయ్య ఇనుము ఉక్కు కర్మాగారం స్థాపించారు. ఇది భారత్‌లో మొట్ట మొదటి ప్రభుత్వ రంగ ఇనుము ఉక్కు కర్మాగారం.

→ స్వాతంత్ర అనంతరం ప్రభుత్వ రంగంలో ఇనుము-ఉక్కు కర్మాగారాలను స్థాపించి అభివృద్ధి చేయుటకు HSL - 1954, 1964 BSL (Bocaro Steel Ltd) లను ఏర్పరిచారు.

→ HSL ఆధ్వర్యంలో 2వ ప్రణాళికలో : -

→ 1954 లో ఒరిస్సాలో పశ్చిమ జర్మనీ సహకారంతో "రూర్కెలా" ఇనుము, ఉక్కు కర్మాగారం.

→ 1955లో మధ్యప్రదేశ్‌లో రష్యా సహకారంతో "భిలాయ్" ఇనుము ఉక్కు కర్మాగారము.

→ 1956లో పశ్చిమ బెంగాల్ లో బ్రిటన్ సహకారంతో "దుర్గాపూర్" ఇనుము ఉక్కు కర్మాగారాలను స్థాపించారు.

→ HSL ఆధ్వర్యంలో 4వ ప్రణాళికలో రష్యా సహకారంతో

→ 1971లో కర్ణాటక "హోస్పేట్"

→ 1972లో తమిళనాడులో "సేలం"

→ 1973 APలో "విశాఖ" ఇనుము - ఉక్కు కర్మాగారాలను స్థాపించారు.

→ BSL ఆధ్వర్యంలో 3వ ప్రణాళిక కాలంలో 1964లో రష్యా సహకారంతో బీహార్‌లో "బొకారో" ఇనుము ఉక్కు కర్మాగారాన్ని స్థాపించారు..

→ ప్రభుత్వరంగంలో గల ఇనుము - ఉక్కు కర్మాగారాలను నిర్వహించుటకు 1973లో HSL, BSL లను కలిపి SAIL (Steel Authority of India Ltd) ను ఏర్పరిచారు.

→ ప్రస్తుతం భారత్‌లో ప్రభుత్వరంగ ఇనుము - ఉక్కు కర్మాగారాలలో పెద్దది-బొకారో.

→ ప్రస్తుతం భారత్‌లో ప్రైవేటు రంగ ఇనుము-ఉక్కు కర్మాగారాలలో పెద్దది -TISCO.

→ ప్రస్తుతం భారత్‌లో అతి పెద్ద ఇనుము ఉక్కు కర్మాగారం - బొకారో.

→ వంట పాత్రలకు ఉపయోగించే Stainless Steelను తయారు చేస్తున్న ఏకైక ప్రభుత్వరంగ ఇనుము - ఉక్కు కర్మాగారం "సేలం".

→ భారత్‌లో అత్యంత నాణ్యమైన ఇనుము - ఉక్కును తయారు చేస్తున్న సంస్థ - విశాఖ ఇనుములో ఉక్కు కర్మాగారం.

→ ప్రస్తుతం ప్రపంచ ఉక్కు ఉత్పత్తిలో భారత్ 4వ స్థానంలో కలదు.

1st China, 2nd - Japan, 3rd USA

→ ప్రస్తుత ప్రపంచ (Sponz Iron) దుక్కు ఇనుము ఉత్పత్తిలో భారత్ 1వ స్థానంలో కలదు.

(ప్రపంచ మొత్తం Sponz Iron ఉత్పత్తిలో భారత్ వాటా -25%)

→ ఇనుము - ఉక్కు పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రభుత్వం 2005లో National Steel Policy ని ప్రకటించి అమలు చేస్తుంది.

**చిన్న తరహా పరిశ్రమలు (Small Scale Industries) :**

→ తక్కువ పెట్టుబడి, తక్కువ శ్రామికులు, తక్కువ ఫలాన కాలం తక్కువ సాంకేతిక పరిజ్ఞానంతో నడపబడే సంస్థలను చిన్న తరహా పరిశ్రమలు (SSI's) అంటారు.

→ పెట్టుబడి పెట్టిన నాటి నుండి ఉత్పత్తి చేతికందే వరకు పట్టే వ్యవధిని ఫలాన కాలం (Justation Period) అంటారు.

→ ఒక పరిశ్రమ యొక్క ఉప ఉత్పత్తులను (By Products) (ఉదా:- చక్కెర పరిశ్రమలో మొలాసిస్, భగాసే) ముడి సరుకుగా వాడుకొని ఉత్పత్తి చేసే సంస్థలను అనుషంగిక పరిశ్రమ / అనుబంధ పరిశ్రమ (Auxiliary).

→ చాలా వరకు అనుబంధ పరిశ్రమలు చిన్న తరహా పరిశ్రమలుగా ఉంటాయి.

→ ఒక పరిశ్రమ చిన్న తరహా పరిశ్రమగా గుర్తించబడితే ప్రభుత్వం నుండి పన్ను మినహాయింపులు, పన్ను తగ్గింపులు, సబ్సిడిలు, వడ్డీ రాయితీలు మొదలైన ప్రోత్సాహకాలు లభిస్తాయి.

**చిన్న తరహా పరిశ్రమల వలన ప్రయోజనాలు : -**

1. స్థాపన సులభం
2. నిర్వహణ సులభం
3. ఉత్పత్తిని వేగంగా సాధించవచ్చు
4. ఆర్థికాభివృద్ధిని వేగంగా సాధించవచ్చు. (ఉదా : - జపాన్)
5. యాజమాన్య - శ్రామికుల మధ్య సత్సంబంధాలు ఉంటాయి.
6. ఉపాధిని పెంచడం సులభం. (పెద్ద తరహా పరిశ్రమలో ఒక అదనపు ఉద్యోగాన్ని కల్పించుటకు 5 లక్షల రూపాయల పెట్టుబడి కావాలి అంతే పెట్టుబడితో చిన్న తరహా పరిశ్రమలో 7 నూతన ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చు).

→ 1956 భారత కంపెనీల చట్టం ప్రకారం విద్యుత్‌ను ఉపయోగిస్తే 50 మంది శ్రామికులతోనూ, విద్యుత్‌ను ఉపయోగించకుండా 100 మంది శ్రామికులతోనూ ఉత్పత్తి చేసే సంస్థను SSI అంటారు.

→ 1948 మొదటి పారిశ్రామిక విధాన తీర్మానం ప్రకారం 5000/- లోపు పెట్టుబడి కలిగిన దానిని "చిన్న తరహా పరిశ్రమ" అంటారు.

→ 1956 2వ పారిశ్రామిక విధాన తీర్మానం ప్రకారం 5,00,000/- లోపు పెట్టుబడి కలిగిన దానిని "చిన్న తరహా పరిశ్రమ" అంటారు.

→ 1977 జనతా ప్రభుత్వ పారిశ్రామిక ఆర్థిక విధానం ప్రకారం 10 లక్షల లోపు పెట్టుబడి కలిగిన దానిని "చిన్న తరహా పరిశ్రమ" అంటారు.

Nagarjuna Study Circle HYD

Nagarjuna Study Circle HYD

- 1991 నూతన పారిశ్రామిక విధాన తీర్మానం ప్రకారం 60 లక్షల లోపు పెట్టుబడి కలిగిన దానిని "చిన్న తరహా పరిశ్రమ" అంటారు. అనుబంధ పరిశ్రమ అయితే 75 లక్షల వరకు పెట్టుబడి ఉన్నా కూడా చిన్న తరహా పరిశ్రమగానే గుర్తిస్తారు.
- 1997 ఆబిద్ హుస్సేన్ కమిటీ సూచన మేరకు చిన్న తరహా పరిశ్రమల పెట్టుబడి పరిమితిని 3 కోట్లకు పెంచారు.
- 2000 సం॥లో ప్రభుత్వం చిన్న తరహా పరిశ్రమల పెట్టుబడి పరిమితిని 3 కోట్ల నుండి 1 కోటి కి తగ్గించారు. అనుబంధ పరిశ్రమ అయితే 5 వరకు పెట్టుబడి ఉన్నా కూడా చిన్న తరహా పరిశ్రమగానే గుర్తిస్తారు.
- MSMED ACT: (Micro Small Medium Enterprizes Development Act). 2006-Oct-02 ప్రకారం Enterprises అనే నిర్వచనం పరిధిలోకి ఉత్పత్తి రంగ సంస్థలతో పాటూ సేవారంగ సంస్థలను కూడా చేర్చారు.

## MSMED ACT - 2006 ప్రకారం

### ఉత్పత్తి రంగ సంస్థలలో : -

- 25 లక్షల వరకు పెట్టుబడి కలిగిన దానిని (Micro Enterprizes లేదా Tiny Industry) లేదా సూక్ష్మ పరిశ్రమ లేదా బహులఘు పరిశ్రమ లేదా అతి చిన్న పరిశ్రమ అంటారు.
- 25 లక్షల - 5 కోట్లు పెట్టుబడి కలిగిన దానిని (Small Enterprizes (or) Small Scale Industry) (చిన్న తరహా పరిశ్రమ లేదా లఘు పరిశ్రమ అంటారు.
- 5 కోట్లు -10 కోట్లు వరకు పెట్టుబడి కలిగిన దానిని మధ్య తరహా పరిశ్రమ అంటారు.
- 10 కోట్లు -100 కోట్ల వరకు పెట్టుబడి కలిగిన దానిని (Large Enterprizes (or) Large Scale Industry) పెద్ద తరహా పరిశ్రమ లేదా భారీ పరిశ్రమ అంటారు.
- 100 కోట్లు మరియు అంతకంటే ఎక్కువ పెట్టుబడి కలిగిన దానిని (Mega Enterprizes (or) Mega Industry) అతి భారీ పరిశ్రమ అంటారు.
- ప్రస్తుతం MSMED Act-2006 ప్రకారం చిన్న తరహా పరిశ్రమల యొక్క స్థిర పెట్టుబడి పరిమితి 25 లక్షల నుండి 5 కోట్లు.
- MSMED Act - 2006 ప్రకారం చిన్న తరహా పరిశ్రమ యొక్క పెట్టుబడి పరిమితిని గతంలో 1 కోటి నుండి 5 కోట్లకు పెంచారు.

(MSMED Act - 2006 ప్రకారం సేవారంగ సంస్థల విషయంలో పెట్టుబడి)

| | |
|---|---|
| Upto 10 Lakhs | Micro Enterprizes |
| 10L - 2cr | Small Enterprizes |
| 2cr - 5cr | Medium Enterprizes |
| 5cr - 50cr | large Enterprizes |
| 50cr & Above | Mega Enterprizes అంటారు. |

- భారత ఆర్థిక వ్యవస్థలో చిన్న తరహా పరిశ్రమలకు చాలా ప్రాముఖ్యత కలదు.

| | |
|---|---|
| భారత జాతీయాదాయంలో | 8% |
| పారిశ్రామిక రంగ ఉత్పత్తిలో | 39% |
| భారత ఎగుమతులలో | 32.3% వాటాతో |

- 2009-10 నాటికి 2.98 లక్షల చిన్న తరహా సంస్థలు 69.5 మిలియన్ల మందికి ప్రత్యక్షంగా ఉపాధిని కల్పిస్తున్నాయి.

### 1994-95 నుండి 2009-10 వరకు : -

- భారత్‌లో చిన్న తరహా సంస్థల సంఖ్యలో సగటు వార్షిక వృద్ధి రేటు : 4.1%
- చిన్న తరహా సంస్థల ఉత్పత్తిలో వృద్ధి రేటు : 13%
- ఉద్యోగితలో వృద్ధి రేటు : 4.07%
- ఎగుమతులలో వృద్ధి రేటు : 16.26%
- భారత్‌లో గల మొత్తం చిన్న తరహా సంస్థలలో 20% Registered, 80% Un-Registered.
- మొత్తం చిన్న తరహా సంస్థలలో పట్టణ ప్రాంతాలలో ఉన్నా 55%, గ్రామీణ ప్రాంతాలలో ఉన్నవి 45%
- మొత్తం చిన్న తరహా సంస్థలలో Manufacturing Sector లో ఉన్నవి - 67%, Service Sector లో ఉన్నవి - 33%.
- చిన్న తరహా సంస్థలలో పని చేస్తున్న మొత్తం ఉద్యోగులలో 28% Manufacturing రంగంలో, 72% సేవా రంగంలో పని చేస్తున్నారు.

### చిన్న తరహా పరిశ్రమలకు సంబంధించి సూచనలిచ్చుటకు :

- 1995 లో కార్వే కమిటీ
- 1997 లో ఆబిద్ హుస్సేన్ కమిటీ
- 1999లో ఎస్.పి. గుప్తా అధ్యక్షతన ఒక పరిశీలన బృంధం.
- 2004 సెప్టెంబరులో అసంఘటిత రంగ సంస్థల పై అర్జున్ సేన్ గుప్తా కమిషన్‌లను నియమించారు.

### చిన్న తరహా పరిశ్రమల యొక్క ప్రధాన సమస్యలు : -

i) మూలధనం మరియు ముడి సరుకు కొరత.

ii) మార్కెటింగ్ సమస్య (పెద్ద పరిశ్రమల పోటీ)

iii) పురాతన యంత్రాలు.

iv) యజమానుల మధ్య వివాదాలు.

- చిన్న తరహా పరిశ్రమలకు ఋణ సాయం చేయుటకు ప్రత్యేకంగా 1990లో SIDBI (Small Industries Development Bank Of India) ను స్థాపించారు.



Nagarjuna Study Circle HYD

→ SIDBI కి అనుబంధ సంస్థగా 2015- ఏప్రిల్,08 న Mudra Bank (Micro Units Development & Refinance Agency) ని స్థాపించారు. ఇది సూక్ష్మ సంస్థలకు 50,000/- నుండి 10 లక్షల వరకు ఋణాలనిస్తుంది మరియు Micro Finance సంస్థలకు Re Finance సౌకర్యం కల్పిస్తుంది.

→ చిన్న తరహా పరిశ్రమలను పెద్ద పరిశ్రమల పోటీ నుండి కాపాడుటకు కొన్ని ఉత్పత్తులను చిన్న తరహా పరిశ్రమలకే కేటాయించారు. (Reserve చేశారు). వీటి సంఖ్య.

| | |
|---|---|
| 1955లో | - 77 |
| 1974 | - 124 |
| 1977 | - 500 |
| 1989 | - 836 |

→ చిన్న తరహా పరిశ్రమలలో పోటీ తత్వాన్ని పెంచుటకు వాటికి కేటాయించబడిన వస్తువుల సంఖ్యను 2002లో 836 నుండి 749 కి తగ్గించారు. అనంతరం 2003 లో 698 కి,

| | |
|---|---|
| 2004 | - 623 కు |
| 2005 | - 605 కు |
| 2007 | - 114 కు |
| 2008,ఫిబ్రవరి | - 35 కు |
| 2008,డిసెంబరు | - 21 కి |
| 2009,మార్చి | - 14 కు తగ్గించారు. |

→ ప్రస్తుతం భారత్‌లో చిన్న తరహా పరిశ్రమలకు కేటాయించబడిన వస్తువుల సంఖ్య 14 మాత్రమే.

**పారిశ్రామిక విత్త సంస్థలు : - (Industrial Finance Institutions)**

→ పరిశ్రమలు తమకు కావల్సిన మూలధనాన్ని సమకూర్చుకొనే మార్గాలు.

1. వాటాలను జారీ చేయడం.
2. Debentures ను జారీ చేయడం.
3. Deposits ను సేకరించడం.
4. లాభాలను పునః పెట్టుబడి చేయడం.
5. దేశీయ బ్యాంకర్ల నుండి (వడ్డీ వ్యాపారులు) తాత్కాలిక ఋణాలు తీసుకోవడం.
6. వాణిజ్య బ్యాంకుల నుండి స్వల్పకాలిక ఋణాలు తీసుకోవడం.
7. పారిశ్రామిక విత్త సంస్థల నుండి దీర్ఘ కాలిక ఋణాలు తీసుకోవడం.

**I. IFCI : 1948 (Industrial Finance Corporation of India)**

భారత పారిశ్రామిక విత్త సహాయక సంస్థ.

→ ఇది ప్రారంభంలో సంస్థలకు మాత్రమే ఋణ సహాయం చేసేది.

**II. ICICI : 1955 - JAN : -**

**(Industrial Credit & Investment corporation of India)**

**భారత పారిశ్రామిక పరపతి పెట్టుబడుల సంస్థ.**

| **Rural** | | | | | | |
| 1999-2000 | 535 | 355 | 445 | 478 | 204 | 344 |
| 2004-05 | 528 | 350 | 439 | 488 | 216 | 355 |
| 2009-10 | 536 | 347 | 441 | 501 | 182 | 346 |
| 2011-12 | 555 | 354 | 452 | 504 | 169 | 340 |
| **Urban** | | | | | | |
| 1999-2000 | 480 | 144 | 315 | 490 | 111 | 309 |
| 2004-05 | 523 | 192 | 358 | 519 | 133 | 334 |
| 2009-10 | 522 | 154 | 343 | 522 | 117 | 329 |
| 2011-12 | 536 | 150 | 345 | 528 | 125 | 335 |

Source: National Sample Survey Office, Government of India.

**A 9.4 : Unemployment Rates* on usual Principal and Subsidiary status**

| NSSO Round | Andhra Pradesh | | All India | |
|---|---|---|---|---|
| | Rural | Urban | Rural | Urban |
| 1 | 2 | 3 | 4 | 5 |
| 50th Round (1993-94) | 4 | 30 | 12 | 45 |
| 55th Round (1999-2000) | 8 | 39 | 15 | 47 |
| 61st Round (2004-2005) | 7 | 36 | 17 | 45 |
| 66th Round (2009-2010) | 12 | 31 | 16 | 34 |
| 68th Round (2011-12) | 12 | 43 | 17 | 34 |

Source: National Sample Survey Office Reports

Note: Unemployment rate is number of unemployed based on Principal Status + Subsidiary Status (PS+SS) per 1000 population of labour force

# ద్రవ్యవిధానం (or) పరపతి విధానం

→ ద్రవ్యం వలన వచ్చే ప్రయోజనాలను గరిష్ఠం చేసుకుని, ద్రవ్యం వలన వచ్చే నష్టాలను కనిష్ఠం చేసుకోవటానికి RBI (కేంద్ర bank) అనుసరించే ప్రక్రియనే ద్రవ్యవిధానం (Monitary policy) లేదా పరపతి విధానం (credit policy) అంటారు.

→ ద్రవ్యసప్లయి ని పెంచటం లేదా తగ్గించటానికి సంబంధించి RBI అనుసరించే పద్ధతినే ద్రవ్యవిధానం అంటారు.

→ ద్రవ్య సప్లయి ని నియంత్రించే విధానమే ద్రవ్యవిధానం.

→ ఒక ఆర్థికవ్యవస్థలో (ఒక దేశంలో) ద్రవ్యపద్ధతిని తెలిపేదే ద్రవ్యవిధానం. ద్రవ్యవిధానాన్ని అమలుపరిచేది కేంద్రబ్యాంకు. [కోశవిధానం ను అమలుపరిచేది కేంద్ర ప్రభుత్వం].

→ ద్రవ్యవిధాన కర్త కేంద్రబ్యాంకు. [కోశవిధాన కర్త కేంద్ర ప్రభుత్వం]

→ India లో RBI ప్రతి ఆర్థిక సం॥ నికి తన ద్రవ్యవిధానం లేదా పరపతి విధానాన్ని ప్రకటిస్తుంది. ప్రతి 3 నెలలకొకసారి లేదా అత్యావసర సమయంలో దానిని సమీక్షిస్తుంది.

→ ద్రవ్య విధానం 2 రకాలు 1) సులభద్రవ్య విధానం / చౌకద్రవ్య విధానం (cheap money policy)

అనగా ద్రవ్యసప్లయిని పెంచటం.

2) కఠిన ద్రవ్య విధానం (hard money policy) / ప్రియమైన ద్రవ్య విధానం (dear money policy)

అనగా ద్రవ్య సప్లయిని తగ్గించటం.

→ ద్రవ్యోల్బణ కాలంలో RBI కఠిన ద్రవ్య విధానంను అనుసరిస్తుంది.

ప్రతిద్రవ్యోల్బణ కాలంలో ~~RBI~~ మాంద్య కాలంలో RBI సులభ ద్రవ్య విధానంను అనుసరిస్తుంది.

→ ద్రవ్య విధానం యొక్క లక్ష్యాలు :-

① ధరల స్థిరీకరణ [అభిలషణీయ ధరలస్థాయి] ను సాధించటం.

② గరిష్ఠ ఆర్థికాభివృద్ధి, సంపూర్ణ ఉద్యోగిత, ఆదాయసంపదల సమపంపిణీ తెంటివి

భారత పంచవర్ష ప్రణాళికలను సాధించుటం.

→ ద్రవ్యవిధాన సాధనాలు 2 రకాలు. అవి

1) పరిమాణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు [quantitative credit control instruments/ tools / techniques]

2) గుణాత్మక / విచక్షణాత్మక / ఎంపిక చేయబడిన పరపతి నియంత్రణ సాధనాలు [qualitative / discriminative/ selective credit control instruments (or) tools (or) techniques]

① పరిమాణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు :-

పరిమాణాత్మక పరపతి నియంత్రణ సాధనాల ద్వారా దేశంలో అందుబాటులో ఉండే పరపతి పరిమాణాన్ని ప్రభావితం చేయవచ్చు. అనగా పరపతి పరిమాణంను పెంచవచ్చు లేదా తగ్గించవచ్చు.

పరిమాణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు :-

1) bank rate
2) open market operations (బహిరంగ మార్కెట్ చర్యలు)
3) CRR [నగదు నిల్వల నిష్పత్తి] cash reserve ratio.
4) deficit financing (లోటు ద్రవ్య విధానం)
5) చట్టబద్ధమైన ద్రవ్యత్వ్యం [statutory liqidity ratio - SLR]

① bank Rate :-

→ వాణిజ్య బ్యాంకులు RBI వద్ద తీసుకునే రుణాల పై విధించే వడ్డీ రేటును bank rate అంటారు. (లేదా)

వాణిజ్య బ్యాంకులు discount చేసిన బిల్లులను లేదా హుండీలను RBI Re-discount చేసే రేటును bankrate అంటారు.

→ ద్రవ్యోల్బణ కాలంలో RBI bankrate ను పెంచుతుంది.

$BR\uparrow\ i\uparrow\ cr\downarrow\ MS\downarrow \Rightarrow D\downarrow, P\downarrow.$

→ ద్రవ్యోల్బణ కాలంలో RBI bankrate ను తగ్గిస్తుంది.

BR↓ interest rate↓ credit ↑ Money supply ↑ ⇒ demand ↑ price level ↑.

→ కఠిన ద్రవ్య విధానంలో భాగంగా RBI bankrate ను పెంచుతుంది.

సులభ ద్రవ్య విధానంలో భాగంగా RBI bank rate ను తగ్గిస్తుంది.

② బహిరంగ మార్కెట్ చర్యలు [ open market operations ] :-

→ RBI ప్రభుత్వ బ్యాంకరు గా లేదా Agent గా ప్రభుత్వ బాండ్లు లేదా సెక్యూరిటీలను ప్రజలకు, బ్యాంకులకు ఇతర ద్రవ్యసంస్థలకు అమ్మటం లేదా కొనటాన్ని బహిరంగ మార్కెట్ చర్యలు అంటారు.

→ ద్రవ్యోల్బణ కాలంలో RBI ప్రభుత్వ సెక్యూరిటీలను అమ్ముతుంది [ OMSS - open market Sales of securities ]

→ ప్రతిద్రవ్యోల్బణ కాలంలో RBI ప్రభుత్వ సెక్యూరిటీలను కొంటుంది [ OMPS - open market purchases of securities ]

→ భారత bill market అభివృద్ధి చెందనందున మరియు బ్యాంకులకు అనేక ప్రత్యామ్నాయ నిధులు ఉండటం వలన bankrate యొక్క ప్రాముఖ్యత తక్కువ.

- బహిరంగ మార్కెట్ చర్యలు నగదు ప్రత్యక్ష బదిలీలు జరుగుతాయి. కనుక bankrate కన్నా బహిరంగ మార్కెట్ చర్యలు సమర్థవంతమైనవి.

③ నగదు నిల్వల నిష్పత్తి [ CRR ] :-

→ వాణిజ్య బ్యాంకులు తమ వద్ద గల మొత్తం deposits లో కొంత శాతం RBI వద్ద నగదు రూపంలో ఉంచాలి. ఆ శాతాన్ని లేదా ఆ నిష్పత్తిని నగదు నిల్వల నిష్పత్తి (cash Reserve ratio) అంటారు.

- CRR ను 1956 లో ప్రవేశపెట్టారు. bank ల యొక్క ద్రవ్యత్వాన్ని కాపాడటానికి, బ్యాంకింగ్ వ్యవస్థ పై ప్రజల నమ్మకాన్ని పెంపొందించుటకు CRR ను ప్రవేశపెట్టారు.

- ద్రవ్యవిధానంలో భాగంగా RBI CRR ను 3% నుండి 15% మధ్య మార్చవచ్చు.

- ద్రవ్యోల్బణ కాలంలో RBI CRR ను పెంచుతుంది.

CRR↑ నగదు↓ credit↓ money supply↓.

- ప్రతిద్రవ్యోల్బణ కాలంలో RBI CRR ను తగ్గిస్తుంది.

CRR↓ నగదు↑ credit↑ money supply↑.

- కఠిన ద్రవ్య విధానంలో భాగంగా RBI CRR ను పెంచుతుంది. సులభ ద్రవ్య విధానంలో భాగంగా RBI CRR ను తగ్గిస్తుంది.

- బహిరంగ మార్కెట్ చర్యల ఫలితం ప్రజలు, బ్యాంకుల స్పందనపై ఆధారపడి ఉంటుంది. CRR తప్పనిసరి కనుక వాణిజ్య బ్యాంకుల పరపతి పై CRR ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. అందుకే బహిరంగ మార్కెట్ చర్యల కన్నా CRR ప్రభావశీలి (effective).

④ లోటు ద్రవ్య విధానం (deficit financing) :-

→ లోటు బడ్జెట్‌ను పూరించుటకు కొత్తగా ద్రవ్యాన్ని ముద్రించటాన్ని లోటుద్రవ్యవిధానం అంటారు. ద్రవ్యోల్బణ కాలంలో RBI లోటు ద్రవ్యాన్ని తగ్గిస్తుంది. ప్రతిద్రవ్యోల్బణ కాలంలో RBI లోటుద్రవ్యాన్ని పెంచుతుంది.

⑤ చట్టబద్ధమైన ద్రవ్యత్వాంశ (statutory liquidity ratio) :-

- SLR ను 1962 లో ప్రవేశపెట్టారు. bankలు తమ మొత్తం depositsలో కొంత శాతం ప్రభుత్వ సెక్యూరిటీలు మరియు ఇతర ద్రవ్యత్వ ఆస్తుల రూపంలో పెట్టుబడి చేయాలి. ఈ శాతాన్ని చట్టబద్ధమైన ద్రవ్యత్వాంశ (SLR) అంటారు.

- SLR లో చేతిలో నగదు, ఇతర బ్యాంకుల వద్ద నగదు deposit, RBI వద్ద నగదు deposit, బంగారం, ప్రభుత్వ సెక్యూరిటీలలో పెట్టుబడి రూపంలో ఉంటాయి.

- ద్రవ్య విధానంలో భాగంగా RBI SLR ను 15% నుండి 35% మధ్య మార్చవచ్చు. ద్రవ్యోల్బణ కాలంలో RBI SLR ను పెంచుతుంది. ప్రతి ద్రవ్యోల్బణ కాలంలో RBI SLR ను తగ్గిస్తుంది.

- SLR ఒకవైపున బ్యాంకుల ద్రవ్యత్వాన్ని కాపాడుతూనే మరోవైపు ప్రభుత్వానికి ద్రవ్య వనరులను సమకూరుస్తుంది.

- SLR పరిమాణాత్మక పరపతి నియంత్రణ సాధనంగాను, అంతకన్నా ప్రధానంగా గుణాత్మక పరపతి నియంత్రణ సాధనంగాను పనిచేస్తుంది.

→ బహిరంగ మార్కెట్ చర్యలు భాగంగా ఆర్థిక సంస్కరణల కాలంలో కొత్తగా ప్రవేశ పెట్టబడిన పరిమాణాత్మక పరపతి నియంత్రణ సాధనాలే "Repo rate" & "Rev.Repo rate"

→ Repo Rate (Rate of Re-purchase) | Re-purchasing option rate :

- Repo rate ను 1992 dec 10th నుండి ప్రవేశపెట్టారు. వాణిజ్య బ్యాంకులు RBI వద్ద తీసుకునే స్వల్పకాలిక రుణాలపై విధించే వడ్డీరేటును Repo Rate అంటారు.

- వాణిజ్య బ్యాంకులకు నగదు కొరతగా ఉన్నప్పుడు బ్యాంకుల వద్దగల గడువుతీరని తిరుగు వ్యవధి గల (maximume 14 days) ప్రభుత్వ సెక్యూరిటీలను RBI Re-purchase చేయటం ద్వారా సహాయం చేస్తుంది. ఇలాంటప్పుడు ఆ ప్రభుత్వసెక్యూరిటీలపై గడువుతేదీవరకు ఉంటే బ్యాంకులు వచ్చే వడ్డీలో RBI ఏ రేటు తీసుకుంటుందో దానిని Repo rate అంటారు

- వాణిజ్య బ్యాంకుల వద్ద గల ప్రభుత్వ సెక్యూరిటీలను RBI Re purchase చేయటం ద్వారా బ్యాంకులకు ఇచ్చే స్వల్పకాలిక రుణాలపై RBI తీసుకునే వడ్డీరేటును Repo. rate అంటారు.

- Repo rate పెరిగితే బ్యాంకులు RBI వద్ద తీసుకునే రుణాలు తగ్గుతాయి. కనుక బ్యాంకుల వద్ద నగదు తగ్గుతుంది- కనుక బ్యాంకులిచ్చే పరపతి తగ్గుతుంది.

- ద్రవ్యోల్బణ కాలంలో RBI Repo rate ను పెంచుతుంది. & ప్రతిద్రవ్యోల్బణ కాలంలో RBI Reporate ను తగ్గిస్తుంది.

→ Reverse repo rate :-

- Rev Repo rate ను 1996 NOV నుండి ప్రవేశపెట్టారు.

- వాణిజ్యబ్యాంకుల వద్ద RBI తీసుకునే స్వల్పకాలిక రుణాలపై చెల్లించే వడ్డీరేటును Rev Reporate అంటారు.

- నగదు బ్యాంకుల వద్ద నుండి RBI కి చేరేటప్పుడు వర్తించే వడ్డీరేటే "Rev Repo rate".

- RBI తన వద్దగల గడువు తీరని తక్కువ వ్యవధిగల ప్రభుత్వ సెక్యూరిటీలను వాణిజ్య బ్యాంకులకు అమ్మటం ద్వార తీసుకొనే స్వల్పకాలిక రుణాలపై RBI చెల్లించే వడ్డీరేటును Rev Repo rate అంటారు.

- Rev. Reporate పెరిగితే బ్యాంకుల వద్దనుండి RBI కి నగదుబదిలీలు పెరుగుతాయి. కనుక వ్యవస్థలోకి వచ్చే పరపతి తగ్గుతుంది. అందుకే ద్రవ్యోల్బణ కాలంలో RBI Rev. Reporate ను పెంచుతుంది. ప్రతిద్రవ్యోల్బణ కాలంలో RBI Rev. Reporate ను తగ్గిస్తుంది.

- ప్రస్తుతం Repo Rate 6.50% (from 5th April 2016)

  Rev. Repo rate 6% (from " )

  bank Rate 7.75% (from 29th sep 2013)

  CRR 4% (from feb 9th 2013)

  SLR 21.5% (from feb 7th 2015)

[2011 May 3rd నుండి RBI కొత్తగా ప్రవేశపెట్టిన (LAF- liquidity adjustment facility + MSF - marginal standing facility) విధానంలో భాగంగా RBI RepoRate ను స్థిరపరిస్తే దానికన్నా 1% (100 bases points) ఎక్కువగా bankrate, Repo rate కన్నా 1% తక్కువగా rev. repo rate నిర్ణయించబడతాయి. కాని కొన్ని ప్రత్యేక సందర్భాలలో వీటిమధ్య వ్యత్యాసం 1% కన్నా ఎక్కువ లేదా తక్కువ కూడా ఉండవచ్చు]

② గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు :-

గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాల ద్వార దేశంలో banking వ్యవస్థ అందించే పరపతి ప్రవాహదిశను (flow of credit) ను ప్రభావితం చేసి వనరులను అభిలషణీయరంగాల వైపు మరలించవచ్చు.

గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు

1) చట్టబద్ధమైన ద్రవ్యత్వరాశి (SLR).

2) Margins ను నిర్ణయించడం (fixing of margins)

3) విచక్షణాత్మక వడ్డీరేటు (discriminatory intrest rate)

4) వినియోగదారుల పరపతి నియంత్రణ (controoling of consumer loans)

5) ఉత్తర్వుల ద్వారా పరపతి నియంత్రణ (credit control through directivies)

6) నైతికబోధ (Moral suation)

7) పరపతి రేషనింగ్ (credit Rashioning)

8) ప్రత్యక్ష చర్య (direct Action)

② Margins ను నిర్ణయించుట :-

→ banks ఋణాలిచ్చేటప్పుడు హామీగా ఉంచుకునే వస్తువు విలువకు, బ్యాంకు ఇచ్చే ఋణానికి మధ్యగల వ్యత్యాసాన్ని "మార్జిన్" అంటారు. ఏ వస్తువుకు ఎంత margin వుండాలో RBI నిర్ణయిస్తుంది.

→ black marketing ను నిరోధించుటకు, అక్రమ వ్యాపారాన్ని అరికట్టుటకు కొరతగల వస్తువులు, నిత్యావసర వస్తువులు ఇతరవస్తువుల ధరలను నియంత్రించుటకు RBI కి ఈ సాధనం బాగా ఉపయోగపడుతుంది.

→ ద్రవ్యోల్బణ కాలంలో RBI margins ను పెంచుతుంది. ప్రతిద్రవ్యోల్బణకాలంలో లేదా మాంద్యకాలంలో RBI మార్జినలను తగ్గిస్తుంది.

③ విచక్షణాత్మక వడ్డీరేటు :-

→ విచక్షణాత్మక వడ్డీరేటును 1975 NOV 1st నుండి ప్రవేశపెట్టారు.

→ సన్నకారు రైతులు, కుటీర పరిశ్రమలు, చిన్నతరహ పరిశ్రమలు, చిల్లర వర్తకులు, చేతివృత్తుల వారు, వికలాంగులు, విద్యార్థులు, స్వయం ఉపాధి పథకాలు మొదలగు ప్రాధాన్యత రంగాలకు ఇచ్చే ఋణాలపై ఇతర ఋణాలలో పోల్చితే తక్కువ వడ్డీరేటు ఉండటాన్ని

విధ్వంసాత్మక వడ్డీరేటు అంటారు. ద్రవ్యోల్బణ రహితమైన వృద్ధిని సాధించే రంగాలకు విధ్వంసాత్మక వడ్డీరేటు వర్తిస్తుంది.

(4) వినియోగదారుల పరపతి నియంత్రణ:-

→ విలాస వస్తువులు, మన్నికైన వస్తువులు, దీర్ఘకాల మన్నికగల వస్తువులు కొనుగోలు చేయటానికి వినియోగదారులు బ్యాంకుల వద్ద తీసుకొనే రుణాల విషయంలో ముందుగా చెల్లించవలసిన down payment (ప్రాథమిక చెల్లింపు) మరియు వాయిదాల సంఖ్యను మార్చటం ద్వారా RBI వినియోగదారుల పరపతిని నియంత్రణ చేస్తుంది. ద్రవ్యోల్బణ కాలంలో down payment ను పెంచి వాయిదాల సంఖ్యను తగ్గిస్తుంది. ప్రతిద్రవ్యోల్బణం లేదా మాంద్య కాలంలో down payment ను తగ్గించి వాయిదాల సంఖ్యను పెంచుతుంది. తద్వారా కొనుగోళ్లను, పరపతిని ప్రోత్సహిస్తుంది.

→ దేశ శ్రేయస్సు దృష్ట్యా, ప్రజాశ్రేయస్సు దృష్ట్యా ఇబ్బందికరమైన రుణాలను మంజూరు చేయవద్దని ఒక బ్యాంకుకు కాని కొన్ని బ్యాంకులకు కాని ప్రత్యేక ఆదేశాలు (ఉత్తర్వులు) ఇవ్వటం ద్వారా RBI పరపతిని నియంత్రణ చేస్తుంది.

→ ఋణవితరణ అధికంగా చేసే బ్యాంకు యొక్క డైరెక్టర్ల సమావేశం ఏర్పాటు చేసి RBI నైతికోద్బోధ చేస్తుంది. 1949 నుండి నైతికోద్బోధన ప్రవేశపెట్టినప్పటికీ 1969 బ్యాంకుల జాతీయకరణ నుండి ఇది సత్ఫలితాలనిస్తుంది. నైతికోద్బోధ ఫలితం బ్యాంకులకు RBI పై ఉండే గౌరవంపై ఆధారపడి ఉంటుంది.

→ Banks ఇచ్చే రుణాలకు RBI ఒక గరిష్ఠ హద్దును నిర్ణయించడమే 'పరపతి రేషనింగ్' అంటారు. ఇతర చర్యలు సత్ఫలితాలను ఇవ్వనప్పుడు తుది చర్యగా RBI 'ప్రత్యక్ష చర్యను' తీసుకుంటుంది. india లో ఇప్పటివరకు ఎక్కువ సార్లు ఉపయోగించిన సాధనం ప్రత్యక్ష చర్యయే. ప్రత్యక్ష చర్యల భాగంగా RBI

- వాణిజ్యబ్యాంకులకు రుణాలను నిరాకరించటం
- Re-discount లను నిరాకరించటం
- కొత్త branches కు అనుమతించకపోవటం

- bank నిర్వాహకుల మార్పు చేయటం.
- ఒక bank ను మరియొక bank లో విలీనం చేయటం
- bank registration ను రద్దు చేసి మూసివేయటం చేయవచ్చు.

→ హర్షద్ మెహతా stock market కుంభకోణం కారణంగా 1993 sep 4th న New bank of india ను punjab national bank లో విలీనం చేసారు.

→ 2006 లో 6కోట్ల రుణవితరణ కారణంగా Global trust bank ను oriental bank of commerce లో విలీనం చేసారు.

# Banking

* Bank అనే ఆంగ్లభాషా పదానికి అర్థం - "ద్రవ్యాన్ని మారకం చేయడం"
* Banco, Banque అనే "జర్మన్‌భాషా" పదాలనుండి Bank అనే ఆంగ్ల పదం పుట్టింది.
* Banco, Banque అనగా బల్ల (Bench) అని అర్థం.

ఆధునిక బ్యాంకింగ్‌కు పూర్వీకులు ముగ్గురు 1. వర్తకులు
2. వడ్డీ వ్యాపారి
3. స్వర్ణకారులు

→ "1949 బ్యాంకుల నియంత్రణ చట్టం" ప్రకారం ఋణాలు ఇచ్చే ఉద్దేశ్యంతో కాని, పెట్టుబడి చేసే ఉద్దేశ్యంతో కాని ప్రజల వద్ద నుండి డిపాజిట్లను స్వీకరించి తిరిగి వాళ్ళు కోరినప్పుడు నగదును చెల్లించే సంస్థను బ్యాంక్ లేదా బ్యాంకింగ్ అంటారు.

→ ప్రపంచంలో మొట్టమొదటి వాణిజ్య బ్యాంకు క్రీ.శ 1157 లో ఇటలీలో స్థాపించబడిన "బ్యాంక్ ఆఫ్ వెనీస్".

→ భారతీయ బ్యాంకింగ్‌ను పరిచయం చేసినది "ఆంగ్లేయులు".

భారత్‌లో మొట్టమొదటి వాణిజ్య బ్యాంకు - 1770లో కలకత్తాలో అలెగ్జాండర్ అండ్ కంపెనీ అనే ఇంగ్లీష్ ఏజెన్సీ హౌస్ వారిచేత స్థాపించబడిన "బ్యాంక్ ఆఫ్ హిందుస్థాన్" (1782లో మూసివేయబడింది.

→ ప్రస్తుతం ఉన్న భారతీయ బ్యాంకులలో పురాతనమైనది 1865లో స్థాపించబడిన "అలహాబాద్ బ్యాంక్".

→ భారతీయ యాజమాన్యంలో స్థాపించబడిన మొట్టమొదటి బ్యాంక్ 1881 లో "అగ్రాల్ ఔద్ కమర్షియల్ బ్యాంక్"

→ 1894 లో చండీఘడ్‌లో స్థాపించబడిన పంజాబు నేషనల్ బ్యాంకు భారత్‌లో మొట్టమొదటి పూర్తి భారతీయ బ్యాంకు. (యాజమాన్యంతో పాటు షేర్ హోల్డర్లు అందరు భారతీయులే)

Agency House తో సంబంధం లేకుండా ప్రభుత్వ సహాయంతో మూడు ప్రెసిడెన్సీ బ్యాంకులు స్థాపించబడ్డాయి.

1. 1806 లో బ్యాంక్ ఆఫ్ కలకత్తా
· 1840 లో బొంబాయి
1843 లో మద్రాసు

→ ఈ మూడింటిని కలిపి 1921 లో <u>ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను</u> "స్థాపించారు.

→ "<u>1935 లో RBI</u>" స్థాపించబడే వరకు ఇంపీరియల్ బ్యాంకు ఒక వాణిజ్యబ్యాంకుగానే గాక ప్రభుత్వ బ్యాంకరుగా కేంద్రబ్యాంకు చేసే పని కూడా నిర్వహించింది.

→ గోర్వాలా "<u>గోర్వాలా కమిటీ</u>" సూచన ప్రకారం ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను పాక్షికంగా జాతీయం చేస్తూ భారత్‌లో మొట్ట మొదటి ప్రభుత్వరంగ వాణిజ్యబ్యాంకుగా <u>1955 July 1</u> న "<u>SBI</u>" ను స్థాపించారు.

→ 1959 లో SBI తనకు అనుబంధంగా (7) బ్యాంకులను ప్రారంభించింది.

1. స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ <u>(పెద్దది)</u>
2. " " " బికనీర్ and జైపూర్
3. " " ట్రావెన్‌కోర్
4. " " పాటియాలా

5. స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్

6. ఇండోర్

7. సౌరాష్ట్ర. (వీటిలో చిన్నవి)

→ ప్రపంచంలో సమర్థవంతమైన అతిపెద్దదైన బ్యాంకింగ్ వ్యవస్థను నిర్మించడం లో భాగంగా SBI లో దాని అనుబంధ బ్యాంకులను విలీనం చేయాలని కేంద్రం 2005 లో ప్రతిపాదించి 2007 June లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్రను 2010 August లో State Bank of Indore ను SBI లో విలీనం చేశారు.

→ SBI మరియు దాని అనుబంధ బ్యాంకులను కలిపి State bank Group, SBI Group లేదా "S' Bank" అని పిలుస్తారు.

→ State bank group లో ప్రస్తుతం 1+5 = 6 బ్యాంకులు కలవు.
భారత్‌లో ఆర్థిక సాంఘిక లక్ష్యాలు సాధనకు రెండు సార్లు వాణిజ్య బ్యాంకులు జాతీయకరణ చేశారు.

→ ప్రైవేటు రంగ బ్యాంకుల వాటాలు కొనుగోలు ద్వారా ప్రభుత్వ యాజమాన్యం లోకి మార్చడాన్ని "బ్యాంకుల జాతీయకరణ" అంటారు.

→ "1969 July 19" న 50 కోట్ల రూపాయలు మించిన డిపాజిట్లు లేదా మూలధనం గల 14 వాణిజ్య బ్యాంకులను జాతీయం చేశారు.

1. అలహాబాద్ బ్యాంక్
2. Bank of India
3. Bank of Baroda
4. Bank of maharastra
5. Canara Bank
6. Central bank of India
7. దేనా బ్యాంక్
8. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

9. పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పెద్దది)

10. సిండికేట్ బ్యాంక్

11. యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

12. " కమర్షియల్ బ్యాంక్ (UCO బ్యాంక్)

13. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (చిన్నది)

14. ఇండియన్ బ్యాంక్

→ 1980లో April 15న 200 కోట్లు రూ|| మించిన డిపాజిట్లు లేదా మూలధనం గల 6 వాణిజ్య బ్యాంకులను జాతీయం చేశారు.

1. Andhra Bank (పెద్దది)
2. Corporation Bank
3. New bank of India
4. panjab and Sindh bank
5. Vijaya bank
6. oriyantal bank of commerce (చిన్నది).

1993 September 4th న "న్యూ బ్యాంక్ ఆఫ్ ఇండియాను" స్టాక్ మార్కెట్ కుంభకోణం కారణంగా పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో విలీనం చేశారు.

→ భారత్‌లో జాతీయం చేయబడిన బ్యాంకుల సంఖ్య 20.
భారత్‌లో ప్రస్తుతం ఉన్న జాతీయం చేయబడిన బ్యాంకుల సంఖ్య = 19.

→ పారిశ్రామిక రుణాల లో ఫైనాన్స్‌లకు 1964 RBI తన అనుబంధ సంస్థగా IDBI ను స్థాపించి 1976 నుండి తనకు స్వయం ప్రతిపత్తిని కల్పించింది.

→ 2004 September 28 న RBI అనుమతితో IDBI

→ ప్రభుత్వ రంగ వాణిజ్య బ్యాంకు హోదాను పొంది IDBI బ్యాంకు లిమిటెడ్‌గా మారింది.

→ ప్రధానంగా మహిళలకు పరపతి అవసరాలను గుర్తుచేయుటకు కేంద్ర ప్రభుత్వం 2013 November 19 న "ఇందిరాగాంధీ 96వ జయంతి" సందర్భంగా న్యూఢిల్లీ ప్రధాన కార్యాలయంగా అప్పటి ప్రధాని డా॥ మన్మోహన్‌సింగ్ చేత భారతీయ మహిళా బ్యాంక్ (BMB) మొదటి బ్రాంచ్ "ముంబాయిలో" ప్రారంభించబడింది.

→ ప్రపంచంలో మహిళా బ్యాంకులను ప్రారంభించిన దేశాలలో భారత్ 3వది.

1. పాకిస్తాన్ ✓
2. టాంజానియా ✓
3. ఇండియా ✓

→ భారతీయ మహిళాబ్యాంక్ యొక్క ప్రారంభమూలధనం "1000 కోట్లు"

→ దీని మొదటి చైర్మన్ and MD "ఉషా అనంత సుబ్రమణ్యన్".

→ భారతీయ మహిళా బ్యాంక్ 7 బ్రాంచీలతో మొదలయి ప్రస్తుతం సుమారు "100 Branchలు" కలవు.

→ "2017" నాటికి 500 Branchలు చేర్చాలని లక్ష్యం.

→ భారత్‌లో ప్రస్తుతం ప్రభుత్వరంగ వాణిజ్య బ్యాంకుల సంఖ్య = 27

SBI (5 SBI అనుబంధ బ్యాంకులు) + 19 జాతీయం చేయబడిన బ్యాంకులు + IDBI Bank + భారతీయ మహిళా బ్యాంకు

→ భారత్‌లో ప్రభుత్వ రంగ వాణిజ్య బ్యాంకులలో పెద్దవి-

1. SBI ✓
2. Punjab National bank – చండీఘర్
3. Bank of Baroda ✓
4. Canara Bank ✓
5. Bank of India ✓

భారత్‌లో ప్రస్తుతం 21 Private Banks కలవు (12 పాతవి + 9 కొత్తవి)

private banks లో పెద్దవి 1. ICICI Bank

2. HDFC Bank

3. Axis Bank

4. kotak mahindra bank.

భారత్‌లో ప్రస్తుతం గల private బ్యాంక్‌లలో ఇటీవల స్థాపించబడినవి

1. బంధన్ బ్యాంక్ (బంధన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అనే మైక్రో ఫైనాన్స్ సంస్థకు 2014 April 2 న RBI private bank స్థాపనకు ప్రాథమిక లైసెన్స్ మంజూరు చేసింది.

↓ కలకత్తా

→ 2015 August లో కలకత్తా ప్రధాన కార్యాలయంగా బంధన్ బ్యాంక్ ప్రారంభించబడింది.

2. IDFC బ్యాంక్ :- IDFC లిమిటెడ్ అనే ఫైనాన్స్ కంపెనీ వారికి 2014 April 2 private Bank స్థాపనకు RBI ప్రాథమికంగా Lisence మంజూరు చేసింది. 2015 october లో IDFC Bank "mumbai" (ప్రధాన కార్యాలయంగా స్థాపించబడింది.)

భారత్‌లో అతిపెద్ద వాణిజ్య బ్యాంక్.

1. SBI bank

2. ICICI bank

3. punjab national bank

భారత్‌లో మొట్టమొదటి విదేశీ బ్యాంక్ హాంకాంగ్‌కి చెందిన HSDC group వారి "మర్కంటైల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా" అనే పేరుతో 1853 లో ముంబాయిలో స్థాపించబడింది.

→ భారతదేశంలో ప్రస్తుతం "46 విదేశీ బ్యాంకులు", "325 Branch లను" కలిగి ఉన్నాయి.

వీటిలో పెద్దవి 1. UK కి చెందిన "స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్" (ఇండియాలో (102 Branches)

2. హాంకాంగ్ కి చెందిన "HSBC లిమిటెడ్" (India - 50 bra

3. USA కి చెందిన "City bank" (Indiaలో = 45 branches)

→ విదేశాలలో మొదట Branch ను ఏర్పాటు చేసిన భారతీయ బ్యాంకు "బ్యాంక్ ఆఫ్ ఇండియా" 1946 లో లండన్

→ ప్రస్తుతం "15 భారతీయ బ్యాంకులు" (12 ప్రభుత్వరంగ 3 ప్రైవేటురంగ) 52 దేశాలలో "183 బ్రాంచీలను" నిర్వహిస్తున్నాయి. వాటిలో

1. SBI (52 బ్రాంచీలు)
2. Bank of baroda (51 Branch)
3. Bank of India (28 " )

→ భారతీయుల బ్యాంకుల బ్రాంచీలు అధికంగా ఉన్న దేశం

1. United Kingdom (30 బ్రాంచీలు)
2. Hongkong (19 " )
3. Singapore (17 " )

→ ఒక బ్యాంక్ యొక్క ఏకైక బ్రాంచ్ దాని ప్రధాన కార్యాలయమే అయి ఉంటే దానిని "యూనిట్ బ్యాంకింగ్" అంటారు. Ex :- USA

బ్రాంచీలను కలిగి ఉంటే దానిని "బ్రాంచ్ బ్యాంకింగ్" అంటారు.

Ex :-

→ వివిధ బ్యాంకుల బ్రాంచిల మధ్య లావాదేవీల సమన్వయం ఏర్పడితే దానిని "core బ్యాంకింగ్" అంటారు,

1934 RBI చట్టంలో 2వ షెడ్యూల్ నందు పెట్టి సవరించు చేయబడిన

బ్యాంకులను షెడ్యూల్డ్ బ్యాంకులు అంటారు

2వ షెడ్యూల్ లో బ్యాంకులు పేర్లు లేని వాటిని షెడ్యూల్ కాని బ్యాంకులు అంటారు. సహకార బ్యాంకులు, విదేశీ బ్యాంకులు, ప్రారంభం నుండి షెడ్యూల్ బ్యాంకులుగా గుర్తింపు పొందుతాయి

ఒక వాణిజ్య బ్యాంక్ షెడ్యూల్ బ్యాంకుగా గుర్తింపు పొందాలంటే

1. 1956 భారత కంపెనీల చట్టం ప్రకారం రిజిస్టరైన చేసి ఉండాలి.
2. భారత్‌లో కనీసం 10 బ్రాంచీలను నిర్వహిస్తూ ఉండాలి.
3. కనీస డిపాజిట్లు 5 లక్షల రూపాయలకు మించాలి.

ప్రస్తుతం భారత్ లో షెడ్యూల్ కాని బ్యాంకులు లేవని చెప్పవచ్చు.

**వాణిజ్య బ్యాంకుల విధులు :-**

వాణిజ్య బ్యాంకుల విధులు

- ప్రాథమిక విధులు
  1. డిపాజిట్ల స్వీకరణ
  2. ఋణాలు అడ్వాన్సుల చెల్లింపు
  3. బిల్లులను మార్పిడి చేయుట
  4. పరపతి సృష్టి (Credit creation)
- ప్రాసంగిక విధులు
  - ఏజెన్సీ విధులు (ప్రాతినిధ్య విధులు)
  - సాధారణ ప్రయోజన విధులు

* పొదుపు డిపాజిట్లు :- ప్రజలు యొక్క మిగులు ఆదాయాన్ని ఆకర్షించుటకు బ్యాంకులు పొదుపు డిపాజిట్లను స్వీకరిస్తాయి. కానీ లక్షలు, పరిమితులకు లోబడి చెక్కుల ద్వారా, నగదు ఉపసంహరణ పత్రాలు ద్వారా డిపాజిటర్లు తమ సొమ్ములను తిరిగి తీసుకోవచ్చు.

డిమాండ్ డిపాజిట్లు :- కరెంట్ డిపాజిట్

కరెంటు ఖాతాల ద్వారా స్వీకరించే డిపాజిట్లను డిమాండ్ డిపాజిట్లు అంటారు. ఖాతాదారులు ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే కోరిన వెంటనే తన అవసరాన్ని బట్టి రోజులు ఎన్నిసార్లైనా తమ సొమ్మును తీసుకున్న వీలున్న డిపాజిట్లను డిమాండ్ డిపాజిట్లు అంటారు.

వేగవంతమైన సంస్థ వ్యవహారాలకు డిమాండ్ డిపాజిట్లు బాగా ఉపయోగపడతాయి. డిమాండ్ డిపాజిట్లపై వడ్డీ ఉండదు.

అభివృద్ధి చెందిన దేశాలలో డిమాండ్ డిపాజిట్లు (70%) అధికంగా ఉంటాయి.

కాలపరిమితి డిపాజిట్లు :-

కాలపరిమితి డిపాజిట్లు 2 రకాలు

1. fixed deposity
2. recaring "

fixed deposity :- ఒక నిర్ణీత కాలానికి అప్పైన్ని పొదుపు చేయడాన్ని fixed deposite లేదా స్థిర deposite అంటారు. వడ్డీ అధికంగా ఉంటుంది. భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఎక్కువగా fixed deposite

రికరింగ్ :- ఒక నిర్ణీత కాలాన్ని నిర్ణీత మొత్తాన్ని సమాన భాగాలుగా విభజించి సమాన వాయిదాలలో పొదుపు చేయడాన్ని రికరింగ్ డిపాజిట్లు లేదా "పునరావృత డిపాజిట్లు" అంటారు.

వీటిపై ఫిక్స్‌డు డిపాజిట్ల లాగా వడ్డీ ఎక్కువగా ఉంటుంది. "స్థిరమైన ఆదాయం" గల వారికి, "అల్ప ఆదాయం" ఉన్న వారికి ఇవి బాగా ఉపయోగపడతాయి.

ఋణాల అప్పుల చెల్లింపులు :-

వాణిజ్య బ్యాంకులు బిల్లులను లేదా హుండీలను డిస్కౌంట్ చేయడం ద్వారా

క్రయ విక్రయాలలో గడువు చెల్లింపులకు హామీగా ఇవ్వబడే పత్రాన్ని బిల్ లేదా బిల్ ఆఫ్ ఎక్స్చేంజ్ (వినిమయపు బిల్లు) హుండీ అంటారు ఇలాంటి హామీపత్రం అంతర్జాతీయ భాషలో రాయబడితే దానిని బిల్ లేదా బిల్ ఆఫ్ ఎక్స్చేంజ్ అని, ఇతర భాషాలలో రాయబడితే దానిని "హుండీ" అంటారు.

హుండీ అనగా అర్థం చెల్లు చేయడం.

ఓవర్ డ్రాఫ్ట్ :- ఖాతాదారులు ఖాతాలో ఉన్న నిలువకన్నా ఎక్కువ మొత్తంలో వాడుకునే సౌకర్యాన్ని "ఓవర్ డ్రాఫ్ట్" లేదా "పరిమితిని మించిన పరపతి" అంటారు.

ముఖ్యమైన నమ్మకస్తులైన "కరెంట్ ఖాతాదారులకు" బ్యాంకులు ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యాన్ని కల్పిస్తాయి.

క్యాష్ క్రెడిట్ (నగదు పరపతి) :- ఒక నిర్దిష్ట సమయం లోపల ఒక నిర్దిష్ట మొత్తాన్ని మించకుండా నగదును ఉపయోగించుకునే సౌకర్యం గల ఋణాన్ని క్యాష్ క్రెడిట్ అంటారు. ఇందులో ఉపయోగించుకున్న నగదుపై మాత్రమే వడ్డీ విధించబడుతుంది.

క్రెడిట్ డిపాజిట్ రేషియో :- పరపతి డిపాజిట్ల రేషియో :- ఒక ఆర్థిక సంవత్సరంలో ఒక బ్యాంకు ఇచ్చిన ఋణాలకు మరియు ఆ బ్యాంకు యొక్క మొత్తం డిపాజిట్లకు మధ్యగల నిష్పత్తినే క్రెడిట్ డిపాజిట్ (CDR) రేషియో అంటారు.

CAR (capital adaatway ratio) మూలధన పర్యాప్త నిష్పత్తి :- మొండి బకాయిల బారినుండి తట్టుకునే శక్తిని పెంపొందించుకొనుటకు వాణిజ్య బ్యాంకులు తాము ఇచ్చే ఋణాలను కొంత తమ సొంత మూలధనాన్ని కేటాయింపు చేసి ఎంత శాతమో దానిని "CAR" అంటారు

* 1988 లో రూపొందించబడిన బాసెల్ 1 నియమాల ప్రకారం భారత్‌లో 1996 వరకు CAR – 8% ఉండాలని బాసెల్-2 నియమాల ప్రకారం 2006 నాటికి CAR – 9% ఉండాలని RBI నిర్ణయించింది.

* భారతీయ బ్యాంకులు ఇంతకన్నా మెరుగైన పరిస్థితిని సాధించాయి,

* 2013 జనవరి 1 నుండి అమలులోకి వచ్చిన బాసెల్-3 నియమాలు ప్రకారం 2019 మార్చి 31 నాటికి భారతీయ వాణిజ్య బ్యాంకులు 9% CAR ను సాధించాలి. (మొదట 2018 march 31గా నిర్ణయించారు.

**ఏజెన్సీ విధులు:-**

వాణిజ్య బ్యాంకులు ఖాతాదార్ల తరుపున ఏజెంట్‌గా వ్యవహరిస్తూ నిర్వర్తించే పనులను ఏజెన్సీ విధులు లేదా ప్రాతినిధ్య విధులు అంటారు.

అవి 1. అద్దెలు చెల్లించడం / వసూలు చేయడం ✓

బీమా ప్రీమియంలు చెల్లించడం ✓

రుణాలు చెల్లించడం వసూలు చేయడం. ✓

లాభాలు, డివిడెండ్లను చెల్లించడం ✓

బంగారం, షేర్లు, కొనడం, అమ్మడం ✓

**సాధారణ ప్రజోపయోగ విధులు:-**

ఖాతాదారులైన అయిన వారికి, కాని వారికి గాని బ్యాంకులు చేసిపెట్టే పనులను "సాధారణ ప్రజోపయోగ విధులు" అంటారు.

1. లాకర్ల సౌకర్యం కల్పించుట ✓
2. ATM సౌకర్యం " ✓
3. D.D లను జారీ చేయుట ✓
4. పరపతి పత్రాలను జారీ చేయుట ✓
5. ట్రావెలర్ చెక్కులను జారీ చేయుట ✓

ATM ( భారతదేశంలో మొట్టమొదటి ATM ను 1987 లో బొంబాయిలో HSBC లిమిటెడ్ వారు ఏర్పాటు చేశారు. ).

<u>పరపతి సృష్టి (Credit Creation):-</u>

బ్యాంకులు తమవద్ద గల నగదు కంటే కొన్ని రెట్లు ఋణాలను ఇవ్వగలగాలి. ఇలా ఎక్కువగా ఇచ్చిన ఋణాలను బ్యాంకుల పరపతి సృష్టి అంటారు. ఇలా ఋణాలు మంజూరు సమయంలో వాటికి సమాన స్థాయిలో డిపాజిట్లను సృష్టించడమే పరపతి సృష్టి.

ప్రజల వద్దనుండి లేదా సంస్థల వద్దనుండి బ్యాంకులకు నేరుగా వచ్చే నగదు డిపాజిట్లను "ప్రాథమిక డిపాజిట్లు" (primary deposits) అంటారు.

→ బ్యాంకులు ఋణాలు లేదా అడ్వాన్సులు ఇచ్చేటప్పుడు సృష్టించే డిపాజిట్లను "ఉత్పన్న డిపాజిట్లు" లేక పరోక్ష డిపాజిట్లు (secondary Deposits) అంటారు.

→ వాణిజ్య బ్యాంకులు ఉత్పన్న డిపాజిట్ల ద్వారా పరపతిని సృష్టిస్తాయి. వాణిజ్య బ్యాంకులు తమవద్ద గల నగదుకు కొన్ని రెట్లు ఋణాలను ఇవ్వగలవు. ఎన్ని రెట్లు అనేది "పరపతి గుణకం" (credit multiplier) విలువపై ఆధారపడి ఉంటుంది.

పరపతి గుణకం '10' అంటే 10 రెట్లు అని అర్థం.

పరపతి గుణకాన్ని 'K' (ద్రవ్యగుణకం (మనీ మల్టిప్లైయర్), డిపాజిట్ గుణకం (డి.గు.), డిపాజిట్ విస్తరణ గుణకం, Deposit expansive multiplayer) అంటారు.

పరపతి గుణకం విలువను నిర్ణయించే అంశం నగదు నిల్వల నిష్పత్తి.

$$\text{పరపతి గుణకం} = \frac{1}{\text{నగదు నిల్వల నిష్పత్తి}} \quad (\text{or}) \quad K = \frac{1}{CRR}.$$

$$k = \frac{1}{Rr} \text{ లేదా } \frac{1}{r}.$$

Ex:- CRR = 10% అయిన k = ఎంత?

$$k = \frac{1}{10\%} = \frac{1}{\frac{10}{100}} = \frac{100}{10}$$

$$k = 10.$$

(2) CRR = 5% అయిన k విలువ ఎంత?

$$\frac{1}{5\%} \quad \frac{1}{\frac{5}{100}} = \frac{100}{5} = 20.$$

| |
|---|
| CRR↓ k↑ |
| CRR↑ k↓ |

→ విలోమ సంబంధం $k \propto \frac{1}{CRR}$

CRR కు పరపతి గుణకానికి మధ్య విలోమ సంబంధం ఉంది.

Ex:- వాణిజ్య బ్యాంకులు నూతన డిపాజిట్లు 100 కోట్లు, CRR = 10%, అయిన వాణిజ్య బ్యాంకులు పరపతి సృష్టి ఎంత?

$$\boxed{D = \Delta m \cdot k}$$

D = మొత్తం పరపతి సృష్టి

Δm = వాణిజ్య బ్యాంకులు నూతన డిపాజిట్లు లేదా డిపాజిట్లలో మార్పు

k = పరపతి గుణకం

$$k = \frac{1}{CRR} = \frac{1}{10\%} = \frac{1}{10/100} = \frac{1 \times 100}{10} = 10$$

$$D = \Delta m \cdot k$$

= 100 కో × 10 = 1000 కోట్లు

Ex:- వాణిజ్య బ్యాంకులు డిపాజిట్లు 250 కోట్ల నుండి 5000 కోట్లకు పెరిగాయి CRR 5% అయిన వాణిజ్య బ్యాంకుల పరపతి ఎంత?

$$k = \frac{1}{CRR} = \frac{1}{10\%} = \frac{1}{10/100} = \frac{[illegible]}{100} = 20$$

$$D = \Delta m \cdot k$$

$$= 250 \times 20 = 5000$$

పరపతి సృష్టి $= \frac{1}{CRR} \times$ ప్రాథమిక డిపాజిట్లు.

Ex:- బ్యాంకులు ప్రాథమిక డిపాజిట్లు 200 కో॥ CRR 10% అయిన బ్యాంకుల పరపతి సృష్టి ఎంత?

$$D = \frac{1}{CRR} \times \text{ప్రా.డి.}$$

$$= \frac{1}{10\%} \times 200Cr$$

$$= \frac{1}{10/100} \times 200Cr$$

$$\Rightarrow \frac{100 \times 200}{10} = 2000Cr.$$

* CRR పెరిగితే బ్యాంకుల పరపతి సృష్టి తగ్గుతుంది. CRR తగ్గితే బ్యాంకుల పరపతి సృష్టి పెరుగుతుంది.

CRR కు బ్యాంకుల పరపతి సృష్టికి మధ్య విలోమ సంబంధం ఉంటుంది.

* **కేంద్ర బ్యాంకు :- RBI**

ఒక దేశంలో బ్యాంకింగ్ వ్యవస్థ నియంత్రణ అధికారి లేదా ద్రవ్య వ్యవస్థ నియంత్రణ అధికారిని కేంద్రబ్యాంక్ అంటారు. భారతదేశ కేంద్ర బ్యాంకు పేరు - RBI (Reserve bank of India)

RBI స్థాపనకు ముందు కేంద్ర బ్యాంకు చేసే పని ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహించింది. ప్రపంచంలో మొట్టమొదటి కేంద్ర బ్యాంకు (1656 లో) స్వీడన్ లో స్థాపించబడిన 'రిక్స్' బ్యాంకు

** 1969 నుండి ప్రవేశ పెట్టబడిన అర్థశాస్త్రంలో నోబెల్ బహుమతి ప్రైజ్ మనీని స్పాన్సర్ చేసేది రిక్స్ బ్యాంక్)

RBI కన్నా పురాతన కేంద్రబ్యాంకులు

1. రిక్స్ బ్యాంకు - 1656 - స్వీడన్
2. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ - 1694 - ప్రపంచ కేంద్ర బ్యాంకులకు తల్లిగా అంటారు.
3. నెపోలియన్ బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్స్ - 1800
4. బ్యాంక్ ఆఫ్ నెదర్లాండ్ - 1814
5. బ్యాంక్ ఆఫ్ ఆస్ట్రియా - 1817
6. బ్యాంక్ ఆఫ్ డెన్మార్క్ - 1818
7. బ్యాంక్ ఆఫ్ స్పెయిన్ - 1866
8. " " జర్మనీ - 1875
9. " " జపాన్ - 1882
10. ఇటలీ సెంట్రల్ బ్యాంక్ - 1893
11. USA లో ఫెడరల్ రిజర్వ్ సిస్టమ్ 12 కేంద్రబ్యాంకులు - 1914

* భారత్‌లో కేంద్ర బ్యాంకు స్థాపన మొదట సూచించినది 1926 లో రాయల్ కమీషన్ (హిల్టన్ యంగ్ కమీషన్). దీని సూచనల మేరకు 1927 లో ప్రవేశ పెట్టిన బిల్లు ఆమోదం పొందలేదు.

1931 లో సెంట్రల్ బ్యాంకింగ్ ఎంక్వైరీ కమిటీ సూచనల మేరకు ప్రవేశపెట్టబడిన బిల్లు "1933 sep 8 న" ఆమోదం పొందింది ఇది "RBI act - 1934" గా మారింది.

దీని ప్రకారం 1935 April 1st న 5 కోట్ల రూపాయల ప్రారంభ మూలధనంతో షేర్‌హోల్డర్స్ కంపెనీ (ప్రైవేటురంగ / వాటా దారుల సంస్థ) గా స్థాపించబడింది.

RBI యొక్క ప్రధాన కార్యాలయం - ముంబాయి.

RBI యొక్క మొట్టమొదటి గవర్నర్ - O.A. స్మిత్

RBI యొక్క ఫైనాన్షియల్ ఇయర్ - July 1 - June 30.

1949 January 01 న RBI ని భారత కేంద్ర ప్రభుత్వం జాతీయం చేసింది.

1949 Banking regulation Act ప్రకారం భారత బ్యాంకింగ్ వ్యవస్థపై RBI కి 'నియంత్రణ అధికారం' ఇవ్వబడింది.

RBI విధులు :-

i) కరెన్సీ నోట్ల జారీ లేదా కరెన్సీనోట్ల ముద్రణ.

భారత్‌లో కరెన్సీ నోట్ల ముద్రణలో RBI కి గుత్తాధిపత్యం కలదు. (ఒక రూపాయి మినహాయించి). RBI జారీచేసే ద్రవ్యాన్ని చట్టబద్ధమైన టెండర్ ద్రవ్యం (legal tender money) అంటారు.

RBI జారీచేసే ద్రవ్యాన్ని 'IOU' అని పిలుస్తారు. (I owe you) "నేను నీకు బాకీపడ్డాను" అని అర్థం.

→ భారత్‌లో 1956 కు ముందు అనుపాత నిల్వల పద్ధతిలో కరెన్సీ నోట్ల ముద్రణ జరిగేది. ఇందులో ముద్రించబడే కరెన్సీలో కొంత శాతం (40%) బంగారాన్ని, విదేశీ మారక ద్రవ్యాన్ని RBI వద్ద నిలువ చేయాలి.

→ 1956 నుండి కరెన్సీ ముద్రణలో కనిష్ఠ నిల్వల పద్ధతి ప్రవేశపెట్టారు. ఇందులో కనిష్ఠ నిల్వగా కొంత బంగారం మరియు విదేశీ మారక ద్రవ్యం RBI వద్ద నిలువచేసి ఎంత కరెన్సీని అయినా ఎప్పుడైనా ముద్రించవచ్చు.

→ 1956 లో కనిష్ఠ నిలువ పరిమాణం 400 కోట్లుగా నిర్ణయించారు. ఇందులో 200 కోట్ల బంగారం + 200 కోట్ల విదేశీ మారక ద్రవ్యం ఉండాలి.

→ 1957 లో కనిష్ఠ నిలువ పరిమాణాన్ని 400 కోట్ల నుండి 200 కోట్లకు తగ్గించారు

ప్రస్తుతం కనిష్ఠ నిలువ విలువ 200 కోట్లు. అందులో 115 కోట్లు బంగారం, 85 కోట్లు విదేశీ మారక ద్రవ్యం, విదేశీ సెక్యూరిటీలు ఉండాలి.

భారత్‌లో 2రూ, 5రూ, 10రూ, 20రూ, 50రూ, 100రూ, 500రూ, 1000రూ ల కరెన్సీ నోట్లను RBI జారీ చేస్తుంది. వీటిపై RBI గవర్నర్ సంతకం చేస్తారు.

ప్రస్తుతం RBI గవర్నర్ – <u>రఘురాం రాజన్</u> (దువ్వూరి సుబ్బారావు).

భారత్ 1రూ నోటు, 1రూ నాణెం, మరియు ఇతర నాణేలను కేంద్ర ప్రభుత్వం తరఫున <u>కేంద్ర ఆర్థిక శాఖ</u> జారీ చేస్తుంది.

2 1రూ నోటుపై కేంద్ర ఆర్థిక కార్యదర్శి సంతకం చేస్తారు.

ప్రస్తుతం కేంద్ర ఆర్థిక కార్యదర్శి 2015 Aug 31 – <u>రతన్ P. వాతల్</u> (ఇతని కంటే ముందు రాజీవ్ మహర్షి, అంతకు ముందు అరవింద్ మాయారాం

అంతకుముందు – ~~[illegible]~~ సుష్మానాథ్.
– సునీల్ మిత్రా
– R.V.S సుబ్రాల్
– దువ్వూరి సుబ్బారావు.

భారత్‌లో టంకశాలలు (మింట్) 4 కలవు.
1. ముంబాయి
2. కోల్‌కత్తా
3. హైదరాబాద్
4. నోయిడా.

భారత్‌లో కరెన్సీ ముద్రణాలయాలు 1) నాసిక్ సెక్యూరిటీ ప్రెస్ - మహారాష్ట్ర
ఇక్కడ 1రూ॥ నోటు నుండి - 10 రూ॥ వరకు ముద్రించబడేవి
2009 నుండి 50 రూ॥ and 100 రూ॥ నోట్లను కూడా ముద్రిస్తున్నారు

* Dewas Bank note press - మధ్యప్రదేశ్ 1991 నుండి.
ఇక్కడ 20 రూ॥ మరియు ఆపై కరెన్సీ నోట్లను ముద్రిస్తారు

3) మైసూర్ బ్యాంక్ నోట్ ప్రెస్ - కర్ణాటక 2005 నుండి ఇక్కడ
500 రూ॥ మరియు 1000రూ॥ కరెన్సీ నోట్లను ముద్రిస్తున్నారు.

4) సాల్బోని వెస్ట్‌బెంగాల్‌లో కొత్త కరెన్సీ నోట్ల ముద్రణాలయము నిర్మాణం కలదు. భారత్‌లో కరెన్సీ నోట్ల ముద్రణకు వాడే పేపరు - హోషంగా - బాద్ సెక్యూరిటీ పేపరు మిల్లులో తయారవుతుంది (1967 నుండి)

* ప్రస్తుతం 500 మరియు 1000 రూ॥ నోట్లకు వాడే పేపర్లు జర్మనీ నుండి దిగుమతి చేసుకుంటున్నారు.
* భారత్‌లో కరెన్సీ నోట్ల ముద్రణకు వాడే ఇంకు - దేవాస్ ఇంకు ఫ్యాక్టరీ నుండి తయారవుతుంది.
* భారత ప్రామాణిక ద్రవ్యం రూపాయి - 1835 నుంచి.
* అప్పటి మొదటి రూపాయి నాణెం 4వ చార్లెస్ బొమ్మతో ముద్రించబడింది.
* RBI ఏర్పడిన తరువాత మొట్టమొదట ముద్రించిన కరెన్సీ నోటు 1937లో 5 రూ॥ నోటు
* భారత్‌లో 1957 నుండి దశాంశమాన పద్ధతిలో కరెన్సీ ముద్రణ జరుగుతుంది -

1957 ముందు 1 రూ = 16 అణాలు

అణా = 6 పై

1 రూ = 16×6 = 96 పై

ప్రస్తుతం 1 రూ = 10×10 పై = 100 పైసలు

* దశాంశ మాన పద్ధతిలో మొదటి రూపాయి నాణెం 1962 లో ముద్రించబడింది
* ప్రపంచంలో తమ కరెన్సీకి సంకేతం కలిగిన 5 మాత్రమే. అందులో 5 వది ఇండియా. 1. England - పౌండ్ £

2. USA - డాలర్ $
3. జపాన్ - యేన్ ¥
4. యూరోపియన్ యూనియన్ - యూరో €
5. భారత్ - రూపాయి - ₹

రూపాయి యొక్క సంకేతాన్ని దేవనాగరి లిపిలోని 'र' మరియు రోమన్ లిపిలోని = లను కలిపి చెన్నైకు చెందిన హైదరాబాద్ లో పనిచేసే అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉదయకుమార్ - 2010 లో రూపొందించారు.

ii) RBI ప్రభుత్వ బ్యాంకర్‌గా ఏజెంట్‌గా సలహాదారుగా పనిచేస్తుంది.

iii) RBI బ్యాంకులకు బ్యాంకుగా, అంతిమ ఋణదాతగా Lendon of the Lost resort) గా పనిచేస్తుంది.

iv) RBI Bank of clearance గా పనిచేస్తుంది. అనగా వాణిజ్య బ్యాంకుల మధ్యగల లావాదేవీలను నగదులో ప్రమేయం లేకుండానే పరిష్కరిస్తుంది. ఇందులోనూ RBI Clearence House లను ఏర్పాటు చేస్తుంది.

* ముంబాయి, బెంగళూరు, నాగపూర్, కోలకత్తా చెన్నై, హైదరాబాద్ మొదలైనచోట్ల RBI క్లియరెన్స్ హౌస్‌లు కలవు. మిగతాచోట RBI తరుపున SBI క్లియరెన్స్ హౌస్‌గా పనిచేస్తుంది.

* విదేశీ మారక ద్రవ్యాన్ని పంపిణీ చేస్తూ నిర్వహిస్తూ, విదేశీ మారకపు రేటును నియంత్రణ చేస్తుంది.

* దేశంలో ద్రవ్యసప్లయిని, పరపతి నియంత్రణ చేస్తూ ద్రవ్యవిధాన కర్తగా కూడా పరపతి నియంత్రణ అధికారిగా RBI పనిచేస్తుంది.

* బ్యాంకులు ఆర్థిక సంస్థలు ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించి RBI public చేస్తుంది.

* ఇందుకు ప్రతినెల RBI Bulletin లను సంవత్సరానికి ఒకసారి Currancy and Finance అనే గ్రంథాన్ని ముద్రిస్తుంది.

* RBI తన అభివృద్ధిపరమైన విధులలో భాగంగా బ్యాంకింగ్ వ్యవస్థ అభివృద్ధి కొరకు, పరపతి వ్యవస్థ విస్తృతి కొరకు అనేక చర్యలు తీసుకొంటుంది.

* దీనిలో భాగంగా పారిశ్రామిక ఋణాల రీఫైనాన్స్ కొరకు 1964లో IDBI ను స్థాపించింది.

* శివరామన్ కమిటీ సూచన మేరకు వ్యవసాయ ఋణాల రీఫైనాన్స్ కొరకు 1982 NABARD ను స్థాపించింది.

* గృహ ఋణాల రీఫైనాన్స్ కొరకు 1988 లో nation Housing bank ను స్థాపించింది.

## Banking Ambulsmen Scheme :-

ఖాతాదారుల సేవల పట్ల బ్యాంకుల బాధ్యాయుతగా ప్రవర్తించుటకు 1995 June 14 నుండి RBI Banking Ambulsmen Scheame ను ప్రారంభించింది.

వాణిజ్య బ్యాంకులు, సహకార బ్యాంకులు, ఇతర షెడ్యూల్డ్ బ్యాంకులు, 2006 నుండి ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల పట్ల సంతృప్తి చెందని ఖాతాదారులు '30' రోజులు గడువులోగా అంబుడ్స్‌మెన్‌కు కంప్లైంట్ చేయవచ్చు.

దేశవ్యాప్తంగా 15 అంబుడ్స్‌మెన్ రీజనల్ కేంద్రాలను RBI ఏర్పాటు చేసింది. అవి

1. న్యూఢిల్లీ — 14- కోలకత్తా
2. భోపాల్ — 8. జైపూర్
3. బెంగళూరు. — 9. కాన్పూర్
4. హైదరాబాదు — 10. గౌహతి
5. ముంబాయి. — 11. భువనేశ్వర్
6. చండీఘర్ — 12. అహ్మదాబాద్
7. పాట్నా — 13. చెన్నై

15. తిరువనంతపురం.

# ద్రవ్యం

* money అనే ఆంగ్లపదం moneta అనే లాటిన్ పదం నుంచి వచ్చింది. మొనెటా అనేది ఒక రోమన్ దేవత పేరు. ద్రవ్యం చలామణి లోకి రాకముందు వస్తు మార్పిడి పద్ధతి అమలులో ఉండేది.
* వస్తువులను ప్రత్యక్షంగా ఇచ్చిపుచ్చుకోవడాన్ని 'వస్తుమార్పిడి పద్ధతి' లేదా 'వస్తువినిమయ పద్ధతి' Barter System అంటారు.
* వస్తుమార్పిడి పద్ధతిలోని లోపాలు:-

i) వస్తువుల యొక్క విలువను నిర్ణయించడం కష్టం.
ii) సేవల విలువను నిర్ణయించడం కష్టం.
iii) కోర్కెల సమన్వయ లోపం.
iv) కాల సమన్వయ లోపం.
v) వస్తువుల విభజన లోపం.
vi) సంపదలు నిల్వ చేయడం కష్టం.
vii) సంపదలు బదిలీ చేయడం కష్టం
viii) ఋణాలు ఇచ్చిపుచ్చుకోవడం కష్టం.

* వస్తు మార్పిడి పద్ధతులలోని లోపాలను పరిష్కరించుకొనుటకు ద్రవ్యం అమలులోకి తెచ్చింది.
* వినిమయ మాధ్యమంగా విలువల కొలమానంగా సంపద నిల్వ సాధనంగా అందరిచేత అంగీకరించబడేది ద్రవ్యం. - క్రౌ.
* ద్రవ్యంగా పనిచేసేదే ద్రవ్యం — వాకర్
* ఋణాలను ఇచ్చిపుచ్చుకోవడంలో అందరిచేత అంగీకరించబడేదే ద్రవ్యం — R. S. సేయర్స్.

* ద్రవ్య పరిణామ క్రమంలో వస్తుద్రవ్యం - లోహద్రవ్యం - కాగితపు ద్రవ్యం చలామణిలోకి వచ్చాయి.

వస్తు ద్రవ్యం చలామణిలో ఉన్నవి గ్రీసులో - ఆవులు

ఉత్తర అమెరికా - పొగాకు

ఆఫ్రికా - ఏనుగు దంతాలు

భారత్‌లో - ధాన్యం

ఇతర దేశాలు - జంతుచర్మాలు, రంగురాళ్ళు

వస్తు ద్రవ్యంగా చలామణి అయ్యేవి.

* ప్రపంచంలో నాణాలను మొదట ముద్రించిన దేశం - లిడియా (700 BC)

రోమన్ల కాలంలో ఉపయోగించిన బిజాంట్ అనే బంగారు నాణెం.

మౌర్య కాలంలో ఉపయోగించిన 'పణ' అనే వెండి నాణెలు బాగా ప్రాచుర్యం పొందిన లోహద్రవ్యాలు.

* కాగితపు ద్రవ్యాన్ని మొట్టమొదట ముద్రించిన దేశం క్రీ.శ 7వ శతాబ్దంలో చైనా

* ప్రస్తుతం చలామణిలో ఉన్న ద్రవ్యం paper currency కాగితపు ద్రవ్యం.

* ఇప్పుడిప్పుడే పరిచయం అవుతున్న ద్రవ్యం ప్లాస్టిక్ కరెన్సీ అనగా ATM card, Debit card, credit card మొదలగు online transactions చేయడానికి ఉపయోగపడే 'Smart money'

* మంచి ద్రవ్యానికి ఉండవలసిన లక్షణాలు:-

1. సార్వజనీన అంగీకారం.
2. మన్నిక ఉండాలి. (durability)
3. సులభంగా తీసుకెళ్లగల్గాలి. (తేలికగా portability)
4. విభాజ్యత (divisibility) ఉండాలి.

5. సజాతీయత ఉండాలి.

6. వ్యాకోచత్వం (Velocity) ఉండాలి.

* మంచి ద్రవ్యానికి ఉండవలసిన లక్షణాలలో పేపర్ కరెన్సీకి ఎక్కువగా ఉన్నాయి.

* పేపర్ కరెన్సీని మంచి ద్రవ్యంగా భావించవచ్చును.

ద్రవ్యం విధులు :-

→ ప్రాథమిక విధులు
1. వినిమయ మాధ్యమం లేదా మారకపు సాధనం (medium of Exchange
2. విలువల కొలమానం measure of value

→ ద్వితీయ విధులు
1. సంపద నిలువ సాధనం లేదా విలువ నిలువ లేదా
2. మూల్యనిధి (store of value)
2. భవిష్యత్తు చెల్లింపుల కొలమానం (standard of differed payments.
3. సంపద బదిలీ సాధనం.

* ద్రవ్యం విధులలో అతి ముఖ్యమైనది వినిమయ మాధ్యమం.

* ద్రవ్య చలామణి వేగం :-

ఒక Currency unit నిర్ణీత కాలంలో చేతులు మారే రేటునే ద్రవ్యచలామణి వేగం అంటారు. ద్రవ్యచలామణి వేగాన్ని నిర్ణయించే అంశాలలో ప్రధానమైనవి 1. ఆదాయ స్థాయి.

2. ఆదాయానికి – ఆదాయానికి మధ్య ఉండే వ్యవధి.

ఆదాయ స్థాయి ఎక్కువగా ఉంటే ద్రవ్యచలామణి వేగం ఎక్కువగా ఉంటుంది. ఆదాయస్థాయి తక్కువగా ఉంటే ద్రవ్యచలామణి వేగం తక్కువగా ఉంటుంది.

* ఆదాయ స్థాయికి ద్రవ్య చలామణి వేగానికి అనులోమ సంబంధం ఉంటుంది.

* ఆదాయానికి - ఆదాయానికి మధ్య ఉండే వ్యవధి తక్కువగా ఉంటే ద్రవ్య చలామణి వేగం ఎక్కువగా ఉంటుంది.

* ఆదాయానికి - ఆదాయానికి మధ్య ఉండే వ్యవధి ఎక్కువగా ఉంటే (రైతు) ద్రవ్య చలామణి తక్కువగా ఉంటుంది. ఆదాయం వచ్చే వ్యవధికి, ద్రవ్య చలామణి వేగానికి మధ్య విలోమసంబంధం ఉంటుంది.

ద్రవ్యంలో రకాలు :-

ద్రవ్యం రకాలు
- చట్టబద్ధమైన టెండరు ద్రవ్యం
  - కరెన్సీ నోట్లు
    - పరివర్తనీయ కాగితద్రవ్యం (ప్రాతినిధ్య కాగితద్రవ్యం)
    - అపరివర్తనీయ కాగిత ద్రవ్యం
  - నాణెములు
    - టోకెన్ ద్రవ్యం (ప్రతీక నాణేలు)
    - ప్రామాణిక నాణేలు
- చట్టబద్ధం కాని ద్రవ్యం
  - పరపతి ద్రవ్యం (credit money)
  - Banking money (బ్యాంకు ద్రవ్యం)
  - ఐచ్ఛిక ద్రవ్యం/ఇచ్ఛాపూర్వక ద్రవ్యం (option money)
  - సమీప ద్రవ్యం (near money)

* RBI and కేంద్ర ప్రభుత్వం జారీచేసే ద్రవ్యాన్ని చట్టబద్ధమైన టెండర్ ద్రవ్యం అంటారు.

* చట్టబద్ధత లేనప్పటికి ప్రజలు ఆమోదం వలన ద్రవ్యానికి బదులుగా పనిచేసే వాటిని చట్టబద్ధంకాని ద్రవ్యం అంటారు. చట్టబద్ధం కాని ద్రవ్యాన్ని ప్రధానంగా బ్యాంకులు జారీచేస్తాయి.

చట్టబద్ధం కాని ద్రవ్యాన్ని సందర్భాన్ని బట్టి బహిరంగా పిలుస్తారు.

పరపతి ద్రవ్యం :- Ex:- చెక్కులు, క్రెడిట్ కార్డులు

బ్యాంకు ద్రవ్యం :- Ex:- పై వాటితో పాటు D.D. లు, ట్రావెలర్ చెక్కులు
బ్యాంకర్ చెక్కులు (Local D.D), ATM కార్డులు, డెబిట్ కార్డులు

ఇష్టిత లా సమీప ద్రవ్యం :- పై వాటితో పాటు బాండులు, సెక్యూరిటీలు, డిపాజిట్లు
బిల్ ఆఫ్ ఎక్స్చేంజ్, షేర్లు, ప్రామిసరీ నోట్లు, బంగారం, etc.

* 100 % లోహపు నిల్వలు ఆధారంగా జారీచేయబడే కరెన్సీ నోట్లను పరివర్తనీయ కాగితపు ద్రవ్యం / ప్రాతినిధ్యపు ద్రవ్యం అంటారు.
వీటిని సులభంగా బంగారంలోనికి మార్చుకోవచ్చు.

* 100 % కన్న తక్కువ లోహపు నిల్వల ఆధారంగా (అనుపాత నిల్వల పద్ధతి ప్రకారం కాని, కనిష్ఠ నిల్వల పద్ధతి ప్రకారం) జారీచేయబడే కరెన్సీ నోట్లను అపరివర్తనీయ కాగితపు ద్రవ్యం అంటారు.
ప్రస్తుతం భారత్‌లో చలామణిలో ఉన్న కరెన్సీ నోట్లు (1000రు, 500రు) అన్నీ అపరివర్తనీయ కాగితపు ద్రవ్యమే. ఇది బంగారంలోకి 100% మారదు

* నాణెం యొక్క ముఖవిలువ (face value), నిజవిలువ (Real value లేదా Intrinsic value) లోహపు విలువ / అంతర్గత విలువ) సమానంగా ఉంటే వాటిని ప్రమాణ నాణెములు అంటారు.

* face value ఎక్కువగాను, Real value తక్కువగాను ఉండే నాణేలను టోకెన్ ద్రవ్యం అంటారు / సంకేత నాణెం

* భారత్‌లో చలామణిలో ఉండే నాణెములు అన్నీ టోకెన్ నాణెములు

* 1835 నుండి 1853 వరకు ప్రపంచంలో అన్నీ ప్రమాణ నాణేలు ఉండేవి ప్రస్తుతం అన్నీ టోకెన్ నాణెములు.

* పెద్ద ద్రవ్యం (old money) మంచి ద్రవ్యాన్ని (new) చలామణిలో నుంచి వెళ్లగొడుతుంది అని చెప్పినది - గ్రేషమ్. దీనినే గ్రేషమ్ సూత్రం అంటారు.

* టోకెన్ నాణేలను ఒక limit (పరిమితి) వరకు అంగీకరించవచ్చు. అందుకే వీటిని చట్టబద్ధమైన (పరిమిత) ద్రవ్యం అంటారు

* ప్రమాణ నాణేములను ఎంతపరిమాణం వరకైన అంగీకరించాలి అందుకే అపరిమితమైన చట్టబద్ధమైన ద్రవ్యం అంటారు.

* భారత్‌లో ఒక రు॥ కన్న దిగువ నాణేములను 25 రు॥ వరకు అంగీకరించవచ్చు.

* భారత్‌లో ఒక రూపాయి కన్న ఎగువ నాణేములను 500 రు॥ వరకు అంగీకరించవచ్చు.

* భారత్‌లో ఒక రూపాయి నాణేములు టోకెన్ మనీ అయినప్పటికి భారత ప్రామాణిక ద్రవ్యం కనుక వాటిని ఎంత పరిమాణం వరకైన అంగీకరించాలి

**సాధికార ద్రవ్యం: Fiad money :-**

- ప్రభుత్వం ఎలాంటి లోహపు నిల్వలు లేకుండానే తన అధికారం చేత కరెన్సీ నోట్లను ముద్రించి చెలామణి చేసినట్లయితే దానిని సాధికార ద్రవ్యం అంటారు. ఇది చట్టబద్ధం కాని అపరివర్తనీయ సాధికార ద్రవ్యం అంటారు.

రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో ఇలాంటి సాధికార ద్రవ్యం చెలామణి చేయడం జరిగింది.

**కాల్ (call) మనీ పిలుపు ద్రవ్యం :-**

## కాల్ మనీ (పిలుపు ద్రవ్యం) :-

వాణిజ్య బ్యాంకులు పరస్పరం ఇచ్చిపుచ్చుకునే అతిస్వల్పకాలిక ఋణాలను (గరిష్ఠంగా 14 days) call money అంటారు. వీటిపై విధించబడే వడ్డీరేటునే కాల్‌మనీ రేటు అంటారు.

## చీప్ మనీ (సులభ / చౌక ద్రవ్యం) :-

దేశంలో ద్రవ్యసప్లయి పెరిగి ద్రవ్యం విలువ పడిపోవడాన్ని సులభద్రవ్యం లేదా చౌకద్రవ్యం అంటారు. ఇలాంటప్పుడు తక్కువ వడ్డీరేటుకే పరపతి లభిస్తుంది.

## డియర్ మనీ (కఠిన / ప్రియమైన ద్రవ్యం) :- Dear money

దేశంలో ద్రవ్యసప్లయి తగ్గి ద్రవ్యం విలువ పెరగడాన్ని కఠినద్రవ్యం అంటారు. ఇలాంటప్పుడు ఎక్కువ వడ్డీ రేటుకు పరపతి లభిస్తుంది.

## హాట్ (Hot) మనీ :-

విదేశీ కరెన్సీ మార్కెట్లో ఏదైనా కరెన్సీ యొక్క డిమాండ్ పెరగడం, సప్లయి తగ్గడం వలన ఆ కరెన్సీ యొక్క బహిర్గత విలువ పెరుగుతూ ఉంటే ఆ కరెన్సీని హాట్ మనీ అంటారు.

## Heated money :-

ఏదైనా ఒక దేశంలో వడ్డీరేట్లు అధికంగా ఉన్నప్పుడు ఇతర దేశాలు నుండి ఆ దేశానికి మూలధన బదిలీలు పెరుగుతాయి. ఇలా వచ్చే ద్రవ్యాన్ని Heated money అంటారు.

## ద్రవ్య సప్లయి కొలమానాలు :- measures of money supply.

సాధారణంగా ద్రవ్యం అనగా కరెన్సీ నోట్లు, నాణాలు, Demand Deposits

1977లో RBI 4 రకాల ద్రవ్యసప్లయి కొలమానాలను ప్రవేశపెట్టింది.

అవి 1. $m_1$ 2. $m_2$ 3. $m_3$ 4. $m_4$.

ప్రజల వద్ద గల కరెన్సీ = జారీచేయబడిన కరెన్సీ నోట్లు + నాణేలు − బ్యాంకుల వద్ద గల నగదు.

$m_1$ ద్రవ్యం = ప్రజల వద్దగల కరెన్సీ + బ్యాంకుల వద్ద Demand deposits (CA+S.A) + RBI వద్దగల ఇతర డిపాజిట్లు.

$M_2$ ద్రవ్యం = $m_1$ ద్రవ్యం + పోస్టాఫీసుల వద్దగల పొదుపు డిపాజిట్లు

$m_3$ ద్రవ్యం = $m_1$ ద్రవ్యం + బ్యాంకుల వద్ద టైమ్ డిపాజిట్స్.

$M_4$ ద్రవ్యం = $m_3$ ద్రవ్యం + పోస్టాఫీసుల వద్దగల అన్ని రకాల డిపాజిట్స్. (Except = national saving certificates) జాతీయ పొదుపు పత్రాలు

* భారత్‌లో ద్రవ్యం అనగా $m_1$ ద్రవ్యం.
* $M_1$ ద్రవ్యాన్ని సంకుచిత ద్రవ్యం (Narrow money) అని పిలుస్తారు. $M_3$ ద్రవ్యాన్ని విశాలద్రవ్యం లేదా విస్తృతద్రవ్యం (Broad money) అని పిలుస్తారు.
* $m_2 - m_1$ = పోస్టాఫీసుల వద్ద గల పొదుపు డిపాజిట్లు

  $m_4 - m_3$ = పోస్టాఫీసుల వద్ద గల అన్నిరకాల డిపాజిట్లు.

  $m_3 - m_1$ = బ్యాంకుల వద్దగల కాలపరిమితి డిపాజిట్లు.
* ద్రవ్యానికి సంబంధించిన అంశాలలో ద్రవ్యత్వపరంగా వరుసక్రమం (అధికం నుండి)
  1) నగదు
  2) డిమాండ్ డిపాజిట్లు
  3) పొదుపు డిపాజిట్లు

కాలపరిమితి డిపాజిట్లు

పోస్టు.

* ద్రవ్య సప్లయి కొలమానాలలో ద్రవ్యత్వం అధికంగా గలది $M_1$.
* ద్రవ్యత్వం తక్కువగా గలది = $M_4$.
* ద్రవ్యత్వం దృష్ట్యా ఆరోహణా క్రమం = $M_4 < M_2 < M_3 < M_1$.
* ద్రవ్యత్వం దృష్ట్యా అవరోహణా క్రమం = $M_1 > M_3 > M_2 > M_4$.
* 1997 లో Y.V రెడ్డి కమిటీ ద్రవ్యసప్లయి కొలమానాలలో మార్పులను సూచిస్తూ $M_4$ ను రద్దుపరచాలని. $M_1$ $M_2$ $M_3$ లలో మార్పులు చేయాలని కొత్తగా $L_1, L_2, L_3$ లను ప్రవేశపెట్టాలని సూచించింది. కాని ఇది ఇంకా అమలులోకి రాలేదు.

అధికశక్తి గల ద్రవ్యం :-

ఆర్థిక వ్యవస్థలో ఎక్కువ ప్రభావాన్ని చూపగలిగే ద్రవ్యాన్ని అధికశక్తి గల ద్రవ్యం High powered money

అధికశక్తిగల ద్రవ్యం = ప్రజలవద్దగల కరెన్సీ + బ్యాంకులవద్దగల నగదు నిల్వలు + RBI వద్ద గల నగదు డిపాజిట్లు

$$H = C + R + ER$$

H = High powered money

C = currency with the public

R = Cash reserves with the comercial bank

ER = excess Reserve to the RBI

ಅಧಿಕಶಕ್ತಿ ಹಣ ದ್ರವ್ಯವನ್ನು $m_0$ ದ್ರವ್ಯ ಅಥವಾ Reserve money

ಎಂದು ಕರೆಯುತ್ತಾರೆ.

ದ್ರವ್ಯಗುಣಕ (k) (money mutliplayer / credil mutiplayer)

$$\boxed{k = \frac{M_3}{M_0}}$$ ಎಂದು ನಿರ್ಧರಿಸಬಹುದು.

$$k = \frac{\text{Braid money}}{\text{Reserve money}}$$

# ద్రవ్యోల్బణం

* సాధారణ ధరల స్థాయిలో నిరంతర పెరుగుదల ద్రవ్యోల్బణం అంటారు
* ద్రవ్యం విలువలో నిరంతరం తగ్గడాన్ని ద్రవ్యోల్బణం అంటారు.
* అత్యధిక ద్రవ్యం అతి తక్కువ వస్తువులని వెంటాడటాన్ని ద్రవ్యోల్బణం అంటారు. (Too much money chases too few goods.

  ధరలు పెంపే వేగాన్ని శాతంగా తెలిపితే దాన్ని ద్రవ్యోల్బణ రేటు అంటారు.
* ద్రవ్యోల్బణ రేటు శూన్యంగా ఉంటే ధరలు స్థిరంగా ఉన్నాయి అని అర్థం.
* ద్రవ్యోల్బణం రేటు ఋణాత్మకంగా ఉంటే ధరలు తగ్గుతున్నాయని అర్థం.
* ద్రవ్యోల్బణ రేటు ధనాత్మకంగా ఉంటే ధరలు పెరుగుతున్నాయని అని అర్థం.
* ద్రవ్యోల్బణ రేటు తగ్గితే ధరలు పెంపే వేగం తగ్గిందని అర్థం. ధరలు తగ్గలేదని అర్థం.
* ద్రవ్యోల్బణ రేటు పెరిగితే ధరలు పెరిగే వేగం పెరిగిందని అర్థం
* భారత్‌లో ద్రవ్యోల్బణం రేటును లెక్కించుటకు టోకు ధరల సూచీ - (WPI (whole sale price index) వచ్చే మార్పును ఆధారంగా తీసుకుంటారు.
* భారత్‌లో ప్రస్తుతం ప్రతినెలకు ఒకసారి సంవత్సర వ్యవధి ద్రవ్యోల్బణాన్ని తెలియజేస్తున్నారు. (2010 April కన్నా ముందు ప్రతి వారానికి ఒకసారి సంవత్సర వ్యవధి తెలియజేసేవారు).

భారత్‌లో ప్రత్యేకంగా టోకును వెల్లడించేది మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్. ప్రస్తుతం WPI ను లెక్కించుటకు 2011-12 ను Base year గా పరిగణిస్తారు. (గత Base year - 2004-05 అంతకుముందు 1993-94 ...... మొట్టమొదట Base year 1952-53).

* Base year లో WPI విలువ 100 గా సమానంగా మార్చుతారు. 1993-94 Base year గా ఉన్నప్పుడు WPI ను లెక్కించుటకు 435 వస్తువులను పరిగణనలోకి తీసుకునేవారు.
* 2004-05 Base year నుండి ప్రస్తుతం 676 వస్తువులను పరిగణనలోకి తీసుకుంటున్నారు.
* Base year ను 2004-05 నుండి ఇటీవల 2011-12 గా మార్చినప్పటికి పరిగణించబడే వస్తువుల సంఖ్యను మార్చలేదు. భవిష్యత్తులో WPI ను లెక్కించుటకు పరిగణించబడే వస్తువుల సంఖ్యను 676 నుండి [illegible] 980 కి పెంచవచ్చు.
* ప్రస్తుతం WPI ను లెక్కించుటకు పరిగణించబడే వస్తువుల సంఖ్య 676. ఇందులో 3 కేటగిరీలు ఉన్నాయి.

గతంలో వస్తువులు 98 — 1. primary articles (ప్రాథమిక వస్తువులు)-102

2. ఆయిల్స్, ఫ్యూయల్, ఎలక్ట్రిసిటీ etc - (ఇంధనాలు, విద్యుత్ శక్తి (power --- 19. — 19

318. 3. manfactured products (ఉత్పత్తి చేయబడిన వస్తువులు - 555

* WPI ని తెలియచేయుటకు ప్రస్తుతం 1) (ప్రైమరీ ఆర్టికల్స్ వెయిటేజ్ (భారితం)

= 20.12 %  గతంలో (22.02%)

2) ఇంధనాలు విద్యుత్ వెయిటేజ్ - 14.9% (గతంలో 14.23%)

3) manfactured product weitage = 64.97% ( " 63.75%)

* ఇటీవల సంవత్సరాలలో భారత్‌లో సగటు వార్షిక ద్రవ్యోల్బణ రేటు

| | | |
|---|---|---|
| 2007 - 08 | — | 4.7% |
| 2008 - 09 | — | 8.1% |
| 2009 - 10 | — | 3.8% ✓ |
| 2010 - 11 | — | 7.59% |
| 2011 - 12 | — | 8.94% ✓ |
| 2012 - 13 | - | 7.35% |
| 2013 - 14 | - | 5.98% |
| 2014 - 15 | - | 3.96% |

భారత్‌లో ప్రస్తుతం అలక్ష్యగియ ద్రవ్యోల్బణం రేటు 5% - 5.5% వరకు.

* primary articles లోని Food articles, (ఆహార ధాన్యాలు, పాలు, పళ్లు, etc), manfactured articles లోని Food products లను కలిపి ఆహార ద్రవ్యోల్బణంగా వాటిని ఒకసారి తెలుస్తున్నారు. (సంవత్సర వ్యవధిని పరిగణిస్తారు.)

## ద్రవ్యోల్బణం రకాలు :-

ద్రవ్యోల్బణ రేటును బట్టి ద్రవ్యోల్బణాన్ని 4 రకాలుగా చెప్పవచ్చు.

1. **పాకే ద్రవ్యోల్బణం** (Creeping inflation) :-

ఒక సగటు వార్షిక ద్రవ్యోల్బణ రేటు 2% — 3% వరకు ఉంటే దానిని ప్రాకే ద్రవ్యోల్బణం లేదా సున్నితమైన ద్రవ్యోల్బణం అంటారు. ఇలాంటి స్థితిలో ధరలు నెమ్మదిగా పెరుగుతాయి.
సున్నితమైన ద్రవ్యోల్బణం ఆర్థిక వ్యవస్థకు అనుకూలమైనది.

2. **నడిచే ద్రవ్యోల్బణం** :- ద్రవ్యోల్బణ రేటు 3% — 6% వరకు ఉంటే దాన్ని నడిచే ద్రవ్యోల్బణం అంటారు.

3. **పరిగెత్తే ద్రవ్యోల్బణం** :-

ద్రవ్యోల్బణ రేటు 6% – 10% వరకు ఉంటే పరిగెత్తే ద్రవ్యోల్బణం అంటారు.

4. **ఉరకలు వేసే ద్రవ్యోల్బణం** (Jumping inflation) ఉద్రుతమైన లేదా అతి ద్రవ్యోల్బణ (Hyper) :-

ద్రవ్యోల్బణ రేటు 10% కన్న అధికంగా 20% నుండి 100% వరకు అంతకన్న ఈ మార్పిడిగా ఉంటే దానిని అతి ద్రవ్యోల్బణం అంటారు. ఇది ప్రమాదకరమైనది. ఇది ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేస్తుంది. ఉదాహరణ
2 వ ప్రపంచయుద్ధ అనంతరం జర్మనీలోని, హాంగేరిలోని, ఇతర దేశాలలో బాంబాంక్లలోను అతి ద్రవ్యోల్బణం సంభవించింది.

ద్రవ్యోల్బణ కారణాలను బట్టి ద్రవ్యోల్బణ లక్షణాలను బట్టి, ద్రవ్యోల్బణ ప్రభావాలను బట్టి ద్రవ్యోల్బణాన్ని అనేక రకాలుగా చెప్పవచ్చు.

1. ద్రవ్య ద్రవ్యోల్బణం - ధర ద్రవ్యోల్బణం :- (money implition - price implition) :-

దేశంలో ద్రవ్యసప్లయి పెరిగి ద్రవ్యోల్బణం ఏర్పడితే దానిని ద్రవ్యద్రవ్యోల్బణం అంటారు. ఇలా ధరలు పెరుగుతూ ఉన్నప్పుడు భవిష్యత్‌లో ఇంకా ధరలు పెరిగితాయని భావించిన ప్రజలు ఎక్కువ కొనుగోళ్లను ప్రయత్నించడంలో ధరలు పెరిగి ద్రవ్యోల్బణం ఏర్పడితే దానిని ధర ద్రవ్యోల్బణం అంటారు.

2. డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం.

మొత్తం సప్లయికన్నా మొత్తం డిమాండ్ నిరంతరంగా ఎక్కువగా ఉంటే ధరలు పెరిగి ఏర్పడే ద్రవ్యోల్బణాన్ని డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం అంటారు.

3. వ్యయప్రేరిత ద్రవ్యోల్బణం :-

దేశంలో ధరలు పెరగడం వలన ముడిసరుకులు అంటే ఉత్పత్తి సాధనాల ధరలు పెరగడం మరియు కార్మిక సంఘాల ప్రభావంలో వేతనాలు పెరగడం వలన మొత్తంగా ఉత్పత్తి వ్యయం పెరిగి ధరలు పెరిగి ద్రవ్యోల్బణం ఏర్పడితే దాన్ని వ్యయ ప్రేరిత ద్రవ్యోల్బణం లేదా వేతన ప్రభావిత ద్రవ్యోల్బణం అంటారు.

4. ధరలు పెరగడం - వేతనాలు పెరగడం - మళ్ళీ ధరలు పెరగడం - మళ్ళీ వేతనాలు పెరగడం - ధరలు పెరగడం - . . . . ఇలా జరగడాన్ని వేతన-ధరల-సర్పిలం అంటారు.

wages - prices spiral అంటారు.

<u>మిశ్రమ ద్రవ్యోల్బణం</u> :-

డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం వలన ధరలు పెరిగి అందువలన వేతనాలు పెంచాల్సివచ్చి ఉత్పత్తి వ్యయం పెరిగి వ్యయప్రేరిత ద్రవ్యోల్బణం ఏర్పడి ఈ రెండు విధాలుగా సంభవించడాన్ని మిశ్రమ ద్రవ్యోల్బణం అంటారు.

మిశ్రమ ద్రవ్యోల్బణాన్ని గూర్చి తెలియజేసిన ఆర్థిక వేత్త '<u>మాచ్‌లప్</u>'

mark up implition :- ఉత్పత్తి కారకాలు మొత్తం ఉత్పత్తిలో తమ వాటాను పెంచుకోవడానికి ప్రయత్నించడం వలన ఉద్యమదారులు (వ్యవస్థాపకులు) తమ లాభం తగ్గకుండా ఉండటానికి ధరలు పెంచితే ఏర్పడే ద్రవ్యోల్బణాన్ని మార్క్-అప్ ద్రవ్యోల్బణం / లాభం ప్రేరిత ద్రవ్యోల్బణం అంటారు.

విదేశీ వ్యాపార ప్రేరిత ద్రవ్యోల్బణం :-

విదేశీ వ్యాపారంలో ఎగుమతులు ఎక్కువైనప్పుడు స్వదేశంలో సప్లయి తగ్గి ధరలు పెరిగి ద్రవ్యోల్బణం ఏర్పడితే దాని విదేశీ వ్యాపార ప్రేరిత ద్రవ్యోల్బణం అంటారు.

కనిపించని ద్రవ్యోల్బణం :- అణిచివేయబడిన ద్రవ్యోల్బణం / నియంత్రిత ద్రవ్యోల్బణం (Suppressed implition) :-

దేశంలో ద్రవ్యోల్బణం ఉన్నప్పటికి దాని ప్రభావం ధరలు పై పడకుండా వస్తువుల రేషన్ లాంటి చర్యలు ద్వారా ప్రభుత్వం జోక్యం చేసుకున్నట్లయితే దాని కనిపించని ద్రవ్యోల్బణం అంటారు.

ప్రభుత్వం జోక్యం తొలగితే దాని opened implition అంటారు

బహిర్గత ద్రవ్యోల్బణాన్ని నియంత్రించకపోతే అది అతి ద్రవ్యోల్బణంగా మారును

నిర్మాణాత్మక ద్రవ్యోల్బణం (structural implition):-

ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందితున్నప్పుడు సంభవించే నిర్మాణాత్మక మార్పుల వలన (Ex:- భారీ పరిశ్రమల స్థాపన భారీ ప్రాజెక్టుల నిర్మాణం etc) ఉత్పాది, ఆదాయాలలో వచ్చినంత పెరుగుదల ఉత్పత్తిలో రాక ద్రవ్యోల్బణం ఏర్పడితే దానిని నిర్మాణాత్మక ద్రవ్యోల్బణం అంటారు.

వ్యవస్థా సంబంధ ద్రవ్యోల్బణం(institution implition):-

అభివృద్ధి చెందుతున్న దేశాలలో అభివృద్ధి ఒక క్రమంలో లేక మార్కెట్ లోపాలు, ఉద్యమ దారుల కొరత, మూల ధన కొరత, వ్యవస్థాపన నిర్మాణాలు కొరత మొదలగు వ్యవస్థాపనమైన లోపాలు కారణంగా కొన్ని వెనుకబడిన రంగాలలో మాత్రమే ద్రవ్యోల్బణ లక్షణాలు ఉండడాన్ని వ్యవస్థాసంబంధిత ద్రవ్యోల్బణం అంటారు. వ్యవస్థా సంబంధిత ద్రవ్యోల్బణాన్ని గూర్చి తెలియజేసిన ఆర్థికవేత్త గున్నార్ మిర్డాల్

రంగాల వారీగా (sectoral implition) లేదా డిమాండ్ మార్పిడి లేదా Demand shifted implition):-

ఆర్థిక వ్యవస్థలో అభివృద్ధి చెందిన రంగాల యొక్క డిమాండ్ ప్రభావం ఎక్కువగా ఉన్న రంగాలపై పడి ఆరెండు రంగాల వేతనాలు పెంచాల్సి రావడం వలన ద్రవ్యోల్బణం ఏర్పడితే దానిని రంగాల వారీగా ద్రవ్యోల్బణం అంటారు. రంగాలవారి ద్రవ్యోల్బణాన్ని గురించి తెలియజేసిన ఆర్థికవేత్త – "షుల్జ్".

సంపూర్ణ ద్రవ్యోల్బణం (full implition)/ శుద్ధ ద్రవ్యోల్బణం (pure implition or true implition)

ఆర్థిక వ్యవస్థలో సంపూర్ణ ఉద్యోగిత ఉన్నప్పుడు సమిష్టి సప్లయి కన్నా సమిష్టి డిమాండ్ అధికమవడం వలన ఏర్పడే ద్రవ్యోల్బణాన్ని సంపూర్ణ / శుద్ధ / ద్రవ్యోల్బణ సంధి (implitionary gap)

లేదా ద్రవ్యోల్బణ విరామం అంటారు.

* ఒక ఆర్థిక వ్యవస్థ సంపూర్ణ ఉద్యోగితను చేరకముందే (అభివృద్ధి చెందుతున్న దేశాలలో) ఉత్పత్తి కారకాల కొరత వలన ఉత్పత్తి వ్యయాలు పెరిగి ద్రవ్యోల్బణం ఏర్పడితే దానిని పాక్షిక ద్రవ్యోల్బణం అంటారు.

* సంపూర్ణ ద్రవ్యోల్బణం / శుద్ధ ద్రవ్యోల్బణం / ద్రవ్యోల్బణసంధి మరియు పాక్షిక ద్రవ్యోల్బణాలను గూర్చి తెలియజేసిన ఆర్థికవేత్త "J.M. కీన్స్"

నిజద్రవ్యోల్బణం :- Real implition.

ఒక శ్రామికుడు యొక్క వేతనాన్ని ద్రవ్య రూపంలో పొందిన దాన్ని ద్రవ్యవేతనం అంటారు. Ex:- 100.

ద్రవ్యవేతనంతో అనుగుణంగా పొందగల వస్తురాశిని నిజవేతనం అంటారు Ex: 10వస్తు

* సాధారణంగా ద్రవ్యోల్బణ కాలంలో నిజవేతనం తగ్గుతుంది.

* శ్రామికులను నిజవేతన రేటుపై నియమించి ఆ నిజవేతన రేటు తగ్గిన సందర్భాన్ని నిజద్రవ్యోల్బణం అంటారు.

నిజవేతన రేటులో తగ్గుదలే నిజద్రవ్యోల్బణం.

* స్తంభన ద్రవ్యోల్బణం stagg implition : ద్రవ్యోల్బణానంతర స్థితి (impli siomcay ouction) :- సాధారణంగా ధరలు పెరుగుతున్నప్పుడు (లాభాలు పెరిగి పెట్టుబడులు పెరిగి, ఉత్పత్తి పెరిగి ఉద్యోగిత పెరిగి) నిరుద్యోగం తగ్గాలి. కాని వాస్తవంలో ధరలు పెరుగుతున్నప్పుడు ఏ కారణం చేతనో ఉత్పత్తి పెరగక నిలకడగా ఉండి నిరుద్యోగం పెరుగుతూ ఉంటే స్తంభన ద్రవ్యోల్బణం అంటారు.

ఉత్పత్తి స్తంభించి / స్థిరంగా ఉండి ధరలు, నిరుద్యోగాలు పెరుగుతూ ఉండడాన్ని స్తంభన ద్రవ్యోల్బణం అంటారు. ఆర్థిక వృద్ధి స్థిరంగా ఉండి ధరలు, నిరుద్యోగం పెరగడాన్ని స్తంభన ద్రవ్యోల్బణం అంటారు.

stagnation + implition = stagg plition.

స్తంభన ద్రవ్యోల్బణాన్ని మొదట తెలియజేసిన ఆర్థిక వేత్త "శామ్యూల్సన్"

1970 దశకంలో భారత్‌లో స్తంభన ద్రవ్యోల్బణ లక్షణాలు ఏర్పడ్డాయి.

* ద్రవ్యోల్బణ ప్రభావాలు :-

ధరలు నిరంతరంగా పెరుగుతున్నప్పుడు లాభాలు పెరిగి పెట్టుబడులు పెరిగి ఉత్పత్తి పెరిగి ఉద్యోగిత పెరిగి ప్రజల ఆదాయం పెరిగి జీవన ప్రమాణ స్థాయి పెరిగి ఆర్థికాభివృద్ధి పెరుగుతుంది.

మితమైన ద్రవ్యోల్బణ ఉత్పత్తిపై అనుకూల ప్రభావాన్ని చూపుతుంది. మితమైన ద్రవ్యోల్బణం స్తబ్దంగా ఉన్న ఆర్థిక వ్యవస్థను చలనాత్మకంగా, ఉత్తేజకరంగా అభివృద్ధి పథంలో ప్రయాణించేలా చేయగలదు.

* ధరల స్థాయిలో పెరుగుదల ఒక స్థితిని దాటితే (అతిద్రవ్యోల్బణం ఏర్పడితే) డిమాండ్ పడిపోయి ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావం ఏర్పడి ఆర్థిక మాంద్యానికి దారి తీస్తుంది.

* ద్రవ్యోల్బణం వలన భారత వస్తువుల ధరలు పెరిగి ఎగుమతులు ఖరీదై ఎగుమతులు తగ్గి చెల్లింపుల శేషంలో లోటు ఏర్పడుతుంది. అనగా ద్రవ్యోల్బణం వలన చెల్లింపుల శేషంపై ప్రతికూల ప్రభావం ఏర్పడుతుంది.

* ద్రవ్యోల్బణం వలన ప్రభుత్వానికి ఖర్చు పెరుగుతుంది. ప్రభుత్వానికి రాబడి పెరుగుతుంది.

* ద్రవ్యోల్బణం వలన వినియోగదారుల కొనుగోలు శక్తి తగ్గుతుంది. అనగా వినియోగం తగ్గుతుంది. ఇలా తగ్గించిన వినియోగం వలన మిగిలిన వనరులను బలవంతపు పొదుపు "ఫోర్స్‌డ్ సేవింగ్" అంటారు.

| ద్రవ్యోల్బణం వలన లాభం పొందేవారు | | ద్రవ్యోల్బణం వలన నష్టం పొందేవారు |
|---|---|---|
| ఋణగ్రస్తులు (అప్పు తీసుకునేవారు) | – | ఋణదాతలు |
| Block marketing చేసేవారు (నల్లబజారు వ్యాపారులు) | – | ~~అంచనా వ్యాపార~~ |
| అంచనా వ్యాపారులు(సట్టా వ్యాపారులు | – | ~~వినియోగదారులు~~ |
| వ్యాపారులు | – | వినియోగదారులు |
| వ్యవస్థాపకులు( ఉద్యమదారులు | – | శ్రామికులు |
| | – | ఉద్యోగులు |
| | – | వేతనజీవులు |
| | – | దినసరి కూలీలు |
| | – | పింఛను దారులు |
| వ్యవసాయ దారులు | – | వ్యవసాయ కూలీలు. |
| | – | చిన్నరైతులు |
| | | భూస్వాములు ( స్థిర ఆదాయం) |
| చర ఆదాయం పొందేవారు | – | స్థిర ఆదాయం పొందేవారు. |
| షేర్ హోల్డర్స్( షేర్ల పెట్టుబడి) | – | బాండ్లు, సెక్యూరిటీలు, డిబెంచర్లు కొనుగోలు చేసేవారు. |
| ధనికులు | – | మధ్యతరగతి వారు. |
| | – | పేదవారు. |

* ద్రవ్యోల్బణం వలన అధికంగా లాభం పొందేవారు - అంచనా వ్యాపారులు, బ్లాక్ మార్కెటింగ్ చేసేవారు, ధనికులు

*

ద్రవ్యోల్బణం వలన ఎక్కువగా నష్టం పొందేవారు:-

దినసరి కూలీలు

వ్యవసాయ కూలీలు

పేదవారు.

ద్రవ్యోల్బణం దుష్టంగా సంపదను సంపన్న వర్గాలకే ఎక్కువ వాటా సంక్రమింప చేస్తుంది. అందుకే ద్రవ్యోల్బణం వలన ఆర్థిక అసమానతలు పెరుగుతాయి.

ద్రవ్యోల్బణానికి కారణాలు:-

మొత్తం డిమాండ్ ఎక్కువగా మొత్తం సప్లయి తక్కువగా ఉండడం వలన ద్రవ్యోల్బణం ఏర్పడుతుంది. ద్రవ్యోల్బణానికి

1. డిమాండ్ వైపు కారణాలు
2. సప్లయి వైపు కారణాలు ఉంటాయి.

1. డిమాండ్ వైపు కారణాలు:- (డిమాండ్‌ను పెంచేవి)

1. ద్రవ్య సప్లయి పెరగడం
2. లోటు ద్రవ్యం పెరగడం
3. బ్యాంకుల పరపతి పెరగడం.
4. వ్యయార్హ ఆదాయం పెరగడం.
4. ప్రభుత్వ వ్యయం పెరగడం.
5. బ్లాక్ మనీ పెరగడం
6. భవిష్యత్ సంబంధించిన అంచనాలు.

2. సప్లయి వైపు కారణాలు (సప్లయిని తగ్గించేవి):-

1. ముడిపదార్థాలు, యంత్రపరికరాలు, శ్రామికులు, సాంకేతిక విజ్ఞానం మొదలగు ఉత్పత్తి సాధనాలు కొరత.
2. ప్రకృతి వైపరీత్యాలు సంభవించడం
3. సహజ వనరుల కొరత.

4. కృత్రిమ కొరత (black marketing)

**ద్రవ్యోల్బణ నియంత్రణ :-**

ద్రవ్యోల్బణ నియంత్రణకు తీసుకునే చర్యలు 3 రకాలు.

1. ద్రవ్యపరమైన చర్యలు.
2. కోశపరమైన చర్యలు
3. ఇతర చర్యలు

**ద్రవ్యపరమైన చర్యలు:** ద్రవ్యోల్బణాన్ని నియంత్రించుటకు RBI తన ద్రవ్యవిధానంలో భాగంగా ద్రవ్యపరమైన చర్యలు తీసుకుంటుంది. దీనిలో ద్రవ్యసప్లయిని తగ్గించుటకు బ్యాంకురేటును, CRR ను, SLR ను, రెపోరేటును, రివర్స్ రెపోరేటును మార్జిన్లను పెంచుతుంది. మరియు హై డినామినేషన్ గల కరెన్సీ నోట్లు చలామణిని తగ్గిస్తుంది.

**కోశపరమైన చర్యలు:**

ద్రవ్యోల్బణాన్ని నియంత్రించుటకు కేంద్రప్రభుత్వం కోశవిధానంలో భాగంగా కోశపరమైన చర్యలు తీసుకుంటుంది. దీనిలో ప్రభుత్వ వ్యయం తగ్గించుకొని మిగులు బడ్జెట్లను అనుసరిస్తుంది. ప్రత్యక్ష పన్నులను పెంచుతుంది. ప్రజలు వద్దనుండి ప్రభుత్వం ఋణసేకరణ చేస్తుంది.

**ఇతర చర్యలు :-**

ద్రవ్యోల్బణ నియంత్రణకు ఇతర చర్యలలో భాగంగా ఉత్పత్తిని పెంచుటకు వనరులను అనుత్పాదక రంగాల నుండి ఉత్పాదక రంగాల వైపు మరలుస్తారు. నిత్యావసర వస్తువుల పంపిణీని ప్రభుత్వం రేషనింగ్ ద్వారా క్రమబద్ధం చేస్తుంది. ద్రవ్యోల్బణ నియంత్రణకు చట్టబద్ధంగా ప్రభుత్వం ప్రత్యక్షంగా చట్టరీత్యా ధరలను నిర్ణయిస్తుంది

ద్రవ్యోల్బణ సంబంధిత పదజాలం :-

ప్రతి ద్రవ్యోల్బణం :- ధరల స్థాయిలో నిరంతర తగ్గుదలనే ప్రతిద్రవ్యోల్బణం అంటారు. (లేదా) ద్రవ్యం విలువ నిరంతరంగా పెరగడాన్ని ప్రతిద్రవ్యోల్బణం అంటారు. ఇది ద్రవ్యోల్బణానికి వ్యతిరేక స్థితి.

ప్రతి ద్రవ్యోల్బణ పంథా :-

దేశంలో ద్రవ్యోల్బణ పరిస్థితులు ఉన్నప్పుడు ధరల స్థాయిని తగ్గించడానికి ప్రభుత్వం అనుసరించే ప్రక్రియనే ప్రతి ద్రవ్యోల్బణ పంథా అంటారు.

ద్రవ్యోల్బణ పంథా :-

ఆర్థిక వ్యవస్థలో ప్రతిద్రవ్యోల్బణ పరిస్థితులు ఉన్నప్పుడు ధరల స్థాయి మరీ తగ్గిపోతూ ఉంటే ధరలస్థాయిని అభిలషణీయ స్థాయికి పెంచడానికి అనుసరించే ప్రక్రియనే ద్రవ్యోల్బణ పంథా అంటారు.

→ ఆర్థిక మాంద్యం నుండి బయటపడి ఉద్యోగితను పెంచే కార్యక్రమమే ద్రవ్యోల్బణ పంథా అంటారు.

ఫిలిప్స్ వక్రరేఖ :-




ద్రవ్యోల్బణానికి, నిరుద్యోగం కి మధ్య విలోమ సంబంధం ఉంటుందని ఫిలిప్స్ వక్రరేఖ తెలియజేస్తుంది.

వేతనాల స్థాయి నిరుద్యోగం కి మధ్య విలోమ సంబంధం ఉంటుందని కూడా ఫిలిప్స్ వక్రరేఖ తెలుపు

తక్కువ ధరలస్థాయి కావాలంటే ఎక్కువ నిరుద్యోగాన్ని భరించాలి తక్కువ నిరుద్యోగం కావాలంటే ఎక్కువ ధరలస్థాయిని భరించాలి ఫిలిప్స్ వక్రరేఖ సూచిస్తుంది.

→ ఫిలిప్స్ వక్రరేఖ ఎడమ నుండి కుడికి క్రిందికి వాలుతూ ఋణాత్మక వాలును కలిగి ఉంటుంది.

# ప్రభుత్వ విత్తం

* కేంద్ర ప్రభుత్వానికి అత్యధిక రాబడినిచ్చే మార్గం – ఋణాలు.

ప్రభుత్వ విత్తం :-
ప్రభుత్వ రాబడి, ప్రభుత్వ వ్యయం, ప్రభుత్వ ఋణం and ఆర్థిక పరమైన నిర్వహణ లకు సంబంధించిన దానిని ప్రభుత్వవిత్తం (public finance)

ప్రభుత్వ రాబడి మార్గాలు 1. పన్నులు (Tax Revenue)

2. పన్నేతర రాబడి (non tax Revenue)

a) ఫీజులు

b) అభివృద్ధి పన్నులు / ప్రత్యేక విధింపులు.

c) ఎస్చీట్స్.

d) వడ్డీ రాబడులు.

e) కానుకలు, విరాళాలు, గ్రాంట్లు.

f) జప్తులు జరిమానాలు.

g) ప్రభుత్వ ఆస్తులు, భూములు, దేవాలయాలనుండి రాబడి.

h) ప్రభుత్వరంగ సంస్థల లాభాలు మరియు డివిడెండ్లు

3. ఋణాలు.

పన్నులు :- ఎలాంటి ప్రత్యేక ప్రయోజనాన్ని ఆశించకుండా ప్రభుత్వ వ్యయాన్ని భరించడానికి ప్రజలు చేసే నిర్బంధ చెల్లింపులనే పన్నులు అంటారు.

ఫీజులు :- ప్రత్యేక ప్రయోజనాన్ని ఆశించి ప్రభుత్వానికి ప్రజలు చేసే స్వచ్ఛంద చెల్లింపులనే ఫీజులు అంటారు.

"Quid pro quo" అనగా ఇచ్చిపుచ్చుకునే సంబంధం / నియమం

→ పన్నుల విషయంలో quid pro quo నియమం వర్తించదు.

ఫీజులు " " " " వర్తిస్తాయి.

## అభివృద్ధి పన్ను :-

ప్రభుత్వం ఏదైనా ఒక అభివృద్ధి కార్యక్రమం చేపట్టినప్పుడు దానిద్వారా ప్రయోజనం పొందిన వారినుండి అందుకోసం అయ్యే వ్యయాన్ని నిర్ణీతకాలం పాటు రాబట్టుకోవడాన్ని అభివృద్ధి పన్ను అంటారు.
Ex :- Tolegate

## ప్రత్యేక విధింపులు :-

ప్రభుత్వం ఏదైనా ఒక అభివృద్ధి కార్యక్రమం చేపట్టినప్పుడు ఎవరి ఆస్తుల విలువలైతే పెరుగుతాయో వారినుండి దానికోసం అయిన వ్యయాన్ని రాబట్టుకోవడాన్ని ప్రత్యేక విధింపులు అంటారు. ప్రత్యేక విధింపులు ముఖ్యంగా స్థిరాస్తులపై విధిస్తారు.

అభివృద్ధి పన్నులు, ప్రత్యేక విధింపుల విషయంలో quide proque ని వర్తిస్తుంది.

## ఎస్చీట్స్ :-

వారసులు లేనటువంటి వారియొక్క ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడాన్ని ఎస్చీట్స్ అంటారు.

→ భారత కేంద్ర ప్రభుత్వ రాబడిలో పన్నురాబడి భాగం అధికం 1950-51లో కేంద్ర ప్రభుత్వ రాబడిలో పన్నురాబడి వాటా 88%, పన్నేతర రాబడి=12%

| | | |
|---|---|---|
| 2010 – 11 | 72% | 28% |

## పన్ను - GDP నిష్పత్తి :- Tax GDP Ratio :-

ఒక ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వానికి పన్నుల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆ సంవత్సరపు జాతీయ ఆదాయం (GDP)లో శాతంగా పన్ను GDP నిష్పత్తి అంటారు.

భారతీయ పన్ను GDP నిష్పత్తి

| | |
|---|---|
| 1950 – 51 | 4% |
| 1990 – 91 | 10.1% |

| | |
|---|---|
| 2000 – 01 | 8.9% |
| 2001 – 02 | 8.2% (ఇటీవల కాలంలో అతి తక్కువ) |
| 2005 – 06 | 10.4% |
| 2006 – 07 | 11.0% |
| 2007 – 08 | 11.9% (ఇటీవల అత్యధికం) |
| 2008 – 09 | 10.8% |
| 2009 – 10 | 9.6% (మాంద్యం వలన తగ్గింది) |
| 2000 – 11 | 10.2% |
| 2011 – 12 | 9.9% |
| 2012 – 13 | 10.2% |
| 2013 – 14 | 10.2% |
| 2014 – 15 | 10.6% |
| 2015 – 16 AE | 10.3% |

సాధారణంగా పన్ను GDP నిష్పత్తి తక్కువగా ఉంటే పన్నుల ఎగవేత ఉందని అర్థం.

అభివృద్ధి చెందిన దేశాలలో పన్ను GDP నిష్పత్తి సుమారు 35% ఉంటే.

భారత్‌లో పన్ను GDP నిష్పత్తి మొత్తం ప్రభుత్వాల స్థాయి = 25%.

పన్నులు – రకాలు :-

పన్నుభారాన్ని బట్టి పన్నులు 2 రకాలు

1. ప్రత్యక్ష పన్నులు
2. పరోక్ష పన్నులు

పన్ను చెల్లించటం వలన వ్యక్తి కోల్పోయే ద్రవ్యాన్ని పన్ను భారం అంటారు దీనిని ప్రత్యక్ష ద్రవ్యభారం అంటారు.

పన్ను భారం 2 రకాలు

1. తొలి భారం / ప్రారంభ భారం / తొలి ప్రభావం (impact)

2. తుది భారం / అంతిమ భారం / పన్ను సంఘటన (incidency)

* ఒక పన్నును ప్రభుత్వానికి మొట్టమొదట చెల్లించే వ్యక్తి భరించే దానిని తొలిభారం అంటారు. ఒక పన్ను చట్టబద్ధంగా చివరికి ఎవరిపై నెట్టబడుతుందో ఆ వ్యక్తి భరించే దానిని తుదిభారం అంటారు -

* ఎక్సైజ్ సుంకం యొక్క తొలి భారాన్ని భరించేది - ఉత్పత్తిదారుడు.

* అమ్మకపు పన్ను యొక్క తొలి భారాన్ని భరించేది - వ్యాపారులు
* వినోదపు " " " " " - సినిమాథియేటర్ యజమానులు
* సర్వీస్ ట్యాక్స్ యొక్క " " " " = సర్వీస్ ప్రొవైడర్

పై పన్నుల యొక్క తుదిభారాన్ని భరించేది - వినియోగదారులు

ప్రత్యక్ష పన్నులు:-

:- పన్ను యొక్క తొలి భారం, తుదిభారం ఒకే వ్యక్తి భరించవలసినట్లయితే అనగా పన్నుల భారాన్ని బదిలీచేయడానికి వీల్లేనట్లయితే వాటిని ప్రత్యక్ష Direct

Ex:- ఆదాయపు పన్ను (Income tax)
ఆస్తి పన్ను. (ఇంటిపన్ను, భూమిశిస్తు)
సంపద పన్ను.
కార్పొరేషన్ పన్ను.
బహుమతి పన్ను. (Gift tax)
వృత్తి పన్ను C
కంపెనీల ఆదాయపు పన్ను (corporation tax)

మూలధన లాభాల పన్ను (capital gains tax - 15%.

బ్యాంక్ క్యాష్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్.

ఫ్రింజ్ బెనిఫిట్ ట్యాక్స్ (FBT) (కంపెనీలు - ఉద్యోగికి ఇచ్చే ఖర్చు money)

మరణ సుంకాలు. (ఎస్టేట్ డ్యూటీ) (మరణించిన వ్యక్తుల యొక్క (ఆస్తులను వారసులకు సంక్రమింపజేయునప్పుడు విధించబడే వారసత్వపు మరణసుంకాలు).

పరోక్ష పన్నులు:

పన్ను యొక్క తొలిభారం ఒకరు, తుదిభారం వేరొకరు భరించినట్లయితే అనగా పన్నుభారాన్ని బదిలీచేయడానికి వీలు ఉన్నట్లయితే వాటిని పరోక్ష పన్నులు అంటారు.

Ex :- ఎక్సైజ్ సుంకం (or) ఉత్పత్తిపన్ను

అమ్మకపు పన్ను

సర్వీస్ ట్యాక్స్.

వినోదపు పన్ను (Luxury tax)

ఎగుమతి దిగుమతి సుంకాలు (customs duty)

మోటారు వాహనాలపై పన్ను.

విద్యుచ్ఛక్తి పన్ను. (విద్యుత్‌ను ఉత్పత్తి చేసి పంపిణీ చేసే సంస్థలపై విధించబడే పన్ను)

ప్రవేశ పన్ను (Entry tax) (రోడ్డు) - (రోడ్డు, అంతర్గత జలరవాణా) - State Govt. (నదులు, ...)

టెర్మినల్ ట్యాక్స్ (Consignment tax) - రైలు, వాయు, సముద్ర రవాణాపైన - కేంద్రప్రభుత్వ

వినియోగంపై పన్ను (వ్యాట్).

Entry tax :- రోడ్డు రవాణా, అంతర్గత జలరవాణాపై రాష్ట్రప్రభుత్వం విధించే రవాణా పన్ను Entry tax

Terminal tax :- రైలు రవాణా, వాయురవాణా, సముద్రరవాణాపై కేంద్రప్రభుత్వం విధించే రవాణా పన్ను Terminal tax.

ఇలా రవాణా అయ్యే సరుకు విలువ వ్యాపారుల సంబంధం లేకుండా ఉండే Terminal tax ను Consignment tax అంటారు.

ఆక్ట్రాయ్ :-

మున్సిపాలిటీలు లేదా కార్పోరేషన్ పరిధిలోకి వినియోగ వస్తువులు ప్రవేశించబడినప్పుడు విధించబడే పన్ను ఆక్ట్రాయ్ పన్ను అంటారు. దీనిని స్థానిక ప్రభుత్వాలు విధిస్తాయి. గ్రామపంచాయితీలలో ఉండదు.

→ భారత కేంద్ర ప్రభుత్వానికి వచ్చే పన్నులలో ప్రత్యక్ష పన్నుల వాటా

| | | |
|---|---|---|
| 1950 - 51 | 43 % | |
| 1990 - 91 | 191.1 % | (19.1) % |
| 2000 - 2001 | 36.2 % | |
| 2005 - 06 | 43 % | పన్నుమరి శిలు పన్నుభారం పన్నురేటు 1000 - 10% - 100 - పన్ను |
| 2006 - 07 | 46.4 % | |
| * 2007 - 08 | 49.9 % | |
| 2008 - 09 | 52.8 % | |
| * 2009 - 10 | 58.9 % | అత్యంత |
| 2010 - 11 | 55.3 % | |
| 2011 - 12 | 54.9 % | |
| 2012 - 13 | 53.4 % | |
| 2013 - 14 | 55.9 % | |
| 2014 - 15 | 54.1 % | |
| 2015 - 16 AE | 54 % | |

→ భారత కేంద్ర ప్రభుత్వ పన్నురాబడిలో ప్రత్యక్ష పన్నుల వాటా మొదటిసారిగా 2007 - 2008లో 50% దాటింది. అనంతరం 50% మించింది.

→ ప్రస్తుతం భారత కేంద్ర ప్రభుత్వ పన్నురాబడిలో ప్రత్యక్ష పన్నుల వాటాదే అధికం. కాని దేశం మొత్తంలో (కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలన్నింటిలో) పరోక్ష పన్ను వాటానే అధికంగా ఉంది.

→ ఏఏ మొత్తంపై పన్ను విధించబడుతుందో లేదా ఏఏ విలువపై పన్ను విధించబడుతుందో దానిని "పన్ను ప్రాతిపదిక" (tax base)

→ ఎంత శాతం పన్ను విధించబడుతుందో దానిని "పన్ను రేటు" (Rate of tax)

→ ఒక వ్యక్తి ఎంత మొత్తం పన్ను చెల్లించాలో దానిని "పన్నుభారం" (tax burden) అంటారు.

→ ఒక పన్నును చెల్లించే వ్యక్తుల సంఖ్యను "పన్ను పరిధి" లేదా లెవెల్ of compliance అంటారు. (Level of compliance)

→ పన్నురేటు పెరుగుతూ ఉంటే పన్నుపరిధి తగ్గుతూ ఉంటుంది. పన్నురేటుకు పన్ను పరిధికి మధ్య "విలోమసంబంధం" ఉంటుంది.

→ పన్నురేటు పెరుగుతూఉంటే ప్రభుత్వానికి వచ్చే పన్నురాబడి ప్రారంభంలో పెరిగి తరువాత క్షీణిస్తుంది. దీని తెలియజేసేది "లాఫర్ రేఖ".

లాఫర్ రేఖ పన్నురేటుకు పన్నురాబడికి మధ్య సంబంధాన్ని తెలియజేస్తుంది.




→ లాఫర్ రేఖ ఎడమ నుంచి కుడికి పైకి వాలి రేఖగా ఉండి అనంతరం క్షితిజానికి "ఘంటాకారంగా" మారుతుంది.

→ పన్ను ప్రాతిపదికలో వచ్చే మార్పుకు పన్నురేటులో వచ్చే మార్పుకు మధ్య గల సంబంధాన్ని బట్టి 3 రకాలు.

1. అనుపాత పన్ను
2. ప్రగామి పన్ను
3. తిరోగామి పన్ను (Regressive)

<u>అనుపాత పన్ను</u>:- పన్ను ప్రాతిపదిక పెరిగినా లేదా తగ్గినా పన్నురేటు స్థిరంగా ఉన్నట్లయితే దానిని అనుపాత పన్ను అంటారు.

ఎక్సైజ్ పన్ను
అమ్మకపు పన్ను
Service పన్ను.

భారత్‌లో ఎక్కువ పన్నులు అనుపాత పన్నులే ఎక్కువ.

<u>ప్రగామి పన్ను</u>:-
పన్ను ప్రాతిపదిక పెరిగితే పన్ను రేటు పెరగడం (లేదా) పన్ను ప్రాతిపదిక తగ్గితే పన్నురేటు తగ్గడం పన్ను ప్రాతిపదికలో వచ్చే మార్పులు పన్నురేటు అనులోమంగా మారితే దానిని ప్రగామి పన్ను అంటారు.

ఆదాయపు పన్ను ✓
మరణ సుంకాలు (1985 నుంచి రద్దుచేయబడింది).

→ ఆదాయ అసమానతలు, ఆర్థిక అసమానతలు, తగ్గించుటకు ప్రగామి పన్ను ఉపయోగపడుతుంది.
→ సామాజిక న్యాయాన్ని సాధించుటకు ప్రగామి పన్ను ఉపయోగం
→ ability to pay (చెల్లింపు సామర్థ్యం) అనే నియమంపై ఆధారపడి విధించబడే పన్ను ప్రగామి పన్ను.
→ పేదవాడిపై తక్కువ పన్ను, ధనికుడిపై ఎక్కువ పన్ను విధించడాన్ని ప్రగామి పన్ను.
→ పన్ను విధింపు సూత్రాలలో ముఖ్యమైనది ఆడంస్మిత్ యొక్క సమానత్వసూత్రం సమానత్వ సూత్రం సమర్థించే పన్ను ప్రగామి పన్ను.

→ ప్రజల యొక్క పన్నుభారం (వాస్తవభారం) అనగా పన్నుచెల్లించడం వలన వ్యక్తి చేసే త్యాగం అనగా కోల్పోయే వస్తురాశి.

→* ప్రజల యొక్క పన్నుభారం సమం చేయడానికి పురోగామి పన్ను ఉపయోగం

<u>తిరోగామి పన్ను</u> :-

పన్నుప్రాతిపదిక పెరిగితే పన్నురేటు తగ్గడం. పన్నుప్రాతిపదిక తగ్గితే పన్నురేటు పెరిగితే అనగా పన్నుప్రాతిపదికకు పన్నురేటు విలోమంగా మారితే దానిని తిరోగామి పన్ను అంటారు.

*→ పేదవాడిపై ఎక్కువ పన్ను ధనికుడిపై తక్కువ పన్ను విధించడాన్ని తిరోగామి పన్ను అంటారు.

<u>భారత్‌లో తిరోగామి పన్నులు లేవు.</u>

→ అభివృద్ధి చెందిన దేశాలలో తిరోగామి పన్నులను విధిస్తారు. పేదవారు ప్రదర్శన ప్రభావానికి గురయి ధనికులు ఉపయోగించే విలాస వస్తువులను కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తారు. అందువలన వారి జీవనప్రమాణ స్థాయి పడిపోతుంది. ఇలా జరగకుండ నిరోధించడానికి,

→ పేదవారి సంక్షేమం కొరకు, సాపేక్ష పేదరిక ప్రభావాన్ని తగ్గించడానికి అభివృద్ధి చెందిన దేశాలలో తిరోగామి పన్నులను విధిస్తారు.

<u>డిగ్రెసివ్ పన్ను</u>:-

పన్ను ప్రాతిపదిక పెరుగుతూ ఉంటే పన్నురేటు పెరుగుతూ ఒకానొక స్థితి తరువాత పన్నుప్రాతిపదిక పెరిగినా పన్నురేటు స్థిరంగా ఉంటే దానిని "డిగ్రెసివ్" పన్ను అంటారు.

డిగ్రెసివ్ పన్ను ప్రారంభంలో పురోగామి లక్షణాన్ని ఒకస్థితి తరువాత అనుపాతపు పన్ను లక్షణాలను కలిగి వుంటుంది.

→ కొన్ని ప్రత్యేక సందర్భాలలో అభివృద్ధి చెందిన దేశాలలో డిగ్రెసివ్ పన్ను విధించబడుతుంది.

→ భారత్‌లో ఆదాయపు పన్ను డిగ్రెసివ్ పన్ను అని కొందరి విశ్లేషకుల అభిప్రాయం.

పన్ను విధించే పద్ధతిని బట్టి పన్ను 2 రకాలు.

1. నిర్దిష్ట పన్ను లేదా నిశ్చితపన్ను
2. అడ్వలోరెమ్ పన్ను (Advolarem tax) విలువను బట్టి

<u>నిర్దిష్ట పన్ను</u> :-

వస్తురాశిని బట్టికాని పరిమాణాన్ని బట్టికాని న్యాయతను బట్టి కాని పన్ను విధించడాన్ని నిర్దిష్టపన్ను అంటారు.

Ex :- వృత్తిపన్ను
ఎక్సైజు పన్ను

<u>అడ్వలోరెమ్ పన్ను</u> :-

వస్తువు యొక్క విలువను బట్టి ఆ విలువలో కొంతశాతం పన్ను విధించడాన్ని అడ్వలోరెమ్ పన్ను / విలువ ఆధారిత పన్ను / విలువను అనుసరించు పన్ను / మూల్యానుగత పన్ను అంటారు.

అడ్వలోరెమ్ పన్ను విధానంలో ధరలు పెరిగిన కొలది ప్రభుత్వానికి రాబడి సులభంగా పెరుగుతుంది.
ప్రస్తుతం భారత్‌లో అడ్వలోరెమ్ పన్నులే ఎక్కువ ఉన్నాయి.

<u>వ్యాట్ (VAT)</u> :-

వస్తువు యొక్క వివిధ ఉత్పత్తి దశలలో కాని లేదా అమ్మకపు దశలలో కాని పెరిగిన విలువలపై మాత్రమే పన్నువిధించడాన్ని VAT అంటారు. విలువ కూర్పు / విలువ జోడింపు పన్ను లేదా విలువ చేర్పులు పన్ను లేదా పెరిగిన విలువపై పన్ను / విలువ భారిత పన్ను లేదా విలువ ఆధారిత పన్ను

VAT అనేది కేంద్రస్థాయిలో ఎక్సైజ్ సుంకానికి, రాష్ట్రస్థాయిలో అమ్మకపు పన్నుగా సంబంధించింది.

అడ్వలోరెమ్ పన్ను విధానంలో పన్ను లెక్కగట్టే ఆధునిక పద్ధతే VAT -

ప్రపంచంలో వ్యాట్‌ను అమలుచేసిన మొట్టమొదటి ఫ్రాన్స్ 1954.

ఫ్రాన్స్‌లో వ్యాట్‌ను సూచించిన ఆర్థికవేత్త S. వాన్ సీమన్స్

భారత్‌లో ఎక్సైజ్ సుంకం విషయంలో VATను 1978లో L.K. ఝా సూచించారు. L.K. ఝా సూచించినది MAN VAT

(man facturing value added tax – MAN VAT)

* **భారత్ VAT అమలుచేయుటకు ఉద్దేశం.**

1. పన్ను భారాన్ని తగ్గించడం. * పన్నుల వ్యవస్థను సులభ
2. పన్నుల ఎగవేత అరికట్టడం.
3. ప్రభుత్వ రాబడిని పెంచడం.

→ భారత్‌లో కేంద్రప్రభుత్వం ఎక్సైజ్ సుంకం విషయంలో VATను MOD VAT గా 1986 march 1st నుండి (1985 – 86) ప్రయత్న పూర్వకంగా ప్రవేశపెట్టింది.

→ MOD VAT means - modified Value added tax

VAT అనునది వివిధ దశలలో విధించబడే పన్ను అనగా బహుళబిందు పన్ను. కాని MODVAT అనునది అంతిమబిందుపన్ను లేదా 'ఏకబిందు పన్ను'.

→ భారత్‌లో మొదట సూచించబడిన ~~vatax~~ VAT – MAN VAT

భారత్‌లో మొదట అమలులోకి వచ్చిన VAT – MOD VAT

" అమలులో ఉన్న VAT – CEN VAT.

* CEN VAT = Centralized Value added tax (కేంద్రీకృత VAT)

1990 – 91 లో రాజా చెల్లయ్య కమిటీ (పన్నుల సంస్కరణల సంఘం) CEN VAT ను సూచించింది.

* రాజా చెల్లయ్య కమిటీ సూచనమేరకు భారత్‌లో 2000-01 నుండి ఎక్సైజ్ సుంకం విషయంలో CEN VAT ను ప్రవేశపెట్టారు.

* వేర్వేరు వస్తువులకు Excise సుంకం వేర్వేరు పన్ను రేట్ల స్థానంలో CEN VAT 8%, 16%, 24% లను 2000-01 నుండి ప్రవేశపెట్టి ఈ మూడు పన్నురేట్ల స్థానంలో ఒకే పన్నురేటు CEN VAT – 16% 2001-02 నుండి అమలు

* 2008-09 బడ్జెట్‌లో ఎక్సైజ్ సుంకం CEN VAT ను 16% నుండి 14% నికి 2008 డిసెంబరులో 8% తగ్గించి 2009 ఫిబ్రవరి నుండి మరల 10% నికి 2012-13 బడ్జెట్ నుండి 12% పెంచారు.

* ప్రస్తుతం ఎక్సైజ్ డ్యూటీ CEN VAT – 12%.

* అమ్మకపు పన్ను స్థానంలో VAT ను (CEN VAT) ను అమలు చేయాలని రాజా చెల్లయ్య కమిటీ సూచించింది.

* రాష్ట్ర స్థాయిలో అమ్మకపు పన్ను స్థానంలో VAT అమలుకు సంబంధించి విధివిధానాలు నిర్ధారించుటకు వివిధ రాష్ట్రాల ఆర్థికమంత్రులు సభ్యులుగా అప్పటి West Bengal ఆర్థికమంత్రి డా. అసిమ్ దాస్ గుప్తా కన్వీనర్‌గా VAT సాధికార కమిటీని 2000 July లో ఏర్పరచారు.

* VAT అమలువలన తమ ఆదాయం తగ్గుతుందని రాష్ట్రాలు వ్యతిరేకించాయి. దీని పరిష్కరించుటకు కేంద్రప్రభుత్వం నష్టపరిహారం చెల్లించే హామీ ఇచ్చింది.

* VAT అమలు వలన ఒకవేళ రాష్ట్రాలకు నష్టం వస్తే ఆ నష్టంలో మొదటి సం॥ 100%, (2005-06)

2వ సం॥ – 75%.

3వ సం॥ – 50%. నష్టపరిహారాన్ని చెల్లిస్తామని కేంద్ర హామీ వలన కొన్ని రాష్ట్రాలు VAT ను అమలుచేశాయి.

* VAT అమలు వలన అమ్మకపన్ను రాబడిని నష్టపోయిన రాష్ట్రాలకు 2009 Dec 31st నాటికి 17,364 కోట్ల రూపాయలు కేంద్రం నష్టపరిహారం చెల్లించింది

* భారత్‌లో VAT ను అమలు చేసిన మొదటి రాష్ట్రం - హర్యానా (2003 April 1)

* AP లో VAT 2005 నుండి April 1st నుంచి అమలులోకి వచ్చింది.
చివరగా VAT ను అమలుచేసిన రాష్ట్రాలు 2007 January 1st నుండి తమిళనాడు, 2008 January 1st నుంచి ఉత్తరప్రదేశ్.

* ఇప్పటికీ VAT ను అమలుచేయనిది - పాండిచ్చేరి

* అండమాన్ నికోబార్ దీవులు మరియు లక్షదీవులలో అమ్మకపు పన్ను లేదు కనుక VAT అమలులోకి రాదు.

* ప్రస్తుతం భారత్‌లో VAT అమలులోని లేని ప్రాంతాలు -
  1. పాండిచ్చేరి
  2. అండమాను నికోబారు దీవులు
  3. లక్షదీవ్

* VAT విధానంలో పన్నుల ఎగవేతను అరికట్టుటకు Input tax credit System ఉపయోగపడుతుంది.

* ప్రస్తుత దశలో పన్ను చెల్లించాల్సిన వ్యాపారస్తుని పన్ను చెల్లింపుదారుకు గతదశకు సంబంధించిన పన్ను మొత్తం credit చేయబడుతుంది. ఇందుకోసం గతదశకు సంబంధించిన Bill లేదా డూప్లికేట్ కాపీని సమర్పించాలి. దీనినే Input tax credit System అంటారు.

* ఈ క్రింది వారిలో VAT వర్తించని వారు.

✓1) 5 లక్షలు లోపు టర్నోవర్ 2) 40 లక్షలు 3) 5-40 లక్షలు 4) 40 లక్షలు పైన

TOT - టర్నోవర్ ట్యాక్స్

* 2005 January 17న VAT కి సంబంధించి కేంద్రప్రభుత్వం ఒక శ్వేత పత్రాన్ని ప్రకటించింది. దీని ప్రకారం రాష్ట్రాలు VAT చట్టాలు చేసాయి.

* 5 లక్షల లోపు టర్నోవర్ కలిగిన వ్యాపారస్తులకు VAT నుండి మినహాయింపు ఇచ్చారు.

* 5 లక్షల నుండి 40 లక్షల మధ్య టర్నోవర్ కలిగిన వ్యాపారస్తులు పాత టర్నోవర్ Tax ని కాని, కొత్త VAT ని కాని ఎంచుకోవచ్చు

* 40 లక్షల Turnover ని దాటిన వ్యాపారస్తులకు VAT తప్పనిసరి VAT వర్తించే వారందరు మళ్ళీ కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి వారికి ఒక TIN (Tax Index number) ఇవ్వబడుతుంది.

46 రకాల వస్తువులను VAT పరిధి నుండి మినహాయింపు ఇచ్చారు

Ex:- ప్రకృతి సిద్ధ ఉత్పత్తులు, అవ్యవస్థీకృత రంగంలో ఉత్పత్తి

* చేయబడిన మూల్యాత్మక వస్తువులు, సామాజిక మూల్యాత్మక వస్తువులు

VAT పరిధిలో 550 రకాల రకాల వస్తువులు చేర్చారు.

వాటిలో 270 రకాల వస్తువులపై ~~Rs~~. 4%.

Ex:- medicine, Agricultural product, industrial tool

280 రకాల వస్తువులపై —12.5% VAT ఉంటుంది.

* సంయుక్త AP రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ అనుమతితో 2009 - 10 నుండి 4% ను — 5% కి

12.5% — 14.5 కి పెంచింది.

మరియు VAT ను 50 లక్షల Turnover దాటిన వ్యాపారస్తులకు తప్పని సరి చేసాయి.

* వెండి, బంగారు ఆభరణాలు లాంటి కొన్ని ప్రత్యేక వస్తువులపై 1% ప్రత్యేక VAT ఉంటుంది.

* రాష్ట్రాలకు అధిక రాబడినిచ్చే ఆల్కహాలిక్ ఉత్పత్తులు పొగాకు ఉత్పత్తులు, పెట్రోలు మరియు డీజిలు ఉత్పత్తులు మొదలగు వాటిపై VAT అమలు లోనికి కారణంగా వాటిపై పాత అమ్మకం పన్ను రేటులు కొనసాగుతున్నాయి.

* అమ్మకపు పన్ను రేటుల స్థానంలో VAT అమలులోకి వచ్చిన కారణంగా పాత అమ్మకంపు పన్ను రేట్లు రద్దవ్వాలి.

అమ్మకపు పన్ను 2 రకాలు 1. రాష్ట్రం విధించే General sales tax
2. కేంద్రం విధించే Central sales tax

* ఒక రాష్ట్రంలో ఉత్పత్తి చేయబడి మరొక రాష్ట్రంలో అమ్మబడే వస్తువులపై GST తో పాటు అదనంగా 4% CST ని కేంద్రం విధిస్తుంది. దీనిని 2007-08 నుండి క్రమంగా సం॥కి 1% చొప్పున తగ్గించుకుంటూ 2007-08 — 3%.

2008-09 — 2%. ఇలా

2010-11 — నుండి పూర్తిగా తొలగించాలి. కాని

2% ఇంకా కొనసాగుతూనే ఉంది.

GST (Goods and Services tax) వస్తు మరియు సేవాపన్ను :-

— భారత్‌లో వస్తువులపైనున్న వివిధ రకాల పరోక్ష పన్నుల సరైన ప్రత్యామ్నాయం కల్పిస్తూ ఒకే పన్నుగా GST ని 2010 April 1 నుండి ప్రవేశపెట్టాలని ఉండగా దానికి సంబంధించిన బిల్లు ఆమోదప్రక్రియ ఇంకా పూర్తి కానందున వాయిదా పడింది.

— GST బిల్లు ఆమోదం అనంతరం అమలులోనికి రావచ్చు. • క్రూడ్ పెట్రోలియం, డీజిల్, పెట్రోలు, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్, Natural gas, ఆల్కహాలిక్ ప్రొడక్ట్స్ GST బిల్లు పరిధి నుండి మినహాయించారు.

13 వ ఆర్థిక సంఘం GST – 12% ఉండాలని సూచించింది.

MAT :- minimum Alternative tax

(కనీస ప్రత్యామ్నాయ పన్ను)

పన్ను మినహాయింపులు, ప్రోత్సాహకాలు కారణంగా ఏ పన్ను పరిధి లోనికి రాని సంస్థలు చెల్లించవలసిన కనీస పన్నే MAT.

భారత్‌లో MAT ను 1983 నుండి ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టి 1998 నుండి నిరంతరంగా అమలు చేస్తారు.

ప్రారంభంలో 7.5% ఉండి అనంతరం 10% కి 2009-10 – 15%

2010 – 11 నుండి 18% కి

2011 – 12 నుండి 18.5 కి పెంచారు.

* దీనిని ప్రతి సం॥ ప్రారంభంలో గత ఆర్థిక సం॥ లాభాలపై (Book profit) లెక్కగట్టి అడ్వాన్స్‌గా చెల్లించాలి.
* భారత్‌లో SEZ లను ప్రోత్సహించుటకు 5 సం॥ల పాటు Tax holiday ప్రకటించబడింది.
* అయినప్పటికీ 2011 – 12 నుండి SEZ లు కూడా MAT ను చెల్లించాలి

<u>కేంద్ర – రాష్ట్ర పన్నులు</u> :-

కేంద్ర పన్నులు 5 రకాలు అవి.

1. కేంద్రం పన్ను విధించి వసూలు చేసి రాబడిని అంతటిని తానే అనుభవించే పన్ను.
2. 
   1. కార్పోరేషన్ Tax
   2. సంపద పన్ను
   3. ఎగుమతి దిగుమతి (Customs)
   4. బహుమతి / పన్ను

మూలధన ఆదాయంపై పన్ను.

2) కేంద్రం పన్ను విధించి వసూలు చేసి రాబడిని కేంద్ర రాష్ట్రాలు పంచుకునే పన్నులు (రాబడిలో రాష్ట్రాలకు వాటా ఇచ్చే పన్ను)

1. ఆదాయపు పన్ను
2. ఎక్సైజ్ సుంకాలు (Central excise)
3. Service tax.

10 వ ఆర్థికసంఘం సిఫారసులు ప్రకారం ఆదాయపు పన్ను రాబడిలో

రాష్ట్రాల వాటా = 77.5%

ఎక్సైజ్ సుంకం వాటా — 47.5%

కేంద్ర రాష్ట్రాలు పంచుకునే పన్నుల్లో రాష్ట్రాలవాటా 11వ ఆర్థిక సంఘం ప్రకారం = 29.5%

12వ సంఘం — 30.5%

13 వ — 32%

14 వ — 42%

③ కేంద్రం పన్ను విధించి వసూలుచేసి రాబడిని అంతటిని రాష్ట్రాలకే ఇచ్చే పన్నులు 1. మరణ సుంకాలు. (1985-86) నుండి AP లో రద్దు పరచబడింది.

④ కేంద్రం పన్ను విధించి వసూలుచేసి రాబడిని అంతటిని రాష్ట్రాల మధ్య పంచే పన్నులు

Terminal tax

రైలు, మరియు విమాన టికెట్లపై పన్ను

stock market లావాదేవిలపై పన్ను.

దినపత్రికలు అమ్మకం మరియు వాటిలోని ప్రకటనలపైన.

C.S.T. (కేంద్ర అమ్మకపు పన్ను)

5) కేంద్రం పన్ను విధిస్తే రాష్ట్రాలు వసూలు చేసుకొని తామే అనుభవించే పన్నులు. stamp duty, Registration

రాష్ట్ర ఎక్సైజ్ సుంకాలు (ఆల్కహాల్ ఉత్పత్తులు, మత్తు మందులు ఆల్కహాల్ పెంపకాలు)

కాస్మెటిక్స్ and టాయిలెట్ ఆర్టికల్స్ విధించబడే ఆ ఎక్సైజ్ సుంకాలు రాష్ట్ర ఎక్సైజ్ సుంకాలు.

రాష్ట్ర పన్నులు :-

అమ్మకం పన్ను

భూమి శిస్తు (ఆస్థి పన్ను)

వృత్తి పన్ను

వినోదపు పన్ను

మోటారు వాహనాలపై పన్ను

ప్రవేశ పన్ను

ప్రకటనల పై పన్ను

విద్యుచ్ఛక్తి పన్ను

* స్టాంప్ డ్యూటీ, రాష్ట్ర ఎక్సైజ్ సుంకాలు.

స్థానిక పన్నులు :-

ఇంటి పన్ను

ఆక్ట్రాయి పన్ను (వినియోగం పై పన్ను)

నీటి పన్ను (నీటి తీరువా) మాగాణి భూములపై విధించబడే పన్ను

కేంద్రానికి అధిక రాబడి ఇచ్చే పన్ను - corporation tax (2005-06 వరకు ఎక్సైజ్ సుంకం) 2006-07 నుంచి)

రాష్ట్రాలకు అధిక రాబడి ఇచ్చే పన్ను - అమ్మకపు పన్ను. (రాష్ట్ర ప్రభుత్వాల రాబడిలో)

* స్థానిక ప్రభుత్వాలకు అధిక రాబడినిచ్చే పన్ను - ఇంటిపన్ను

* ప్రస్తుతం భారత కేంద్ర ప్రభుత్వానికి అధిక రాబడినిచ్చే పన్నులు వరుసగా 1. కార్పొరేషన్ ట్యాక్స్ 2. income tax 3. Excise duty

4. customs duty 5. Service tax

(ఎగుమతి దిగుమతి)

Excise duty 2005-06 లో మొదటి స్థానం

2006-09 వరకు 2nd "

2009-10 నుండి 3rd place.

* రాష్ట్ర ప్రభుత్వాలకు వచ్చే ఆదాయాన్నిచ్చే పన్నులు వరుసగా

1. sales tax
2. రాష్ట్ర ఎక్సైజ్ సుంకాలు
3. స్టాంప్ డ్యూటీ
4. మోటారు వాహనాలపై పన్ను
5. వృత్తి పన్ను.

* ఆర్థిక సంఘం :-

కేంద్ర రాష్ట్రాల మధ్య నిధులను పంపిణీ చేసేది ఆర్థిక సంఘం. ఆర్థిక సంఘం రాజ్యాంగ బద్ధమైన సంస్థ.

* రాజ్యాంగంలోని ఆర్టికల్ 280 ప్రకారం రాష్ట్రపతి ప్రతి 5 సం॥ కొకసారి ఆర్థిక సంఘాన్ని నియమిస్తారు.

* ఆర్థిక సంఘం లో 1 ఛైర్మన్ + 4 గురు సభ్యులు మొత్తం 5 గురు ఉంటారు.

మొదటి ఆర్థిక సంఘం చైర్మన్ — K.C నియోగి

రెండవ — K సంతానం

3 వ — A.K చందా

4 వ — P.V. రాజమన్నార్

5 వ — మహావీర్ త్యాగి

6 వ — కాసు బ్రహ్మానందారెడ్డి

7 వ — షెలట్ (J.m)

8 వ — Y.B. చవాన్

9 వ — N.K.P సాల్వే

10 వ — K.C పంత్.

11 వ — A.m ఖుస్రో.

12 వ — C. రంగరాజన్

13 వ — విజయ్ కేల్కర్.

14 వ — Y.V. రెడ్డి (మొదట సూరీక్ కోర్టును నియమిస్తే అయిన

13 వ ఆర్థిక సంఘం nov 14 2007 న నియమించబడింది.
దీని నివేదికను ఫిబ్రవరి 2, 2010 న కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది.
13 వ ఆర్థిక సంఘం సిఫారసులు 2010-15 మధ్య అమలులో ఉన్నాయి.
(12 వ ఆర్థిక సంఘం సిఫారసులు 2005-10 మధ్య
11 వ " " 2000-05 మధ్య ఉండు)
13 వ ఆర్థిక సంఘం చైర్మన్ విజయ్ కేల్కర్. సభ్యులు

1. సుమిత్ ఘోష్
2. ఇందిరా రాజా రమాన్
3. అబూ షత్ షరీఫ్
4. అతుల్ శర్మ and D.K చతుర్వేది and

సంజయ్‌మిత్రాలు part time member గా ఉన్నారు.

* 14 వ ఆర్థిక సంఘం 2013 Janu 1 న నియమించబడింది.

14 వ ఆర్థిక సంఘం చైర్మన్ Y.V రెడ్డి.

1. సుష్మానాథ్
2. ఎం. గోవిందరావు
3. అభిజిత్ సేన్
4. సుదీప్తో ముండ్లే.

14 వ ఆర్థికసంఘం నివేదికను Feb 24 న 2015 న కేంద్రప్రభుత్వం గుర్తించింది. 14వ ఆర్థికసంఘం సిఫారసులు 2005 April 1st నుండి 2020 march ~~18~~ 31st వరకు అమలులో ఉంటాయి.

* 11 వ ఆర్థిక సంఘం సిఫారసుల ప్రకారం కేంద్ర పన్నులలో రాష్ట్రాల వాటా 29.5%. ( కేంద్ర ప్రభుత్వ పన్ను, పన్నేతర రాబడిలో రాష్ట్రాలకు చేరే నిధులకు గరిష్ట పరిమితి 37.5%)
* 12 వ. ఆర్థిక సంఘం సిఫారసుల ప్రకారం కేంద్ర పన్నులలో రాష్ట్రాల వాటా 30.5%. (గరిష్ట పరిమితి - 38%.)
* 13 వ ఆర్థిక సంఘం సిఫారసుల ప్రకారం కేంద్ర పన్నులలో రాష్ట్రాల వాటా 32% ( గరిష్ట పరిమితి : 39.5 %
* 14 వ ఆర్థిక సంఘం సిఫారసుల ప్రకారం కేంద్ర పన్నులలో రాష్ట్రాల వాటా (42%) ⟶ గరిష్ట పరిమితి 49%.

రాష్ట్రాలు మధ్య పంచబడే నిధులలో ఒక రాష్ట్రం యొక్క వాటా నిర్ధారించడానికి 10 వ ఆర్థికసంఘం వరకు గాడ్గిల్ ఫార్ములాను, ముఖర్జీ ఫార్ములాను ఉపయోగించేవారు.

11 వ ఆర్థిక సంఘం నుండి ఆర్థికసంఘమే కొన్ని ప్రాధాన్యత అంశాలను ప్రాతిపదికలను లేదా ఆధారాలను తీసుకొని వాటికి వెయిటేజ్ ను ఇస్తూ (భారాంశం) ప్రత్యేక ఫార్ములాను రూపొందిస్తుంది.

* రాష్ట్రాల మధ్య పంచబడే నిధులలో సంయుక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వాటా 14 వ ఆర్థికసంఘం ప్రకారం 6.742% (AP – 4.305%
TS – 2.437%)

రాష్ట్రాల మధ్య పంచబడిన నిధులలో సంయుక్త ఆంధ్రప్రదేశ్ వాటా 13 వ ఆర్థికసంఘం ప్రకారం 6.937% AP – 4.044%
TS – 2.883%

12 వ ఆర్థిక సంఘం ప్రకారం united AP వాటా = 7.356%

11 వ " " " " = 7.701%

14 వ ఆర్థిక సంఘం సిఫారసుల ప్రకారం రాష్ట్రాల మధ్య పంచబడే నిధులలో అధికవాటా గల రాష్ట్రాలు

| | |
|---|---|
| 1. UP | 17.959% |
| బీహార్ | 9.665% |
| MP | 7.548% |
| WB | 7.324% |
| united AP | 6.742% |

6545

చెన్ | 11th FC | భారతి

| 11th FC | 12th | 13th | 14th |
|---|---|---|---|
| 1. జనాభా (1971) - 10% | 1. జనాభా - 25% | 1. జనాభా - 25% | 1. జనాభా - 17.5% |
| 2. విస్తీర్ణం - 7.5% | 2. విస్తీర్ణం - 10% | 2. విస్తీర్ణం - 10% | 2. విస్తీర్ణం - 15% |
| 3. తలసరి ఆదాయ వ్యత్యాసం - 62% (PCI distance) | 3. తలసరి ఆదాయ వ్యత్యాసం - 50% | 3. ఆర్థిక సామర్థ్య వ్యత్యాసం (Fiscal capacity distance (GSDP)) - 47.5% | 3. ఆర్థిక సామర్థ్య వ్యత్యాసం - 50% |
| 4. కోశపరమైన క్రమశిక్షణ - 7.5% fiscial descipline | 4. కోశపరమైన క్రమశిక్షణ - 7.5% | 4. కోశపరమైన క్రమశిక్షణ - 17.5% | 4. పారెస్ట్ వనరుల కవరేజ్ - 7.5% |
| 5. పన్ను ల్యాల చేసే సామర్థ్యం (tax effort) - 5% | 5. పన్ను ల్యాల చేసే సామర్థ్యం - 7.5% | | 5 - 2011 population (demographic change) - 10% |
| 6. మౌలిక వస్థాపనా సౌకర్యాల సూచీ - 7.5% | | | |

అతి తక్కువ వాటా 0.367%.

13 వ ఆర్థిక సంఘం ప్రకారం

1. UP - 19.708%.

బీహార్ - 10.934%.

W.B - 7.276%.

MP - 7.131%.

United AP - 6.937%.

అతి తక్కువ వాటా సిక్కిం - 0.239%.

* 12 వ ఆర్థిక సంఘం ప్రకారం. అధిక వాటా

UP - 19.264%.

అతి తక్కువ వాటా సిక్కిం - 0.227%.

United AP దేశం నుండి 3వ స్థానం.

* 11 వ ఆర్థిక సంఘం ప్రకారం అధిక వాటా UP - 19.798%.

అతి తక్కువ వాటా సిక్కిం - 0.184%

United AP దేశం నుండి 5 వ స్థానం.

పన్నులు - కమిటీలు

* 1953 జాన్ మత్తయ్ కమిటీ - పన్నుల పరిశీలన సంఘం
ప్రభుత్వరాబడికి గ్రౌండ్ వర్క్ చేయుడం కోసం. -
కార్పోరేషన్ ట్యాక్స్‌లు ఆ పేరును సూచించారు.

* 1956 - కాల్డర్ కమిటీ - ప్రభుత్వానికి అదనపు రాబడి మార్గాలను సూచించడం.
బహుమతి పన్ను, సంపదపన్ను, మరణానంతరాలు, వ్యయంపై పన్ను మూలధనం ఆదాయంపై పన్నులను సూచించారు.

1958 - మహావీర్ త్యాగి కమిటీ } పన్నుల ఎగవేతను ~~[illegible]~~ సంబంధి
1964 - టెక్ చంద్ కమిటీ } చ సూచనలు ఇవ్వడం.
1967 - భూతలింగం కమిటీ }

1967 - N.D తివారీ కమిటీ - కష్టమ్స్ సుంకానికి సంబంధించి సూచనలు ఇవ్వడం

*** 1970 - K.N. వాంఛూ కమిటీ - ప్రత్యక్ష పన్నుల సంఘం.

1972 - K.N రాజ్ కమిటీ - వ్యవసాయ ఆదాయంపై పన్నును సూచించాడు (వ్యవసాయేతరులు వ్యవసాయ

1976-78 - L.K ఝా కమిటీ (పరోక్ష పన్నుల సంఘం) - ఎక్సైజ్ సుంకం విషయంలో MAN VAT ను సూచించారు

1977 - చోక్సీ కమిటీ - ప్రత్యక్ష పన్నుల చట్టాల సంఘం.

*1991 - రాజా చెల్లయ్య కమిటీ - పన్నుల సంస్కరణల సంఘం.
(సర్వీస్ Tax ను CENVAT ను
రాష్ట్రస్థాయిలో VAT లేదూ, సంభావ్యత పన్నును

ప్రిజంటివ Tax

1992 – R.L. చెల్లయ్య కమిటీ – పరోక్ష పన్నులకు సంబంధించిన ముఖ్యంగా ఎక్సైజ్ సుంకాలకు సూచనలు

2001 – పార్థసారథి షోమ్ కమిటీ – పదవ ప్రణాళికా కాలంలో పన్ను విధానాలకు సంబంధించి సూచనలు ఇవ్వడం.

** 2002 – విజయ్ కేల్కర్ కమిటీ – ప్రత్యక్ష మరియు పరోక్ష పన్నుల పన్నుల టాస్క్‌ఫోర్స్‌కు సంబంధించిన సూచనలు.

## నల్లధనం Black money :-

పన్నుల ఎగవేత ద్వారా సంపాదించిన దానిని నల్లధనం అంటారు. నల్లధనం ద్రవ్యరూపంలోను లేదా సంపద రూపంలోను లేదా ఆస్తుల రూపంలోను ఉండవచ్చు.

* నల్లధనంతో జరిపే లావాదేవీలను సమాంతర ఆర్థిక వ్యవస్థ (parrlell economy) అంటారు.

* 1982-83 IMF అంచనా ప్రకారం భారత జాతీయ ఆదాయంలో 50% (సుమారు – 72 వేల కోట్లు) Black money ఉన్నట్లుగా అంచనా.

* ఇటీవల అనధికారిక అంచనా ప్రకారం భారతీయుల నల్లడబ్బు స్విస్ బ్యాంకులలో 75 లక్షల కోట్లు అంచనా.

* భారత్‌లో Black money పెరగడానికి కారణాలు :
1. పన్నుల వ్యవస్థలో లోపం (అధిక పన్ను రేట్లు)
2. పన్ను చట్టాల అమలులో ప్రభుత్వ నిర్లక్ష్యం
3. ఆర్థిక కార్యకలాపాల విషయంలో అనవసర నియంత్రణ చట్టాలు. MRPT, FERA చట్టం.

## నల్లద్రవ్యం - నియంత్రణ పద్ధతులు :-

నల్లద్రవ్యాన్ని నియంత్రించడానికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలు

1- పన్నుల వ్యవస్థను సులభతరం చేయటం. (పన్ను రేటును తగ్గించడం)

2. తరుగుదల వడ్డీగల ప్రత్యేక బాండ్ల పథకాన్ని ప్రవేశపెట్టారు

3- స్వచ్ఛంద ఆదాయ వెల్లడి పథకాలు (VDIS) వెల్లడించారు

ఎక్సైజ్ సుంకం యొక్క పన్ను రేటును 150% నుండి 10% వరకు తగ్గించారు.

ఆదాయపు పన్నుయొక్క గరిష్ట పన్నురేటును 40% నుండి 30% కి

కార్పోరేషన్ ట్యాక్స్ యొక్క గరిష్ట పన్నురేటును 48% నుండి 35% తగ్గించారు.

* దిగుమతి సుంకం యొక్క " " " 300% నుండి 50% తగ్గించారు.

(2)

* 1981లో తరుగుదల వడ్డీగల ప్రత్యేక బాండ్ల పథకమును అమలుచేశారు. దీనిలో 10 వేల రూపాయలు పెట్టుబడితో బాండ్లు కొనుగోలు చేసినవారికి 12 వేల చొప్పున తిరిగి (10 సంవత్సరాలకు) చెల్లించారు.
* ఈ పథకమునకు స్పందనగా 964 కోట్ల విలువైన బాండ్లను ప్రజలు కొనుగోలు చేశారు.
* 1951, 1968, 1975, 1997 లలో VDIS లను అమలు చేశారు. వీటిలో VDIS 1997 ప్రధానమైనది.

### *** VDIS 1997 :-

Valuntary discloser of income scheme
స్వచ్ఛంద ఆదాయ వెల్లడి పథకం.

VIDS 1997 అమలులో ఉన్న కాలం 1997 July 1 నుండి Dec 31 వరకు (6 months)

VDIS 97 కి స్పందనగా సమర్పించబడిన Declarations సంఖ్య - 4,66,031 మంది.

VDIS 97 కి స్పందనగా వెల్లడి చేయబడిన ఆదాయం - 33 వేల కోట్లు.

VDIS 97 లో వెల్లడి చేయబడిన వ్యక్తుల ఆదాయంపై 30%
సంస్థల ఆదాయంపై 35% పన్ను విధించారు.

VDIS 97 ద్వారా ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం 10,050 కోట్లు
సంయుక్తం, ఆంధ్రప్రదేశ్ వాటాగా సుమారు 500 కోట్లు -

VDIS 97 ప్రచారం మరియు అమలుకోసం ప్రభుత్వానికి అయిన
ఖర్చు - 28 కోట్లు మాత్రమే.

* VDIS 97 యొక్క రూపకర్త - అప్పటి ఆర్థికమంత్రి చిదంబరం

VDIS 97 యొక్క ప్రచారక స్లోగన్ - 30% పన్ను 100% మనశ్శాంతి

* 1998 లో కోర్టు వివాదాలలో ఉన్న పన్ను కేసులను పరిష్కరించుటకు
సమాధాన్ సే వివాద్ 98 అనే స్కీమును అమలు చేశారు.
దీనికి స్పందనగా 1000 కోట్ల రూ॥ లావాదేవీలు పరిష్కరించ
బడ్డాయి.

# బడ్జెట్

రాబోయే ఆదాయం చేయబోయే వ్యయాలకు సంబంధించిన వివరణాత్మకమైన కోశనివేదికనే బడ్జెట్ అంటారు.

భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 112 బడ్జెట్ అనే పదానికి బదులుగా Annual financial Statement (వార్షిక ఆర్థిక ప్రకటన) గా పేర్కొన్నది.

ప్రభుత్వం సాధారణంగా ప్రతి ఆర్థిక సం॥నికి ఒక Budget ను రూపొందిస్తుంది. ఇలా 12 నెలల కొరకు రూపొందించే బడ్జెట్ ను సాధారణ బడ్జెట్ (General budget) అంటారు.

రాజకీయ అస్థిరత్వం యుద్ధం, ప్రకృతి వైపరీత్యాలు మొదలైనవి సంభవించినప్పుడు పూర్తి కాలం కన్నా తక్కువ వ్యవధికి Budget ను రూపొందించవలసి వస్తుంది.

ఇలాంటి Budget ను తాత్కాలిక Budget లేదా ఓట్ ఆన్ అకౌంట్ లేదా మధ్యంతర Budget (interim budget) అంటారు.

ఓట్ ఆన్ అకౌంట్ Budget వ్యయానికి సంబంధించిన వివరాలు ఉంటే చాలు. రాబడి ఆదాయం తప్పనిసరి కాదు.

ఒక Budget లో వివిధ అంశాలకు, పథకాలకు నిధులను కేటాయించేటప్పుడు గత Budget లను ఆధారంగా తీసుకుంటే దానిని 'సాంప్రదాయ బడ్జెట్' Conventional budget)

గతాన్ని పూర్తిగా విస్మరించి వర్తమాన అంశాలకు ప్రాధాన్యతను ఇస్తూ ప్రస్తుత అవసరాలను బట్టి రూపొందించబడే బడ్జెట్ ను Zero based budget లేదా శూన్యాధార budget అంటారు.

0 based budget లో ప్రస్తుత సమస్యలకు అధిక ప్రాముఖ్యత ఉంటుంది.

సాంప్రదాయ Budget లో పథకం లేదా అంశానికి గతం కన్న నిధులు పెంచుతూ ఉంటారు. కాని ఆ పథకం యొక్క ఆవశ్యకత పనితీరు, సరిగ్గా పట్టించుకోరు.

'ఆ' Zero based budget లో ఒక పథకం లేదా అంశం యొక్క ప్రస్తుత ఆవశ్యకతను బట్టి కొత్తగా ఆలోచించి మొట్టమొదటగా అంచనా వేసి నిధులను కేటాయిస్తారు.

Zero based budget అనే పదం మొట్టమొదట సారిగా 1928లో ప్రస్తావించబడింది. (కాని తయారుచేయబడలేదు).

Zero based budget ను మొట్టమొదటగా రూపొందించినది 1969 లో USA కి చెందిన "పీటర్ ఫేర్" (టెక్సాస్ ఇన్‌స్ట్రుమెంట్స్ అనే ఒక private company లో

Zero based budget ను ప్రపంచంలో మొట్టమొదటగా అమలు చేసిన ప్రభుత్వం 1977 లో USA.

భారత్‌లో Zero based budget ను గురించి మొట్టమొదటగా ప్రస్తావించినది సంజయ్‌గాంధీ (అనధికారంగా)

అధికారంగా పార్లమెంటులో Zero based budget ను గురించి మొట్టమొదట ప్రస్తావించినది V.P సింగ్.

భారత్‌లో కేంద్రప్రభుత్వం 1986-87, 1990-91 లో (A.P లో 2001-02) ప్రయోగాత్మకంగా 'ఆ' Zero based budget ను అమలు చేశారు. కాని కొనసాగించబడం లేదు.

భారత్ లో రైల్వేశాఖల తప్ప మిగిలిన అన్ని శాఖలూ Budget ను ఆర్థికశాఖయే తయారుచేస్తుంది.

1921 నుండి అక్వర్త్ కమిటీ సూచనల మేరకు భారత్ సాధారణ Budget నుండి Railway budget ను వేరుచేశారు.

→ ప్రతి సం॥ ఫిబ్రవరి చివరిరోజున (చివరి పనిదినాన) ఆర్థిక శాఖామంత్రి సాధారణ budget ను పార్లమెంటులో ప్రవేశపెడతారు.

→ దీనికి ఒక రోజు ముందుగా ఆర్థిక సర్వే రిపోర్ట్‌ను పార్లమెంటులో ప్రవేశ పెడతారు. (గడిచిన (Complete Gaun) year కి చెందినది).

→ దీని ముందుగా Railway minister Railway budget ను రైల్వే మంత్రి parliament లో ప్రవేశపెడతారు.

వీటి సరియైన వరుసక్రమం Railway budget – ఆర్థికసర్వే – General budget).

→ Railway budget తరువాత సాధారణ budget ప్రవేశపెట్టబడుతుంది. (మధ్యలో ఆర్థిక సర్వే).

→ సాధారణంగా Budget 3 రకాలు

1. సంతులిత / సమతౌల్య / సమతుల్య budget (Balanced budget)
2. మిగులు budget
3. లోటు Budget (deficite)

* Budget లో మొత్తం రాబడి వ్యయం సమానంగా ఉంటే దానిని సంతులిత Budget అంటారు.

Budget లో మొత్తం రాబడికన్నా మొత్తం వ్యయం తక్కువగా ఉంటే దానిని మిగులు Budget అంటారు.

Budget లో మొత్తం రాబడికన్నా మొత్తం వ్యయం ఎక్కువగా ఉంటే దానిని లోటు Budget అంటారు.

* ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడి, ఉత్పత్తి, ఉద్యోగిత, ఆదాయస్థాయి డిమాండ్ ధరలు, కొనుగోలుశక్తి, వినియోగం జీవనప్రమాణస్థాయిలు మొదలైన ఆర

విభిన్నమైన అంశాలన్నీ తగ్గిన స్థాయికి పడిపోవడాన్ని ఆర్థిక మాంద్యం అంటారు.

* 1929-30 లో ప్రపంచంలో (పెట్టుబడిదారీ సంపన్న దేశాలలో) గొప్ప ఆర్థికమాంద్యం సంభవించింది.
ఆర్థిక మాంద్యం నివారణ దినం - రష్యా (సామ్యవాద వ్యవస్థ ఉండటం
* తో private products, private వ్యాపారం ఉండవు కనుక)
ఆర్థిక మాంద్యం అనేది పెట్టుబడిదారీ దేశాలలో సంభవించే వ్యాపార చక్రాలలో ఒకానొక దశ.
వ్యాపార చక్రాలలో సమృద్ధి, - తిరోగమనం - ఆర్థిక మాంద్యం - పురోగమనం మళ్ళీ సమృద్ధి - .... ఇలా సంభవిస్తూ ఉంటాయి.

* ఆర్థిక మాంద్యం నుండి బయటపడుటకు J.M కీన్స్ సూచించిన పరిష్కారం ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం అనగా లోటుబడ్జెట్ అనుసరించడం.

* ఆర్థిక మాంద్య కాలంలో మిగులు budget, పొదుపు వ్యవస్థకు కీడు చేస్తాయి.
* ఆర్థిక మాంద్య కాలంలో లోటు బడ్జెట్ అనుసరించబడినది.
మిగులు Budget ఆర్థిక వ్యవస్థలో స్తబ్దతకు దారితీస్తుంది
* లోటు బడ్జెట్ ఆర్థికవ్యవస్థలో చలనాన్ని, ఉత్తేజాన్ని కల్పిస్తుంది.
* లోటు budget యొక్క ప్రాముఖ్యతను తెలియజేసే సందర్భం 1929-30 లో వచ్చిన ఆర్థికమాంద్యం.
* లోటు Budget కు అధిక ప్రాధాన్యత ఇచ్చిన ఆర్థికవేత్త - J.M కీన్స్ (సాధారణ సిద్ధాంతం)
↓
General theory of employement and interest (1936).

లోటు బడ్జెట్‌లో నున్న లోటును పూరించుటకు ప్రభుత్వం అనుసరించే మార్గాలు

వరుసగా 1. అదనపు పన్నులను విధించడం

2. కొత్త పన్నులను విధించడం

3. అదనపు (పన్నులను) ఋణాలను సేకరించడం

4. కొత్తగా కరెన్సీని ముద్రించడం.

→ లోటు బడ్జెట్‌ను పూరించుటకు కొత్తగా ద్రవ్యాన్ని ముద్రించడాన్ని లోటు ద్రవ్య విధానం లోటు దారి ఆర్థిక విధానం / లోటు బడ్జెట్ విధానం Deficit financing అంటారు.

→ ఆధునిక కాలంలో లోటు బడ్జెట్‌లు సర్వసాధారణం.

→ ప్రభుత్వానికి లోటు బడ్జెట్ అనుసరణీయం. కాని వ్యక్తికి ఎల్లప్పుడు మిగులు బడ్జెట్ శ్రేయస్కరం.

***

బడ్జెట్

- మొత్తం రాబడి
  - రెవెన్యూ రాబడి (Revenue) (రాబడి రాబడి)
    - పన్ను రాబడి (ఉదా.
      - ప్రత్యక్ష
        1. కార్పో.
      - పరోక్ష పన్నులు
    - పన్నేతర రాబడి
      1. వడ్డీ రాబడులు
      2. PSU (ప్రభుత్వ రంగ యూనిట్ల) లాభాలు డివిడెండ్లు
      3. విదేశీ గ్రాంట్లు విరాళాలు
      4. జరిమానాలు
  - మూలధన రాబడి (Capital Reciept)
    1. ఋణాలు (market borrowings and other libelaties)
    2. ఋణాల పునర వసూళ్ళు
    3. ఆస్తుల అమ్మకం
    4. పెట్టుబడుల ఉపసంహరణ

    } ఋణేతర రాబడి
- మొత్తం వ్యయం.

పరోక్ష పన్ను

1. కార్పొరేషన్ ట్యాక్స్
2. ఆదాయపు పన్ను

ఎక్సైజ్ పన్ను
కస్టమ్స్ డ్యూటీ
సర్వీస్ ట్యాక్స్

మొత్త వ్యయం

- ప్రణాళికా వ్యయం
  - రెవెన్యూ వ్యయం
  - మూలధన వ్యయం (ఎక్కువ)
- ప్రణాళికేతర వ్యయం (ఎక్కువ)
  - రెవెన్యూ వ్యయం / మూలధన వ్యయం
  - రెవెన్యూ వ్యయం (ఎక్కువ)
    1. వడ్డీ చెల్లింపులు
    2. రక్షణ వ్యయాలు
    3. సబ్సిడీలు

రెవెన్యూ వ్యయం :-

ప్రభుత్వం యొక్క ప్రస్తుత సాధారణ పరిపాలనా కోసం ప్రస్తుతం చేసే వ్యయాన్ని రెవెన్యూ వ్యయం అంటారు.

Ex :- వడ్డీ చెల్లింపులు
సబ్సిడీలు
ఉద్యోగుల జీతభత్యాలు
సాంఘిక సేవల వ్యయం etc..

రెవెన్యూ వ్యయం ముఖ్యంగా ఎలాంటి ఆస్తులను సృష్టించదు.

మూలధన వ్యయం :-

భవిష్యత్ ఉపయోగం కోసం ఆస్తుల సృష్టి కోసం ప్రభుత్వం చేసే వ్యయాన్ని మూలధన వ్యయం అంటారు.

Ex: ప్రాజెక్టులు నిర్మాణంలో అయ్యే ఖర్చు
పరిశ్రమల స్థాపనకు అయ్యే ఖర్చు
ఆసుపత్రి పరికరాలు కొనుగోలు
భవనాలు నిర్మాణం

బడ్జెట్ లోటు ఉన్న Budget - లోటు బడ్జెట్.

భూ ములు కొనుగోలు

ఋణాలు తిరిగి చెల్లింపులు.

సాధారణంగా (శాంతి సమయంలో) సైన్యానికి అయ్యే ఖర్చు (రక్షణావ్యయం) రెవెన్యూ వ్యయం. కాని యుద్ధ సమయంలో సైన్యానికి అయ్యే ఖర్చు మూలధన వ్యయంగా భావించాలి.

రాబడి కన్న వ్యయం ఎక్కువగా ఉంటే ఆ వ్యత్యాసాన్ని లోటు (deficite) అంటారు.

బడ్జెట్ కు సంబంధించి లోట్లు 5 రకాలు.

1. రెవెన్యూలోటు (Revinue
2. బడ్జెట్ లోటు ✓
3. కోశ లోటు / విత్త లోటు / ద్రవ్యలోటు (ficial deficite)
4. లేదా ద్రవ్యలోటు (monitary debicite)
4. ప్రాథమిక లోటు (primary debicite)
5. ద్రవ్యీకరించబడిన లోటు (monitized debicite).

Revunue debicite:-

రెవెన్యూ రాబడి కన్న రెవెన్యూ వ్యయం ఎక్కువగా ఉంటే ఆ వ్యత్యాసాన్ని రెవెన్యూలోటు అంటారు.

రెవెన్యూలోటు = రెవెన్యూ వ్యయం - రెవెన్యూ రాబడి

బడ్జెట్ లోటు :-

మొత్తం రాబడి కన్న మొత్తం వ్యయం అధికంగా ఉంటే ఆ వ్యత్యాసాన్ని బడ్జెట్ లోటు అంటారు.

బడ్జెట్ లోటు = మొత్తం వ్యయం - మొత్తం రాబడి

బడ్జెట్ లోటు శూన్యంగా ఉంటే సంతులిత బడ్జెట్

బడ్జెట్ లోటు ఋణాత్మకంగా ఉంటే అది మిగులు బడ్జెట్

బడ్జెట్ లోటు ధనాత్మకంగా ఉంటే అది లోటు బడ్జెట్.

Budjeet లోటు ఉన్న Budjet లోటు బడ్జెట్ -

## కోశలోటు :-

Budjet లోటు, ఋణాల మొత్తాన్ని కోశలోటు అంటారు.

కోశలోటు = బడ్జెట్ లోటు + ఋణాలు.

కో. లో = మొత్తం వ్యయం − ( రెవెన్యూ రాబడి + ఋణేతర రాబడి)

12 లు − ( [illegible] + [illegible] + [illegible])

1200 − 600 = 600

## * ప్రాథమిక లోటు :-

కోశలోటులు ( మొత్తం ఋణాలు − a financial year) వడ్డీ చెల్లింపులకు మధ్యగల వ్యత్యాసాన్ని ప్రాథమిక లోటు అంటారు.

ప్రాథమిక లోటు = కోశలోటు − వడ్డీ చెల్లింపులు.

* కోశలోటు అన్నింటికన్నా ఎక్కువుంటుంది.
* ప్రభుత్వం యొక్క ప్రస్తుత వ్యయానికి సరిపడ ప్రస్తుత రాబడిని సాధించలేని వైఫల్యానికి నిదర్శనమే - రెవెన్యూలోటు
* ఒక ఆర్థిక సం॥లో ప్రభుత్వం RBI వద్ద 'ఓవర్ డ్రాఫ్ట్స్' (OD) రూపంలో ఎంతమొత్తం తాత్కాలిక ఋణాన్ని తీసుకోబోతుందో బడ్జెట్‌లోటు తెలియచేస్తుంది.
* ఒక ఆర్థికసం॥లో ప్రభుత్వం RBI వద్ద ఓవర్ డ్రాఫ్ట్ రూపంలో ఎంత మొత్తం తాత్కాలిక ఋణాన్ని తీసుకున్నదో ద్రవ్యీకరించబడిన లోటు (monitised deficite) అంటారు.

ఒక ఆర్థిక సం॥లో ప్రభుత్వం కొత్తగా - ఎంత మొత్తాన్ని ఋణంగా తీసుకుంటుందో లేదా ప్రభుత్వ ఋణం యొక్క విస్తరణ ఎంతో కోశలోటు తెలియచేస్తుంది.

ప్రభుత్వ ఋణాలలో వడ్డీ చెల్లింపులు పోగా అంతిమొత్తం ప్రస్తుత వ్యయం చేసుకోవడానికి ఉంటుందో ప్రాథమిక లోటు తెలియజేస్తుంది.

భారత్‌లో 1950-51 బడ్జెట్ నుండి <u>Revenue deficite</u>, <u>Budjet లోటు</u> లను మాత్రమే ప్రకటించేవారు.

1993-94 Budjet నుండి <u>ప్రాథమిక లోటును</u> ప్రవేశపెట్టారు.

1982 లో RBI చే తన ద్రవ్య విధానంపై నియమించబడిన <u>సుకుమోయ్ చక్రవర్తి</u> (1985 లో నివేదిక) కమిటీ అభిప్రాయం ప్రకారం ఋణాలను పరిగణనలోనికి తీసుకోకుండా ప్రకటించే బడ్జెట్ లోటు వాస్తవికతను ప్రతిబింబించుట లేదని అందుకే మరొక లోటును ప్రవేశ పెట్టాలని సూచించింది.

<u>సుకుమోయ్ చక్రవర్తి</u> సూచన మేరకు 1997-98 Budjet నుండి <u>కోశలోటును</u> ప్రవేశ పెట్టారు.

* (1993-94 నుండి 1997 వరకు లో ప్రాథమికలోటు = మొత్తం ఋణాలు - వడ్డీ చెల్లింపులు)
* 1997 కు ముందు బడ్జెట్ లోటును పూరించుకోవడానికి ప్రభుత్వం RBI వద్ద తన ఇష్టం వచ్చినప్పుడు తన ఇష్టం వచ్చినంత తాత్కాలిక ఋణాన్ని అనగా <u>ఓవర్‌డ్రాఫ్ట్‌ను</u> తీసుకునేది.
* ఈ పద్ధతి స్థానంలో 1997 April 1st నుండి కొత్తగా ప్రవేశపెట్టబడినది WMA scheam. (scheam of ways and means advances)
* (అర్థోపాయ అడ్వాన్సుల పథకం — <u>WMA</u>)
* WMA scheam ప్రకారం ప్రభుత్వం RBI వద్ద ఒక ఆర్థిక సం॥లో తీసుకొనే ఓవర్‌డ్రాఫ్ట్‌ను ఆ సం॥ చివరికల్లా పూరించాలి.
* 1999 మార్చిలో WMA ~~scheam~~ scheam కు చేసిన సవరణల ప్రకారం ప్రభుత్వానికి overdraft సౌకర్యం వరుసగా

10 working days కి మించి అనుమతించబడదు.

1997 ముందు OD తీసుకున్న ప్రతిసారి దానికి సమాన స్థాయిలో అడ్హాక్ ట్రెజరీ బిల్స్ (90 రోజుల వ్యవధి గల హామీ పత్రాలు). హామీగా ఇవ్వవలసి ఉండేది.

ప్రస్తుతం (1997 నుండి) OD తీసుకుంటున్న ప్రతిసారి అడ్హాక్ ట్రెజరీ బిల్స్ ఇవ్వాలసిన అవసరం లేదు.

ఒకసారి 12 వేల కోట్ల రూపాయలకు సమానంగా adhack treasury bills ను హామీగా ఇస్తే చాలు.

1997 కి ముందు OD ముందుకు నెట్టబడుతూ (carry ఉండేది. 1997 కి ముందు ప్రతి సం॥ OD పొడిగించబడుతూ ఉండేది.

ప్రస్తుతం ఏ సం॥ OD ని ఆ సంవత్సరమే పూరించాలి. అనగా పాత ఋణం తీర్చితేనే కొత్తఋణం ఇవ్వబడుతుంది.

1997 కి ముందు భారత్‌లో లోటు బడ్జెట్లు సర్వసాధారణం ఇటీవల ప్రభుత్వం ముందున్నగానే అదనపు ఋణసేకరణ చేసి సంతులిత బడ్జెట్‌లను ప్రకటిస్తుంది.

అందుకే Budget లోటు తన ప్రాధాన్యతను కోల్పోయింది. ఇటీవల సం॥ రాలలో భారత Budget లలో వివిధ లోట్లు (GDP లో శాతం)

| సం॥ | రె॥లో | కో॥లో | ప్రా॥లో |
|---|---|---|---|
| 2005-06 | 2.6% | 4.1% | 0.4% |
| 2006-07 | 1.9% | 3.3% | -0.2% |
| 2007-08 | 1.1% | 2.5% | -0.9% |
| 2008-09 | 4.5% | 6.% | 2.6% |

| | | | |
|---|---|---|---|
| 2009 - 10 | 5.2% | 6.5% | 3.2% |
| 2010 - 11 | 3.2% | 4.8% | 1.8% |
| 2011 - 12 | 4.4% | 5.7% | 2.7% |
| 2012 - 13 | 3.6% | 4.9% | 1.8% |
| 2013 - 14 | 3.2% | 4.5% | 1.2% |
| 2014 - 15 | 2.9% | 4.1% | 0.8% |
| 2015 - 16 | 2.8% | 3.9% | 0.7% |
| 2016 - 17 Estim | 2.5% | 3.5% | 0.6% |

## FRBMA - 2003

Fisical responseble and Budget management act.

విత్త బాధ్యత

- రెవెన్యూలోటును పూర్తిగా తొలగించి కోశలోటును నియంత్రించి మరియు GDP నిష్పత్తిలో పెంచుకునే ఉద్దేశ్యంతో కేంద్రప్రభుత్వం FRBMA 2003 ని చేసింది. FRBMA 2003 ని 2004 July 5 నుండి అమలులోకి తెచ్చారు.

→ నిజానికి 1999 - 2000 లో ప్రవేశపెట్టిన fisical responsibility act ను 2003 లో కొన్ని సవరణలు చేస్తూ FRBMA గా మార్చారు.

→ FRBMA యొక్క తొలిరూపం - FRA.

→ FRBMA ప్రకారం రెవెన్యూలోటును ప్రతీసం॥ 0.5% చొప్పున తగ్గించుకుంటూ 2009 march నాటికి పూర్తిగా తొలగించాలి.

→ కోశలోటును ప్రతి సం॥ 0.3% చొప్పున తగ్గించుకుంటూ 2008 march నాటికి 3% పరిమితం చేయాలి.

→ మరియు GDP నిష్పత్తిలో అభివృద్ధి స్థాయి [illegible] 25% [illegible]

FRBMA ను కేంద్రప్రభుత్వం స్వయంగా అనుసరిస్తూ స్వచ్ఛందంగా అనుసరించే రాష్ట్రాలకు బుణమాఫీ, వడ్డీమాఫీ, వడ్డీరాయితీ, వడ్డీమినహాయింపు మొదలగు ప్రయోజనాలు కల్పించింది.

→ FRBMA ని అనుసరించిన తొలి రాష్ట్రం - సంయుక్త ఆంధ్రప్రదేశ్.

→ FRBMA ని 13 రాష్ట్రాలు అనుసరిస్తున్నాయి.

1. united AP
2. m.p
3. U.P
4. H.P
5. J & k.
6. punjab
7. Rajastan
8. orissa
9. Assam
10. manipur
11. mijoram
12. nagaland
13. Sikkim

→ ఆర్థిక మాంద్యం కారణంగా FRBMA లక్ష్యాల చేరికను కేంద్రప్రభుత్వం 2016 - 17 కి వాయిదా వేసింది.

**కోశ విధానం (fisicall policy) :-**

ప్రభుత్వ పన్నులు ప్రభుత్వ వ్యయం ప్రభుత్వ బుణానికి సంబంధించి నిర్వహించే విధానాన్ని "కోశవిధానం" అంటారు.

కోశ విధాన్ని అమలుచేసేది కేంద్రప్రభుత్వం (ద్రవ్యవిధానాన్ని అమలు చేసేది-RBI)

→ కోశవిధాన కర్త కేంద్రప్రభుత్వం (ద్రవ్య విధాన కర్త - కేంద్రబ్యాంకు RBI)

→ 1929 - 30లో సంభవించిన ఆర్థికమాంద్యానికి ముందు కోశవిధానానికి ప్రాముఖ్యత ఉండేది కాదు. అప్పట్లో ద్రవ్యవిధానానిదే ప్రముఖ పాత్ర.

→ 1929 - 30 ఆర్థికమాంద్యం అనంతరం కోశవిధానం యొక్క ప్రాముఖ్యత బాగా పెరిగింది.

భారత కేంద్రప్రభుత్వం మొత్తం రాబడిలో ప్రధానమైనది రెవెన్యూరాబడి
రెవెన్యూరాబడిలో ప్రధానమైనది - పన్నురాబడి.

→ ప్రస్తుతం భారత కేంద్రప్రభుత్వ పన్ను రాబడిలో ప్రత్యక్ష పన్నుల వాటా - అధికం

→ ప్రస్తుతం భారత కేంద్ర ప్రభుత్వానికి అధిక రాబడినిచ్చే పన్ను - కార్పొరేట్ పన్ను

ప్రస్తుతం భారత కేంద్ర ప్రభుత్వానికి అధిక రాబడినిచ్చే ప్రత్యక్షపన్ను - కార్పొరేషన్ పన్ను

" " " " పరోక్షపన్ను - ఎక్సైజ్ సుంకం

భారత కేంద్ర ప్రభుత్వ పన్నేతర రాబడిలో ప్రధానమైనది - వడ్డీరాబడులు

భారత " " మూలధన రాబడిలో " - ఋణాలు.

(market borrowing and other liabilities)

భారత " " ఋణాలలో ప్రధానమైనది - మార్కెట్ ఋణాలు

→ ప్రస్తుతం భారత కేంద్రప్రభుత్వ వ్యయంలో ప్రణాళికేతర వ్యయం అధికంగా కలదు. (మొత్తంలో సుమారు 2/3 వంతు).

→ ప్రణాళికేతర వ్యయంలో ప్రధానమైనది రెవెన్యూ వ్యయం (85% nearly)

→ రెవెన్యూ వ్యయంలో ప్రధానమైనది - 1. వడ్డీ చెల్లింపులు
2. రక్షణా వ్యయం
3. సబ్సిడీలు.

→ ప్రస్తుత భారత కేంద్ర ప్రభుత్వ కోశవిధానం యొక్క ప్రధాన ఉద్దేశ్యం - రెవెన్యూలోటును క్రమంగా తొలగించడం మరియు కోశలోటును పరిమితం చేయుట

→ ప్రస్తుతం భారత కేంద్ర ప్రభుత్వం యొక్క ప్రధాన మూలధన రాబడి - ఋణాలు
ప్రధాన రెవెన్యూ వ్యయం - వడ్డీ చెల్లింపులు.

*→ ప్రభుత్వ కార్యకలాపాల పెరుగుదల వలన ప్రభుత్వవ్యయం పెరుగుతుంది అనే విషయాన్ని వాగ్నర్ సూత్రం తెలియజేస్తుంది

*→ A.C. పిగూ and డాల్టన్‌ల ప్రకారం ప్రభుత్వ వ్యయం యొక్క ఉద్దేశ్యం - గరిష్ఠ సాంఘిక ప్రయోజనం అయి ఉండాలి.

→ ప్రజలు పన్ను చెల్లించడం వలన వారిపై పడే ఋణాత్మక ప్రభావం ప్రభుత్వ వ్యయం వలన వారికి వచ్చే ధనాత్మక ప్రభావానికి సమానమైన స్థితి సాంఘిక ప్రయోజనం అధికంగా ఉంటుందని గరిష్ఠ సాంఘిక ప్రయోజన సూత్రం ద్వారా పిగూ, డాల్టన్ తెలియజేశారు

ప్రభుత్వం యొక్క కోశవిధానానికి అధిక ప్రాముఖ్యతను తెచ్చిన ఆర్థిక వేత్త – J.m. కీన్స్

## ఆదాయపు పన్ను :-

ప్రపంచంలో ఆదాయపు పన్నును మొదట ప్రవేశపెట్టినది 1798లో England లో

→ భారత్‌లో ఆదాయపు పన్నును మొట్టమొదట 1860 Feb 18 న "సర్ జేమ్స్ విల్సన్" ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టాడు.

→ 1865 లో రద్దు

→ 1886 నుండి ఆదాయపు పన్నును భారత్‌లో నిరవధికంగా అమలు చేస్తున్నారు.

→ 1916 నుండి ఆదాయపు పన్ను ప్రగామి పన్నుగా మార్చారు. అంతకు ముందు ఏకమొత్త పన్నుగా ఉండేది

→ ప్రస్తుతం ఆదాయపు పన్ను (ability to pay) చెల్లించే సామర్థ్యంపై ఆధారపడి ఉంటుంది

→ ప్రస్తుతం అమలులో ఉన్న ఆదాయపు పన్ను చట్టం 1961లో చేయబడింది. దీని స్థానంలో కొత్త ఆదాయపు పన్ను చట్టం 2008 April ప్రవేశపెట్టాల్సి ఉండగా వాయిదా పడింది.

→ దీనికి సంబంధించిన బిల్లును Direct tax code పేరుతో పార్లమెంటులో ప్రవేశపెట్టి 2015-16లో ఉపసంహరించారు.

→ ప్రస్తుతం (2016-17) ఆర్థిక సం॥ లేదా ఆర్థిక సం॥ లోని Budget ప్రకారం లేదా 2017-18 (అసెస్‌మెంట్ సం॥) ప్రకారం ఆదాయపు పన్ను గరిష్ఠ పరిమితి – 2,50,000/-

60 సం॥ 80 సం॥ మధ్య వయస్సు గల సీనియర్ సిటిజన్లకు ఆదాయపు పన్ను గరిష్ఠ పరిమితి - 3,00,000 రూ॥

→ 80 సం॥ వయసు దాటిన Super Senior Citizens లు ఆదాయపన్ను గరిష్ఠ పరిమితి - 5 ల॥ రూ॥

→ ప్రస్తుతం ఆదాయపు పన్ను రేట్లు

upto 2.5 ల॥ - no tax

250,001 రూ - 5,00,000 - 10%

5,00,001 రూ - 10,00,000 - 20%

10,00,001 రూ and above - 30%

* ఒక కోటి రూపాయల ఆదాయం దాటిన వారిపై పన్నుపై 10% సర్‌చార్జిని 2013 - 2014 నుండి ప్రవేశపెట్టారు.

→ 2015 - 16 లో 12%కి

2016 - 17 Budget నుండి 15% కు పెంచారు.

→ 5 లక్షల వార్షిక ఆదాయం గలవారికి పన్నులో 2,000 రూ॥ వరకు పన్ను తగ్గింపును 2013 - 14 నుండి ఇచ్చారు.

→ దీనిని 2016 - 17 Budget నుండి 5000 రూ॥ వరకు పెంచారు

→ 2006 - 2007 నుండి ఆదాయపు పన్నులో అన్ని ఇతర పన్నులకు 2% Educational Cess ను ప్రవేశపెట్టారు

→ 2007 - 08 నుండి Education Cess 2% నుండి 3% పెంచారు. మొదటి 2% Education Cess ద్వారా వచ్చేదానిని ప్రాథమిక, మాధ్యమిక విద్య అభివృద్ధి కోసం

→ పెంచిన 1% Cess ను ఉన్నత విద్య అభివృద్ధి కోసం ఖర్చు చేస్తారు.

ఏదైనా ప్రత్యేక ఉద్దేశ్యంతో పన్నుపైన అదనంగా విధించబడే పన్నును Cess అంటారు

Ex. Educational Cess

library cess

Swatcha Bharat cess

Krushi kalyan cess. (కేవలం నుంచి జూన్ June 1st 2016)

* ప్రస్తుతం అదనపు రాబడికోసం పన్నుల మీద అదనంగా వసూలు -చేసే దాన్ని సర్‌ఛార్జ్ అంటారు.
* కేంద్రం విధించే సర్‌ఛార్జీలు, cess ల ద్వారా వచ్చే రాబడిలో రాష్ట్రాలకు వాటా ఉండదు.

<u>సర్వీస్ ట్యాక్స్</u> :-

Service tax ను సంబంధించిన <u>రాజా చెల్లయ్య</u> కమిటీ <u>1994-95 నుండి</u> భారత్‌లో service tax ను ప్రవేశపెట్టారు. (నేటివరకు <u>J&K లో</u> Service tax అమలులోకి రాలేదు).

ప్రారంభంలో 3 రకాల Service లపై Service tax ను ప్రవేశపెట్టినారు.

1. Teli communication
2. Insurance insurance
3. stock bockerage

Service tax పరిధిలోకి Service లు సంఖ్య క్రమంగా పెరిగాయి 2004-05 నాటికి 75కు 2005-06 నాటికి 75కి 2006-07 నాటికి 93కు 2007-08 నాటికి =106కు

2009 - 10 నాటికి - 111

2010 - 11 - 117

2011 - 12 - <u>119</u> కు చేరాయి

2012-13 Budget నుండి Service tax విధించని 31 రకాల Service లను Negative list అని ప్రకటించారు.

ఈ Service లు తప్ప మిగిలిన అన్ని రకాల సర్వీసులపై (సర్వీసు పరిమితి 10 లక్షలు దాటిన) Service tax విధించు జరుగుతుంది.

→ 2009-10 వరకు Service tax పన్ను పరిమితి = 8,00,000 రూ
2010-11 లో Service tax పన్నుపరిమితి = 10,00,000
2014-15 " " " " = 12,00,000 రూపాయలు పెంచారు.

→ 1994-95 లో 5% ప్రవేశపెట్టిన Service tax ను 2003లో 8%
2004-05 — 10%
2006-07 — 12% కి పెంచారు.

ఆర్థిక మాంద్యం కారణంగా 2009 february లో 12% నుండి 10%.
తిరిగి మళ్లీ 2012-13 Budget నుండి 12% పెంచారు.
2006-07 నుండి Service tax పై 2% Education Cess ను ప్రవేశపెట్టి 2007-08లో 3% పెంచారు.

→ 2015-16 Budget నుండి Education Cess ను విలీనం చేసి Service tax 14% గా మార్చారు.

→ 2015 November నుండి Service tax పై 0.5% స్వచ్ఛభారత్ Cess ను 2016 June 1 నుండి అలాగే ప్రత్యేకంగా మరో 0.5% కృషి కళ్యాణ్ సెస్ ను కూడా కలిపి Service tax ను 15% మార్చ చేశారు.

Corporation tax ( కంపెనీల ఆదాయపు పన్ను )

భారత్‌లో మొదటి ప్రపంచయుద్ధ కాలం నుండి కంపెనీల ఆదాయంపై పన్నును సర్ tax పేరుతో ప్రవేశపెట్టారు. 1953-54 నుండి జాన్ మత్తయ్ కమిటీ సూచన మేరకు దీనిని Corporation tax గా పిలుస్తున్నారు.

* ప్రస్తుతం స్వదేశీ company — 30
విదేశీ " — 35 % విధిస్తున్నారు.

( గతంలో 35%, 48% విధించారు)

2015 - 16 Budget లో రాబోయే 4 సం॥ రాలలో స్వదేశీ company లపై ~~Service tax~~ Corporation tax ను 30% నుండి 25% తగ్గించనున్నట్లుగా కేంద్రప్రభుత్వం ప్రకటించింది.

→ దీనిలో భాగంగా 2016-17 Budget నుండి కొత్త manfacturing సంస్థలపై Corporation tax ను 25% పరిమితం చేసారు

→ కార్గిల్ యుద్ధనాటి నుండి Corporation tax పై సర్‌చార్జీని ప్రవేశపెట్టి 2011-12 లో దానిని 5% తగ్గించారు.

→ 2015-16 లో తిరిగి 7% పెంచారు.

→ ఒక సంస్థ యొక్క వార్షిక ఆదాయం 10 కోట్లు దాటితే సర్‌చార్జీ 2013-14 నుండి 10% విధిస్తున్నారు.

దీనిని 2015-16 నుండి 12% పెంచారు.

ప్రస్తుతం Corporation tax పై సర్‌చార్జీ వార్షిక ఆదాయం 10 కోట్ల కంటే తక్కువ ఉంటే 7%.

వార్షిక ఆదాయం 10 కోట్లు దాటితే 12%.

2006-07 నుండి ప్రవేశపెట్టబడిన Education ka cess corporation tax పై కూడా ఉంటుంది.

ప్రస్తుతం భారతకేంద్రప్రభుత్వానికి అత్యధిక రాబడిని అందిస్తున్నపన్ను కార్పొరేషన్ ట్యాక్స్.

సంపద పన్ను :-

గాల్డర్ సూచన మేరకు 1957 April 1 నుండి సంపద పన్నును ప్రవేశపెట్టారు. సంపదపన్ను అనుత్పాదక సంపదపై పన్ను మాత్రమే విధించబడుతుంది.

1993 April 1 నుండి 15,00,000 ఆ పై దాటిన అనుత్పాదక సంపదపై 1% సంపదపన్ను విధించేవారు (అంతకుముందు 3.5%)

2009-10 నుండి 30 లక్షల దాటిన అనుత్పాదక సంపదపై 1% సంపదపన్నును విధించారు.

2015-16 Budget నుండి కేంద్రప్రభుత్వం 'సంపదపన్నును' రద్దు చేసింది.

బహుమతి పన్ను :-

గాల్డర్ సూచన మేరకు 1958 April 1 నుండి బహుమతి పన్నును ప్రవేశపెట్టారు.

1990-91 నుండి 1 లక్ష రూ. విలువ పైబడిన బహుమతులపై 30% బహుమతి పన్నును బహుమతి గ్రహీత చెల్లించాలి. (అంతకు ముందు 25 వేల రూ. విలువ దాటిన బహుమతులపై 10% బహుమతి పన్నును బహుమతి దాత చెల్లించాల్సి ఉండేది).

→ రాబడి తక్కువగా ఉన్న కారణంగా 1998 September 30 న బహుమతి పన్నును రద్దు చేశారు.

ప్రస్తుతం 50 వేల రూ. విలువ దాటిన బహుమతులను గ్రహీత యొక్క ప్రస్తుత ఆదాయానికి కలిపి ఆదాయపు పన్నును

విధిస్తున్నారు :-

ఇతర పన్నులు

- భారత్‌లో ఎక్సైజ్ సుంకాన్ని 1894 నుండి ప్రవేశపెట్టారు. 2005-06 వరకు బా॥ కే॥ ప్ర॥ నకి అధిక రాబడినిచ్చే పన్ను.

భారత్‌లో 1922 నుండి ఆధునిక పద్ధతిలో ఆదాయపు పన్నును ప్రవేశపెట్టారు.

company లు ఉద్యోగాలకు ఇచ్చే జీతభత్యాలు కాకుండా అదనపు చెల్లింపులను ఫ్రింజ్ అంటారు. వీటిపై 2005-06 నుండి ఫ్రింజ్ బెనిఫిట్ ట్యాక్స్ ను ప్రవేశపెట్టి మరల ఆర్థికమాంద్యం కారణంగా 2009-10 నుండి రద్దు చేసారు.

→ భారత్‌లో తయారుచేయబడిన వృత్తినిపుణులు శాశ్వత ఉద్యోగాల కోసం విదేశాలకు వెళ్లినప్పుడు వారిపై ప్రభుత్వం exit tax ను విధిస్తుంది.

→ ఏదైనా దేశంలో ఆస్తులు సంపద ఆదాయంలతో సంబంధం లేకుండా వ్యక్తుల అందరిపై పన్ను విధిస్తే దానిని poll tax అంటారు.

→ చిన్న చిన్న చిల్లర వ్యాపారులు చిన్న దుకాణదారులు తమ ఆదాయపు వివరాలను రాయరు అందుకే వారిపై సం॥కి 1400 రూ॥ చొప్పున వీరి మొత్తపు ఆదాయపు పన్నును రాజాచెల్లయ్య కమిటీ సూచన మేరకు 1993-94 నుండి సంభావ్యత పన్ను (ప్రిజంటివ్ ట్యాక్స్) అనే పేరుతో 3 సం॥ల పాటు అమలు చేసారు.

→ భారత్‌లో అమ్మకం పన్నును మొట్టమొదట 1938 లో మధ్యప్రదేశ్‌లో పెట్రోలు అమ్మకాలపై ప్రవేశపెట్టారు. అనంతరం 1939 లో

మద్రాసులోను, మహారాష్ట్రలోను, west bengal లో ప్రవేశపెట్టారు

## 2016 - 17 budget ముఖ్యాంశాలు:-

2016 - 17 ఆర్థిక సంవత్సరంలో భారత కేంద్రప్రభుత్వానికి

**రూపాయి రాక**

- Corporation tax - 19 పైసలు
- Income tax - 14 పై
- excise duty - 12 పై
- custom duty - 9 పై
- Service tax - 9 పై
- non tax revenue - 13 పై
- ఋణాలు - 21 పై
- ఋణేతర మూలధన రాబడులు - 3 పై

**రూపాయి పోక**

- వడ్డీ చెల్లింపులు - 19 పైసా
- రక్షణ - 10 పైసలు
- సబ్సిడీలు - 10 పైసలు
- పన్ను రాబడిలో, పన్నేతర రాబడిలో రాష్ట్రాల వాటా - 23 పైసా
- కేంద్ర ప్రణాళికా వ్యయం - 12 పైసలు
- రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు ప్రణాళిక సహాయం - 9 పై
- ఇతర కేంద్ర ప్రణాళికేతర వ్యయం - 12 పై
- రాష్ట్రాలకు కేంద్రపాలిత ప్రాంతాలకు ప్రణాళికేతర సహాయం - 5%.

2016 - 17 Budget లో

**మొత్తం రాబడి**

- మొత్తం రాబడి - 19,78,060 కోట్లు
- రె॥ రాబడి - 13,77,022 కో॥
- మూలధన రాబడి - 6,01,038 కో॥
- పన్ను రాబడి - 10,54,101 కో॥
- పన్నేతర రాబడి - 3,22,921 కో॥
- ఋణాలు - 5,33,904 కో

**మొత్తం వ్యయం**

- మొత్తం వ్యయం = 19,78,060 కో॥
- ప్రణాళికేతర వ్యయం = 14,28,050 కో॥
- ప్రణాళికా వ్యయం - 5,50,010 కో॥
- రెవెన్యూ " - 17,31,036 కో
- మూలధన " - 2,47,024 కో॥
- వడ్డీ చెల్లింపులు - 4,92,670 కో॥

రెవెన్యూ లోటు = 3,54,014 కోట్లు (GDP లో 2.5%

ద్రవ్య లోటు - 5,33,904 కోట్లు (GDP లో 3.5%

ప్రాథమిక లోటు = 41,234 కో (GDP లో 0.6%

2016 - 17 Budget లో కొత్తగా రెండు Cess లు ప్రవేశపెట్టారు.

1. Service tax పై 2016 - June 1 నుండి అమలు అయ్యేలాగా 0.5% కృషికళ్యాణ్ సెస్ - దీని ద్వారా వచ్చే రాబడిని రైతుల సంక్షేమానికి ఖర్చు చేస్తారు.

2. కార్లపై కొత్తగా 4% దాకా వరకు ఇన్‌ఫ్రాసెస్ (మౌలిక సెస్) ప్రవేశపెట్టారు. దీనిద్వారా వచ్చే రాబడిని మౌలిక వసతుల అభివృద్ధికి ఖర్చు చేస్తారు - ఇది 4 మీ పొడవున్న తక్కువ పొడవైన పెట్రోల్ LPG, CNG ఇంధనం గల చిన్నకార్లపై 1%.
డీజిల్ కార్లపై - 2.5%.

1500 CC లేదా మించిన పెద్దకార్లు, SUV లపై 4% విధిస్తారు.

* బీమారంగంలో FDI ల పెట్టుబడి పరిమితిని 26% నుండి 49% పెంచారు.

* భారత Stock exchange లలో FDI పరిమితిని 5% నుండి 15% పెంచారు.

* మహిళలు SC, ST లకు చెందిన నూతన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు కొత్తసంస్థల స్థాపనను ప్రోత్సహించే విధంగా కోటి రూపాయలలో స్టాండప్ ఇండియా ప్రత్యేకంగా ప్రారంభించారు

* 2016 April 1 నుండి 2019 March 31 వరకు కొత్తగా స్థాపించబోయే అంకుర సంస్థలకు 3 సంవత్సరాల పాటు లాభాలపై 100% పన్ను మినహాయింపు ఇచ్చారు

మరియు ఇతర ప్రోత్సాహకాలు ఇవ్వడం Startup India పథకాన్ని ప్రారంభం.

→ దీనితో Standup India లో భాగంగా 1100 కోట్ల రూ॥ కేటాయింపు BPL కుటుంబాలు వారికి ఉచితంగా వంట gas పంపిణీ చేయుటకు కొత్త పథకాన్ని ప్రకటించారు.

→ దేశంలో పేదవారందరికి 25 లక్ష రూపాయలు వరకు Health insurance (కుటుంబాలు (1.3 లక్షలు)ను వర్తింప చేస్తారు.

→ IIT లాంటి ఉన్నత విద్యా సంస్థలలో మౌలిక వసతుల అభివృద్ధికి సహాయపడే విధంగా 1000 కోట్ల రూపాయలలో Higher education financing agency ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటన

→ మరియు 62 నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేస్తారు.

→ 2016-17 లో డిజిన్వెస్ట్‌మెంట్ లక్ష్యం ~~56,000~~ 56 వేల కోట్లు

→ Security transactions tax

పన్నురేటును 0.01% నుండి 0.05 వరకు పెంచారు.
గోల్డ్ బాండ్స్ పథకానికి capital gain tax నుంచి మినహాయింపు ఇచ్చారు.
share holders పొందే dividend 10లక్షల దాటితే అదనంగా 10% పన్నును విధిస్తారు.

→ పశుధన్ సంజీవని పథకం ను ప్రారంభిస్తూ దేశంలో గల పశువులకు Health cards జారీ చేస్తారు

2016-17 Budget లో ముఖ్యమైన కేటాయింపులు

వడ్డీ-చెల్లింపులు — 4,92,670 కోట్లు

రక్షణ రంగానికి — 2.58 లక్షల కోట్లు

సబ్సిడీలకు — 2.32 లక్షల కోట్లు

రోడ్డు రవాణా మరియు హైవేలు — 57,186 కోట్లు

గ్రామీణాభివృద్ధి — 87,765 కోట్లు

వ్యవసాయాభివృద్ధి " — 24,130 కోట్లు

Union territories — 14,180 కోట్లు

విద్యుత్ రంగ అభివృద్ధి — 15,910 కోట్లు

సిటీ Development programme — 1804 కోట్లు

పెట్రోలియం & మంత్రిత్వ (సహజవాయు మంత్రిత్వశాఖ) — 1320 కోట్లు

ఆరోగ్యం & కుటుంబ మంత్రిత్వశాఖ — 36,882 కో (36,882)

మానవ వనరుల అభివృద్ధి — [illegible]

పాఠశాల విద్య and అక్షరాస్యత — 43,274 కో

ఉన్నత విద్య — 28,765 కోట్లు

* యువజన సర్వీసులు, క్రీడలు — 1592 కోట్లు

Women and child welfare — 17,352 కో

Tribal welfare — 48265 కోట్లు

Social welfare and Empowerment — 6551 కో

ఎరువుల సబ్సిడీ — 7,84 కో

పెట్రోలియం " — ~~3~~ ,381 కో

వ్యవసాయ రైతు సంక్షేమం — 35969 కోట్లు

వ్యవసాయం విద్య రంగాలు పెరిగిన 6,620 కోట్లు

పంటలబీమా 5500 కోట్లు

పశుపోషణ మత్స్యపోషణ — 1880 కో

(ఇంకా పాడిపరిశ్రమ — 850 కో

PDS లు " " — ~~PDS లు~~

మహిళా సాధికారిత — 1820 Cr

గ్రామాల రోడ్ల సౌకర్యాలు — 25,000.

విద్యుత్తులు — 3,027 కోట్లు

పాఠశాలలు — 4,363 "

ఉన్నత విద్యాసంస్థల పాఠశాల మార్పులు = 2250 కో

రైల్వేలు — 45,000 కో

NREGS లు — 38,500 కో,

స్వచ్ఛభారత్ లు — 11,300 కో

ప్రధానమంత్రి ఆవాస యోజన — 20,075 Cr.

PMGSY కి — 19000 Cr

గ్రామీణ ప్రాంతాల పథకాలు — 5000 కోట్లు

Drinking and sanitation — 14 వేల కోట్లు

విద్యుత్ సాంప్రదాయ విద్యుత్ — 12,200 Cr

పునరుత్పాదక — 3,000 కో

solar power and etc — 5000 Cr.

మౌలికాలు మౌలికసదుపాయాలు etc కోసం — 2.87 లక్షల కోట్లు
కేటాయించారు

## ప్రభుత్వ ఋణం

ప్రభుత్వం తన రాబడిని మించి వ్యయం చేయవలసి వచ్చినపుడు ఋణం తీసుకుంటుంది. దీనినే "ప్రభుత్వ ఋణం" public deth అంటారు.

**ప్రభుత్వ ఋణాలలో రకాలు.**

1. స్వదేశీ ఋణం లేదా అంతర్గత ఋణం (internal) :-

ఒక దేశంలోని ప్రభుత్వం తన ప్రజలు వద్దనుండి కాని, స్వదేశీ సంస్థల నుండి కాని, స్వదేశీ బ్యాంకుల వద్దనుండి కాని తీసుకునే ఋణాన్ని ప్రభుత్వ ఋణం అంటారు.

విదేశీ ఋణం లేదా బహిర్గత ఋణం :

ఒక దేశంలోని ప్రభుత్వం ఇతర దేశాలలోని ప్రజలు, సంస్థలు, విదేశీ బ్యాంకులు మరియు అంతర్జాతీయ విత్త సంస్థల నుండి తీసుకునే ఋణాన్ని విదేశీ ఋణం లేదా బహిర్గత ఋణం అంటారు.

మార్కెట్ అమ్ముడగిన ఋణం - అమ్ముడగని ఋణం :-

ప్రభుత్వం బాండ్లను అమ్మడం ద్వారా ఋణాలు సేకరించినప్పుడు ఆ బాండ్లను కొనుగోలు చేసిన వ్యక్తులు తిరిగి వాటిని స్టాక్ మార్కెట్లలో ఇతరులకు అమ్ముకొనే వీలుంటే ఆ ఋణాన్ని మార్కెట్ అమ్ముడగిన ఋణం అని అంటారు.

అలాంటి వీలు లేకపోతే అమ్ముడగని ఋణం (non-marketable deth) అంటారు.

స్వల్పకాలిక ఋణం - దీర్ఘకాలిక ఋణం :

ప్రభుత్వం తీసుకున్న ఋణాన్ని తీర్చడానికి ఉన్న వ్యవధి 10సం॥ కన్న తక్కువగా ఉంటే దానిని స్వల్పకాలిక ఋణం లేదా ఫ్లోటింగ్ ఋణం అంటారు.

ప్రభుత్వం తీసుకున్న ఋణాన్ని తీర్చడానికి ఉన్న వ్యవధి 10 సం॥ల కన్నా ఎక్కువగా ఉంటే దానిని దీర్ఘకాలిక ఋణం

లేదా Funding ఋణం అంటారు.

ఉత్పాదక ఋణం - అనుత్పాదక ఋణం :-

పరిశ్రమల స్థాపన వ్యవసాయాభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణం మొదలగు అభివృద్ధి కార్యక్రమాల కొరకు ప్రభుత్వం తీసుకునే ఋణాన్ని ఉత్పాదక ఋణం అంటారు.

యుద్ధం, శాంతి భద్రతలు, సమావేశాలు, ఓటల పోటీల నిర్వహణ లాంటి వాటి కొరకు ప్రభుత్వం తీసుకునే ఋణాన్ని అనుత్పాదక ఋణం అంటారు.

స్వచ్ఛంద ఋణం - నిర్బంధ ఋణం :-

ప్రజలు తమ ఇష్టానుసారం ప్రభుత్వ బాండ్లను కొనుగోలు చేయడం ద్వారా ప్రభుత్వానికి ఋణం ఇవ్వడాన్ని స్వచ్ఛంద ఋణం లేదా స్వేచ్ఛాపూర్వక ఋణం అంటారు.

ప్రభుత్వం బాండ్లు, సెక్యూరిటీలను నిర్బంధంగా అమ్మడం ద్వారా సేకరించే ఋణాన్ని నిర్బంధ ఋణం అంటారు.

ద్రవ్యోల్బణం, యుద్ధంలాంటి ప్రత్యేక సందర్భాలలో ప్రభుత్వం నిర్బంధ ఋణాన్ని సేకరిస్తుంది.

ప్రస్తుతం (2015-16) భారతకేంద్ర ప్రభుత్వ ఋణంలో స్వదేశీ ఋణం ఎక్కువగాను, విదేశీ ఋణం తక్కువగాను కలదు. (82%, 18%)

ప్రస్తుతం భారత ప్రభుత్వ ఋణంలో :-

1) మార్కెట్ బారోయింగ్ (మార్కెట్ ఋణాలు) (Securityల అమ్మకం ద్వారా సేకరించే ఋణాలు)

2) చిన్న మొత్తాల పొదుపులు.

3) బ్యాంకులు, ద్రవ్యసంస్థల నుండి ఋణాలు. అధికంగా ఉన్నాయి

భారత ప్రభుత్వ బహిర్గత ఋణాలలో ప్రధానంగా ఉన్నవి·

i) కమర్షియల్ బారోయింగ్స్ (market borrowings)

ii) NRI డిపాజిట్స్

iii) స్వల్పకాలిక ఋణం.

భారత ప్రభుత్వ ఋణం :-

| | | |
|---|---|---|
| 1939 లో | – | 1200 కోట్ల రూ" |
| 1950-51 | – | 2054 కో" |
| 2005-06 | – | 22,59,845 కో" |
| 2010-11 | – | 39,38,474 కో" |
| 2011-12 | – | 48,68,414 కో" |
| 2012-13 | – | 50,70,601 కో" |
| 2013-14 | – | 55,87,149 కో" |
| 2014-15 | – | 62,78,400 కో" |
| 2015-16 | – | 68,94,000 కో" |

భారత కేంద్ర ప్రభుత్వం యొక్క బహిర్గత (విదేశీ) ఋణం (in terms of dollars)

| | | |
|---|---|---|
| 2006 march 31 | – | 126.5 బిలియన్ డాలర్లు |
| 2007 " | – | 169.7 " " |
| 2008 " | – | 221.2 " " |
| 2009 " | – | 224.5 " " |
| 2010 " | – | 260.4 " " |
| 2011 " | – | 305.9 " " |
| 2012 " | – | 360.8 " " |
| 2013 " | – | 409.4 " " |

2014 march 31st — 446.0 Billion Dollars

2015 " — 475.2 " "

2015 Sep 30 — 483.2 " "

భారత ప్రభుత్వ ఋణం GDP లో శాతం :-

| | | |
|---|---|---|
| 1990 - 91 | — | 55% |
| 2005 - 06 | — | 6'1.2% (61.2%) |
| 2010 - 11 | — | 50.5% |
| 2011 - 12 | — | 50.4% |
| 2012 - 13 | — | 50.1% |
| 2013 - 14 | — | 49.2% |
| 2014 - 15 | — | 49.6% |
| 2015 - 16 | — | 48.9% |

భారత విదేశీ ఋణం GDPలో శాతం :-

| | | |
|---|---|---|
| 2005 - 06 | — | 2.6% |
| 2010 - 11 | — | 2.0% |
| 2011 - 12 | — | 1.9% |
| 2012 - 13 | — | 1.8% |
| 2013 - 14 | — | 1.6% |
| 2014 - 15 | — | 1.5% |
| 2015 - 16 | — | 1.5% |

భారత కేంద్ర ప్రభుత్వఋణం పెరుగుతూ ఉన్నప్పటికి ఇటీవల ఋణ భారం (GDP లో ప్రభుత్వఋణ శాతం) స్వల్పంగా తగ్గుతుంది.

భారత కేంద్ర ప్రభుత్వం యొక్క సంవత్సరిక వడ్డీచెల్లింపులు :-

| | | |
|---|---|---|
| 2010 - 11 | — | 2,34,022 cr |
| 2011 - 12 | — | 2,73,150 cr |

2012 - 13 – 3,16,672 Cr.

2013 - 14 – 3,74,254 Crn

2014 - 15 – 4,04,019 Crn

2015 - 16 – 4,56,145 Crn

భారత్‌లో రాష్ట్ర ప్రభుత్వాల ఋణాలు :-

1960 - 61 – 2,740 Cr

1970 - 71 – 8,750 Cr

2010 - 11 – 17.83 లక్షల కోట్లు

2014 - 15 – 25 ల.కో.

భారత్‌లో అధిక ఋణాలు గల రాష్ట్ర ప్రభుత్వం (2010 - 11)

మహారాష్ట్ర – 2.24 ల.కో.

ఉత్తరప్రదేశ్ – 2.23 ల.కో.

పశ్చిమ బెంగాల్ – 1.90 ల.కో.

గుజరాత్ – 1.36 ల.కో.

ఉమ్మడి AP – 1.33 ల.కో. (2013-14 – 1.79 ల.కో.

భారత్‌లోని రాష్ట్ర ప్రభుత్వాల ఋణాలు 1961లో GDPలో 1% ఉండేవి ప్రస్తుతం అవి (2014-15) 22% చేరాయి.

ప్రభుత్వ ఋణ విమోచన పద్ధతులు :-

1. వాపస్ – కొంత బాండ్లు, సెక్యూరిటీలను జారీచేసి పాత ఋణాలను తీర్చడాన్ని వాపస్ అంటారు.

2. ఋణ పరివర్తన :-

ఋణం తీర్చాల్సిన గడువుకన్నా ముందే తక్కువ వడ్డీగల కొత్త ఋణాలను సేకరించి, ఎక్కువ వడ్డీగల పాత ఋణాన్ని తీర్చడాన్ని ఋణ పరివర్తన అంటారు.

3. ఋణ విమోచన నిధి :- Sinking fund.

ప్రతి సం॥ కొంత మొత్తాన్ని నిధిగా జమచేసి ఆ నిధిని ఋణ విమోచన కొరకు ఉపయోగించబడాన్ని Sinking fund అంటారు.

4. వాయిదాలుగా చెల్లించడం;

5. బడ్జెట్ మిగులు ద్వారా ప్రభుత్వం అంతర్గత ఋణాలను తీర్చడం.

6. అంతర్జాతీయ చెల్లింపుల శేషంలో (Balance of payment) అంతర్జాతీయ చెల్లింపుల శేషంలో మిగులు ద్వారా విదేశ ఋణం తీర్చడం.

ప్రత్యేక సందర్భాలలో ఋణ విమోచనకు :-

1. Capital levy method :-

ఋణ భారం అధికమయినప్పుడు ప్రభుత్వం ప్రజల ఆస్తులపై ప్రత్యేక పన్నులను వసూలు చేసి ఋణాలను తీర్చుతుంది.

2. ఋణ నిరాకరణ :- యుద్ధం లాంటి పరిస్థితులు వచ్చినప్పుడు ప్రభుత్వం తన పాత ఋణాలను ఎగవేస్తుంది. దీనినే ఋణ నిరాకరణ అంటారు.

---

పెరటో సంక్షేమ సిద్ధాంతం :-

ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందినప్పుడు ఉత్పత్తి ఫలం పెరిగి ప్రజలు తమ కోరికలు తీర్చుకొని సంక్షేమాన్ని పొందుతారు.

# అంతర్జాతీయ వ్యాపారం
## ( International trading ).

→ ఒక దేశంలోని వ్యక్తులు, ప్రభుత్వం, సంస్థలు ఇతర దేశాలతో జరిపే వ్యాపారాన్ని అంతర్జాతీయ వ్యాపారం (International trade) లేదా బహిర్గత వ్యాపారం (External trade) విదేశీ వ్యాపారం ( Foreign trade) అంటారు.

ఒక దేశంలో లోపల జరిగే వ్యాపారాన్ని అంతర్గత వ్యాపారం (Internal trade) లేదా దేశీయ వ్యాపారం లేదా స్వదేశీ వ్యాపారం ( domestic trade ) అంటారు.

ఒక దేశం ఇతర దేశాలతో ఎలాంటి వ్యాపారంలో పాల్గొనని స్థితిని ఆటార్కీ అంటారు. ( మూసివేయబడిన ఆర్థిక వ్యవస్థ closed economy అంటారు.

అంతర్జాతీయ వ్యాపారం నష్టదాయకమని భారత శ్రేయోవాదుల అభిప్రాయం. అంతర్జాతీయ వ్యాపారంలో ఎగుమతులు లాభదాయకం, దిగుమతులు నష్టదాయకం అని భావించేవారి వాణిజ్యవాదులలో పాతతరం వాదులు.

అంతర్జాతీయ వ్యాపారం పూర్తిగా లాభదాయకమని వాణిజ్య వాదుల అభిప్రాయం ముఖ్యంగా మలితరం వాణిజ్యవాదులు లేదా ఆధునిక వాణిజ్యవాదులు.

వాణిజ్య వాదులలో ఆధునికుడు సాంప్రదాయ ఆర్థిక వేత్తలలో ప్రముఖుడు అయిన ఆడం స్మిత్ అర్థశాస్త్ర పితామహుడు.

ఇతడు 1776 లో wealth of nations అనే గ్రంథాన్ని రచించారు.

వాణిజ్య వాదుల ప్రకారం ఒకదేశం విదేశీ వ్యాపారంలో పాల్గొని ఎగుమతులు చేయడం వలన బంగారం వంటి విలువైన లోహాలు

సంపాదించడంతో దేశం ధనవంతం కాగలదు. మరియు తక్కువ ధరకు దిగుమతులు చేసుకోవడం, తను తయారు చేయలేని ఉత్పత్తులను ఇతర దేశాలనుండి పొందడం, విదేశ సాంకేతిక పరిజ్ఞానాన్ని అవగాహన చేసుకోవడం వంటివి దిగుమతుల వలన ప్రయోజనాలు.

అంతర్జాతీయ వ్యాపారం లాభదాయకమని సిద్ధాంత రీత్యా మొదట వివరించినది ఆడంస్మిత్.

అంతర్జాతీయ వ్యాపార సిద్ధాంతాలు 3. అవి

1. నిరపేక్ష వ్యయ వ్యత్యాసాల సిద్ధాంతం లేదా నిరపేక్ష లాభ సిద్ధాంతం. (Theory of absolute differences in cost or Theory of absolute advantage - ఆడంస్మిత్.

2. తులనాత్మక వ్యయ వ్యత్యాసాల సిద్ధాంతం లేదా తులనాత్మక లాభ సిద్ధాంతం (Theory of comparitive differences in cost / Theory of comparitive advantages. డేవిడ్ రికార్డో

3. ఆధునిక అంతర్జాతీయ వ్యాపార సిద్ధాంతం (modern theory of internation trade — హెక్షర్ and ఓహ్లిన్. ఉత్పత్తి కారకాల లభ్యత వ్యత్యాసాలతో

ఆడంస్మిత్ ప్రకారం నిరపేక్ష వ్యయ వ్యత్యాసాల వలన నిరపేక్ష లాభం జనిస్తుంది కనుక అంతర్జాతీయ వ్యాపారం జరుగుతుంది.

నిరపేక్ష లాభం ఉన్న వస్తువు విషయంలో ప్రత్యేకీకరణం సాధించి అంతర్జాతీయ వ్యాపారంలో పాల్గొన్న దేశాలు ప్రయోజనాన్ని పొందవచ్చని ఆడంస్మిత్ సిద్ధాంతం తెలియజేస్తుంది.

ఆడం స్మిత్ సిద్ధాంతాన్ని అభివృద్ధి పరుస్తూ రికార్డో తన సిద్ధాంతాన్ని వివరించాడు.

రికార్డో ప్రకారం తులనాత్మక వ్యయవ్యత్యాసాల వలన తులనాత్మక లాభం జనిస్తుంది కనుక అంతర్జాతీయ వ్యాపారం జరుగుతుంది. ఒక చిన్నదేశం మరొక పెద్దదేశం అంతర్జాతీయ వ్యాపారంలో పాల్గొంటే రెండు దేశాలు కూడా ప్రయోజనాన్ని పొందవచ్చని రికార్డో సిద్ధాంతం తెలియజేస్తుంది.

→ ఉత్పత్తి కారకాల లభ్యతలలో వ్యత్యాసాలు ఉండటం వలన ఉత్పత్తి వ్యయాలలో వ్యత్యాసాలు ఏర్పడతాయి. అందువలన అంతర్జాతీయ వ్యాపారం లాభదాయకమవుతుందని హెక్షర్ ఓహ్లిన్‌ల ఆధునిక అంతర్జాతీయ వ్యాపార సిద్ధాంతం తెలియజేస్తుంది.

→ ఆధునిక అంతర్జాతీయ వ్యాపార సిద్ధాంతం ప్రకారం అంతర్జాతీయ వ్యాపారం వలన చిట్టచివరికి సాధించబోయే గమ్యస్థానం ________.

→ చిట్టచివరికి సాధించబోయే గమ్యస్థానం ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలలో ఉత్పత్తి కారకాల ప్రతిఫలాలు (~~[illegible]~~ ధరలు) సమాన మవుతాయి వస్తుసేవల ధరలు సమానం అవుతాయి.

→ అంతర్జాతీయ ధరల సమానత్వాన్ని గూర్చి హెక్షర్ ఓహ్లిన్ ల సిద్ధాంతాన్ని అభివృద్ధి పరుస్తూ కారక ధరల సమానత్వ సిద్ధాంతం ద్వారా పాల్ శామ్యూల్సన్ వివరించారు.

→ అంతర్జాతీయ వ్యాపారం ప్రపంచశాంతికి పెట్టనికోట వంటిదని J.A మిల్ వ్యాఖ్యానించాడు.

అంతర్జాతీయ చెల్లింపుల శేషం (BOP-Balance of Payment) :-

ఒక దేశం ఒక సం॥ కాలంలో ఇతర దేశాలతో జరిపిన అన్ని రకాల లావాదేవీలన్నిటి ఒక క్రమ పద్ధతిన నమోదు చేయు పట్టిక

→ అంతర్జాతీయ చెల్లింపుల శేషం Balane of payment (BOT) అంటారు.

→ ఒక దేశం ఒక సంవత్సర కాలంలో ఇతర దేశాలతో జరిపిన ఎగుమతి దిగుమతి విలువలను మాత్రమే నమోదు చేయడాన్ని విదేశీ వ్యాపార శేషం ( Balance of trade (BOT) అంటారు.

→ ఎగుమతులు, దిగుమతులు మాత్రమే కలిగి ఉండేది విదేశీ వ్యాపారశేషం.

ఎగుమతుల విలువ దిగుమతుల విలువ సమానంగా ఉంటే దానిని సంతులిత వ్యాపార శేషం Equi Balance of trade అంటారు.

→ ఎగుమతుల విలువకన్నా దిగుమతుల విలువ తక్కువగా ఉంటే దానిని వ్యాపారశేషం మిగులు ( Sup less balance of trade లేదా అనుకూల వ్యాపార శేషం ( favorable balane of trade) అంటారు.

→ ఎగుమతుల విలువ కన్నా దిగుమతుల విలువ ఎక్కువగా ఉంటే దానిని వ్యాపార శేషం లోటు deficite balance of trade లేదా ప్రతికూల వ్యాపార లోటు unfavorable " " " అంటారు.

→ నికర ఎగుమతులు = ఎగుమతులు − దిగుమతులు(ల)

నికర ఎగుమతుల విలువ శూన్యంగా ఉంటే దానిని సమతుల్య వ్యాపార శేషం అంటారు. నికర ఎగుమతుల విలువ ఋణాత్మకంగా ఉంటే దానిని వ్యాపారశేషం లోటు అంటారు.

నికర ఎగుమతుల విలువ ధనాత్మకంగా ఉంటే దానిని వ్యాపార శేషం మిగులు అంటారు.

<u>వర్తక నిబంధనలు</u> (Terms of trade) :-

ఒక దేశం యొక్క ఎగుమతి, దిగుమతిల యొక్క నిష్పత్తినే వర్తక నిబంధనలు అంటారు: వర్తక నిబంధనలు అంతర్జాతీయ మార్పిడి నిష్పత్తి.

ఒక నిర్ణీత సమయంలో ఒక దేశం ఎగుమతి దిగుమతులను ఏ నిష్పత్తిలో వినిమయం చేస్తుందో దాని వర్తక నిబంధనలు అంటారు.

$$\text{వర్తక నిబంధనలు} = \frac{\text{ఎగుమతుల విలువ}}{\text{దిగుమతుల విలువ}}$$

$$\text{Terms of trade} = \frac{P_x}{P_m}$$

(P = prise level
x = exports
m = imports)

$\frac{P_x}{P_m}$ విలువ పెరిగితే ($P_x$ పెరిగితే) వర్తక నిబంధనలు అనుకూలం

$\frac{P_x}{P_m}$ విలువ తగ్గితే ($P_m$ పెరిగితే) వర్తక నిబంధనలు ప్రతికూలం

→ అంతర్జాతీయ చెల్లింపుల శేషాన్ని రెండు భాగాలుగా విభజి

1. ప్రస్తుత ఖాతా (current account)
2. మూలధన ఖాతా (capital account)

ప్రస్తుత ఖాతాను తిరిగి A. దృశ్యఖాతా (visubal account)
B. అదృశ్యఖాతా (invisual account)

* దృశ్యాంశాలను నమోదు చేయడాన్ని దృశ్యఖాతా అంటారు. దీనినే వ్యాపార ఖాతా (trade accont) లేదా విదేశీ వ్యాపార శేషం (balance of trade (BOT)) అంటారు.
* దృశ్యాంశాలు అనగా వస్తువుల ఎగుమతులు, దిగుమతులు
* అదృశ్య అంశాలు నమోదు చేయడాన్ని అదృశ్యఖాతా అంటారు.

# * అంతర్జాతీయ చెల్లింపుల శేషం *
(BOP)

| రాబడులు | | చెల్లింపులు |
|---|---|---|
| 1. ఎగుమతులు | I. ప్రస్తుత ఖాతా | దిగుమతులు |

(అ) దృశ్య అంశాల ఖాతా
ఎగుమతులు + దిగుమతులు.

(ఆ) అదృశ్య అంశాల ఖాతా

**రాబడులు**

I. సేవలు.
1. రవాణా సేవలు
2. బ్యాంకింగ్ సేవలు
3. బీమా సేవలు
4. సినిమా అద్దెలు
5. software సేవలు
6. వడ్డీ రాబడులు
7. లాభాలు
8. Divident
9. వేతనాలు
10. విద్యార్థుల ఖర్చు
12. ఇతర సేవలు

II. ~~[illegible]~~ బదిలీలు
1. ~~[illegible]~~ దానాలు
2. విరాళాలు
3. గ్రాంట్లు.

**చెల్లింపులు**

I. సేవలు
1. రవాణా సేవలు
2. బ్యాంకింగ్ సేవలు
3. బీమా సేవలు
4. సినిమా అద్దెలు
5. software సేవలు
6. వడ్డీ చెల్లింపులు
7. లాభాలు, Dividents, వేతనాలు
8. విద్యార్థుల ఖర్చు
9. ఇతర సేవలు

II. బదిలీలు
1. దానాలు
2. విరాళాలు
3. గ్రాంట్లు.

Total.

② మూలధన ఖాతా

**రాబడులు**
1. విదేశీ పెట్టుబడులు
2. స్వల్పకాలిక, దీర్ఘకాలిక విదేశీ ఋణాలు
3. బంగారం అమ్మకాలు
4. విదేశీ సెక్యూరిటీల అమ్మకం
5. విదేశీ మారకద్రవ్య అమ్మకాలు (విదేశీ మారక ద్రవ్య తగ్గుదల)

= (సమానం)

**చెల్లింపులు**

Total.
1. అంతర్జాతీయ పెట్టుబడులు
2. విదేశాలకు ఋణాలు
3. బంగారం కొనుగోలు
4. విదేశీ సెక్యూరిటీల కొనుగోలు
5. విదేశీ మారక ద్రవ్య కొనుగోలు (విదేశీ మారక ద్రవ్య పెరుగుదల)

అదృశ్య అంశాలు అనగా సేవలు, బదిలీలు (వస్తురూపం లేదా ద్రవ్యరూపం.

ప్రస్తుత ఖాతాలో (దృశ్య + అదృశ్య ఖాతాలు) రాబడి, చెల్లింపులను పోల్చి మిగులు లేదా లోటును చెల్లింపుల శేషానికి వర్తింపజేస్తారు.

ప్రస్తుత ఖాతాలో రాబడులు చెల్లింపులు సమానంగా ఉంటే దానిని సమతుల్య చెల్లింపుల శేషం (Equi balance of payments) అంటారు.

ప్రస్తుత ఖాతాలో రాబడులు కన్న చెల్లింపులు తక్కువగా ఉంటే దానిని చెల్లింపుల శేషం మిగులు (Surplus balance of payment) లేదా అనుకూల చెల్లింపుల శేషం (favourable balance of payment) అంటారు.

→ చెల్లింపుల శేషంలో (ప్రస్తుత ఖాతా) రాబడులు కన్న చెల్లింపులు ఎక్కువగా ఉంటే దానిని చెల్లింపుల శేషం లోటు (deficite balance of payments) లేదా ప్రస్తుత ఖాతా లోటు (current account debicite) లేదా ప్రతికూల చెల్లింపుల శేషం (un f. bop) అంటారు.

చెల్లింపుల శేషంలో లోటు లేదా మిగులును మూలధన ఖాతాలోని అంశాలు ద్వారా తాత్కాలికంగా సర్దుబాటు చేస్తారు.

మూలధన ఖాతాలో ఋణాలు, పెట్టుబడులు, ఆస్తుల రాకపోకలు ఉంటాయి.

→ స్వాతంత్ర్య అనంతరం 1972-73 మరియు 1976-77 (104 కో + 68 కో) లలో తప్ప మిగిలిన అన్ని సందర్భాలలో భారత చెల్లింపుల శేషంలో లోటే ఉంది.

→ ఇటీవల కాలంలో భారత చెల్లింపుల శేషంలోని అదృశ్య ఖాతాలో software సేవలు, పర్యాటక రంగాలు కారణంగా మిగులు కనిపిస్తుంది.

అంతర్జాతీయ చెల్లింపుల శేషంలో అసమతుల్యానికి (లోటుకు) కారణాలు:-

1) అనావృష్టి } మొదలగు ప్రకృతి వైపరీత్యాలు వలన దేశంలో ఉత్పత్తి
2) వరదలు

దెబ్బతిని ఎగుమతులు తగ్గి దిగుమతులు పెరిగి ప్రతికూల శేషం ఏర్పడుతుంది.

→ ద్రవ్యోల్బణం వలన ఎగుమతి వస్తువుల ధరలు పెరిగి ఎగుమతులు ఖరీదై ఎగుమతుల పరిమాణం తగ్గుతుంది. అందువలన లోటు ఏర్పడుతుంది.

→ దేశంలో రాజకీయ అస్థిరత్వం ఉంటే లేదా యుద్ధంలాంటి పరిస్థితులు ఏర్పడితే ఉత్పత్తి యంత్రాంగం దెబ్బతిని ఎగుమతులు తగ్గి దిగుమతులు పెరిగి చెల్లింపుల శేషంలో అసమతుల్యం ఏర్పడుతుంది.

→ వ్యాపార చక్రాల వలన ఆర్థిక మాంద్యం ఏర్పడిన దేశాలకు ఎగుమతి చేసే దేశాల ఎగుమతులు దెబ్బతిని చెల్లింపుల శేషంలో అసమతుల్యం లేదా ఇక లోటు ఏర్పడుతుంది.

→ అంతర్జాతీయ ప్రదర్శనా ప్రభావం వలన దిగుమతులు పెరిగి చెల్లింపుల శేషంలో అసమతౌల్యం ఏర్పడుతుంది.

చెల్లింపుల శేషంలో అసమతౌల్యాన్ని సరిదిద్దే చర్యలు:-

చెల్లింపుల శేషంలో అసమతుల్యాన్ని సరిదిద్దుటకు ఎగుమతులను పెంచుకొని దిగుమతులను తగ్గించుకోవాలి. అందుకు...

(i) ఎగుమతులను ప్రోత్సహించుటకు ఎగుమతి సుంకాలను తగ్గించడం ఎగుమతి దారులకు సబ్సిడీలను ఇవ్వడం, పన్ను మినహాయింపులు ఇవ్వడం ద్వారా ఎగుమతులను పెంచుకొని చెల్లింపుల శేషంలో అసమతుల్యాన్ని సరిదిద్దవచ్చు.

(ii) దిగుమతులను ఆటంక పరచుటకు దిగుమతి సుంకాలను పెంచడం దిగుమతులపై కోటాలు, కంట్రోలు విధించడం (పరిమాణాత్మక ఆంక్షలు Quantitative controls.) ద్వారా దిగుమతులను తగ్గించుకొని చెల్లింపుల శేషంలో లోటును సరిదిద్దవచ్చు.

ప్రతి ద్రవ్యోల్బణ పంధా

దేశంలో ప్రతిద్రవ్యోల్బణ పంధా (dis inplision) ను అనుసరించడం వలన (ధరలు తగ్గించే చర్యలు) ధరలు తగ్గి లాభాలు తగ్గి పెట్టుబడులు తగ్గి ఉద్యోగిత తగ్గి ప్రజల ఆదాయాలు తగ్గి విదేశీ వస్తువుల డిమాండ్ తగ్గుతుంది.

→ మరియు విదేశీ వస్తువులతో పోల్చితే స్వదేశీ వస్తువులు చౌకగా లభించడం వలన ప్రజలు స్వదేశీ వస్తువులను అధికంగా వాడటంతో మొత్తంగా దిగుమతుల డిమాండ్ తగ్గి దిగుమతులు తగ్గుతాయి. తద్వారా చెల్లింపుల శేషంలో అసమతుల్యం సరిదిద్దబడుతుంది.

కాని ప్రతిద్రవ్యోల్బణ పంధా వలన నిరుద్యోగం పెరుగుతుంది కనుక ఇది అంతమంచి చర్యకాదు.

మూల్య క్షయం :- (currency dipriciation):

రూపాయి యొక్క బహిర్గత విలువ తగ్గడాన్ని మూల్య-క్షయం అంటారు. రూపాయి యొక్క బహిర్గత విలువ పెరగడాన్ని మూల్యహెచ్చింపు currancy apriciation అంటారు.

→ ఒక డాలర్ కు లభించే రూపాయలు సంఖ్య పెరగడం లేదా ఒక రూపాయికి లభించే డాలర్ల సంఖ్య తగ్గడంను రూపాయి విలువలో తగ్గుదల లేదా మూల్యక్షయం అంటారు.

→ ఒక డాలర్ కు లభించే రూపాయలు సంఖ్య తగ్గడం లేదా ఒక రూపాయి కు లభించే డాలర్ల సంఖ్య పెరగడాన్ని రూపాయి విలువలో పెరుగుదల లేదా మూల్య హెచ్చింపు (currancy apprici )

→ ఒక డాలరు = 45 రూ. నుండి 1 $ = 50 రూ.గా మారడాన్ని మూల్య క్షయం అంటారు.

→ 1$ = 50 రూ॥ నుండి

ఒక $ = 40 రూ॥ గా మారడాన్ని మూల్య హెచ్చింపు అంటారు.

→ 1రూ = 0.025 $ నుండి

1రూ = 0.020 $ లు గా మారడాన్ని మూల్యక్షయం అంటారు.

→ 1రూ = 0.020 $ నుండి

1రూ = 0.025 $ గా మారడాన్ని మూల్య హెచ్చింపు అంటారు.

→ మూల్యక్షయం వలన ఎగుమతులు పెరుగుతాయి. దిగుమతులు తగ్గుతాయి. చెల్లింపుల శేషంలో లోటు పరిష్కరించబడుతుంది.

→ మూల్యక్షయం వలన భారతీయ ఎగుమతులు చౌకగా పెరుగుతాయి. భారతీయ దిగుమతులు ఖరీదు గా తగ్గుతాయి.

→ మూల్య హీనీకరణ :-

చెల్లింపుల శేషంలో లోటును పరిష్కరించుటకు ఒక దేశం యొక్క చట్టబద్ధ ప్రభుత్వపరమైన చర్యయే "మూల్య హీనీకరణ".

→ ఒక దేశం తన కరెన్సీ యొక్క బహిర్గత విలువను డాలరుతో పోల్చి కాని బంగారంతో పోల్చికాని స్వచ్ఛందంగా తగ్గించడాన్ని మూల్య హీనీకరణ అంటారు.

→ ఒక డాలరు = 40 రూ॥ నుండి

1$ = 50 రూ॥ గా మార్చడాన్ని మూల్య హీనీకరణ అంటారు

1రూ = 0.025 $ నుండి 1రూ = 0.020 $ గా మార్చడాన్ని మూల్య హీనీకరణ అంటారు.

→ మూల్య హీనీకరణ వలన 1 $ కు లభించే భారతీయ వస్తువుల సంఖ్య పెరుగుతుంది. కనుక వాటి వస్తువుల ముందు భారతీయ

ఎగుమతులు చౌకలు డిమాండ్ పెరిగి ఎగుమతులు పెరుగుతాయి.

→ మూల్యహీనీకరణ వలన 1 రూ॥ లభించే విదేశీ వస్తువుల సంఖ్య తగ్గుతుంది కనుక భారతీయ దిగుమతులు ఖరీదై డిమాండ్ తగ్గి దిగుమతులు తగ్గుతాయి.

→ మూల్య హీనీకరణ వలన ఎగుమతులు చౌకలు పెరుగుతాయి. దిగుమతులు ఖరీదై ~~పెరుగుతా~~ తగ్గుతాయి. కనుక చెల్లింపుల శేషంలో లోటు పరిష్కరించబడుతుంది.

→ మూల్య హీనీకరణ వలన ఎగుమతులకు గిరాకీ పెరుగుతుంది. దిగుమతులకు గిరాకీ తగ్గుతుంది. ఎగుమతులు పెరుగుతాయి. దిగుమతులు తగ్గుతాయి.

→* మూల్యహీనీకరణ వలన భారతీయ ఎగుమతులు విదేశీ కరెన్సీలో చౌక అవుతాయి.

*→ భారతీయ దిగుమతులు స్వదేశీ కరెన్సీలో ఖరీదౌతాయి.

డాలర్ తో పోల్చి రూపాయిని మూల్యహీనీకరణ చేయడం వలన

→ భారతీయ ఎగుమతిదారులనుండి అమెరికా దిగుమతి దారులు చేసే దిగుమతులు పెరుగుతాయి.

అనగా భారత్ నుండి అమెరికా దిగుమతులు పెరుగుతాయి. అనగా అమెరికాలు భారత ఎగుమతులు పెరుగుతాయి.

→ డాలర్ తో పోల్చి రూపాయిని మూల్యహీనీకరణ చేయడం వలన భారతీయ దిగుమతి దారులకు అమెరికా ఎగుమతి దారులు చేసే ఎగుమతులు తగ్గుతాయి.

అనగా భారతీలు అమెరికా ఎగుమతులు తగ్గుతాయి

ఉదా: అమెరికా నుండి భారత్ దిగుమతులు తగ్గుతాయి.

→ మూల్యహీనీకరణ వలన భారత ఎగుమతులు పెరుగుతాయి. భారత దిగుమతులు తగ్గుతాయి. చెల్లింపుల శేషంలో అసమతౌల్యం సరిదిద్దబడుతుంది.

→ మూల్యక్షయం, మూల్యహీనీకరణ వలన ఎగుమతిదారులకు ప్రయోజనం, దిగుమతిదారులకు నష్టం.

→ మూల్యహెచ్చింపు వలన ఎగుమతిదారులకు నష్టం దిగుమతిదారులకు ప్రయోజనం.

→ మూల్యక్షయానికి వ్యతిరేక స్థితి మూల్యహెచ్చింపు.

→ మూల్యహీనీకరణకు వ్యతిరేక చర్య సాధ్యపడదు.

→ భారత్‌లో స్వాతంత్ర్యం అనంతరం ఇప్పటి వరకు 3 సార్లు మూల్యహీనీకరణ చేశారు.

1949, 1966, 1991

→ <u>మూల్యహీనీకరణ వలన సత్ఫలితాలు రావాలంటే</u> :-

(i) పోటీ దేశాలు మూల్యహీనీకరణ చేయరాదు. (ఒక దేశం మూల్యహీనీకరణ చేయాలంటే IMF అనుమతి తప్పనిసరి.

(ii) ఎగుమతి దిగుమతుల డిమాండ్ వ్యాకోచత్వం విలువ 1 కంటే ఎక్కువ ఉండాలి. ( 1 కన్నా 1 కన్నా తక్కువగా ఉన్న, 0 ఉన్న చెల్లింపుల

(iii) శేషంలో లోటు ఇంకా పెరుగుతుంది).

<u>వర్తక విధానం (Trade policy)</u> :-

ఒక దేశం లేదా ప్రభుత్వం యొక్క విదేశీ వ్యాపారానికి సంబంధించిన పద్ధతిని వర్తక విధానం Trade policy లేదా foreign trade policy

వర్తక విధానం 2 రకాలు

( కోటా = వస్తురూప మొత్తం
Control = ప్రభుత్వాదేశాలు
పరిమాణాత్మక నియంత్రణలు )

1. స్వేచ్ఛా వ్యాపార విధానం (free trade policy)
2. రక్షిత వ్యాపార విధానం (protection trade policy).

-> ఒక దేశం ఇతర దేశ వస్తువులపై ఎలాంటి దిగుమతి సుంకాలు లేకుండా స్వేచ్ఛగా అనుమతించడాన్ని స్వేచ్ఛా వ్యాపార విధానం అంటారు.

-> ఒక దేశం తన ఆశయాలకు అనుగుణంగా స్వేచ్ఛా వ్యాపారానికి అవరోధాలు కల్పించి దేశ శ్రేయస్సును పెంచాలను విధానాన్ని రక్షిత వ్యాపార విధానం అంటారు.

-> ప్రభుత్వం దిగుమతులపై సుంకాలను విధించి కాని మొత్తాలను పెట్టి కాని దేశీయ ఉత్పత్తులకు సబ్సిడీలు ఇచ్చి కాని స్వదేశ సంస్థలను ప్రోత్సహించే విధానాన్ని "రక్షిత వ్యాపార విధానం" అంటారు.

రక్షిత వ్యాపార విధానం 2 రకాలు.

1) Tariff విధానం లేదా సుంకపరమైన విధానం
2) non - tariff విధానం లేదా సుంకేతర విధానం లేదా టారిఫేతర విధానం.

-> Tariff విధానంలో దిగుమతి సుంకాలను పెంచడం దిగుమతి సుంకాలను తగ్గించడం, ఎగుమతులకు సబ్సిడీలను ఇవ్వడం చేస్తారు.

-> ఒక దేశ శ్రేయస్సును గరిష్ఠం చేసే Tariff స్థాయిని అభిలషణీయ Tariff ( optimum tariff ) అంటారు

-> సుంకేతర విధానంలో దిగుమతులపై కోటాలు, కంట్రోలు విధిస్తారు అనగా పరిమాణాత్మక ఆంక్షలు ( quantitative restrictions ) విధిస్తారు.

→ ఒక దేశం రక్షిత వ్యాపార విధానాన్ని అనుసరిస్తే ఆ దేశ శ్రేయస్సు గరిష్ఠం అవుతుంది.

→ ప్రపంచ దేశాలు స్వేచ్ఛా వ్యాపార విధానాన్ని అనుసరిస్తే, ప్రపంచ శ్రేయస్సు గరిష్ఠమవుతుంది.

→ ప్రస్తుతం అన్ని దేశాలు రక్షిత వ్యాపార విధానాన్ని అనుసరిస్తున్నాయి. ఇలాంటప్పుడు కనీసం కొన్ని దేశాలయిన కూటమిగా ఏర్పడి తమమధ్య స్వేచ్ఛా వ్యాపారాన్ని సాగిస్తే ఆ కొన్నిదేశాల శ్రేయస్సు అయిన సంయుక్తంగా పెరుగును.

ఇలా ఏర్పడే కూటములు 5 రకాలు.

1. స్వేచ్ఛా వ్యాపార ప్రాంతాలు - (free trade area).
2. కస్టమ్స్ సంఘం (Customs union)
3. Common market (ఉమ్మడి మార్కెట్)
4. economic union. (ఆర్థిక సమన్వయం)
5. పూర్తి ఆర్థిక సమన్వయం (Total economic Integrity).

**స్వేచ్ఛా వ్యాపార ప్రాంతం :-** రెండు లేదా ఎక్కువ దేశాలు కూటమిగా ఏర్పడి వాటి మధ్య దిగుమతి సుంకాలు లేకుండా స్వేచ్ఛా వ్యాపారాన్ని సాగిస్తుంటే ఆ కూటమిని స్వేచ్ఛా వ్యాపార ప్రాంతం అంటారు.
ఇక్కడ ఉత్పత్తి కారకాల గమనశీలతలు స్వేచ్ఛ ఉండదు.
Ex:- SAFTA, NAFTA, AFTA

**కస్టమ్స్ యూనియన్:**

స్వేచ్ఛా వ్యాపార ప్రాంతంగా ఏర్పడిన దేశాలు ఇతర దేశాల వస్తువుల దిగుమతిలో ఒకే రకమైన కస్టమ్స్

సుంకాలను విధించినట్లయితే ఆ కూటమిని కస్టమ్స్ యూనియన్ అంటారు. కస్టమ్స్ యూనియన్‌గా ఏర్పడటం వలన రెండు ప్రభావాలు

2 రకాలు. 1. Trade creation (వ్యాపార కల్పన)

2. Trade diversion (వ్యాపార మళ్లింపు)

→ Customs unions గా ఏర్పడటం వలన union సభ్యదేశాలు నుండి వచ్చే దిగుమతులు గతంకన్నా తక్కువ ధరకే లభిస్తే trade creation అంటారు.

→ Customs union గా ఏర్పడిన ఆ దేశానికి సభ్యదేశాలు నుండి ఇక వచ్చే దిగుమతులు ఖరీదు బయటదేశాలు కంటే ఎక్కువగా ఉంటే trade diversion అంటారు

→ Customs Union గా ఏర్పడిన దేశానికి trade creation అధికంగా ఉంటే ప్రయోజనం. trade diversion అధికంగా ఉంటే నష్టం.

ఉమ్మడి మార్కెట్:-

Customs union గా ఏర్పడిన దేశాలు తమ మధ్య ఉత్పత్తి కారకాల గమనశీలతను కూడా స్వేచ్ఛను ఇచ్చినట్లయితే ఆ దేశాల కూటమిని Common market అంటారు.

Economic union:-

Common market లక్షణాలు గల కూటమి లోని దేశాలు ఒకే విధమైన ద్రవ్య విధానాన్ని మరియు ఒకే విధమైన కోశ విధానాన్ని (పన్నుల విధానం) అనుసరిస్తూ వీలు అయితే ఒకే

విధమైన టారిఫ్ (ప్రత్యేక) కూడా ఉపయోగించబడ్డాయితే ఆ కూటమిని economic union అంటారు.

ఉదా:- యూరోపియన్ యూనియన్

## పూర్తి ఆర్థిక సమన్వయం :-

economic union లక్షణాలు గల దేశాలు తమపై supra (అత్యున్నత) national Authority ని ఏర్పాటుచేసి దాని ఆధ్వర్యంలో పూర్తి స్వేచ్ఛా వ్యాపారాన్ని సాధించగలిగినట్లయితే ఆ దేశాల కూటమిని పూర్తి ఆర్థిక సమన్వయం అంటారు.

## 2004 – 09 foreign trade polity policy :-

→ 2004 – 09 FTP ని 2004 Aug 31 న ప్రకటించారు. దీని లక్ష్యం 2009 నాటికి ప్రపంచ వాణిజ్యంలో భారత్ వాటాను 1.5% చేర్చాలి.

→ మరియు 2009 march నాటికి భారత్ ఎగుమతులు 200 బి.డాలు సాధించాలి. ఈ లక్ష్యాన్ని ఆర్థిక మాంద్యం కారణంగా 175 బి.డాలు తగ్గించారు.

→ 2004 – 09 FTP లో 5 రకాల సాంప్రదాయ ఎగుమతులను పెంచుకోవడానికి ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చారు.

1. Agricultural products
2. Handy crafts (చేతి వృత్తులు)
3. Hand looms (చేనేత వస్త్రాలు)
4. leather and foot wear
5. Gems and Jewellery.

2004 – 09 FTP లో SEZ లుగా FTWZ (free trade where housing zones) ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.

→ 2004 – 09 FTP లో ఎగుమతులను ప్రోత్సహించుటకు 3 scheme లను ప్రకటించారు.

1: ప్రతి సం॥ ఎగుమతులను 20% లేదా అంతకంటే ఎక్కువ వృద్ధి చేసుకొనే ఎగుమతి దారులకు పన్ను మినహాయింపును ఇచ్చుటకు Target plus scheame

2. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులను ప్రోత్సహించుటకు పన్ను మినహాయింపుటకు విశేష్ కృషి ఉపాజ్ యోజన్ అనే పేరుతో ప్రారంభించి తర్వాత 2007 నుండి కృషి ఉపాజ్ and గ్రామ ఉద్యోగ యోజనగా పేరు మార్చారు.

3. సేవారంగ ఉత్పత్తుల ఎగుమతుల పెంపుకొరకు పన్ను మినహాయింపును ఇచ్చుటకు Served from india అనే Scheame ను ప్రారంభించారు.

→ భారతలో సాధారణంగా ప్రతి 5 సం॥ కొక foreign trade policy ని ప్రకటిస్తారు.

దానికి అనుబంధంగా 2 వ సం॥ నుండి సమీక్షిస్తూ (Review) ప్రతి ఒక్క సం॥కు Annual trade policy ని ప్రకటిస్తారు

→ 2004 – 09 FTP కి అనుబంధంగా 4 Annual trade policy లు ప్రకటించబడ్డాయి.

→ దీంతో 2006-07 Annual trade policy యొక్క slogan <u>export for employment</u>.

→ 25 లక్షల సం॥ లో నిర్దిష్ట పరిమాణాల్లో ఎగుమతులు సాధించిన వ్యాపార సంస్థలకు ఇచ్చే గుర్తింపు హోదాను <u>2007-08 Annual trade policy</u> నుండి మార్చారు.

→ 20 కో॥ ఎగుమతులు సాధించిన వారికి <u>export house</u> (గతంలో one star export house).

→ 100 కో॥ ఎగుమతులు సాధించిన వారికి <u>star export house</u> (గతంలో 2 star export house)

→ 500 Cr ఎగుమతులు సాధించిన వారికి <u>trading house</u> (గతంలో Three star export house)

→ 2500 కో॥ ఎగుమతులు సాధించిన వారికి <u>star trading house</u> (four star export house)

→ 10,000 కో॥ ఎగుమతులు సాధించిన వారికి <u>premium trading house</u>. (five star export house గతంలో)

## 2009 – 2014 Foreign trade policy :-

→ 2009-14 FTP ని <u>2009 Aug 27 న</u> ప్రకటించారు. దీని లక్ష్యం రాబోయే 5 సం॥ రాలలో మొదటి 2 సం॥ రాలు <u>15%</u> తర్వాత 3 సం॥ <u>25%</u> చొప్పున ఎగుమతుల వృద్ధిరేటు సాధించాలి.

→ 2011 march నాటికి భారత ఎగుమతులు <u>200 బి॥ డా॥</u> సాధించాలి

→ ప్రపంచ వాణిజ్యంలో భారత్ వాటాను 2020 నాటికి ప్రస్తుతం ఉన్న స్థితికి (2009) రెట్టింపు చేయాలి.

→ ఆర్థిక మాంద్య ప్రభావంతో ఎగుమతులు దెబ్బతిన్న రంగాలుగా ప్రభుత్వం అదనపు ప్రోత్సాహాన్ని అందించాలనేది స్వల్పకాలిక లక్ష్యంగా నిర్ణయించారు.

→ గతంలో ఉన్న Target plus, కృషి ఉపాజ్ గంద్ గ్రామ ఉద్యోగ్ యోజన, Served from india అనే schem లను కొనసాగించారు.

2014 - 19 foreign trade policy ని కేంద్ర ప్రభుత్వం 2014 September లో ప్రకటించాల్సి ఉండగా finalization (ఖరారు) ఆలస్యం కావడంతో దానిని 2015 - 20 foreign trade policyగా మార్చి ప్రకటించారు.

→ 2015 - 2020 foreign trade policy :-

2015 - 20 FTP ని కేంద్ర ప్రభుత్వం 2015 April 1st న ప్రకటించింది. దీని ప్రధాన లక్ష్యం 2020 నాటికి భారత వస్తు మరియు సేవారంగాల మొత్తం ఉత్పత్తుల ఎగుమతుల విలువ ప్రస్తుతం (2015) ఉన్నదానికి రెట్టింపు సాధించి 900 బి॥డా॥లు చేర్చాలి.

→ భారత విదేశీ వ్యాపార వాటాను ప్రపంచ వాణిజ్యంలో 3.5% చేర్చాలి. ఇక ముందు foreign trade policy కి సాంప్రదాయకంగా ప్రతి సం॥ సమీక్షించే బదులుగా 2½ సం॥ కొకసారి సమీక్షిస్తూ Review trade policy ని ప్రకటించాలి.

→ రక్షణ ఉత్పత్తులు వ్యవసాయ ఉత్పత్తులు పర్యావరణ హిత ఉత్పత్తుల ఎగుమతులను పెంచుకునేందుకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తారు.

→ ఎగుమతులను ప్రోత్సహించేందుకు విస్తృతమైన మినహాయింపులను ఇచ్చే విధ

గత స్కీముల స్థానంలో 2 స్కీములను ప్రవేశపెట్టారు. అవి

1. ~~MIS~~ MEIS – merchantize export from india Scheame (వస్తువులు

2. SEIS – Service export from india Scheame.

→ రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తూ భారత ఎగుమతులను పెంచడం కోసం కృషి చేసేందుకు ప్రత్యేకంగా ఎగుమతి ప్రోత్సాహక బృందం (export promotion mission) ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

విదేశీ మారకపు రేటు (foreign exchange rate) :-

ఒక దేశపు కరెన్సీ మరొక దేశపు కరెన్సీతో ఏ రేటులో మార్చుకోబడుతుందో దానిని విదేశీ మారకపు రేటు Foreign exchange rate అంటారు.

విదేశీ మారకపు రేటు 2 రకాలు.

1. స్థిర మారకపు రేటు (fixed exchange rate)
2. అస్థిర మారకపు రేటు (Floting " ")

ఒక కరెన్సీ మారకపు రేటును బంగారం లేదా ఇతర కరెన్సీ రూపంలో నిర్ణయించి నిర్ణీత కాలం వరకు మారకుండా ఉంటే దానిని స్థిరమారకపు రేటు లేదా Gold standard System (స్వర్ణ ప్రమాణ పద్ధతి) అంటారు.

→ 1971 వరకు ప్రపంచ దేశాలు స్థిరమారకపు రేటునే అనుసరించాయి. 1971 లో Gold standard System విఫలం కావడంతో ప్రపంచ దేశాలు స్థిరమారకపు రేటును వదిలి అస్థిర మారకపు రేటుకు మారాయి. market శక్తులయిన డిమాండ్, సప్లై స్వేచ్ఛగా మారకపు రేటును నిర్ణయిస్తూ అది నిరంతరం మారుతూ ఉన్నట్లయితే అస్థిర మారకపు రేటు లేదా చలన మారకపు రేటు అంటారు.

Fluctuating exchange rate లేదా చలన మారకపు రేటు (లేదా)

Flexibile

కరెన్సీ యొక్క డిమాండ్ పెరిగితే మారకపు రేటు పెరుగుతుంది.
కరెన్సీ యొక్క డిమాండ్ తగ్గితే మారకపు రేటు తగ్గుతుంది.
కరెన్సీ యొక్క సప్లయి పెరిగితే మారకపు రేటు తగ్గుతుంది.
కరెన్సీ యొక్క సప్లయి తగ్గితే మారకపు రేటు పెరుగుతుంది.
ఇలా నిరంతరం మారేది అస్థిర మారకపు రేటు.
ప్రస్తుతం ప్రపంచదేశాలు అనుసరించేది managed floating exchang rate నిర్వహణాత్మక అస్థిరమారకపు రేటు అనగా ఆయా దేశాల కేంద్ర బ్యాంకులు కరెన్సీ మార్కెట్‌లో జోక్యం చేసుకుంటాయి.
market rate నిర్ణయరేటు సిద్ధాంతాలు 3.

1. mPP సిద్ధాంతం (mint par parity theory)
2. PPP సిద్ధాంతం (purchasing power parity - గుస్తావ్ కేసల్.
3. Bop సిద్ధాంతం (Balance of payment theory - గూర్జన్.

mPP సిద్ధాంతం ప్రకారం మారకపు రేటును స్వర్ణప్రమాణ పద్ధతిలో నిర్ధారిస్తారు. ఈ పద్ధతి 1880 నుండి 1914 వరకు మరియు స్వల్ప మార్పులతో బ్రెటన్ వుడ్స్ సిస్టమ్‌గా 1944-71 వరకు స్థిరమారకపు రేటు నిర్ణయం జరిగింది.

ఒక దేశ currancy unit యొక్క విలువను నిర్ణీత బంగారం బరువు రూపంలో చెప్పడాన్ని స్వర్ణప్రమాణం అంటారు.

ఒక దేశం Currency యొక్క స్వర్ణప్రమాణ విలువను మరొక దేశపు Currency యొక్క స్వర్ణప్రమాణ విలువను పోల్చడం ద్వారా మారకపు రేటును నిర్ణయిస్తారు. ఇది కొంతకాలం పాటు మారదు

→ స్వర్ణ ప్రమాణ పద్ధతిలో ఒక ఔన్సు బంగారం = ఒక దేశపు కరెన్సీ = వివిధ దేశాల కరెన్సీ

Ex:- ఒక ఔన్స్ బంగారం = 100 రూ = 4 $ = 2 £ = 1 దినార్.

అనగా ధర = నాణెం = ప్రమాణ పద్ధతిలో మారకపు రేటు నిర్ణయించబడుతుంది.

స్థిర మారకపు రేటును అనుసరించే దేశాల ప్రభుత్వం లేదా కేంద్ర బ్యాంకు ఏ ధర వద్ద బంగారం ఇవ్వడానికి గాని, తీసుకోవడానికి సిద్ధంగా ఉండాలి.

1944 - 1971 నుండి మరల gold standard system నే స్వల్పంగా మార్చి బ్రెటన్ వుడ్ సిస్టమ్‌గా అమలులోకి తెచ్చారు.

ఇందులో Currency మారకపు రేటును డాలర్ విలువలో నిర్ధారిస్తారు.

డాలర్లను సంపాదించిన దేశం కావలసినప్పుడు USA యొక్క కేంద్ర బ్యాంకు వద్ద బంగారంలోకి మార్చుకోవచ్చు.

→ బ్రెటన్ వుడ్స్ సిస్టమ్‌లో స్థిరమారకపు రేటును అనుసరించే దేశాలు అవసరమైనప్పుడు IMF అనుమతితో మారకపు రేటును స్వల్పంగా మార్చుకోవచ్చు. అనగా స్థిరీకరించవచ్చు. తగ్గించుకోవచ్చు.

→ అందుకే బ్రెటన్ వుడ్ system Adjustable peg system అని కూడా పిలుస్తారు

* PPP theory :-

ఒక దేశంలో కరెన్సీ యొక్క కొనుగోలు శక్తిని మరొక దేశంలో ఆ దేశపు కరెన్సీ యొక్క కొనుగోలు శక్తిని పోల్చటం ద్వారా స్థిర మారకపు రేటును నిర్ధారిస్తారు.

* PPP సిద్ధాంతం ప్రకారం 1914 నుండి 1944 వరకు స్థిరమారకపు రేటు నిర్ణయించబడింది.

→ ధరలలో వచ్చే మార్పును పరిగణించక పోవడం వలన PPP సిద్ధాంతం ప్రకారం మారకపు రేటు నిర్ణయించడం లోపభూయిష్టంగా మారింది.

* **Bop Theory :-**

Bop సిద్ధాంతం ప్రకారం 1971 నుండి ఇప్పటి వరకు అస్థిరమారకపు రేటునే Currency యొక్క Suply, Demand ను బట్టి నిర్ణయిస్తారు.

→ Curra దీని ప్రకారం Bop లో అనుకూలత (మిగులు) ఉన్న దేశం యొక్క Currency విలువ పెరుగుతుంది. Bop లో ప్రతికూలత (లోటు) ఉన్న దేశం యొక్క Currency విలువ తగ్గుతుంది.

**భారత విదేశీ వ్యాపారం (India foreign trade) :-**

ప్రస్తుతం భారత్ సుమారు 190 దేశాలకు 7500 రకాల వస్తువులను ఎగుమతి చేస్తుంది. సుమారు 140 దేశాల నుండి 6000 రకాల వస్తువులను దిగుమతి చేసుకుంటుంది.

→ WTO యొక్క world trade report ప్రకారం ప్రపంచంలో అత్యధికంగా ఎగుమతులు చేసిన దేశాలలో భారత్ 19 వ స్థానంలోను, ప్రపంచంలో అత్యధికంగా దిగుమతులు చేసుకునే దేశాలలో 12 వ స్థానంలో కలదు.

→ (2000 నాటికి భారత్ ఎగుమతులలో – 31 వ స్థానం
దిగుమతులలో – 26 వ స్థానం

→ ప్రపంచ ఎగుమతులలో భారత్ వాటా 2009 లో → 1.3%.
2010 → 1.5%.

2011 → 1.7%

2012 → 1.6%

2013 → 1.7%

2014 → 1.7%

ప్రపంచ ఎగుమతులలో మొదటి స్థానం – చైనా. చైనా

చైనా వాటా 2009 – 9.7%

2010 – 10.4%

2011 – 10.5%

2012 – 11.3%

2013 – 11.5%

2014 – 12.0%

ప్రపంచ వాణిజ్యంలో భారత విదేశీ వ్యాపారం వాటా (trade share) బ్రిటీష్ వారు భారత్‌కు వచ్చేనాటికి (క్రీ.శ 1600 De) – 18%.

1951 నాటికి → 1.78%

1991 నాటికి → 0.53%

2001 నాటికి → 0.67%

2002 " → 0.8%

2003 నాటికి → 0.86%

2004 నాటికి → 0.86%

2005 నాటికి → 1%

2006 నాటికి → 1.2%

2007 నాటికి → 1.5%

2008 నాటికి → 1.64%

2009 నాటికి → 1.8%

2010 → 1.9%

2011 → 2.0%

2012 – 2.1%

2013 – 2.1%

2014 – 2.1%

2002-07 exim policy ప్రకారం 2007 నాటికి ప్రపంచ వాణిజ్యంలో భారత విదేశీ వ్యాపారం వాటాను 1% చేర్చాలని లక్ష్యం.
2004 లో ఈ పాలసీని రద్దుచేసారు.

→ 2004-09 FTP ప్రకారం 2009 నాటికి ప్రపంచ వాణిజ్యంలో భారత విదేశీ వ్యాపారం వాటాను 1.5% చేర్చాలని లక్ష్యం.

→ 2009-14 FTP ప్రకారం 2020 నాటికి ప్రపంచ వాణిజ్యంలో భారత విదేశీ వ్యాపారం వాటాను రెట్టింపు చేయాలని లక్ష్యం.

→ 2015-20 FTP ప్రకారం 2020 నాటికి ప్రపంచ వాణిజ్యంలో భారత విదేశీ వ్యాపారం వాటాను. ~~రెట్టింపు చేయాలని~~ లక్ష 3.5% చేర్చాలని లక్ష్యం.

* భారత ప్రధాన ఎగుమతులు (major exports) 2014-15 :-

1) petrolium products — 18.3%
2) Gems and Jewellery — 13.3%
3) Textiles and Ready made garments — 12.0%
4) chemical related product — 10.2%
5) Agricultural and alied products — 9.7%
6. Transport equipments — 8.6%

* భారత ప్రధాన దిగుమతులు (major imports - 2014-15)

1) POL (pertrolium oil and lubricants (ముడి చమురు మరియు ఇంధనం — crude oil) — 30.9%
2.) chemicals — 8.6%

3) electronic goods — 8.2 %

4) gold (gold and silver) — 7.7 %
18.7 %

5) missionarigs — 7.1 %

6) perals and precious stones - 5.0 %.

* భారత ప్రధాన విదేశ వ్యాపార భాగస్వాములు india's major trade patners 2014-15) :-

1) చైనా
2) USA
3) UAE
4) Germany
5) Hangkang.
6) Soudhi Arabia

* భారత్ నుండి అధిక ఎగుమతులు పొందే దేశాలు. india top export destination. 2014-15) :-

1) USA.
2. UAE
3. Hangkang
4. chaina
5. soudi Arabia
6. singapoore

భారత్‌కు అధిక దిగుమతులు ఇచ్చే దేశాలు India top import sources (2014 - 15)

1. chain
2. soudi Arabia
3. UAE.
4. Switzerland.
5. USA.
6. Indonasia.

* భారత్‌కు trade Surplus (వ్యాపార మిగులు) అధికంగా ఉన్న దేశాలు (2013 - 14) ప్రకారం.

1. USA
2. UAE.
3. Singapore.

* భారత్‌కు trade deficite (వ్యాపార లోటు) అధికంగా ఉన్న దేశాలు (2013 - 14) ప్రకారం :-

1. చైనా.
2. Switzerland.
3. Soudi Arabia

* భారత ఎగుమతులలో అధికవాటా ఉన్న రాష్ట్రాలు (2013-14)

1. గుజరాత్ 23.5% (23.5%)
2. మహారాష్ట్ర 22.9%.
3. తమిళనాడు 8.6%.
4. కర్ణాటక 5.7%.

5. AP. United – 4.9 %

భారత ఎగుమతుల లక్ష్యాలు – సాధించబడి.

2004 – 05 → 75 బి॥డా. 83 బి॥డా

| | Target. | reach |
|---|---|---|
| 2004 – 05 | 75 బి॥డా | 83 బి॥డా |
| 2005 – 06 | 92 బి॥డా | 103 బి॥డా |
| 2006 – 07 | 126 బి॥డా | 126.4 బి॥డా. |
| 2007 – 08 | 160 B.$ | 162.9 B$ |
| 2008 – 09 | 175 B.$ (200 B.$.) | 185.2 B$. |
| 2009 – 10 | no target | 178.7 B$ |
| 2010 – 11 | 200 B$ | 250.5 B$ |
| 2011 – 12 | no target | 309.8 B$ |
| 2012 – 13 | no target | 306.6 B$ |
| 2013 – 14 | 325 B$ | 318.6 B$ |
| 2014 – 15 | no target | 316.5 B$ |
| 2015 – 16 AE (up to Jan 2016) | 217.7 B$ | |

* ఇటీవల భారత దిగుమతుల విలువ...

| | |
|---|---|
| 2009 – 10 | 300.6 B$ |
| 2010 – 11 | 381.1 B$ |
| 2011 – 12 | 499.5 B$ |
| 2012 – 13 | 502.2 B$ |
| 2013 – 14 | 466.2 B$ |

| | |
|---|---|
| 2014 – 15 | 461.5 B$ |
| 2015 – 16 AE (upto Jan 2016) | 324.5 B$ |

భారత్ లో ఎగుమతుల వృద్ధి రేట్లు

| | |
|---|---|
| 2004 – 05 | 28.5 % |
| 2005 – 06 | 23.4 % |
| 2006 – 07 | 22.6 % |
| 2007 – 08 | 29 % |
| 2008 – 09 | 13.6 % |
| 2009 – 10 | -3.5 % |
| 2010 – 11 | 40.5 % |
| 2011 – 12 | 21.8 % |
| 2012 – 13 | -1.8 % |
| 2013 – 14 | 4.7 % |
| 2014 – 15 | -1.3 % |
| 2015 – 16 AE | -17.6 % |

భారత్ లో దిగుమతుల వృద్ధి రేట్లు :-

| | |
|---|---|
| 2004 – 05 | 48.6 % |
| 2005 – 06 | 32.1 % |
| 2006 – 07 | 21.4 % |
| 2007 – 08 | 35.5 % |
| 2008 – 09 | 20.7 % |
| 2009 – 10 | -5.0 % |

| | |
|---|---|
| 2010 - 11 | 28.2% |
| 2011 - 12 | 32.3% |
| 2012 - 13 | 0.3% |
| 2013 - 14 | -8.3% |
| 2014 - 15 | -0.5% |
| 2015 - 16 AE | -15.5% |

భారత్‌లో అధిక రాబడిని ఇచ్చే అదృశ్యాంశాలు :- (Invisuvals)

1. Software Services
2. Business "
3. Travel (టూరిజం)
4. Transport (రవాణా)
5. Financial Services (Banking)

ప్రపంచంలో Service ల ఎగుమతులలో (రెవెన్యూ) భారత్ 6 వ స్థానంలోను Service ల దిగుమతులలో 7 వ స్థానంలోను కలదు.

→ భారత Service Sector ఎగుమతుల విలువ :-

| | | |
|---|---|---|
| 2007 - 08 | - | 90.3 B$ |
| 2008 - 09 | - | 106 B$ |
| 2009 - 10 | - | 96 B$ |
| 2010 - 11 | - | 124.6 B$ |
| 2011 - 12 | - | 142.3 B$ |
| 2012 - 13 | - | 145.7 B$ |
| 2013 - 14 | - | 151.5 B$ |
| 2014 - 15 | - | 157.7 B$ |
| ~~2015~~ - | | |

* భారత విదేశీ వ్యాపార ప్రధాన భాగస్వామ్య దేశాలు

1. OECD Organization for economic corporation and development
   ( యూరోపియన్ యూనియన్ - ఉత్తర అమెరికా ఆస్ట్రేలియా, జపాన్, స్విట్జర్లాండ్.

2. Developing nations (Asia, SAARC, africa
   లాటిన్ అమెరికా

3. OPEC దేశాలు (Organigation of pertrolium export countries - ఇండోనేషియా, ఇరాన్, ఇరాక్ కువైట్, సౌదీ అరేబియా, UAE etc-

4. Eastern Europe (Coztry and CIS
   CIS - Commonwelth indipendence states)

* భారత విదేశీ వ్యాపార ప్రధాన భాగస్వామ్య ప్రాంతీయ గ్రూపులు :-

1. Asia and oceania.
   (ఆసియా మరియు పసిఫిక్ మహాసముద్ర పరివాహక ప్రాంతాలు Asian

2. Europian Union - Europian economic union and Europian pre trade area

3. U.S.A group (north and latin America)

4. Africa

5) CIS

* GATT – WTO :-

General agriment on trade and tariffs

వ్యాపార సుంకాల సాధారణ ఒడంబడిక.

→ 1944 బ్రిటన్ వుడ్స్ సమావేశంలో IMF, IBRD లతో పాటు అంతర్జాతీయ వ్యాపార అభివృద్ధి కొరకు ITO (International trade organization) స్థాపించాలని నిర్ణయించారు.

కాని American Congress వ్యతిరేకించడం వలన ITO స్థాపించబడలేదు. ITO కు బదులుగా కొన్ని దేశాలు చేసుకున్న ఒప్పందమే GATT.

→ 1947 oct 30 న GATT ఒప్పందంపై (23) దేశాలు సంతకం చేశాయి. 12 developed + 11 developing nation)

→ 1948 January 1 నుండి GATT అమలులోకి వచ్చింది.

→ GATT అనేది ఒక బహుపాక్షిక ఒప్పందం multi lateral agriment. వ్యాపార వివాదాలను తొలగించి అంతర్జాతీయ వ్యాపార విధానాలను పర్యవేక్షిస్తూ అంతర్జాతీయ వ్యాపారాన్ని పెంపొందించడమే GATT ఉద్దేశ్యం.

→ సహజ వనరులు లేకుండా లేదా కొరతగా ఉండి అభివృద్ధికి ఆస్కారం లేనటువంటి దేశాలను వెనుకబడిన దేశాలు లేదా అభివృద్ధి చెందని దేశాలు (un developed countries) / పేద దేశాలు / బడుగు దేశాలు అంటారు.

→ అభివృద్ధికి అనుకూలమైన వనరులు కలిగి ఉండి వాటిని సరిగా వినియోగించుకోలేని దేశాలు అభివృద్ధి ప్రక్రియ ప్రారంభం అయిన దేశాలను "అభివృద్ధి చెందుతున్న దేశాలు" అంటారు. అల్పాభివృద్ధి చెందిన దేశాలు లేదా "Under developed nations" అంటారు.

→ వనరులను సంపూర్ణంగా వినియోగించుకొని అభివృద్ధిని సాధించిన దేశాలను "అభివృద్ధి చెందిన దేశాలు" అంటారు.

→ సాధారణంగా ప్రపంచ దేశాలను "తలసరి ఆదాయాన్ని" బట్టి వర్గీకరిస్తారు. UNO వారి ప్రకారం (1945 నాటికి 300 డాలర్ల కన్న తక్కువ తలసరి ఆదాయం గల దేశాలను "వెనుకబడిన దేశాలు" అంటారు.

→ 1000 డాలర్ల కన్న ఎక్కువ తలసరి ఆదాయం గల దేశాలను అభివృద్ధి చెందిన దేశాలు అంటారు.

UNO వారి ప్రకారం అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, పశ్చిమ యూరప్ వాస్తవ తలసరి ఆదాయం కన్నా తక్కువ తలసరి ఆదాయం గల దేశాలు అన్నింటిని వెనుకబడిన దేశాలు అంటారు.

సైమన్ కుజ్నెట్స్ అనే ఆర్థికవేత్త ప్రకారం 1952-54 ధరలలో 100 డాలర్లకన్నా తక్కువ తలసరి ఆదాయం గల దేశాలను ఆర్థికంగా "వెనుకబడిన దేశాలు" అంటారు.

→ "జాకబ్ వైనర్" ప్రకారం ఏ దేశాలలోనైతే ఎక్కువ మూలధనాన్ని కాని శ్రామికు కాని, అధికంగా లభించే సహజ వనరులు కాని, వీటి అన్నింటికి అంతర్లీనం అయినా అవకాశాలను ఆ దేశ ప్రస్తుత జనాభాను ఉన్నతస్థాయికి తీసుకెళ్ళే పరిస్థితులు ఉంటాయో ఆ దేశాన్ని "అభివృద్ధి చెందుతున్న దేశం" అంటారు

→ రగ్నార్ నర్క్స్ ప్రకారం అధిక జనాభా, తక్కువ సాంకేతిక ప్రగతి మూలధన కొరత గలవి ఆర్థికంగా వెనుకబడిన దేశాలు

→ భారత ప్రణాళికా సంఘం ప్రకారం 60% శ్రామికశక్తి వ్యవసాయ రంగంపై 40% శ్రామికశక్తి ఇతర రంగాలపై ఆధారపడే దేశాన్ని "ఆర్థికంగా వెనుకబడిన దేశం" అంటారు.

→ భారత ప్రణాళిక సంఘం ప్రకారం ఏదో ఒక మేరకు వినియోగం కాకుండా లేదా తక్కువ వినియోగం అయినా మానవ శక్తి ఒక వైపున, ఉపయుక్తమైన (ఉపయోగించని) సహజవనరులు మరొక వైపున సహజ జీవనం చేస్తున్న దేశాలను ఆర్థికంగా వెనుక బడిన దేశాలు అంటారు.

→ ప్రస్తుతం UNO వారు వెనుకబడిన దేశాలు అనే పదం స్థానంలో అభివృద్ధి చెందుతున్న దేశాలు అనే పదం వాడుతున్నారు.

దీనిని బట్టి భారత్ ఒక అభివృద్ధి చెందుతున్న దేశం.

→ సాధారణంగా

① మొదటి ప్రపంచ దేశాలు అనగా – పెట్టుబడి దారీ దేశాలు

②. రెండవ " " " – సామ్యవాద దేశాలు

③. మూడవ " " అభివృద్ధి చెందుతున్న దేశాలు లేదా వర్ధమాన దేశాలు

④ నాల్గవ ప్రపంచ దేశాలు అనగా అభివృద్ధి చెందుతూ, అత్యంత తీవ్ర ఋణాల ఊబిలో కూరుకు పోయిన దేశాలు.

→ భారత ఒక అభివృద్ధి చెందుతున్న దేశం అనగా 3 వ ప్రపంచ దేశం

→ world bank 1978 నుండి ప్రతి సం॥ ప్రపంచ అభివృద్ధి నివేదిక (world development Report) WDR లో తలసరి ఆదాయాన్ని బట్టి (per capita GDP in nominal value as U.S.A. Dollar

→ WDR - 2015 నుండి (per capita GNI in nominal value as U.S.A Dodar)

→ తలసరి ఆదాయాన్ని బట్టి ప్రపంచ దేశాలను వర్గీకరిస్తున్నారు.

→ world bank యొక్క WDR – 2016 ప్రకారం 2014 సంవత్సర తలసరి ఆదాయాన్ని బట్టి ప్రపంచ దేశాలను 3 రకాలుగా వర్గీకరించింది. అవి.

① low income countries (LICS) తక్కువ ఆదాయం గల దేశాలు – అనగా – తలసరి ఆదాయం 1045 $ కి లేదా తక్కువ.

② middle income countries (MICs) మధ్య ఆదాయం గల దేశాలు అనగా తలసరి ఆదాయం 1046 $ — 12,735 $ వరకు ఉన్న దేశాలు.

a) LMIs :- Lower middle income countries దిగువ మధ్య ఆదాయం గల దేశాలు.

అనగా తలసరి ఆదాయం 1046 $ నుండి 4125 $ వరకు గలవి.

2(b) UMIs → upper middle income countries ఎగువ మధ్య ఆదాయం గల దేశాలు అనగా తలసరి ఆదాయం 4126 $ నుండి 12735 $ వరకు గలవి.

3 HICs :- Higher income countries :- అధిక ఆదాయం గల దేశాలు అనగా తలసరి ఆదాయం 12736 $ & అంతకంటే ఎక్కువ గలవి

→ భారత్ యొక్క తలసరి ఆదాయం 1951లో 57 $

| | | |
|---|---|---|
| 1954 | – | 67 $ |
| 2001 | – | 460 $ |
| 2002 | – | 480 $ |
| 2003 | – | 540 $ |
| 2004 | – | 620 $ |
| 2005 | – | 720 $ |
| 2006 | – | 820 $ |
| 2007 | – | 950 $ |
| * 2008 | – | 1030 $ |
| 2009 | – | 1150 $ |

1260
1410
1500
1530
1582

2010 లో = 1260 $

2011 లో = 1410 $

2012 లో = 1500 $ (WDR - 2014 ప్రకారం)

2013 లో = 1530 $ ( " 2015 " )

2014 లో = 1582 $ ( " 2016 " )

WDR - 2016 ప్రకారం 2014 నాటికి ప్రపంచంలో అత్యధిక తలసరి ఆదాయం గల దేశం 1. బెర్ముడా — 1,06,140 (వాస్తవంగా)

మొనాకో కాని. WDR - 2016లో సమాచారం ఇవ్వలేదు

2. నార్వే — 1,03,630 $

3. ఖతర్ — 92,200 $

4. స్విట్జర్లాండ్ — 88,120 $

5. మకావ్ — 76,270 $

→ తలసరి ఆదాయం తక్కువ గల దేశం (1). మలావి — 250 $ (213) వస్థానం.

(2). బురుండి — 270 $

(3). సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ — 320 $

→ WDR - 2016 ప్రకారం ప్రముఖ దేశాల తలసరి ఆదాయం

స్విట్జర్లాండ్ — 88,120 $ 4th

ఆస్ట్రేలియా — 64,540 $ TOP 7th

U.S.A — 55,200 $ TOP 11th

జర్మనీ — 47,640 $ TOP 21st

U.K. — 43,430 $ Top 26th

జపాన్ - 42,000 $ " 27th

→ WDR – 2016 ప్రకారం 2014 నాటికి భారత తలసరి ఆదాయం 1582$ కనుక భారత్ ఒక మధ్య ఆదాయం గల దేశం అందులో ఇది దిగువ మధ్య ఆదాయం గల దేశం.

→ WDR – 2008 మరియు అంతకుముందు భారత్ LICS అనగా తక్కువ ఆదాయం గల దేశంగా

→ WDR – 2009 నుండి భారత్ MICS జాబితాలోకి వచ్చింది. LICS and MICS లను కలిపి అభివృద్ధి చెందుతున్న దేశాలు

→ HICS లను అభివృద్ధి చెందిన దేశాలు అని అంటారు.

→ WDR – 2016 ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశం అనగా తలసరి ఆదాయం 12735 $ మరియు అంతకన్నా తక్కువ గలవి.

→ అభివృద్ధి చెందిన దేశాలు అనగా 12736 $ అంతకంటే ఎక్కువ తలసరి ఆదాయం గలవి.

→ WDR – 2016 ప్రకారం భారత్ ప్రపంచ జనాభాలో 17%. ప్రపంచ జాతీయ ఆదాయంలో 2.7%. వాటాను కలిగి ఉంది.

WDR – 2016 ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రపంచ జాతీయ ఆదాయంలో సుమారు 30%. వాటాను, ప్రపంచ జనాభాలో 83%. వాటాను కలిగి

అయితే కైరాన్ క్రాస్ అనే అర్థవేత్త అభివృద్ధి చెందుతున్న దేశాలను "ప్రపంచ పేదల వాడలుగా" వ్యాఖ్యానించాడు

## అభివృద్ధి చెందుతున్న దేశాలు లక్షణాలు :-

→ జాతీయ ఆదాయం, తలసరి ఆదాయం తక్కువగా ఉంటుంది

→ జనాభా అధికంగా ఉంటుంది. (జనాభా విస్ఫోటనం సంభవిస్తుంది

→ వ్యవసాయ రంగం అధిక ప్రాధాన్యత కలిగి ఉంటుంది. (గ్రామీణ జనాభా అధిక శాతం వ్యవసాయ రంగంలో పని చేస్తారు. వ్యవసాయ ఆధారిత జనాభా అధికంగా ఉంటుంది.

- జాతీయ ఆదాయంలో వ్యవసాయ రంగం వాటా ఉండవలసిన దానికంటే ఎక్కువగా ఉంటుంది.

→ వనరుల అల్ప వినియోగం (అనుపయుక్తమైన సమాజ సంపద)

→ నిరుద్యోగిత అధికంగా ఉంటుంది. (అనగా మానవ వనరులు పూర్తిగా వినియోగం కాదు ముఖ్యంగా వ్యవస్థాపూర్వక నిరుద్యోగిత కాలిక నిరుద్యోగిత, వ్యవసాయరంగంలో ప్రచ్ఛన్న నిరుద్యోగిత ఎక్కువగా ఉంటుంది.

→ ఆర్థిక అసమానతలు అధికంగా ఉంటాయి.

పేదరికం ముఖ్యంగా నిరపేక్ష పేదరికం ఎక్కువగా ఉంటుంది.

అవస్థాపన సౌకర్యాల కొరత ✓

మూలధన కొరత ✓

తక్కువ సాంకేతిక పరిజ్ఞానం ✓

తక్కువ ఉత్పాదకత ఉంటుంది ✓

అల్ప పారిశ్రామికీకరణ ఉంటుంది. ✓

→ అక్షరాస్యత తక్కువగా ఉంటుంది. (ప్రస్తుత అక్షరాస్యత 73%.)

→ జీవన ప్రమాణ స్థాయి తక్కువగా, ఆయుః ప్రమాణం తక్కువగా ఉంటుంది.

→ సాంఘిక వ్యవస్థ అభివృద్ధికి ప్రోత్సాహకరంగా ఉండదు.

శ్రామిక గమనశీలత ఉండదు.

ఆర్థిక ద్వంద్వత్వం ఉంటుంది.

→ బంధుప్రీతి, లంచగొండితనంతో కూడిన రాజకీయ అస్థిరత్వ పరిస్థితులు ఎక్కువగా ఉంటుంది.

→ విదేశీ వ్యాపారంలో పాల్గొనడం తక్కువగా ఉంటుంది. కాని దానిపై ఆధారపడటం ఎక్కువగా ఉంటుంది. అందులోను ముడిపదార్థాలను ప్రాథమిక వస్తువులను ఎగుమతి చేసి, తయారయిన వస్తువులను దిగుమతి చేసుకుంటాయి.

→ "పేదరిక విష వలయాలలో" చిక్కుకొని ఉంటాయి.

అభివృద్ధి దశలు :-

అభివృద్ధి దశలు గురించి తెలిపిన వారిలో ముఖ్యులు డబ్ల్యు. రోస్టో, సైమన్ కుజ్‌నెట్స్, కార్ల్ మార్క్స్.

సైమన్ కుజ్‌నెట్స్ :- ③

కుజ్‌నెట్స్ యొక్క గ్రంథం → "stages of growth"

కుజ్‌నెట్స్ ప్రకారం అభివృద్ధి క్రమం 3 దశలుగా జరుగుతుంది.

1. ప్రారంభ దశ
2. ద్వితీయ దశ
3. చివరి దశ -

ప్రారంభ దశలో ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయరంగం యొక్క ప్రాధాన్యత అధికంగా ఉంటుంది. అదేవిధంగా జాతీయ ఆదాయంలో వ్యవసాయరంగం వాటా అధికంగా ఉంటుంది మరియు అధిక జనాభా వ్యవసాయరంగంపై ఆధారపడి ఉంటాయి.

→ ద్వితీయ దశలో వ్యవసాయరంగం పాత్ర తగ్గుతూ, పారిశ్రామిక, సేవా రంగాల పాత్ర పెరుగుతుంది.

→ చివరి దశలో వ్యవసాయ పారిశ్రామిక రంగాలతో పోల్చితే సేవారంగం అధిక ప్రాధాన్యత కలిగి ఉంటుంది.

రోస్టోవ్ – అభివృద్ధి దశలు :- (5)

అభివృద్ధి దశలను ఆర్థిక కోణంలో వివరించిన వారిలో ముఖ్యుడు డబ్ల్యు. డబ్ల్యు. రోస్టోవ్.

1960లో ఇతడు The stages of economic growth అనే గ్రంథం ప్రచురించారు. a non communist manifesto

→ ఒక దేశం వెనుకబడిన దేశం నుండి బాగా అభివృద్ధి చెందిన దేశంగా మారే క్రమంలో ఉన్న ప్రయాణ మార్గాన్ని 5 దశలుగా వర్గీకరించాడు.

1. సాంప్రదాయ దశ (pre-Industrial stage) [illegible]
2. ప్లవన దశకు ముందు దశ (లేదా పరివర్తన దశ) (విలువలు ప్రత్యామ్నాయ విధానం) [margin: illegible]
3. ప్లవన దశ (Take off stage)
4. పరిపక్వత దశ (స్వయం సమృద్ధి దశ) (వనరుల సంపూర్ణ వినియోగం)
5. భారీ వినియోగ స్థాయి దశ

→ సాంప్రదాయ దశలో 70% జనాభా వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉంటారు.

న్యూటన్ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం కన్నా ముందు స్థిరపడ్డ సమాజాన్ని (Ex: England) సాంప్రదాయ దశగా పరిగణించవచ్చు.

రూపాంతర దశ :-

→ ప్లవన దశకు ముందు దశనే రూపాంతర దశ [period of Transition] అని పిలుస్తారు. ఈ దశలో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు సంభవిస్తాయి.

* అంతర్జాతీయ వర్తకం పెరిగి, ఎగుమతులు ఉండటం వల్ల వాణిజ్య వృద్ధి కలుగును.

* సాంఘిక అవస్థాపన వ్యవస్థాపనం కోసం భారీ పెట్టుబడులు కేటాయించాలి.

→ రోస్టో యొక్క అభివృద్ధి దశలలో ముఖ్యమైనది ప్లవనదశ.

రోస్టో ప్రకారం ఆర్థిక వ్యవస్థ, అభివృద్ధి వేగాన్ని, అందుకొనే స్థితినే ప్లవనదశ అంటారు.

రోస్టో ప్రకారం ప్లవనదశలో :-

పరిశ్రమలు, సేవలు విస్తరిస్తుంటాయి.

ఒకటి లేదా యెక్కువ పరిశ్రమలు అధిక రేటుతో వృద్ధి చెందుతాయి.

* రాజకీయ, సామాజిక వ్యవస్థ లోపాలను అధిగమించి ఆధునిక వ్యవస్థ విస్తరించబడుతుంది.

→ కొత్తనగరాలు, కొత్తపట్టణాలు ఆవిర్భవిస్తుంటాయి.

* అభివృద్ధిని ప్రోత్సహించే సాంస్కృతిక పరిస్థితులు విర్పడుతుంటాయి.

పొదుపు రేటు, పెట్టుబడిరేటు (5% - 10%) లేదా అంతకంటే యెక్కువగా పెరుగుతుంటాయి.

→ ప్లవన దశను "Great water shed in life of modern society" గా రోస్టో పేర్కొన్నారు.

రోస్టో ప్రకారం ప్లవనదశ గరిష్ఠంగా 2 దశాబ్దాలు (20y) ఉండవచ్చు.

ప్రపంచంలో ప్లవన దశను మొదట చేరిన దేశం <u>ఇంగ్లాండ్</u>

| | | | | |
|---|---|---|---|---|
| ఇంగ్లాండ్‌లో | ప్లవనదశ | 1783 | నుండి | 1802 |
| ఫ్రాన్స్‌లో | " | 1830 | " | 1860 |
| బెల్జియంలో | " | 1833 | " | 1860 |
| U.S.A లో | " | 1843 | " | 1860 |
| జర్మనీలో | " | 1850 | " | 1873 |
| జపాన్ లో | " | 1878 | " | 1900 |
| రష్యాలో | " | 1890 | " | 1914 |
| కెనడాలో | " | 1896 | " | 1914 |
| India | " | 1952 | ... | |

[భారత ప్రణాళికా సంఘం ప్రకారం భారత్‌లో ప్లవనదశ 1961 ...]

వాస్తవంగా లక్షణాలు బట్టి చూస్తే 1990 దశం రెండవ భాగం నుండి భారత్ ప్లవనదశ చేరినట్లుగా భావించవచ్చు.

chaina లో ప్లవనదశ 1952 నుండి..

టర్కీలో ప్లవనదశ 1937 ---

అర్జెంటీనా " 1935 నుండి...

→ రోస్టో ప్రకారం పరిపక్వత దశ సుమారు <u>40 years</u> వరకు ఉండవచ్చు.

పరిపక్వత దశలో సాంకేతిక ప్రగతి అన్ని రంగాలకు విస్తరిస్తుంది.

• నూతన రంగాలు వృద్ధి చెందుతాయి.

+ పరిపక్వతను చేరిన మొదటి దేశం — ఇంగ్లాండ్

* ప్రపంచంలో అధిక వినియోగ స్థాయి దశను మొదటగా చేరిన దేశం.

~~ఇటలీ~~ D U.S.A ✓
ఇంగ్లాండ్ ✓

**భారీ వినియోగ స్థాయి దశలో :-**

→ దీర్ఘకాలం మన్నికగల వస్తువులను, విలాస వస్తువులను ప్రజలు అధికంగా వినియోగం చేస్తుంటారు.

→ జనాభా వృద్ధి రేటు తక్కువగా ఉంటుంది.

→ ప్రజలకు విశ్రాంతి లభిస్తుంది.

→ సమాజం సాంకేతిక పరిపక్వతను సాధిస్తుంది.

*→ వనరులు సాంఘిక సంక్షేమానికి, సామాజిక భద్రతకు ఎక్కువగా ఉపయోగించబడతాయి. ✓

**కార్ల్ మార్క్స్ మిగులు విలువ సిద్ధాంతం :-**

ఆర్థిక అభివృద్ధిని చారిత్రక దృష్టితో విశ్లేషించిన వారిలో ముఖ్యుడు కార్ల్‌మార్క్స్. ✓

ఇతని గ్రంథాలు → దాస్ కాపిటల్ ✓
ది కమ్యూనిస్ట్ మానిఫెస్టో

కార్ల్‌మార్క్స్ సమాజ పరిణామ క్రమాన్ని 5 దశలుగా విభజించాడు.

1. ఆదిమ కమ్యూనిజం
2. బానిస వ్యవస్థ (స్లేవరీ)
3. భూస్వామ్య వ్యవస్థ (ఫ్యూడలిజం)
4. పెట్టుబడి దారి ఆర్థిక వ్యవస్థ
5. సామ్యవాద (దశ) కమ్యూనిజం (సోషలిస్ట్ కమ్యూనిజం)

[illegible] కమ్యూనిజం — [illegible]

ఆదిమ కమ్యూనిజంలో సహజ సిద్ధమైన సమానత్వం ఉండిపోతుంది.

→ బానిస వ్యవస్థలో దోపిడి ప్రారంభం అవుతుంది.

→ బానిస వ్యవస్థలో రైతులు శ్రమ ఫలితాన్ని భూస్వాములే అధిక భాగం పొందుతారు.

ఉత్పత్తిగా –

→ ఈ దశలో సాంకేతిక పరిజ్ఞానం వెల్లువయింది. భూస్వామ్య వ్యవస్థ.

→ పెట్టుబడి దారి వ్యవస్థలో అధిక లాభార్జన ధ్యేయంతో వస్తూత్పత్తి, పంపిణీని ప్రతీది పెట్టుబడి దారులే నిర్వహిస్తారు. — కార్మికుల శ్రమ ఫలితాలు

→ ఈ దశలో శ్రామికుల శ్రమ ఫలితాన్ని పెట్టుబడి దారులు దోచుకుంటారు.

→ అందుకే కార్ల్ మార్క్స్ లాభాలను చట్టబద్ధమైన దోపిడీగా పేర్కొన్నాడు.

→ కార్ల్ మార్క్స్ ప్రకారం పెట్టుబడి దారులు శ్రామికులను దోపిడీ చేయడం ద్వారానే లాభాలు వస్తాయి.

→ పెట్టుబడి దారి విధానం తాము అనుసరించే పద్ధతుల వల్ల తమకు తాము నాశనం ఎలా ఎలా సామ్యవాదం కమ్యూనిజం స్థాపించబడుతుందో కార్ల్ మార్క్స్ తన విలువ విలువ సిద్ధాంతం లేదా అదనపు విలువ సిద్ధాంతం (సరప్లస్) ద్వారా తెలియజేశాడు.

→ కార్ల్ మార్క్స్ ప్రకారం ఒక దేశంలో మొత్తం ఉత్పత్తి విలువ.

$= c + v + s.$

c = Constant capital (స్థిర మూలధనం) అనగా యంత్రాలు, ముడి పదార్థాల విలువ.

v = varible capital (చర మూలధనం) అనగా శ్రామికులకు ఇచ్చిన కనీస వేతనం.

S — Surflace value (మిగులు విలువ లేదా అదనపు విలువ)

→ అనగా శ్రామికులు తాము పొందే కనీస వేతనం కన్నా అదనంగా చేసిన ఉత్పత్తి. కార్ల్ మార్క్స్ 3 రకాల నిష్పత్తుల ద్వారా తన సిద్ధాంతాన్ని వివరించాడు. $S/V$ = శ్రామిక దోపిడీ రేటు.

→ $S/V$ అనగా మిగులు విలువలు, వేతనాలు మధ్య నిష్పత్తి.

$C/V$ = Organic Composition of Capital (OCC)

స్థిర చర మూలధనాల నిష్పత్తి.

⇒ $\frac{S}{C+V}$ = లాభాల రేటు అనగా మిగులు విలువ, స్థిర చర మూలధనాల మొత్తానికి గల నిష్పత్తి.

→ $\frac{C}{V}$ అనేది సాంకేతిక ప్రగతిపై ఆధారపడి ఉంటుంది. సాంకేతిక ప్రగతి పెరుగుతూ ఉంటే $C/V$ పెరుగుతుంది.

→ సాంకేతిక ప్రగతి వల్ల యంత్రాల వాడకం పెరుగుతుంది. కనుక స్థిర మూలధనం C పెరిగి $C/V$ పెరుగుతుంది.

→ అధిక లాభాల కొరకు పెట్టుబడిదారులు సాంకేతిక ప్రగతి ద్వారా $C/V$ ని పెంచుతారు కాని దాని ద్వారా లాభాలు పెరగక పోగా నిరుద్యోగిత పెరుగుతుంది. మరియు లాభాలరేటు $\left(\frac{S}{C+V}\right)$ పడిపోతుందని కార్ల్ మార్క్స్ వివరించాడు.

→ $C/V$ పెరగడం వల్ల నిరుద్యోగం పెరిగి ప్రజల ఆదాయ స్థాయి తగ్గి ఉత్పత్తి కొరవడి పెట్టుబడిదారీ వ్యవస్థ తనకు తానే నాశనం అవుతుందని కార్ల్ మార్క్స్ తెలియజేసాడు.

→ 1929-30 లో వచ్చిన ఆర్థిక మాంద్యం కార్ల్ మార్క్స్ యొక్క భావన నిజం అని ఋజువు చేసింది.

→ యాంత్రీకరణ వలన పెరిగే నిరుద్యోగులను నిరుద్యోగ పారిశ్రామిక కార్మిక దళం (Industrial Reserve Army) అని పిలిచాడు.

→ ఈ నిరుద్యోగ పారిశ్రామిక దళము, పెట్టుబడిదారీ వ్యవస్థ నమూనాపై సామ్యవాద ఉద్యమాలు

అభివృద్ధి సిద్ధాంతాలు :- తీరా అభివృద్ధి వ్యూహాలు.

కనీస కృషి సిద్ధాంతం :- critical minimum effort theory.

కనీస కృషి సిద్ధాంతాన్ని వివరించినది లైబెన్‌స్టీన్. ఇతని ప్రముఖ గ్రంథం ⟶ economic backwardness & economic growth.

→ వెనుకబడిన దేశాలలో కొద్ది గొప్ప పెట్టుబడివలన తలసరి ఆదాయం పెరిగినా జనాభా వృద్ధిరేటు దానిని అడ్డుకుంటుంది.
ఇక్కడ అభివృద్ధి ప్రోత్సాహక శక్తి (జాతీయ ఆదాయ వృద్ధిరేటు) కంటే అభివృద్ధి నిరోధక శక్తి (జనాభావృద్ధిరేటు) బలంగా ఉండటం వలన అభివృద్ధికి అవకాశాలు చాలా నిరుత్సాహంగా కన్పిస్తాయి.
అందుకే అభివృద్ధి ప్రోత్సాహకశక్తి నిరోధకశక్తిని మించేదిగా ఉండాలి.
అందుకు అభివృద్ధి ప్రోత్సాహకశక్తికి ఆ విలువలను ఇచ్చే పెట్టుబడి స్థాయినే "కనీస కృషి" Critical minimum effort

లైబెన్‌స్టీన్ ప్రకారం వెనుకబడిన దేశాలలో జనాభా వృద్ధిరేటు 3% నుండి 3.5% వరకు ఉండొచ్చు అని అందుకే జాతీయ ఆదాయాన్ని అంతకన్న ఎక్కువ రేటులో పెంచడానికి తగినంత పెట్టుబడి చేయాలని ఈ సిద్ధాంతం తెలియజేస్తుంది.

కనీస కృషి సిద్ధాంతం ప్రకారం వెనుకబడిన దేశాలలో అభివృద్ధిని సాధించాలంటే కొద్ది కొద్ది మొత్తాలలో పెట్టుబడి సరిపోదు పెద్దమొత్తాల్లో పెట్టుబడి చేయాల్సిన ఆవశ్యకతను సూచిస్తుంది.

అల్పస్థాయి సమతుల్యత వల సిద్ధాంతం :- low level equilibrium net
(కనీస ప్రయత్నాల సిద్ధాంతానికి పోటీగా వచ్చిన సిద్ధాంతం)

అల్పస్థాయి సమతుల్యత వలను గురించి తెలియజేసినది నెల్సన్.

* అల్పాభివృద్ధి దేశాలు జీవనాధారా ఆదాయస్థాయి వద్ద సమతౌల్యంలో ఉండి బయటపడలేక పోతాయి.

ఇలాంటి దేశంలో ప్రభుత్వ పెట్టుబడి వలన ఆదాయస్థాయి పెరిగిన జనాభా పెరుగుదల వలన తలసరి ఆదాయం తగ్గిపోగానే ఉంటుంది.

అనగా జీవనాధార స్థాయికి సమానంగా ఉండటాన్ని 'అల్పస్థాయి సమతౌల్య వల' అంటారు

ఈ స్థితి నుండి బయటపడుటకు భారీ పెట్టుబడులు చేయాలని నెల్సన్ సూచించాడు. * ప్రభుత్వ ప్రై పెట్టుబడి పెరుగుతున్నా. జనాభా పెరుగుదల వలన బయటపడలేకపోతున్నాయి

<u>బిగ్ పుష్ సిద్ధాంతం</u> :- రోడాన్ (ప్రచ్ఛన్న నిరుద్యోగం [illegible]) J.m కీన్స్ ప్రకారం [illegible] సిద్ధాంతం

బిగ్ పుష్ సిద్ధాంతాన్ని వివరించినది రోజెన్ స్టీన్ రోడాన్

రోడాన్ యొక్క ప్రముఖ గ్రంథం – industrialization of Eastern and Suthern Europe.

రోడాన్ ప్రకారం వెనుకబడిన ఆర్థిక వ్యవస్థలలో వివిధ రంగాలలో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టి ఆర్థిక వ్యవస్థకు ఒక ఊపును (చలనాన్ని) తేవాలి రావాలని తద్వారా ఆర్థిక వ్యవస్థ వేగాన్ని అందుకొని అభివృద్ధి మార్గంలో పయనిస్తుందని అందుకు ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడి ద్వారా కలిగించే చలనాన్ని బిగ్ పుష్ (పెద్ద ఊపు) అంటారు.

రోడాన్ ప్రకారం వెనుకబడిన ఆర్థిక వ్యవస్థలలో చిన్న చిన్న మోతాదులలో ఎన్ని పెట్టుబడులు పెట్టిన ఫలితం శూన్యం.

అందుకే ఆర్థికాభివృద్ధిని సాధించడానికి భారీ పెట్టుబడులు అవసరం అని బిగ్ పుష్ సిద్ధాంతం తెలియజేస్తుంది.

* రోడాన్ ప్రకారం ఇలాంటి భారీ పెట్టుబడులు <u>ప్రైవేటు పెట్టుబడుల ద్వారా సాధ్యపడవు</u>.

* కనుక <u>ప్రభుత్వ జోక్యం</u> అవసరం.

* [illegible] గల రంగాలలో భారీ ఎత్తైన పెట్టుబడులు

భారీ పెట్టుబడుల వలన పరిశ్రమలు బహిర్గత ఆదాలు తెలిసివచ్చి.
అభివృద్ధి వేగంగా జరుగుతుందని రోడాన్ యొక్క అభిప్రాయం.

ప్రణాళికా బద్ధమైన పారిశ్రామికీకరణ దృష్ట్యా రోడాన్ మొట్టమొదట సారిగా సంతులిత వృద్ధిని సూచించాడు.

ప్రఖ్యాతి పొందిన "పాదరక్షల పరిశ్రమ" ఉదాహరణను సృష్టించబడి రొజాన్ స్టీన్ రోడాన్. (గుండు సూదిల పరిశ్రమ ఉదాహరణను సృష్టించబడి — ఆడంస్మిత్.

పట్టుబండి ఉదాహరణ సృష్టించబడి — గౌతమ్ మాథుర్)

→ J.B. సే యొక్క (మార్కెట్ల సిద్ధాంతం) ప్రతి సప్లయి తనకు కావలసిన డిమాండ్‌ను తానే సృష్టించుకుంటుంది. (Supply creates its own demand) అనే "మార్కెట్ల సూత్రం" అనే సాంప్రదాయ భావన నుండి సంతులిత వృద్ధి భావన పుట్టింది.

సంతులిత వృద్ధి సిద్ధాంతం :- రగ్నార్ నర్క్స్ balenced growth model, strategy (Theory). "బిగ్ పుష్ ఉద్యోగిత సమతుల్యాలు"

సంతులిత వృద్ధి సిద్ధాంతాన్ని వివరించబడి "రగ్నార్ నర్క్స్" -

రగ్నార్ నర్క్స్ యొక్క ప్రముఖ గ్రంథం → "problems of capital formation in undere developed nation."

→ సంతులిత వృద్ధి సిద్ధాంతాన్ని సమర్థించిన శాస్త్రవేత్తలు "ఆర్థర్ ల్యూయిస్ రొజన్ స్టీన్ రోడాన్, పాల్ స్ట్రీటన్.

→ సంతులిత సిద్ధాంతాన్ని వ్యతిరేకించినవారు అసంతులిత వృద్ధి సిద్ధాంత కర్త - "హర్ష్‌మన్"

→ మార్కెట్ల సూత్రంపై ఆధారపడి ఏర్పడుతుంది

→ బిగ్ పుష్ సిద్ధాంతం ఆధారంగా రాగ్నార్ నర్క్స్ సంతులిత వృద్ధి సిద్ధాంతాన్ని వివరించాడు. Enlaytion – సంతులిత

రోడాన్ యొక్క పాదరక్షల పరిశ్రమల (Foot wear industry) ఉదాహరణను ఉపయోగించాడు.

→ రాగ్నార్ నర్క్స్ సంతులిత వృద్ధి యొక్క ప్రాముఖ్యతను తెలియజేశాడు.

→ రాగ్నార్ నర్క్స్ ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాలు మూలధన కొరత వలన పేదరికపు విష వలయాలలో చిక్కుకున్నాయి.

→ అందుకే ఇక్కడ మార్కెట్ పరిమితం అవుతుంది.

→ ఇలాంటి దేశాలలో అభివృద్ధిని సాధించుటకు ఒకేసారి వివిధ పరిశ్రమలలో పెట్టుబడి పెడితే ప్రతి పరిశ్రమలోని శ్రామికులు ఇతర పరిశ్రమలకు పరస్పరం డిమాండ్ కల్పించుకొని తద్వారా మార్కెట్ పరిమితి పెరిగి మార్కెట్ విస్తరణ జరిగి అర్థాభివృద్ధి వేగవంతం అవుతుందని సంతులిత వృద్ధి సిద్ధాంతం తెలియజేస్తుంది.

→ ఇలా కాకుండా అసంతులిత వృద్ధిని అనుసరిస్తే కొన్ని సంస్థలు మూతపడి అభివృద్ధి కుంటుపడుతుందని రాగ్నార్ నర్క్స్ తెలియజేశాడు.

వెనుకబడిన దేశాలలో శ్రామికులు, మూలధనం తక్కువ కనుక ప్రచ్ఛన్న నిరుద్యోగులనే నిజమూలధనంగా అనగా నిజశ్రామికులుగా అనగా మానవ మూలధనంగా వాడుకొని తద్వారా సాంఘిక వ్యవస్థాపనమైన పెట్టుబడులను (ఉదా:- రవాణా, నీటిపారుదల, భవనాలు మొదలగునవి) సమకూర్చుకోవడం ద్వారా అభివృద్ధిని సాధించాలని రాగ్నార్ నర్క్స్ సూచించాడు.

అపరిమిత శ్రామిక సప్లయి సిద్ధాంతం :-

అపరిమిత శ్రామిక సప్లయి సిద్ధాంతాన్ని వివరించినది ఆర్థర్ లూయిస్ (లెవిస్).

→ అపరిమిత శ్రామిక సప్లయి సిద్ధాంతాన్నే శ్రామిక మిగులు సిద్ధాంతం అని కూడా పిలుస్తారు.

శ్రామిక విభుంలు అనగా 'మిగులు' శ్రామికులు అని అర్థం.

→ ఆర్థర్ ల్యూయిస్ యొక్క ప్రముఖ గ్రంథం -

"Development with unlimited suply of labour"

→ మిగులు శ్రామికులు ద్వారా మూలధన కల్పన చేసి ఆర్థికాభివృద్ధిని సాధించవచ్చని ల్యూయిస్ సిద్ధాంతం తెలియజేస్తుంది.

→ ల్యూయిస్ ప్రకారం ఆర్థిక వ్యవస్థలో రెండు రంగాలుంటాయి.

1. పెట్టుబడిదారీ రంగం.
2. జీవనాధార రంగం.

పెట్టుబడిదారీ రంగంలో అధిక వేతనాలు, అధిక తలసరి ఉత్పత్తి ఉంటాయి.

→ జీవనాధార రంగంలో తక్కువ వేతనాలు తక్కువ తలసరి ఉత్పత్తి ఉంటాయి.

→ జీవనాధార రంగంలో శ్రామిక మిగులు ఉంటుందని వారినే ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటారని ల్యూయిస్ పేర్కొన్నాడు.

→ ల్యూయిస్ ప్రకారం జీవనాధార రంగంలోని ప్రచ్ఛన్న నిరుద్యోగుల ఉపాంత ఉత్పాదకత శూన్యం అనగా $MPL = 0$

($MPL$ = marginal productivity of labour)

→ $MPL = 0$ అనునది ల్యూయిస్ సిద్ధాంతానికి ఆధారం.

జీవనాధార రంగంలోని మిగులు శ్రామికులను పెట్టుబడిదారీ రంగానికి తరలించి వారిని కనీస జీవనాధార వేతనంపై నియమించడం వలన పెట్టుబడిదారులకి మిగులు ఏర్పడుతుంది.

దీనిని పునః పెట్టుబడి చేయడం ద్వారా మళ్లీ శ్రామిక అధిక మిగులును పెట్టుబడిదారీ రంగానికి తరలించవచ్చు.

ఇలా జీవనాధార రంగంలో మిగులు శ్రామికులు ఉన్నంతవరకు.

పెట్టుబడిదారీ రంగానికి తరలించబడం వలన వారి $MPL = 0$ నుండి ధనాత్మకంగా మారుతుంది.

→ శ్రామిక మిగులు పూర్తయిన తరువాత పెట్టుబడి దారీ రంగంలో వీరి వేతన స్థాయి పెరుగుతుందని లూయిస్ తెలియజేసాడు.

→ జీవనాధార రంగంలోని మిగులు శ్రామికులను పెట్టుబడి దారీ రంగానికి కొద్ది కొద్దిగా తరలించడం వలన మూలధన కల్పన జరిగి ఆర్థికాభివృద్ధిని సాధించవచ్చని లూయిస్ సిద్ధాంతం తెలియజేస్తుంది.

అసంతులిత వృద్ధి సిద్ధాంతం :- హర్షమన్ :- → ఆధారాంగాల్లో ఉత్తేజనాలు

అసంతులిత సిద్ధాంతాన్ని వివరించినది → హర్షమన్

అసంతులిత వృద్ధి సిద్ధాంతాన్ని సమర్థించిన వారు → హాన్స్ సింగర్, కిండల్ బెర్గర్, ఐ.ఐ రోస్టో స్ట్రీటన్

→ రాగ్నార్ నర్క్స్ యొక్క సంతులిత వృద్ధి సిద్ధాంతానికి వ్యతిరేకమైనది → "హర్షమన్ యొక్క అసంతులిత వృద్ధి సిద్ధాంతం"

→ వెనుకబడిన దేశాలలో మూలధనం, ఇతర వనరుల కొరతలు వలన అన్ని రంగాలలో ఒకేసారి పెట్టుబడి చేయడం సాధ్యంకాదు.

→ కనుక కొన్ని ముఖ్యమయిన రంగాలలో మాత్రమే మూలధనాన్ని పెంచి అసంతులిత వృద్ధి క్రమం ద్వారా అభివృద్ధిని సాధించాలని హర్షమన్ తెలియజేశాడు.

→ అసంతులిత వృద్ధి క్రమంలో ముందు అనుబంధాలు, వెనుక అనుబంధాలు గల పరిశ్రమలను ఎంపిక చేసుకొని పెట్టుబడులు చేయాలని హర్షమన్ సూచించాడు.

→ ముందు వెనుక అనుబంధాలు గురించి తెలియజేసిన ఆర్థికవేత్త - హర్షమన్

ముందు అనుబంధాలు :-

కొన్ని పరిశ్రమలలో పెట్టుబడి చేయడం ద్వారా వాటి ఉత్పత్తిని ముడిసరుకుగా వాడుకొని ఉత్పత్తి చేసే ఇతర పరిశ్రమలకు ప్రోత్సాహం లభించి వాటిలో కూడా పెట్టుబడులు జరుగుతాయి. దీనినే 'ముందు అనుబంధాలు' అంటారు

Ex:- వస్త్ర పరిశ్రమకు ముందు అనుబంధం 1) టైలరింగ్ పరిశ్రమ
2) అద్దకం పరిశ్రమ

→ ఇనుము ఉక్కు పరిశ్రమకు ముందు అనుబంధం → యంత్రాలు, పరికరాలు పనిముట్లు తయారు చేసే Engineering పరిశ్రమలు

వెనుక అనుబంధాలు:

ఒక పరిశ్రమలో పెట్టుబడి చేయడం ద్వారా ఆ పరిశ్రమకు ముడి పదార్థాలను అందించే పరిశ్రమలలో పెట్టుబడులు జరుగుతాయి. దీనినే 'వెనుక అనుబంధాలు' అంటారు.

Ex:- వస్త్ర పరిశ్రమకు వెనుక అనుబంధం 1) నూలు మిల్లులు
2) Jinning మిల్లులు

ఇనుము ఉక్కు పరిశ్రమకు వెనుక అనుబంధం → బొగ్గు పరిశ్రమ.

→ హర్ష్‌మన్ ప్రకారం ముందు అనుబంధాలు ఎక్కువగా ఉన్న పరిశ్రమ ఇనుము ఉక్కు పరిశ్రమ

→ ముందు అనుబంధాలు, వెనుక అనుబంధాలు ఎక్కువగా ఉన్న పరిశ్రమ → 'వస్త్ర పరిశ్రమ'.

→ హర్ష్‌మన్ అసంతులిత వృద్ధి సిద్ధాంతంలో రెండు రకాల పెట్టుబడులను వివరించాడు.

1. SOC → Social overhead capital (సాంఘిక వ్యవస్థాపరమైన మూలధనం (ex: రవాణా, (infrastructure తయారీ, రోడ్లు

2. DPA → Directly productive actives (ప్రత్యక్షంగా ఉత్పాదకమైన కార్యకలాపాలు (నేరుగా వస్తుతయారీ).

→ అసంతులిత వృద్ధి వ్యూహంలో రెండు రంగాలు పెట్టుబడి మార్గాలను సూచించాడు 1. SOC కొరత విధానం → (DPA లో అధికంగా పెట్టుబడులు చేయడం.

2. SOC విధానం → (SOC పెట్టుబడులనే అధికంగా చేయడం

→ SOC విధానంలో SOC పెట్టుబడులనే అధికంగా చేస్తే DPA పెట్టుబడులు ప్రోత్సాహం లభించి వాటిలో కూడా పెట్టుబడి జరుగుతుంది.

→ SOC కొరత విధానంలో DPA లోనే అధికంగా పెట్టుబడులు చేయడం వలన SOC కొరకు ఒత్తిడి పెరిగి అప్పుడు SOC పెట్టుబడులు కూడా జరుగుతాయి.

ఇలా ప్రోత్సాహం మరియు ఒత్తిడి వలన అసంతులిత వృద్ధి వ్యూహంలో అభివృద్ధిని సాధించవచ్చని మార్గమును తెలియజేశారు.

→ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి కోసం ఇష్టపూర్వకంగా అసంతులనాలను (Imbalance) సృష్టించడమే ఉత్తమమైన మార్గమని తెలియజేశాడు

రక్షిత సిద్ధాంతం Defending theory :-

Theisy on trade development ఈ సిద్ధాంతాన్ని వివరించినది హాన్స్ సింగర్ and ప్రెబిష్
థీసిస్ ఆన్ ట్రేడ్ డెవలప్‌మెంట్ అను గ్రంథంలో సింగర్ and ప్రెబిష్‌లు రక్షిత సిద్ధాంతాన్ని వివరించారు.

→ లాటిన్ అమెరికాలోని వెనుకబడిన దేశాల అభివృద్ధి ప్రక్రియ. అభివృద్ధి చెందిన దేశాలపై ఆధారపడి ఉంటుందని ఈ సిద్ధాంతం తెలియజేస్తుంది.

→ అభివృద్ధి చెందుతున్న దేశాలను పెరిఫెరల్ కంట్రీస్ అని.
అభివృద్ధి చెందిన దేశాలను సెంట్రల్ సెంటర్స్ అని సింగర్ and ప్రెబిష్‌లు పేర్కొన్నారు.

→ అభివృద్ధి చెందుతున్న దేశాలు, అభివృద్ధి చెందిన దేశాలతో వ్యాపార మరియు పెట్టుబడి సంబంధాలను కలిగి ఉంటాయి.
సాంకేతిక వెనుకబాటుతనం వలన పెరిఫెరల్ దేశాలను సెంట్రల్ సెంటర్స్ డామినేట్ చేస్తాయి.

→ అభివృద్ధి చెందుతున్న దేశాలు ఆహార ధాన్యాలు and ముడిసరుకులను అభివృద్ధి చెందిన దేశాలకు ఎగుమతి చేస్తుంటాయి.

→ ఇది అభివృద్ధి చెందిన దేశాలకు అధిక లాభాలను తెచ్చి పెడుతుంది. వర్తక నిబంధనలు (Currency trades) అభివృద్ధి చెందిన దేశాలకు అనుకూలంగా ఉంటాయి.

→ ప్రపంచంలో వచ్చే ఆర్థిక వృద్ధిని పెంచుకోవటంలో దశాబ్దాల కాలంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు జనాభా ఒత్తిడి వలన విఫలమవుతున్నాయని ప్రెబిష్ యొక్క అభిప్రాయం

కేంద్ర ఉపరితల వైవిధ్య సిద్ధాంతం:- (Center peri peri dyvergency theory) :-

ఈ సిద్ధాంతాన్ని వివరించినవారు సమీర్ and అమీన్

→ మొదటి సారిగా 'నాల్గవ ప్రపంచదేశాలు' అనే భావనను ప్రవేశ పెట్టిన ఆర్థికవేత్తలు సమీర్ and అమీన్

→ లాటిన్ అమెరికాలోను, ఆఫ్రికాలోను వెనుకబడిన దేశాలు అభివృద్ధి చెందిన దేశాలలోని ప్రజలకు అవసరమయ్యే వస్తువులనే అధికంగా ఉత్పత్తి చేస్తారు.

→ తమ ఆహారానికి బదులుగా అభివృద్ధి చెందిన దేశాలలో మెట్రోపాలిటన్ సూపర్ మార్కెట్ల కోసం Vegetables, fruits మొదలయినవి ఉత్పత్తి చేయడాన్ని కేంద్ర ఉపరితల వైరుధ్యం అంటారు.

→ ఇలాంటి ఆఫ్రికా దేశాలు ~~గతంలోనే~~ గతంలోనే ప్రస్తుతమే యాదృచ్ఛికంగా వెనుకబడి ఉన్నాయని సమీర్ అమీన్ అభిప్రాయం

## క్రమ వృద్ధి సిద్ధాంతం Pedi growth :-

క్రమ వృద్ధి సిద్ధాంతాన్ని వివరించినది ఆచార్య గౌతమ్ మాథూర్. ఎడ్లబండి

ఆర్థిక వ్యవస్థలో వృద్ధి క్రమంగా ఉండి అన్ని రంగాలు ఒకే రేటుతో పెరుగుతూ మిగుల్లు కాని, కొరతలు గాని లేకుండా ద్రవ్యోల్బణ రహితమైన గరిష్ఠ వృద్ధిని క్రమవృద్ధి అంటారు.

గౌతమ్ మాథూర్ ప్రకారం ఒక ఆర్థిక వ్యవస్థలో ఒక రంగం 10% మరొక రంగం 20% ఇంకొక రంగం 30% వృద్ధిరేటును కలిగి ఉంటే ఆర్థిక వ్యవస్థ యొక్క వృద్ధిరేటు 10% మాత్రమే ఉంటుంది.

క్రమవృద్ధి యొక్క ప్రాధాన్యతను తెలియజేయుటకు గౌతమ్ మాథూర్ ఎడ్లబండి ఉదాహరణను పేర్కొన్నాడు.

→ దేశంలో అన్ని రంగాలు సమాన వృద్ధిలో ఉంటే అప్పుడే గరిష్ఠ వృద్ధి సాధ్యమవుతుంది.

క్రమ వృద్ధిని సాధించుటకు "సంతులిత వనరుల" కేటాయింపు

లేదా అభిలషణీయ వనరుల కేటాయింపును అనుసరించాలి అనగా క్రమవృద్ధి సాధనకు ఉత్పాదకాల నిష్పత్తి 1:1 లో ఉండాలని గౌతమ్ మాథుర్ సూచించారు.

## నవకల్పనలు సిద్ధాంతం Innovation theory :-

ఈ సిద్ధాంతాన్ని వివరించినది జోసెఫ్ షుంపీటర్

→ ఇతని ప్రముఖ గ్రంథం 1934 లో ప్రచురించబడిన Theory of economic development
theory of economic growth

→ షుంపీటర్ ప్రకారం పెట్టుబడి 2 రకాలు.

1. ప్రేరిత పెట్టుబడి (అనగా స్వల్పకాలంలో లాభాలు, వడ్డీలు ఆదాయాలచేత ప్రేరేపించబడి జరిగేది).
2. స్వయం ప్రేరిత పెట్టుబడి (అనగా దీర్ఘకాలంలో సాంకేతిక మార్పులు ద్వారా లేదా నూతన ఆవిష్కరణలు కనుగొనడం వలన జరిగే పెట్టుబడి.

→ షుంపీటర్ స్వయం ప్రేరిత పెట్టుబడికి ప్రాధాన్యతను ఇచ్చారు. షుంపీటర్ ప్రకారం ఆర్థిక వ్యవస్థలో నవకల్పనలు (Innovation - సాంకేతిక ప్రగతి) ప్రవేశపెట్టడం వలన స్వయంప్రేరిత పెట్టుబడి జరిగి ఆర్థికాభివృద్ధి వేగంగా సాధించబడుతుంది.

→ షుంపీటర్ ప్రకారం నవకల్పనలు 5 రకాలు.

1. మార్కెట్లో నూతన వస్తువులు ప్రవేశపెట్టడం
2. నూతన ఉత్పత్తి పద్ధతులను ప్రవేశపెట్టడం
3. నూతన మార్కెట్లను కనుగొనడం

4.) నూతన ముడిపదార్థాలను, సమాచారవనరులను కనుగొనడం

5) ఉన్న వ్యవస్థ స్వరూపాన్ని మార్చి కొత్త వ్యవస్థను సృష్టించడం

→ ఆర్థిక వ్యవస్థలో నవకల్పనలు ప్రవేశపెట్టేది ఉద్యమదారులు?

ఆర్థికాభివృద్ధి ప్రక్రియలో ఉద్యమదారుడు పాత్ర కీలకం అని షుంపీటర్ అభిప్రాయం

→ షుంపీటర్ దృష్టిలో ఉద్యమదారుడు అంటే ఆర్థిక వ్యవస్థలో సంప్రదాయ పద్ధతుల స్థానంలో ఆధునీకరణ చేయబూనేవాడు.

→ 'ఆధునీకరణ' కోసం తపన పడేవాడు.

→ షుంపీటర్ తన సిద్ధాంతంలో ఉద్యమదారునికి, నవకల్పనలకు, స్వయంప్రేరిత దీర్ఘకాలిక పెట్టుబడికి అధిక ప్రాముఖ్యతను ఇచ్చాడు.

** ఆత్మవిశ్వాసంతో ఎల్లప్పుడు నూతన విధానాల కోసం పాటుపడేవాడు నిజమైన ఉద్యమదారుడని షుంపీటర్ యొక్క అభిప్రాయం.

గౌతమ్ మాథుర్ యొక్క అభివృద్ధి క్రమాలు :-

గౌతమ్ మాథుర్ 3 రకాల అభివృద్ధి క్రమాలను తెలియజేశాడు.
1. వేతన వస్తువుల క్రమం.
2. భారీ పరిశ్రమల క్రమం
3. వినియోగ వస్తువులను తయారుచేసే యాంత్రీకృత పరికరాల క్రమం

→ వేతన వస్తువుల క్రమంలో ఆహారధాన్యాల ఉత్పత్తికి అధిక ప్రాధాన్యత
భారీ పరిశ్రమల క్రమంలో భారీ పరిశ్రమల ఉత్పత్తిని

ప్రారంభంలో తిరిగి వాటి పునరుత్పత్తికి ఉపయోగిస్తారు. దీనికి సంబంధించిన నిష్పత్తిని PBR లో ( Back plough back ratio) అంటారు.

| |
|---|
| $$PBR = \frac{\text{భారీ పరిశ్రమల పునరుత్పత్తికి ఉపయోగించిన భారీ పరిశ్రమల ఉత్పత్తి}}{\text{భారీ పరిశ్రమల మొత్తం ఉత్పత్తి}}$$ |

PBR = భారీ పరిశ్రమల పునరుత్పత్తికి ఉపయోగించిన

$$PBR = \frac{\text{భారీ పరిశ్రమల ఉత్పత్తి}}{\text{భారీ పరిశ్రమల మొత్తం ఉత్పత్తి}}$$

3 వ వ్యూహంలో "యంత్ర పరికరాల" తయారీకి అధిక ప్రాముఖ్యతను ఇచ్చారు.

* ( గౌతమ్ మాథుర్ యొక్క వేతన వస్తువుల వ్యూహం కన్న వకీలు బ్రహ్మానందల వేతన వస్తువుల వ్యూహం ప్రముఖమైనది మరియు

* గౌతమ్ మాథుర్ యొక్క భారీ పరిశ్రమల వ్యూహం కన్న మహలనోబిస్ యొక్క భారీ పరిశ్రమల వ్యూహం ప్రముఖమైనది

ఉత్పత్తి పద్ధతుల ఎంపిక :-

ఉత్పత్తి పద్ధతులు 2 రకాలు.

1. శ్రమ సాంద్రత పద్ధతి labour intensive method అనగా శ్రామికులను అధికంగా ఉపయోగించుట.
2. మూలధన సాంద్రత పద్ధతి :- యంత్రాలు అధికంగా ఉపయోగించుట

→ అభివృద్ధి చెందుతున్న దేశాలు శ్రమ సాంద్రత పద్ధతినే అవలంబించాలని వివరించిన ఆర్థిక వేత్తలు → రాగ్నర్ నర్క్స్, ఆర్థర్ లూయిస్.

ఒక యూనిట్ మూలధనానికి అధిక ఉత్పత్తినిచ్చే సాంకేతిక పద్ధతిని ఉపయోగించాలని మూలధన ఉత్పత్తి సూత్రం ద్వారా "పోలాక్ & బుకానన్" అనే ఆర్థికవేత్తలు తెలియజేసారు.

→ సామాజిక ఉపాంత ఉత్పాదకత ఎక్కువగా ఉన్న ఉత్పత్తి పద్ధతులను ఎంపిక చేసుకోవాలని సామాజిక ఉపాంత ఉత్పాదకత సూత్రం ద్వారా A.E కాన్, చెనరీ అనే ఆర్థికవేత్తలు తెలియజేసారు.

→ ఉత్పత్తి అధికంగా ఉంటుంది కనుక మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతిని ఎంపిక చేయాలని పునః పెట్టుబడి సూత్రం ద్వారా లైబెన్‌స్టీన్, and గాలెన్ సన్ అనే ఆర్థికవేత్తలు తెలియజేసారు.

→ ఉత్పత్తి ప్రక్రియలో శ్రమ సాంద్రత పద్ధతి, మూలధన సాంద్రత పద్ధతులకు మధ్యంతర సాంకేతిక విజ్ఞానం ఉపయోగించాలని 'షూమేకర్' అనే ఆర్థికవేత్త "Small is beautiful" అనే గ్రంథంలో తెలియజేసారు.

→ వినియోగ వస్తువుల అత్యధిక ప్రవాహ ఉత్పత్తిని ఇచ్చే ఉత్పత్తి పద్ధతిని ఎంపిక చేయాలని కాలా పరంపర విశ్లేషణ (కాలశ్రేణి / time series) ద్వారా A.K. సేన్ తెలియజేసారు.

→ ఉత్పత్తి పద్ధతుల ఎంపికలో శ్రామికుల నైపుణ్యాలకు అధిక ప్రాముఖ్యతను ఇవ్వాలని ఆచార్య మేయర్ తెలియజేసారు.

→ ఒక దేశంలో ఆర్థికాభివృద్ధిని ఉన్నతంగా సాధించిన స్థితిని స్వర్ణయుగం అంటారని ప్రముఖ జోన్ రాబిన్ సన్ తన "స్వర్ణయుగ సిద్ధాంతం" ద్వారా తెలియజేసింది.

→ PURA నమూనా → [illegible] నమూనా – అబ్దుల్ కలాం.

→ ఆర్థిక వ్యవస్థలో ప్రస్తుతం వినియోగ వస్తువుల ఉత్పత్తికి అధిక ప్రాముఖ్యతను ఇస్తే అభివృద్ధి కుంటుపడుతుంది.

- ఆర్థిక వ్యవస్థలో ప్రస్తుతం ఉత్పాదక వస్తువుల ఉత్పత్తికి అధిక ప్రాముఖ్యతను ఇస్తే అభివృద్ధి ఉజ్వలంగా ఉంటుంది.

## హారడ్ డోమర్ వృద్ధి నమూనా :-

Towards a dynamic economic

మూలధనానికి అధిక ప్రాధాన్యతను ఇస్తూ అభివృద్ధి సిద్ధాంతాన్ని వివరించిన వారు హారడ్ — డోమర్.

హారడ్ — డోమర్ల ప్రకారం పెట్టుబడికి లేదా మూలధనానికి ద్వంద్వ లక్షణం ఉంటుంది.

అనగా రెండు వైపుల ప్రభావాన్ని చూపుతుంది.

1. సప్లయి వైపు ప్రభావం
2. డిమాండ్ వైపు ప్రభావం

→ పెట్టుబడి వలన ఆర్థిక వ్యవస్థ యొక్క ఉత్పాదక సామర్థ్యంతో పాటు మూలధన నిధి పెరుగుతుంది. ఇది సప్లయి వైపు ప్రభావం.

→ పెట్టుబడి వలన ప్రజల ఆదాయం పెరుగుతుంది అందువలన వస్తు సేవల డిమాండ్ పెరుగుతుంది. ఇది డిమాండ్ వైపు ప్రభావం

హారడ్ డోమర్లు తమ సిద్ధాంతంలో 3 రకాల వృద్ధిరేటు భావనలను పరిచయం చేశారు. అవి.

$G_w$ = wanted Growth rate (కోరిన వృద్ధి రేటు)

$G_n$ = natural growth rate (సహజ వృద్ధి రేటు) ← ఉత్పత్తి కారకాల [illegible] వృద్ధి రేటును [illegible]

$G_a$ = actually growth rate (వాస్తవ వృద్ధి రేటు)

ఉహించిన వృద్ధిరేటు అనునది ఆర్థిక వ్యవస్థలోని సంపూర్ణ ఆదాయ వృద్ధిరేటు.

→ సమాజ వృద్ధిరేటును ఆర్థిక వ్యవస్థలో సమాజ వనరులు, శ్రామిక శక్తి, మూలధనం, సాంకేతిక పరిజ్ఞానం నిర్ణయిస్తాయి.

→ వాస్తవ వృద్ధిరేటు, లేదా వృద్ధిరేటు లేదా ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు / జాతీయ ఆదాయ వృద్ధిరేటు నం పొదుపురేటు, మూలధన ఉత్పత్తి నిష్పత్తి (COR - Capital output Ratio) నిర్ణయిస్తాయి. $\frac{S}{Y} = s$

→ వాస్తవ వృద్ధిరేటు / వృద్ధిరేటు = $\frac{\text{పొదుపురేటు}}{\text{మూలధన ఉత్పత్తి నిష్పత్తి}}$

$$G_a (or) G = \frac{S}{C}$$

$$S = \frac{S}{Y} = \frac{\text{పొదుపు}}{\text{ఆదాయం}}$$

$$C = COR = \frac{K}{O} = \frac{\text{మూలధనం}}{\text{ఉత్పత్తి}}.$$

ఉదా: ఒక దేశంలో పొదుపు రేటు 20%. మూలధన ఉత్పత్తి నిష్పత్తి 4 అనగా 4/1 అనగా 4 : 1 అయిన ఆర్థిక వ్యవస్థ యొక్క వృద్ధిరేటు

$$G_{(e)} = \frac{20\%}{4} = 5\%$$

$$G_{(e)} = \frac{S}{C}.$$

పొదుపు రేటు 30%. COR = 3/1 అయిన Growth rate ఎంత

$$G_{(e)} = \frac{S}{COR} = \frac{30}{3} = 10\%.$$

సాధారణ వృద్ధిరేటు అనగా = పొదుపును మూలధన ఉత్పత్తి నిష్పత్తితో భాగించగా

→ ఒక దేశంలో ఆర్థికాభివృద్ధి పెరుగుతూ ఉంటే మూలధన ఉత్పత్తి నిష్పత్తి తగ్గుతూ ఉంటుంది.

→ ఆర్థిక వ్యవస్థలో వేగవంతమైన అభివృద్ధిని సాధించాలంటే

$$G_w = G_n = G_a$$ ఉండాలి

ఇదే <u>సంతులిత వృద్ధి రేటు</u> అని హారడ్ డోమర్ల అభిప్రాయం

→ $G_a > G_w$ ఉంటే ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణం ఏర్పడుతుంది.

$G_a < G_w$ ఉంటే " " మాంద్యం ఏర్పడుతుంది.

→ వాస్తవంగా $G_a$, $G_w$ లు సమానంగా ఉండవని అందువలన ఆర్థిక వ్యవస్థలో స్థిరసమతూల్యం సాధ్యం కాదని హారడ్ పేర్కొన్నారు. దీనినే హారడ్ యొక్క "<u>knif edge problem</u>" అంటారు.

→ కాని దీర్ఘకాలంలో "<u>ఉత్పత్తి సాధనాలను</u>" (ఉపకరణాలు) స్థిర అను పాతంలో ఉపయోగించి హారడ్ యొక్క knife edge problem ను పరిష్కరించి స్థిరసమతూల్యాన్ని సాధించవచ్చునని <u>సోలో (solow)</u> తన వృద్ధి సిద్ధాంతం ద్వారా తెలియజేసాడు.

| వృద్ధి | అభివృద్ధి |
|---|---|
| సంకుచిత భావన | విశాలమైన భావన |
| పరిమాణాత్మకమైన | గుణాత్మకమైనా |
| ప్రభుత్వ ప్రమేయం అవసరం లేదు | ప్రభుత్వ ప్రమేయం అవసరం |
| అభివృద్ధి చెందిన దేశాలు | అభివృద్ధి చెందుతున్న |
| పంపకను సూచించదు | పంపకను సూచిస్తుంది. |

* సమతూల్య వృద్ధి మూలధన సంచయనం పై ఆధారపడి ఉంటుంది అని చెప్పినవారు — నీడ్

## ఆర్థిక వృద్ధి - ఆర్థికాభివృద్ధి

## economic growth - economic development

→ ఆర్థర్ లూయిస్ ప్రకారం ఆర్థిక వృద్ధికి ఆర్థికాభివృద్ధికి మధ్య తేడా లేదు. ఈ రెండు పర్యాయ పదాలు.

→ షుంపీటర్ & శ్రీమతి హిక్స్ ప్రకారం ఆర్థిక వృద్ధి, ఆర్థికాభివృద్ధి వేరు వేరు.

→ ఆర్థిక వృద్ధి అనగా కేవలం ఉత్పత్తిలో పెరుగుదల మాత్రమే. ఉత్పత్తిలో పెరుగుదలతో పాటు దానిని సాధించడానికి కావలసిన సాంకేతిక వ్యవస్థాపూర్వక మార్పులను కూడా కలిపి ఆర్థికాభివృద్ధి అంటారు.

→ ప్రారంభంలో ఏ దేశం అయినా ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యతను ఇస్తుంది. ఆర్థికాభివృద్ధిని సాధించిన తరువాత ఇక ఆర్థిక వృద్ధికే ప్రాధాన్యత ఉంటుంది.

→ ఆర్థిక వృద్ధి అనేది ఒక సంకుచితమైన భావన ఆర్థికాభివృద్ధి అనేది ఒక విశాలమైన భావన.

→ ఆర్థిక వృద్ధి పరిమాణాత్మకమైనది. ఆర్థికాభివృద్ధి గుణాత్మకమైనది. ఆర్థిక వృద్ధికి ప్రభుత్వ ప్రమేయం అవసరం లేదు. ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వ ప్రమేయం అవసరం.

→ ఒక వ్యక్తి యొక్క శారీరక పెరుగుదలను ఆర్థిక వృద్ధితో పోల్చితే శారీరక పెరుగుదలతో మానసిక మేధో వికాసాన్ని ఆర్థికాభివృద్ధితో పోల్చుతారు.

→ ఆర్థిక వృద్ధి అనేది అభివృద్ధి చెందిన దేశాలకు సంబంధించినది

→ అర్థాభివృద్ధి అనేది అభివృద్ధి చెందుతున్న దేశాలకు సంబంధించిన అంశం.

→ ఆర్థిక వృద్ధి పరిమాణాన్ని సూచించును. ఆర్థికాభివృద్ధి అనేది పంపిణీని సూచిస్తుంది.

→ ఏ దేశంలోనైనా ప్రారంభంలో ఆర్థికాభివృద్ధిలోనే ఆర్థిక వృద్ధి కూడా కలిసి ఉంటుంది.

→ అభివృద్ధి చెందిన దేశాలు ఆర్థిక వృద్ధికి ప్రాధాన్యతను ఇవ్వగా అభివృద్ధి చెందుతున్న దేశాలు ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యతను ఇస్తాయి.

ఆర్థికాభివృద్ధి – నిర్వచనాలు :-

* మొత్తం సాంఘిక వ్యవస్థ పై స్థాయికి కదలడాన్ని ఆర్థికాభివృద్ధి అంటారు.
— గున్నార్ మిర్డాల్.

* ఒక దేశం అనేక ఆధునీకరణ ఆదర్శాలను సాధించడమే ఆర్థికాభివృద్ధి అంటారు → సి. ఐ. బ్లాక్.

* దీర్ఘకాలం పాటు (సుమారు 25 years) ఒక దేశ వాస్తవ తలసరి ఆదాయంలో పెరుగుదలను సాధించే ప్రక్రియను ఆర్థికాభివృద్ధి అంటారు. → G.m మేయర్ & J.E రాబ్.

* ఏ దేశంలోనైతే పేదరికాన్ని, అసమానతలను నిరుద్యోగితను వాటి అధిక స్థాయిల నుండి తగ్గించగలుగుతారో ఆ దేశంలో ఆ కాలాన్ని అభివృద్ధి కాలం అని అంటారు. → డడ్లీ సీర్స్.

* ఆర్థికాభివృద్ధి అనేది అంతులేని నిత్యం కొనసాగే ప్రక్రియ. ఉత్పాదకతలో నిరంతర పెరుగుదలనే ఆర్థికాభివృద్ధి అంటారు.
→ మెసెన్.

→ ఆర్థికాభివృద్ధి అంటే ఉత్పత్తుల్లో పెరుగుదలే కాకుండా ఆ పెరుగుదలను సాధించడానికి అవసరమైన సాంకేతిక వ్యవస్థాపూర్వక మార్పులను కూడా సూచిస్తుంది → కిండల్ బెర్జర్.

→ ప్రస్తుతం ధనిక దేశాలలో ఆదాయస్థాయి పెరగడం ఆర్థికవృద్ధి అయితే పేద దేశాలలో ఆదాయస్థాయి పెరగడం ఆర్థికాభివృద్ధి అంటారు. → A. మాడిసన్.

→ అభివృద్ధి చెందుతున్న దేశాలలో జాతీయ ఆదాయం పెరగడం ఆర్థికాభివృద్ధి అని అభివృద్ధి చెందిన దేశాలలో జాతీయఆదాయం పెరగడం ఆర్థికవృద్ధి అని అంటారు.

→ మేయర్

→ ఆర్థికాభివృద్ధి ఒక బహుముఖమైన ప్రక్రియ. సామాజిక నిర్మాణాల్లో, ప్రజామోదమైన వైఖరులలో జాతీయ సంస్థలలో చెప్పుకోదగ్గ మార్పులతో పాటు త్వరిత ఆదాయ పెరుగుదల అసమానతల తగ్గుదల నిరపేక్ష పేదరికం నిర్మూలనను కలిపి ఆర్థికాభివృద్ధి అంటారు.

— మైకేల్ P. తొడారో

→ వ్యవసాయ రంగం నుండి పారిశ్రామిక సేవారంగాలకు శ్రామికులు తరలి వెళ్లడాన్ని ( progressive Transfer of labour) ఆర్థికాభివృద్ధి అంటారు.

→ కొలిన్ క్లార్క్

→ వ్యవసాయ రంగంపై ఆధారపడిన జనాభా 85% నుండి 15% తగ్గించే ప్రక్రియనే ఆర్థికాభివృద్ధి అంటారు.

→ హన్స్ సింగర్.

— ఒక దేశపు అభివృద్ధి ఆ దేశపు సమాజపు వనరులపై ఆధారపడి ఉంటుంది — [illegible]

→ ఒక దేశంలో లభించే వనరులను సద్వినియోగం చేయడం ద్వారా వస్తుసేవల ఉత్పత్తిలో నిరంతర పెరుగుదలను తెచ్చే ప్రక్రియనే ఆర్థికాభివృద్ధి అంటారు.

→ సుమన్ కె. ముఖర్జీ.

→ ఆర్థిక వ్యవస్థ నిర్మాణంలో మార్పు లేకుండా 1 లేదా 2 రంగాలలో పెరుగుదల ఏర్పడితే దానిని ఆర్థిక వృద్ధి అని, నిర్మాణాత్మక మార్పులతో పాటు సామాజిక పరమైన మార్పులు కూడా చోటుచేసుకుంటే దానిని ఆర్థికాభివృద్ధి అంటారు.

→ మిల్టన్ ఫ్రీడ్‌మన్.

→ స్తబ్దతలో కూడిన ఆర్థిక వ్యవస్థలో ఒకేసారి మార్పులు రావడాన్ని ఆర్థికాభివృద్ధి అని క్రమంగా మార్పులు రావడాన్ని ఆర్థిక వృద్ధి అని అంటారు.

→ షుంపీటర్

→ మూలధనం and సాంకేతిక పెరుగుదల ఒక వైపున జనాభా పెరుగుదల ఉండి, తలసరి ఉత్పత్తి పెరగడం మరొకవైపున గల వ్యవస్థలో ఈ రెండింటి మధ్యగల సంబంధమే ఆర్థికాభివృద్ధి

→ W.W. రోస్టో.

→ వెనుకబడిన దేశాలు నిరుపయోగంగా ఉన్న సహజ వనరులను ఉపయోగించి అభివృద్ధి కోసం ప్రయత్నం చేస్తాయి. అభివృద్ధి చెందిన దేశాలు ముందే తెలిసిన వనరులను సంపూర్ణంగా వినియోగించడానికి ప్రయత్నిస్తాయి.

→ శ్రీమతి హిక్స్.

→ ఆర్థికాభివృద్ధి = ఆర్థికవృద్ధి + నిర్మాణాత్మక మార్పులు + ప్రజాసంక్షేమం + పేదవారి [illegible] ఆదాయ పంపిణీ + ఉత్పాదకతలో పెరుగుదల → UNO.

కొన సాగింపగల అభివృద్ధి / నిలకడ గల అభివృద్ధి / సుస్థిర అభివృద్ధి

Sustainbulity development :-

భవిష్యత్ తరాల అవసరాలు దెబ్బతినకుండా ప్రస్తుత తరం వారు తమ అవసరాలను తీర్చుకోవడమే కొనసాగింపగల అభివృద్ధి అంటారు. (తేదా)

నేటి ప్రజలు జీవన ప్రమాణాన్ని తగ్గకుండా సమాజ వనరులను మానవ పరిమిత వనరులను భవిష్యత్ తరాలకు అందిస్తూ పర్యావరణ సమతుల్యాన్ని కాపాడుకోవడాన్ని 'కొనసాగింపగల అభివృద్ధి' అంటారు.

— 1987 బ్రుంట్‌ల్యాండ్ కమీషన్.

(United nations world commission for environment and development)

ట్రికిల్ డౌన్ వ్యూహం — [illegible]
ప్రత్యక్ష మార్గం విధానం — [illegible]

---

సంతులిత వృద్ధి సిద్ధాంతం — రగ్నార్ నర్క్స్ — Problems of capital formation in under developed nation

అసంతులిత " " — హార్ష్‌మన్

అపరిమిత శ్రమ సప్లయి సిద్ధా — ఆర్థర్ లూయిస్ <

బిగ్ పుష్ సిద్ధాంతం — రోడాన్. — పుస్తకం. Industrialization of Eastern and Sothern

ప్రతికూల సిద్ధాంతం — సింగర్ & ప్రెబిష్ — Theses on trade development

క్రమ వృద్ధి సిద్ధాంతం — గుంతర్ మిర్డాల్

కృషి సిద్ధాంతం — లైబెన్‌స్టీన్ economic backwardy and economic growth.

బిగ్ పుష్ సిద్ధాంతం —

కేంద్ర ఆవరణాల వైరుధ్య సిద్ధాంత — సింగర్ & ప్రెబిష్

విత్త ద్వంద్వత్వం — మింట్

సాంకేతిక " — హిగ్గిన్స్

సాంఘిక — J.K. బోకే

ఆర్థిక — హిగ్గిన్స్

వినిమయ " — ఇమానుయేల్

* సంపన్న సమాజాలలో మార్కెట్ల కోసం ఉత్పత్తైన వినియోగ వస్తువుల పట్ల — ఆర్థిక వ్యవస్థ పెరుగుతుంది — A.K. గాల్‌బ్రెత్ (Affluent society)

* లారెంజ్ వక్రరేఖ → 1) ఆదాయ అసమానతల తీవ్రతను కొలుస్తుంది
సంచిత శాత వక్రరేఖ

Growth without development - రాబర్ట్ క్లోవర్

ఆధునిక ఆర్థిక వృద్ధి — సైమన్ కుజ్‌నెట్స్

Critical minimum effort — లైబెన్ స్టీన్

① జులుఫీ — సింగర్

* ఉత్పాదకాలు వర్తకాలు 25 దేశం నాటి దేశ పరిమాణంపై ఆధారపడి ఉంటాయి — సైమన్ కుజ్‌నెట్స్.

సాంఘిక ప్రయోజనాలు తగ్గించడం, బలహీనమైన వ్యవస్థ ఉత్పాదకత దేశాల మధ్య ఉన్నాయి — గున్నార్ మిర్డాల్.

తక్కువ జనన ప్రమాణాలు, ఉత్పాదకత → తోడారో

→ జాతీయ ఆదాయం పెరిగితే ప్రజా సంక్షేమం పెరుగుతుంది — పిగూ.

— o —

* ప్రజల కనీస అవసరాలు తీర్చటం ద్వారా అభివృద్ధిని సాధించాలి
సూత్రం — సాంప్రదాయ రాయ

# జాతీయ ఆదాయం

## జాతీయ ఆదాయం (NI) :-

ప్రజలందరి ఆదాయాల మొత్తాన్ని 'జాతీయ ఆదాయం' అంటారు

* ఉత్పత్తి కారకాలు, ఉత్పత్తి ప్రక్రియలో పాల్గొనడం ద్వారా పొందే ఆదాయాల మొత్తాన్ని జాతీయ ఆదాయం అంటారు.

* బాటకం + వేతనాలు + వడ్డీలు + లాభాలు = జాతీయ ఆదాయం

* ఒక దేశంలో మొత్తం ఉత్పత్తి విలువనే జాతీయ ఆదాయం అంటారు.

* జాతీయ ఆదాయం అనేది ఒక 'ప్రవాహం' అందుకే దీని ఒక నిర్ణీత కాలంలో కొలుస్తారు.

* ఒక దేశంలో ఒక సంవత్సర కాలంలో ఉత్పత్తి చేయబడిన అంతిమ వస్తుసేవల మొత్తం విలువనే 'జాతీయ ఆదాయం' అంటారు.

* ఒక దేశంలో ఒక సంII కాలంలో ఉత్పత్తి చేయబడిన అంతిమ వస్తుసేవల పరిమాణాన్ని వాటి మార్కెట్ ధరలతో గుణిస్తే 'జాతీయ ఆదాయం' వస్తుంది.

* ఒక దేశంలో మొత్తం వ్యయాన్ని (వినియోగ వ్యయం + పెట్టుబడి వ్యయం) జాతీయ ఆదాయంగా భావించవచ్చు.

దేశంలో మొత్తం ఉత్పత్తి = మొత్తం ఆదాయం = మొత్తం వ్యయం
= NI

* ఒక దేశంలో శ్రమ మూలధనం ఇతర ప్రకృతి వనరుల సహాయంతో పొందిన కొంత నికర వస్తుసేవలను.

ఉత్పత్తి చేస్తాయి.

* దీనిలో భౌతిక, అభౌతిక (సేవలు) వస్తువులు ఉంటాయి.
* దీని విలువకు విదేశీ వర్తకం ద్వారా వచ్చే నికర ఆదాయాన్ని కలిపితే జాతీయ ఆదాయం తెలుస్తుంది – <u>ఆల్ఫ్రెడ్ మార్షల్</u>.
* విదేశాల ప్రజలు నుండి వచ్చే ఆదాయంతో సహా ద్రవ్య రూపంలో లెక్కించటానికి వీలైన దేశంలోని ఆదాయాన్ని జాతీయ ఆదాయం అంటారు – <u>A.C పిగు</u>
* వినియోగదారులు (ప్రజలు) మానవ వనరులు నుండి లేదా భౌతిక వనరులు నుండి పొందే వస్తుసేవల సముదాయాన్ని జాతీయ ఆదాయం అంటారు. – ఫిషర్

** ఒక దేశ ఉత్పాదక వ్యవస్థ నుండి అంతిమ వినియోగదారులకు సం॥ కాలంలో ప్రవహించే వస్తుసేవల నికర ఉత్పత్తినే జాతీయ ఆదాయం అంటారు.

– <u>సైమన్ కుజునెట్స్</u>

* ఒక దేశంలో ఒక సం॥ కాలంలో ఉత్పత్తి అయిన అంతిమ వస్తుసేవలు మొత్తం విలువనే జాతీయ ఆదాయం అంటారు

— UNO

* జాతీయ ఆదాయ లెక్కింపు పద్ధతులు :-

1. ఉత్పత్తి పద్ధతి (Net product method)
2. ఆదాయ పద్ధతి (Net income method)
3. వ్యయ పద్ధతి (Expendature method)

* <u>ఉత్పాదక పద్ధతి</u> :-

వివిధ వస్తువుల ఉత్పత్తి పరిమాణం యొక్క నికర విలువను జాతీయ ఆదాయంగా లెక్కిస్తారు.

ఉత్పత్తి పద్ధతిలో NI --- $P_1Q_1 + P_1Q_2 + P_1Q_3 \cdots P_nQ_n$

NI = National income

P = price level

Q = quantity

1, 2, 3 -- n - numbers of

* జాతీయ ఆదాయాన్ని లెక్కించినప్పుడు "ఉత్పాదక వస్తువులను" "మాధ్యమిక వస్తువులను" లెక్కలోకి తీసుకోకూడదు

* ఒక వస్తువు తయారీకి ఉపయోగించే వస్తువును ఉత్పాదక వస్తువు లేదా మూలధన వస్తువు అంటారు

* ఒక ఉత్పత్తి ప్రక్రియలో తయారైన వస్తువును అంతిమ వస్తువు అంటారు.

* పూర్తిగా తయారు కాకుండా ఇంకా తయారీలో ఉన్న "మాధ్యమిక" వస్తువులు అంటారు.

ఏది ఉత్పాదక వస్తువో, ఏది మాధ్యమిక వస్తువో ఏది అంతిమ వస్తువో ఆ వస్తువును బట్టి కాకుండా ఆ వాడే పద్ధతిని బట్టి సందర్భాన్ని బట్టి నిర్ధారించాలి.

* అందుకే జాతీయ ఆదాయాన్ని ఉత్పత్తి పద్ధతిలో లెక్కించినప్పుడు ఉత్పాదక వస్తువులను, మాధ్యమిక వస్తువులను పరిగణలోకి తీసుకోకుండా

నికర ఉత్పత్తి విలువను తెలుసుకొనుటకు విలువ జోడు పద్ధతి "(value added method) ను ఉపయోగిస్తారు.

value added ... Gross value - cost input

GV - IV

విలువజోడు = స్థూల విలువ - ఉత్పాదకాల విలువ

* ఉత్పత్తి పద్ధతినే విలువజోడు పద్ధతి or విలువ కూడిక పద్ధతి అని నికర ఉత్పత్తి పద్ధతి అని ఇండస్ట్రీస్ ఆరిజిన్ పద్ధతి అని, ఉత్పత్తి సేవా పద్ధతి అని పిలుస్తారు.

* గత సం॥లో చేసిన ఉత్పత్తిలో అమ్ముడు కాకుండా లేదా వినియోగించకుండ మిగిలిన పరిమాణాన్ని ప్రస్తుత సం॥లో "ఇన్వెంటరీలు" అంటారు.

* ప్రస్తుత సం॥పు జాతీయ ఆదాయాన్ని లెక్కించినప్పుడు ఇన్వెంటరీలను నూతన ఉత్పత్తిగా భావిస్తారు. అందుకే

* ఉత్పత్తి పద్ధతినే "ఇన్వెంటరీల పద్ధతి" అంటారు.

ఆదాయ పద్ధతి :-

ఆదాయ పద్ధతిలో ఉత్పాదకాల చెల్లింపుల మొత్తాన్ని జాతీయ ఆదాయంగా లెక్కిస్తారు.

ఆదాయ పద్ధతిలో NI = బాటకాలు + వేతనాలు + వడ్డీలు + లాభాలు

ఆదాయ పద్ధతిని "కారక చెల్లింపు పద్ధతి" అంటారు.

వాటాల "పంపిణీ పద్ధతి" అని కూడా పిలుస్తారు.

* శ్రమ ప్రతిఫలం, ఆస్తులపై వచ్చే ఆదాయం, మిశ్రమ ఆదాయాల మొత్తానికి విదేశాల నుండి వచ్చే ఆదాయాన్ని కలిపితే "జాతీయ ఆదాయం" తెలుస్తుంది.

* ఆదాయ పద్ధతిలో జాతీయ ఆదాయం = శ్రమప్రతిఫలం + ఆస్తులపై వచ్చే ఆదాయం + మిశ్రమ ఆదాయం + విదేశాల నుండి వచ్చే ఆదాయం.

వ్యయ పద్ధతి :-

1936 తరువాత అమలు . JM కీన్స్

* జాతీయ ఆదాయ లెక్కింపు పద్ధతులలో వ్యయ పద్ధతి ఆధునికమైనది మరియు ఖచ్చితమైనది ఉత్తమమైనది శాస్త్రీయమైన పద్ధతి.

* భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో వ్యయ పద్ధతిని అంతగా వినియోగించరు.

* అభివృద్ధి చెందిన దేశాలలో వ్యయపద్ధతిని ఎక్కువగా ఉపయోగించబడుతుంది.

* వ్యయ పద్ధతినే వినియోగ పెట్టుబడి పద్ధతి అంటారు. దీనిలో కుటుంబాలు, సంస్థలు, ప్రభుత్వం అంతిమ వస్తుసేవలపై చేసే మొత్తం వ్యయాన్ని జాతీయ ఆదాయంగా పరిగణిస్తారు

* వ్యయ పద్ధతిలో $NI = E_H + E_F + E_G$.

  - $E_H$ = Expendature of house holds

  $E_F$ = Expendature of firms

  $E_G$ = Expendature of Government.

జాతీయ ఆదాయానికి సంబంధించిన భావనలు :-

జాతీయ ఆదాయాన్ని లెక్కించేటప్పుడు 2 ధరలలో లెక్కిస్తారు. 1) మార్కెట్ ధరలలో జాతీయ ఆదాయం ($NI_{mp}$)

(National income at market price)

2) ఉత్పత్తి కారకాల ఖరీదు ద్రవ్య లేదా కారక వ్యయం ద్రవ్య లేదా కారక ధరలలో జాతీయఆదాయం ($NI_{FC}$)

(National income at factor cost)

మార్కెట్ ధరలలో జాతీయ ఆదాయం = కారక ధరలలో జాతీయఆదాయం + పరోక్షపన్నులు − సబ్సిడీ

$NI_{mp} = NI_{FC} + T_i - Su$

కారక దరలలో జాతీయ ఆదాయం = మార్కెట్ దరలలో జాతీయ ఆదాయం − పరోక్ష పన్నులు + సబ్సిడీలు

$$NI_{FC} = NI_{mp} - T_i + Su$$ (లేదా)

$$NI_{FC} = NI_{mp} + Su - T_i$$

$T_i$ means Taxes Indirect (పరోక్ష పన్నులు)

$Su$ means Subsidies (సబ్సిడీలు).

$$T_i = Su \Rightarrow NI_{mp} = NI_{FC}$$

$$T_i > Su \Rightarrow NI_{mp} > NI_{FC}$$

$$T_i < Su \Rightarrow NI_{mp} < NI_{FC}$$

* పరోక్ష పన్నులు, సబ్సిడీలు సమానంగా ఉంటే మార్కెట్ దరలలో జాతీయ ఆదాయం కారకాల దరలలో జాతీయ ఆదాయం సమానం.
* పరోక్ష పన్నులకన్న సబ్సిడీలు తక్కువగా ఉంటే మార్కెట్ దరలలో జాతీయ ఆదాయం కన్న, కారకాల దరలలో జాతీయ ఆదాయం తక్కువ
* పరోక్ష పన్నులకన్న సబ్సిడీలు ఎక్కువగా ఉంటే మార్కెట్ ధరలలో జాతీయ ఆదాయం కన్న కారకాల ధరలలో జాతీయ ఆదాయం ఎక్కువ.
* మార్కెట్ దరలలో పరోక్ష పన్నులు ఉంటాయి. సబ్సిడీలు ఉండవు. కారకాల దరలలో సబ్సిడీలు ఉంటాయి. పరోక్ష పన్నులు ఉండవు.
* సబ్సిడీలు అనేవి ప్రభుత్వం నుండి సంస్థలకు ఉచితంగా లభించేవి.
* పరోక్ష పన్నులనేవి సంస్థలు ప్రభుత్వానికి చెల్లించేవి.

పరోక్ష పన్నులు — సబ్సిడీలు = నికర పరోక్ష పన్నులు

$$Net\ T_i = T_i - Su$$

$$NI_{mp} = NI_{FC} + (T_i - Su)$$

$$NI_{mp} = NI_{FC} + Net\ T_i$$

* $NI_{FC} = NI_{mp} - T_i + Su$

$$NI_{FC} = NI_{mp} - (T_i - Su)$$

$$NI_{FC} = NI_{mp} - Net\ T_i$$

* మార్కెట్ ధరలలో జాతీయ ఆదాయం = కారకాల ధరలలో జాతీయ ఆదాయం + నికర పరోక్ష పన్నులు.

కారకాల ధరలలో జాతీయ ఆదాయం = మార్కెట్ ధరలలో జాతీయ ఆదాయం − నికర పరోక్ష పన్నులు.

* మార్కెట్ ధరలలో జాతీయ ఆదాయంలో నికర పరోక్ష పన్నులు చేర్చబడి ఉన్నాయి.

* కారకాల ధరలలో జాతీయ ఆదాయంలో నికర పరోక్ష పన్నులు తొలగించబడి ఉన్నాయి.

* నికర పరోక్ష పన్నులు అనేవి పరోక్ష పన్నులు మరియు సబ్సిడీల మధ్య వ్యత్యాసం

$T_i = Su = Net\ T_i$ శూన్యం

$T_i > Su = Net\ T_i$ ధనాత్మకం

$T_i < Su \Rightarrow Net_{Ti}$ ఋణాత్మకం

* నికర పరోక్ష పన్నులు శూన్యంగా ఉంటే మార్కెట్ ధరలలో జాతీయ ఆదాయం, కారకాల ధరలలో జాతీయ ఆదాయం సమానం.

* నికర పరోక్ష పన్నులు ధనాత్మకంగా ఉంటే కారకాల ధరలలో జాతీయ ఆదాయం కన్నా మార్కెట్ ధరలలో జాతీయ ఆదాయం ఎక్కువ.

* నికర పరోక్ష పన్నులు ఋణాత్మకంగా ఉంటే కారకాల ధరలలో జాతీయ ఆదాయం కన్న మార్కెట్ ధరలలో జాతీయ తక్కువ.

11/5/16

GDP :- Gross Domestic product (స్థూల దేశీయోత్పత్తి / మొత్తం దేశీయోత్పత్తి / మొత్తం దేశీయ ఆదాయం / స్థూల దేశీయాదాయం (GNI)

ఒక దేశంలో (ఒక దేశ భౌగోళిక సరిహద్దుల లోపల లేదా ఒక ఆర్థిక వ్యవస్థ లోపల in an economy) ఒక సంవత్సరంలో ఉత్పత్తి చేయబడిన అంతిమ వస్తు సేవల మొత్తం విలువనే స్థూలదేశీయోత్పత్తి అంటారు.

$$GDP_{mp} = C + I + G + (X - M)$$

$$GDP_{fc} = C + I + G + (X - M) + Su - T_i$$

C = Consumption వినియోగం

I = Investement (పెట్టుబడి) సమగ్ర దేశీయ పెట్టుబడి / స్థూల దేశీయ పెట్టుబడి / మొత్తం దేశీయ పెట్టుబడి

G = ప్రభుత్వ సేవల విలువ లేదా ప్రభుత్వం వ్యయం

X = ఎగుమతులు

M = దిగుమతులు

$(X - m)$ = నికర ఎగుమతులు (net exports) $N_X$

నికర విదేశీ వ్యాపారం రాబడి / నికర విదేశీ పెట్టుబడి

$Su$ = సబ్సిడీలు

$T_i$ = పరోక్ష పన్నులు

$GDP = C + I + G + (X - m)$ నందు

* మొత్తం పెట్టుబడి = I + నికర విదేశీ పెట్టుబడి

మొత్తం పెట్టుబడి = స్థూల దేశీయ పెట్టుబడి + నికర ఎగుమతులు

మొత్తం పెట్టుబడి = $I + (X - m)$

మొత్తం పెట్టుబడి = సమగ్ర దేశీయ పెట్టుబడి + నికర విదేశీ పెట్టుబడి

మొత్తం పెట్టుబడి = సమగ్ర దేశీయ పెట్టుబడి + $(X - m)$

ఉదా:- ఒక దేశంలో వినియోగం 1000 కోట్లు పెట్టుబడి 500 కోట్లు, ప్రభుత్వ వ్యయం 800 ఎగుమతులు 500 లు, దిగుమతులు 300 కోట్లు పన్ను = 200 కో సబ్సిడీలు 100 కోట్లు అయిన $GDP_{mp}$, $GDP_{fc}$ ఎంత.

$GDP_{mp} = 1000 + 500 + 800 + (500 - 300) = 2800$

$fc = C + I + G + (X - m) + Su - Ti$

$1000 + 800 + 500 + (200) + 100 - 200 = 2100$

(లేదా)

$GDP_{fc} = GDP_{mp} + Su - T_i$

| [illegible] | [illegible] | [illegible] |
|---|---|---|
| 16000 | 15000 | 20000 |
| ఉత్పాదకాలు 5006 | 10000 | 15000 |
| 5000 | 5000 | 5000 |

= 15,000 NI

GDP ని లెక్కించేటప్పుడు వస్తుసేవల స్థూల ఉత్పత్తి విలువ నుండి వాటి ఉత్పత్తి కోసం ఉపయోగించిన ఉత్పాదకాల విలువను తీసివేస్తే GVA (Gross Value added) అనగా కలుపబడిన స్థూలవిలువ (స్థూల విలువ జమ) తెలుస్తుంది.

కలుపబడిన స్థూల విలువ = స్థూలఉత్పత్తివిలువ − ఉత్పాదకాలువిలువ.

$$GVA = GVO - I.V$$

Gross value added = Gross value outbut − Inbut value

ఒక దేశంలో GVA అనగా GDP

ఒక రాష్ట్రంలో GVA అనగా GSDP (Gross state domestic product)

ఒక జిల్లాలో GVA అనగా GDDP (Gross District domestic product)

* ∴ సాధారణంగా GVA అనగా = GDP.

## GNP :-

Gross national product.

స్థూల జాతీయోత్పత్తి లేదా మొత్తం జాతీయోత్పత్తి లేదా స్థూల జాతీయ ఆదాయం (GNI Gross national income)

* ఒక దేశ ప్రజల చేత (ఒక జాతీయులచేత) ఒక సంవత్సరంలో ఉత్పత్తి చేయబడిన అంతిమ వస్తుసేవల మొత్తం విలువనే స్థూల జాతీయోత్పత్తి అంటారు.

$$GNP = GDP + (R - P)$$

$$GDP = GNP - (R - P)$$

(లే) $GDP = GNP - (R - P)$

$GNP - GDP = (R - P)$

R means విదేశాల నుండి వచ్చిన కారక ఆదాయం. (factor Reciety from abroad)

P = విదేశాలకు చేసిన కారక చెల్లింపు (factor payment to abroad

(R−P) = నికర విదేశీ కారక ఆదాయం లేదా NFIA net factor income from abroad in form of wages, interest, probity and devidents

$GNP = GDP + NFIA.$

$GDP = GNP - NFIA.$

* $GNP - GDP = NFIA.$ (లే) నికర విదేశీ కారక ఆదాయం

* నికర విదేశీ కారక ఆదాయం GNPలో ఉంది. GDPలో లేదు.
* స్థూల జాతీయోత్పత్తి, స్థూలదేశీయోత్పత్తికి మధ్యగల వ్యత్యాసము నికర విదేశీ కారక ఆదాయం.
* స్థూల దేశీయోత్పత్తికి నికర విదేశీ కారక ఆదాయాన్ని చేర్చితే స్థూల జాతీయోత్పత్తి తెలుస్తుంది
* స్థూల జాతీయోత్పత్తి నుండి నికర విదేశీ కారక ఆదాయాన్ని తీసివేస్తే స్థూల దేశీయోత్పత్తి తెలుస్తుంది.

* నికర విదేశీ కారక ఆదాయం GNP లో చేర్చబడి ఉంది. GDP లో తొలగించబడి ఉంది.

* నికర విదేశీ కారక ఆదాయం సున్నా అయితే GNP, GDP లు సమానం (GNP = GDP)

* నికర విదేశీ కారక ఆదాయం ధనాత్మకమయితే స్థూలదేశీయోత్పత్తి కన్నా స్థూల జాతీయోత్పత్తి ఎక్కువ. (GNP > GDP)

* నికర విదేశీ కారక ఆదాయం ఋణాత్మకమయితే స్థూలదేశీయోత్పత్తి కన్నా స్థూలజాతీయోత్పత్తి తక్కువ (GNP < GDP)

$$GNP_{(mp)} = C + I + G + (X - M) + (R - P)$$

$$GNP_{Fc} = C + I + G + (X - M) + (R - P) + Su - Ti$$

## NNP :-

Net national product నికర జాతీయోత్పత్తి.

స్థూల జాతీయోత్పత్తి నుండి తరుగుదలను తీసివేస్తే వచ్చే విలువను నికర జాతీయోత్పత్తి అంటారు.

$$NNP = GNP - D$$ D = Depreciation (తరుగుదల)

$$GNP = NNP + D$$

$$GNP - NNP = D$$

నికర జాతీయోత్పత్తి = స్థూలజాతీయోత్పత్తి — తరుగుదల

స్థూల జాతీయోత్పత్తి = నికర జాతీయోత్పత్తి + తరుగుదల

స్థూల జాతీయోత్పత్తి − నికర జాతీయోత్పత్తి = తరుగుదల

( యంత్రాల తరుగుదల - D (స్థిరమూలధన వినియోగం) )

* స్థూల జాతీయోత్పత్తి , నికర జాతీయోత్పత్తుల మధ్య వ్యత్యాసం తరుగుదలకు సమానం.

* స్థూల జాతీయోత్పత్తి నుండి తరుగుదలను తీసివేస్తే నికర జాతీయోత్పత్తి తెలుస్తుంది.

* నికర జాతీయోత్పత్తికి తరుగుదలని కలిపితే స్థూల జాతీయోత్పత్తి తెలుస్తుంది.

* తరుగుదల అనగా మూలధన తరుగుదల (Capital Depreciation) అనగా యంత్రాలు యంత్ర పరికరాలు తరుగుదల అనగా స్థిరమూలధనం యొక్క వినియోగం (Consumption of fixed capital)

స్థూలపెట్టుబడి - తరుగుదల = నికరపెట్టుబడి

నికర పెట్టుబడి + తరుగుదల = స్థూలపెట్టుబడి

స్థూలపెట్టుబడి - నికరపెట్టుబడి = తరుగుదల.

| స్థూ.పె - త = ని.పె
| ని.పె + త = స్థూ.పె
| స్థూ.పె - ని.పె = తరుగు

స్థూల జాతీయోత్పత్తి - నికరజాతీయోత్పత్తి = స్థూలపెట్టుబడి - నికరపెట్టుబడి

* $GNP - NNP$ = స్థిరమూలధన వినియోగం

* స్థూలపెట్టుబడి - నికరపెట్టుబడి = స్థిరమూలధన వినియోగం (D)

$$NNP_{mp} = C + I + G + (X - m) + (R - P) - D$$

$$NNP_{FC} = C + I + G + (X - m) + (R - P) + Su - T_i - D$$

**NDP :-**

Net Domestic prodect (నికర దేశీయోత్పత్తి)

* స్థూల దేశీయోత్పత్తి నుండి తరుగుదలను తీసివేస్తే నికర దేశీయోత్పత్తి వస్తుంది

* నికర దేశీయోత్పత్తికి తరుగుదలను చేర్చితే స్థూలదేశీయోత్పత్తి తెలుస్తుంది.
స్థూల దేశీయోత్పత్తికి నికర దేశీయోత్పత్తికి మధ్యగల వ్యత్యాసమే తరుగుదల

$$NDP = GDP - D$$

$$GDP = NDP + D$$

$$GDP - NDP = D$$

$$NDP_{(MP)} = C + I + G + (X - M) - D$$

✓ $$NDP_{FC} = C + I + G + (X - M) + S_u - T_i - D.$$

* కలుపబడిన స్థూల విలువ నుండి (GVA) తరుగుదలను అనగా స్థిరమూలధనం యొక్క వినియోగాన్ని తీసివేస్తే కలుపబడిన నికర విలువ ( NVA) means net value added) తెలుస్తుంది.

కలుపబడిన నికర విలువ = కలుపబడిన స్థూలవిలువ - తరుగుదల

net valu adde - gross value added - Deprisiation

$$NVA = GVA - D$$

$$GVA = NVA + D$$

$$GVA - NVA = D$$

* సాధారణంగా GVA అనగా GDP

" NVA అనగా NDP

ఒక దేశంలో NVA లేదా NDP

ఒక రాష్ట్రంలో NVA లేదా NSDP
(Net State Domestic Product)

ఒక జిల్లాలో NVA లేదా NDDP
(Net District Domestic Product)

$$GDP - D = NDP$$

$$GNP - (R-P) - D = NDP$$

$$NNP - (R-P) = NDP$$

$$GNP_{mp} - D - (R-P) - (I_i - Su) = NDP_{FC}$$

**PI** personal income

వ్యష్టి ఆదాయం లేదా వ్యక్తిగత ఆదాయం.

ఒక సం॥ కాలంలో వ్యక్తుల పొందిన ఆదాయాన్ని మొత్తాన్ని వ్యష్టిఆదాయం లేదా వ్యక్తిగత ఆదాయం అంటారు. అనగా వ్యక్తుల చేతికి వచ్చిన ఆదాయాల మొత్తం.

వ్యష్టి ఆదాయం = సంపాదిత ఆదాయం + అసంపాదిత ఆదాయం

= ఆర్జిత ఆదాయం + అనార్జిత ఆదాయం.

= ఉత్పత్తిలో పాల్గొనడం వలన లభించేది + ఉత్పత్తిలో పాల్గొనకున్నా వ్యక్తులకు ఉచితంగా లభించేది.

వ్యష్టి ఆదాయం = ఉత్పత్తిలో పాల్గొనడంవలన వ్యక్తులకు లభించేది + బదిలీ చెల్లింపులు

* ప్రభుత్వం నుండి వ్యక్తులకు ఉచితంగా లభించే బదిలీ చెల్లింపులు.

Ex:-
- వృద్ధాప్య పింఛను
- పదవీ విరమణ పింఛన్లు
- వితంతుపింఛన్లు
- వికలాంగుల పింఛన్లు
- విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్
- నిరుద్యోగ భృతి
- * కర్మాగారాలు ఇచ్చే నష్టపరిహారం
- * ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రభుత్వాల సహాయం.

ఉత్పత్తిలో పాల్గొనడం వలన వ్యక్తులకు లభించే ఆదాయం

= జాతీయ ఆదాయం − సాంఘిక భద్రత వాటాలు −

పంచిపెట్టబడని లాభాలు (U)

వ్యష్టి ఆదాయం (PI) = జాతీయ ఆదాయం − SSCs − U + TP

$$PI = NI - SSCs - U + TP$$

SSCs = Social Security Contributions

U = Un Distributed profit

Tp = Transfer payments (బదిలీ చెల్లింపులు)

భవిష్యత్ భద్రత కొరకు ప్రజలు తమ ప్రస్తుత ఆర్జనలో మినహాయించుకునే భాగమే సాంఘిక భద్రత వాటాలు (SSCs)

- భవిష్యనిధి జమలు
- ప్రావిడెంట్ ఫండ్ కంట్రిబ్యూషన్స్
- బీమా ప్రీమియంలు

ఒక సంస్థ వాటాదారులు లాభం ప్రకటించినప్పటికీ జాతీయ ఆదాయం లెక్కలు తయారుచేసినాటికి అలా పంచనట్లయితే పంచిపెట్టబడని లాభాలు అంటారు.

జాతీయ ఆదాయంలో భాగంగా ఉండి వ్యష్టి ఆదాయంలో లేనివి = సాంఘిక భద్రత వాటాలు

పంచిపెట్టబడని లాభాలు

* జాతీయ ఆదాయంలో లేకుండా వ్యష్టి ఆదాయంలో ఉండేవి

బదిలీ చెల్లింపులు (TP)

$$PI = NNP_{FC} - SSCs - U + TP$$

* $PI = NNP_{FC}$ (∵ SSCs, U, TP లు లేనప్పుడు)

$PI = NNP_{FC} + TP$ (∵ SSCs, U లు లేనప్పుడు)

$PI = NNP_{FC} - SSCs + TP$ (∵ U లేనప్పుడు)

$PI = NNP_{FC} - SSCs + TP - U$.

**DPI :- Despogabul personal income**

* వ్యయార్హ ఆదాయం లేదా వ్యయార్హ వ్యష్టి ఆదాయం.
* వ్యక్తులు చేతికొచ్చిన ఆదాయం అంతా ఖర్చు చేసే అర్హత కలిగి ఉండదు. ఖర్చు చేసే అర్హత గల దాన్ని వ్యయార్హ ఆదాయం అంటారు.
* వ్యష్టి ఆదాయం నుండి వ్యష్టి పన్నులను తొలగిస్తే వ్యయార్హ ఆదాయం తెలుస్తుంది.
* వ్యష్టి పన్నులు అనగా ప్రభుత్వానికి వ్యక్తులు చెల్లించే ప్రత్యక్ష పన్నులు

  Ex:- వృత్తి పన్ను, సంపద పన్ను, Income tax

* వ్యయార్హ ఆదాయం = వ్యష్టి ఆదాయం − ప్రత్యక్ష/వ్యష్టి పన్నులు

$$DPI = PI - Td$$

Td = Taxes Direct

. ప్రత్యక్ష పన్నులు లేదా వ్యష్టి పన్నులు.

* PS (personal Savings) :-

ఒక సం॥ కాలంలో వ్యక్తులు చేసిన పొదుపుల మొత్తాన్ని వ్యష్టి పొదుపు అంటారు.

వ్యయార్హ ఆదాయం నుండి వినియోగాన్ని తీసివేస్తే వ్యష్టి పొదుపు తెలుస్తుంది.

వ్యష్టి పొదుపు = వ్యయార్హ ఆదాయం − వినియోగం

$$PS = DPI - C$$

$$\therefore PS + C = DPI$$

$$DPI = PS + C$$

వ్యయార్హ ఆదాయం = వ్యష్టి పొదుపు + వినియోగం.

PCI per capita income :- (తలసరి ఆదాయం)

ఒక దేశంలో ప్రజలు సంవత్సరిక సగటు ఆదాయాన్ని (వార్షిక) తలసరి ఆదాయం అంటారు.

తలసరి ఆదాయం = $\frac{\text{జాతీయ ఆదాయం}}{\text{జనాభా}}$

$$PCI = \frac{NI}{POP}$$

$$PCI = \frac{NNP_{FC}}{POP}$$

తలసరి స్థూల దేశీయోత్పత్తి (PCGDP) = $\frac{GDP}{POP}$

తలసరి స్థూల జాతీయోత్పత్తి (PCGNP) $= \dfrac{GNP}{Pop.}$

$$GDP_{mp} = C + I + G + (X - M)$$

$$GDP_{FC} = C + I + G + (X - M) + Su - Ti$$

$$GNP_{MP} = C + I + G + (X - M) + (R - P)$$

$$GNP_{FC} = C + I + G + (X - M) + (R - P) + Su - Ti$$

$$NNP_{mp} = C + I + G + (X - M) + (R - P) - D$$

$$NNP_{(FC)} = C + I + G + (X - M) + (R - P) + Su - Ti - D$$

$$NDP_{mp} = C + I + G + (X - M) - D$$

$$NDP_{FC} = C + I + G + (X - M) + Su - Ti - D$$

$$PI = NNP_{FC} - SSCs - U + TP$$

$$DPI = PI - Td$$

$$PS = DPI - C$$

$$PCI = \frac{NNP_{FC}}{Pop.}$$

జాతీయ ఆదాయ భావనలు:-

$$C + I + G + (X - M) = GDP_{mp}$$

$$C + I + G + (X - M) + (R - P) = GNP_{mp}$$

$$C + I + G + (X - M) + (R - P) - D = NNP_{mp}$$

$$- (T_i - S_u) = NNP_{FC}$$

$$- S_{ecs} - U + PTP = PI$$

$$- T_d = DPI$$

$$- C = PS.$$

$C + I + G + (X - M)$ = మార్కెట్ ధరలలో స్థూల దేశీయోత్పత్తి

మార్కెట్ ధరలలో స్థూలదేశీయోత్పత్తి + నికర విదేశీకారక ఆదాయం
= మార్కెట్ ధరలలో స్థూల జాతీయోత్పత్తి

మార్కెట్ ధరలలో స్థూల జాతీయోత్పత్తి − తరుగుదల = మార్కెట్ ధరలలో నికర జాతీయోత్పత్తి

మార్కెట్ ధరలలో నికర జాతీయోత్పత్తి − నికర పరోక్షపన్నులు
= కారకాల ధరలలో నికరజాతీయోత్పత్తి

* కారకాల ధరలలో నికరజాతీయోత్పత్తి − సాంఘిక భద్రత విరాళాలు − పంచబడని లాభాలు + బదిలీ చెల్లింపులు
= వ్యష్టి ఆదాయం

వ్యష్టి ఆదాయం − ప్రత్యక్షపన్నులు = వ్యయార్హ ఆదాయం

* వ్యయార్హ ఆదాయం − వినియోగం = వ్యష్టి పొదుపు.

$C + I + G + (X - M)$ | $+ (R - P)$ | $- D$ | $- (T_i - S_u)$ | $- SS_{C} - U + T_p$ | $- T_d$ | $- C$

- $C + I + G + (X - M)$ ⟹ $GDP_{mp}$
- $+ (R - P)$ ⟹ $GNP_{mp}$
- $- D$ ⟹ $NNP_{mp}$
- $- (T_i - S_u)$ ⟹ $NNP_{FC}$
- $- SS_C - U + T_p$ ⟹ PI
- $- T_d$ ⟹ DPI
- $- C$ ⟹ PS.

GSDP (Gross state domestic product): రాష్ట్ర స్థూల ఆదాయం (లే) రాష్ట్ర స్థూల ఉత్పత్తి.

ఒక రాష్ట్రంలో (ఒక రాష్ట్ర భౌగోళిక సరిహద్దుల లోపల గా ఒక రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ లోపల) ఒక సం॥ కాలంలో ఉత్పత్తి చేయబడిన అంతిమ వస్తుసేవల మొత్తం విలువనే GSDP అంటారు. రాష్ట్ర స్థూల ఆదాయ గణనలో భావనాపరంగా రెండు రకాలుగా లెక్కించవచ్చు.

1) ఉత్పత్తించే ఆదాయం (income originating)

2. సిద్ధించే ఆదాయం. (~~ఉత్పత్తించే ఆదాయం~~

ఉద్భవించే ఆదాయం :-

రాష్ట్ర భౌగోళిక సరిహద్దుల లోపల జరిగే ఉత్పత్తి విలువ మాత్రమే తెలియచేయాన్ని ఉద్భవించే ఆదాయం అంటారు. అనగా రాష్ట్రం లోపల సృష్టించబడే ఆదాయం.

ఒక రాష్ట్ర ప్రజలు ఇతర రాష్ట్రాలలో, ఇతర దేశాలలో సంపాదించే ఆదాయం ఇందులో తెలియచేయబడదు. ఇటువంటి వలసాంత సమాచార రాష్ట్రంలో దొరకదు కనుక ప్రస్తుతం రాష్ట్ర స్థూల ఆదాయాన్ని Income originating (ఉద్భవించే ఆదాయం) పద్ధతిలోనే తెలుపుతున్నారు.

సిద్ధించే ఆదాయం :-

రాష్ట్ర భౌగోళిక సరిహద్దులతో సంబంధం లేకుండా ఒక రాష్ట్ర నివాసితులు ఆ రాష్ట్రంలో గాని ఇతర రాష్ట్రాలలో గాని ఇతర దేశాలలో గాని చేసే వస్తుసేవల ఉత్పత్తి విలువను అంతటిని తెలిపితే దానిని సిద్ధించే ఆదాయం అంటారు. అనగా రాష్ట్రనివాసితులు ఆ రాష్ట్రంలో గాని ఇతర రాష్ట్రాలు నుండి గాని ఇతర దేశాలు నుండి గాని లభించే ఆదాయాల మొత్తమే సిద్ధించే ఆదాయం.

దేశస్థాయిలో ఉద్భవించే ఆదాయం అనగా GDP.
సిద్ధించే ఆదాయం అనగా = GNP
రాష్ట్రస్థాయిలో ఉద్భవించే ఆదాయం అనగా = GSDP
సిద్ధించే ఆదాయం తెలియపరచబడుటలేదు.
GSDP నుండి తరుగుదలను తీసివేస్తే NSDP తెలుస్తుంది.

NSDP = Net State Domestic Product

రాష్ట్ర నికర ఆదాయం (లేదా) రాష్ట్ర నికర ఉత్పత్తి.

$$NSDP = GSDP - D$$

రాష్ట్ర నికర ఆదాయం = రాష్ట్ర స్థూల ఆదాయం − తరుగుదల.

రాష్ట్ర స్థాయిలో GVA అనగా = GSDP.

రాష్ట్ర స్థాయిలో NVA అనగా = NSDP.

GSDP, NSDP లను లెక్కించినప్పుడు భారత్‌లో ఒక రాష్ట్రంలోని వారు రాష్ట్రం బయట సంపాదించిన ఆదాయం, లేదా రాష్ట్రం బయట చేసిన వస్తు సేవల ఉత్పత్తి విలువ పరిగణించబడం లేదు.

రాష్ట్రంలో తలసరి ఆదాయం = $\dfrac{\text{రాష్ట్ర నికర ఆదాయం}}{\text{రాష్ట్ర ఆదాయం}}$

$$= \frac{NSDP}{\text{రాష్ట్ర జనాభా}} = \frac{NVA}{\text{రాష్ట్ర జనాభా}}$$

ఒక జిల్లాలో ఒక సంవత్సర కాలంలో ఉత్పత్తి చేయబడిన అంతిమ వస్తు సేవల మొత్తం విలువను (GDDP) Gross District Domestic product (జిల్లా స్థూల ఆదాయం / జిల్లా స్థూల ఉత్పత్తి) అంటారు.

GDDP నుండి తరుగుదలను తీసివేస్తే NDDP (Net District Domestic product) తెలుస్తుంది.

$$NDDP = GDDP - D$$

జాతీయ ఆదాయాన్ని లెక్కించునప్పుడు పరిగణింపబడనవి :-

* మాధ్యమిక వస్తువుల విలువ
* ఉత్పాదక వస్తువుల విలువ
* గాలివాటు లాభాలు . (Ex లాటరీలు, బహుమతులు, గుర్రప్పందేలు, గ్యాంబ్లింగ్ etc...)
* విశ్రాంతి సమయం విలువ.
* గృహిణి సేవలు విలువ.
* ఉచిత సేవల విలువ ( తల్లిసేవ, స్వచ్ఛంద సంస్థలసేవ, సన్యాసులసేవ)
* నల్ల ద్రవ్యం (Black money).
* Second hand వస్తువుల విలువ
* పాతయంత్రాల కొనుగోలు.
* విదేశాల నుండి వచ్చే గ్రాంట్లు మరియు విరాళాలు, బహుమతులువిలువ ( ఏకపక్ష బదిలీలు)
* చట్టవ్యతిరేక కార్యకలాపాల విలువ ( దొంగతనాలు, దోపిడీలు, జూదం, హత్యలు)
* బాండ్లు, సెక్యూరిటీలు, డిబెంచర్లు, షేర్లు అమ్మకం మొదలగువాటి ద్వారా వచ్చే నిధులు (financial transactions)
* తరుగుదల ( నికర ఆదాయాన్ని లెక్కించునప్పుడు తరుగుదలను తీసివేస్తారు )
* పెన్షన్లు, స్కాలర్‌షిప్పులు నష్టపరిహారాలు, భృతులు, సహాయాలు .... బదిలీచెల్లింపులు ( బదిలీచెల్లింపులను వ్యష్టిఆదాయంలో లెక్కిస్తారు.

జాతీయ ఆదాయాన్ని లెక్కించేటప్పుడు పరిగణనలోకి తీసుకునేవి :-

* అంతిమ వస్తుసేవల విలువ
* ఇన్వెంటరీల విలువ
* సొంత వినియోగం

* వివిధ వస్తువుల విలువ జమ (value added)
* నూతన నిర్మాణాల విలువ
* నూతన యంత్రాలు విలువ.
* సెకండ్ హ్యాండ్ వస్తువులు అమ్మే ఏజెంట్ కమీషన్)
* లాటరీ టికెట్ అమ్మే ఏజెంట్ కమీషన్.
* షేర్లు, బాండ్లు, డిబెంచర్లు సెక్యూరిటీలు అమ్మే బ్రోకర్ల కమీషన్.
* ఉద్యోగుల జీతాలు భత్యాలు బోనస్‌లు, ఇన్సెంటివ్.
* ఆస్తులపై వచ్చే ఆదాయం.
* శ్రమ ప్రతిఫలం.
* వేతనాలు, బాడుగలు, వడ్డీలు, లాభాలు, డివిడెండ్లు.
* మిశ్రమ ఆదాయం.
* జడ్జీలు, mp, mLA, రాష్ట్రపతి, గవర్నర్‌లు, రక్షణాధికారులు, కళాకారులు
క్రీడాకారులు మొదలగు వారి జీతాలు భత్యాలు రిమ్యూనరేషన్‌లు.
* ఒక వ్యవస్థాపకుడు ఉత్పత్తికోసం సొంతంగాని ఉపయోగించిన ఉత్పత్తి
కారకులకు చెల్లించవలసిన ప్రతిఫలాలు (అప్రకటిత వ్యయాలు)
implicit cost / imputed value)

జాతీయ ఆదాయం అంచనాల ప్రాధాన్యత:-
* దేశంలో ఆర్థిక స్థితిగతులను తెలుసుకోవడం
* జాతీయ విధానాల రూపకల్పన
* అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన
* వృద్ధి రేటును అంచనా వేయుట
* ప్రజల జీవన ప్రమాణస్థాయిని తెలుసుకోవడం
* ఆర్థిక సంక్షేమాన్ని అంచనా వేయడం.

ఆదాయ అసమానతలను తెలుసుకోవడం

ఆర్థిక వ్యవస్థలలో వివిధ రంగాల పాత్రను తెలుసుకోవడం.

వివిధ దేశాల వివిధ రాష్ట్రాల అభివృద్ధిని పోల్చడం.

* సాధారణంగా జాతీయ ఆదాయం అనగా $GDP_{mp}$.

ఆర్థిక పరిభాషలో జాతీయ ఆదాయం అనగా $NNP_{FC}$.

జాతీయ ఆదాయం అనగా $NNP_{FC}$

ప్రదేశం దృష్ట్యా జాతీయ ఆదాయం అనగా = GDP

పౌరుల దృష్ట్యా జాతీయ ఆదాయం అనగా = GNP

తలసరి ఆదాయాన్ని లెక్కించినప్పుడు జాతీయ ఆదాయంగా $NNP_{FC}$

నడుస్తున్న ఆర్థిక సంవత్సరంలో జాతీయ ఆదాయం అనగా $GDP_{mp}$ ప్రస్తుత ధరలలో [illegible]

ఒక ఆర్థిక సంవత్సరం పూర్తయిన తరువాత ఆ సంవత్సరపు వృద్ధిరేటును లెక్కించుటకు జాతీయ ఆదాయంగా $GDP_{FC}$ స్థిర ధరలలో తీసుకునేవారు.

ప్రస్తుతం $GDP_{mp}$ స్థిర ధరలలో తీసుకుంటున్నారు.

* గత దశాబ్దాలలో జాతీయ ఆదాయాన్ని లెక్కించడానికి $NNP_{FC}$ స్థిర ధరలలో తీసుకునేవారు.

* ప్రస్తుతం $NNP_{mp}$ స్థిరధరలలో తీసుకుంటున్నారు.

* సాధారణంగా రాష్ట్ర ఆదాయం అనగా GSDP.

ఆర్థిక పరిభాషలో రాష్ట్ర ఆదాయం అనగా NSDP.

భారత్‌లో జాతీయ ఆదాయం - అంచనాలు :-

భారత్‌లో జాతీయ ఆదాయాన్ని మొట్టమొదట లెక్కించినది "దాదాభాయి నౌరోజీ" 1868 లో (1867 నుండి 1870 మధ్య లెక్కలు)

అప్పటి భారత జాతీయ ఆదాయం 340 కోట్లు.

" " జనాభా = 17 కోట్లు

తలసరి ఆదాయం = 20 రు 10 అణాలు.

* స్వాతంత్ర్యం కంటే ముందు అనేకమంది వ్యక్తిగతంగా జాతీయ ఆదాయ అంచనాలను రూపొందించారు. అందులో ముఖ్యులు -

1899 లో విలియం డిగ్బీ

1911, 1922, 1931 లలో ఫిండ్లే షిర్రాస్

1931 నుండి 1942 వరకు R.C దేశాయ్

1925-29 వరకు 1931-32 లో డా. V.K.R.V రావు

** భారత్‌లో జాతీయ ఆదాయాన్ని మొట్టమొదట శాస్త్రీయ పద్ధతిలో లెక్కించినది. 1931-32 లో "డా V.K.R.V రావు".
ఇతడు దేశ ఆర్థిక వ్యవస్థను, వ్యవసాయరంగం, కార్పొరేటు రంగంగా విభజించి శాస్త్రీయ పద్ధతిలో జాతీయ ఆదాయాన్ని లెక్కించాడు.

* ఇతని అంచనా ప్రకారం 1931-32 లో భారత జాతీయ ఆదాయం = 1680 కోట్లు

తలసరి ఆదాయం = 62 రూ||

*- స్వాతంత్ర్యం అనంతరం జాతీయ ఆదాయాన్ని లెక్కించుటకు 1949 Aug 4 న "జాతీయ ఆదాయ అంచనాల సంఘం" (National income estimate Committe) ను నియమించారు. దీనిలో చైర్మన్ 'P.C మహలనోబిస్'

సభ్యులు డా V.K.RV రావు,

డా D.K. గాడ్గిల్.

జాతీయ ఆదాయ అంచనాల సంఘం 1948-49, 1949-50, 1950-51 సం॥ అంచనాలను రూపొందించి 1951లో తన తొలి నివేదికను 1954లో తుది నివేదికను సమర్పించింది.

* జాతీయ ఆదాయాన్ని శాస్త్రీయ ప్రాతిపదికన అంచనా వేయుటకు ఒక ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేయాలని 1951లో ప్రతిపాదించి 1954లో ఢిల్లీ ప్రధాన కేంద్రంగా "CSO" (Central Statical Organisation) కేంద్ర గణాంక సంస్థ) ను స్థాపించారు. ఇది మినిస్ట్రీ ఆఫ్ స్టాటిస్టిక్స్ అండ్ Programme Implumentation శాఖ ఆధ్వర్యంలో (గణాంక శాఖ) పనిచేస్తుంది.

* 1950-51 నుండి ఇప్పటివరకు జాతీయ ఆదాయపు అంచనాలను CSO రూపొందిస్తుంది.

* 2006 లో CSO నుండి NSSO లను కలిపి NSO (National Stastical Organization) జాతీయ గణాంక సంస్థ) ను ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. కాని ఇది ఇంకా పని ప్రారంభించలేదు.

* ప్రస్తుతం భారత్‌లో జాతీయ ఆదాయాన్ని లెక్కిస్తున్నది "CSO".

* CSO ప్రతి ఆర్థికసంవత్సరం "National accounts statics" అనే పేరుతో జాతీయ ఆదాయపు అంచనాలను తయారుచేసి ప్రకటిస్తుంది.

* ఒక సంవత్సరపు జాతీయ ఆదాయాన్ని లెక్కించినప్పుడు రెండు ధరలలో లెక్కిస్తారు.

1. ప్రస్తుత ధరలలో జాతీయ ఆదాయం (National income at current prices లేదా నామమాత్రపు జాతీయ ఆదాయం) Naminal national income
2. స్థిర ధరలలో జాతీయ ఆదాయం లేదా వాస్తవ జాతీయ ఆదాయం

(National income at constant policy/ వాస్తవ జాతీయ ఆదాయం / నిజజాతీయ ఆదాయం.

* ఒక సంవత్సరపు జాతీయ ఆదాయాన్ని ఆ సంవత్సరపు ధరలలోనే లెక్కిస్తే దానిని "ప్రస్తుత ధరలలో జాతీయ ఆదాయం" అంటారు.

* ఒక సంవత్సరపు జాతీయ ఆదాయాన్ని పాతధరలలో అనగా ఆధార సంవత్సర ధరలలో అనగా "Base year" ధరలలో లెక్కిస్తే దానిని స్థిర ధరలలో జాతీయ ఆదాయం లేదా "వాస్తవ జాతీయ ఆదాయం" అంటారు.

* స్థిర ధరలలో జాతీయ ఆదాయాన్ని లెక్కించుటకు ఉపయోగపడు కేంద్రగణాంక సంస్థ (CSO) ఆధార సంవత్సరాన్ని (Base year) ప్రకటిస్తుంది.

* ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ప్రకృతి పరంగా ఎలాంటి ఒడిదొడుకులు లేకుండా ఉత్పత్తి సాఫీగా జరిగిన ఒకానొక సంవత్సరాన్ని అది గడిచిన తరువాత Base year గా ప్రకటిస్తారు.

* భారత్‌లో మొట్టమొదటి Base year 1948 - 49 (జాతీయ ఆదాయ అంచనాల సంఘం ప్రకటించింది)

అనంతరం 1960 - 61 (CSO ప్రకటించిన మొదటి Base year)

1970 - 71

1980 - 81

1993 - 94 — స్వాతంత్ర్యం అనంతరం ఈ Base year 7th ది.

1999 - 2000

2004 - 05

2011 - 12 "(7 వది)"

జాతీయ ఆదాయ అంచనాలు and గణాంకాలపై నియమించబడిన "K సుందరం కమిటీ" సిఫారసుమేరకు 2015 జనవరిలో "2011-12" సంవత్సరాన్ని Base year గా ప్రకటించారు.

వృద్ధి రేటును తెలియుటకు $GDP_{FC}$ స్థిర ధరలకు బదులుగా $GDP_{mp}$ స్థిర ధరలను పరిగణించాలని గత దశాబ్దాల జాతీయ ఆదాయాన్ని పొందుటకు $NNP_{FC}$ స్థిర ధరలకు బదులుగా $NNP_{mp}$ స్థిర ధరలను పరిగణించాలని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణయించారు.

* ప్రస్తుతం భారత్‌లో జాతీయ ఆదాయపు అంచనాలకు Base year "2011 - 12."

* స్వాతంత్ర్యం నుండి ఇప్పటివరకు భారత్‌లో జాతీయ ఆదాయపు అంచనాలు 3 శ్రేణుల్లో తయారు చేయబడ్డాయి.

అవి 1. సాంప్రదాయ శ్రేణి (Conventional series) 13
2. సవరించిన శ్రేణి (Revised series)
3. నవ్య లేదా కొత్త శ్రేణి (New " )

* 1948-49 నుండి 1964-65 వరకు 1948-49 సంవత్సరాన్ని Base year గా భావించి ఆర్థిక వ్యవస్థను (13) విభాగాలుగా విభజించి సాంప్రదాయ శ్రేణుల్లో జాతీయ ఆదాయపు అంచనాలను రూపొందించారు.

* 1960-61 నుండి 1980-81 వరకు ఆర్థిక వ్యవస్థను 15 విభాగాలుగా చేసి సవరించిన శ్రేణుల్లో ~~1970~~ 1960-61 ని, 1970-71 ని Base year గా భావించి జాతీయ ఆదాయపు అంచనాలను తయారుచేశారు.

* 1980-81 నుండి జాతీయ ఆదాయపు అంచనాలను కొత్త లేదా నవ్య శ్రేణుల్లో తయారుచేస్తున్నారు.

నవ్య శ్రేణిలో ఆర్థిక వ్యవస్థను 13 విభాగాలుగా విభజించి (GNP దృష్ట్యా 14 విభాగాలు) అంచనాలను రూపొందిస్తున్నారు

* కొత్త శ్రేణులలో 1980-81, 1993-94, 1999-00, 2004-05, 2011-12 లను బేస్ year గా ప్రారంభించారు.

* ప్రస్తుతం New Series Base year "2011-12."

New Series లో ఆర్థిక వ్యవస్థను 3 రంగాలుగా విభజించారు.

1. ప్రాథమిక రంగం (primary sector)
2. ద్వితీయ రంగం లేదా గౌణ రంగం (Secondary sector)
3. తృతీయ రంగం (Tersiary sector)

* ప్రాథమిక రంగాన్ని వ్యవసాయ రంగంగా పిలుస్తారు.
* ద్వితీయ రంగాన్ని పారిశ్రామిక రంగంగా పిలుస్తారు.
* తృతీయ రంగాన్ని సేవారంగం అంటారు.

* 1. ప్రాథమిక రంగం
    1. వ్యవసాయం (Crops or Agriculture (Agriculture and Hearty culture)
    2. అటవీ ఉత్పత్తులు (forestry and logging) } వ్యవసాయ రంగం
    3. మత్స్య పరిశ్రమ (fishing)
    4. గనులు మరియు త్రవ్వకాలు (mines and quaries)

  2. ద్వితీయ రంగం
    5. ఉత్పత్తులు (manfacturing) (5.1 Rigestered. 5.2 Un registered)
    6. నిర్మాణాలు (constructions)
    7. విద్యుత్ గ్యాస్ నీటిసరఫరా (electracity, gas water suply) } పారిశ్రామిక రంగం

  3. తృతీయ రంగం (లేదా) సేవారంగం
    8. రవాణా, నిలువ, సమాచారం (Transport storage Communications)
       - 8.1 రైల్వేలు
       - 8.2 రైల్వేలు కాకుండా ఇతర రవాణా నిలువ (Transport by other means, storage)
       - 8.3 సమాచారం (Communication)

9. వర్తకం హోటళ్లు, రెస్టారెంట్స్
(Trade Hotels and restaurants)

10. బ్యాంకింగ్ and insurance

11. Real estate, and గృహసంబంధ వ్యాపారం.
(Real Estate Dwelling business Services).

12. ప్రభుత్వ పాలన and రక్షణ.
(public Administration and Defence)
13. other Services (ఇతర సేవలు.

} సామూహిక వ్యక్తిగత సేవలు

(GNP కృత్యు 4వ రంగం. 14 వ విభాగం - విదేశీ రంగం.)

* ప్రాథమిక రంగంలో ఉండే వ్యవసాయ రంగంలో తేనిది - గనులు మరియు త్రవ్వకాలు.

* పారిశ్రామిక రంగంలో ఉండి ద్వితీయరంగంలో తేనిది - గనులు మరియు త్రవ్వ

* పై వాటిలో 1 నుండి 6 వరకు (5.2 తప్ప) ఉత్పత్తి పద్ధతిని
7 నుండి 14 వరకు మరియు 5.2 ను ఆదాయ పద్ధతిని ఉపయోగించి
భారత్ లో జాతీయ ఆదాయన్ని లెక్కిస్తారు.

* 6వ విభాగం అయిన నిర్మాణ రంగంలో గ్రామీణ ప్రాంతాలు
నిర్మాణాలను లెక్కించుటకు అందుకు కోనమైన వ్యయాన్ని పరిగణన
లోనికి తీసుకుంటున్నారు.

* అనగా గ్రామీణ ప్రాంతాల నిర్మాణాల విషయంలో జాతీయ
ఆదాయాన్ని లెక్కించేటప్పుడు "వ్యయపద్ధతిని" ఉపయోగిస్తున్నారు.

* భారత్ లో జాతీయ ఆదాయాన్ని లెక్కించేటప్పుడు ఉపయోగించే
పద్ధతులు
1. ఉత్పత్తి పద్ధతి
2. ఆదాయ పద్ధతి
3. వ్యయ పద్ధతి

* భారత్‌లో జాతీయ ఆదాయాన్ని తెలియుటకు ప్రధానంగా ఉపయోగించే పద్ధతి 1. ఉత్పత్తి పద్ధతి 2. ఆదాయపద్ధతి

* పాక్షికంగా వ్యయపద్ధతిని కూడా ఉపయోగిస్తున్నారు.

<u>జాతీయ ఆదాయ గణాంకాలు</u> :-

* world bank అంచనాల ప్రకారం భారత జాతీయ ఆదాయం 2007 April 5th నాటికి = 1.01 ట్రిలియన్ డాలర్లు (1,010 బిలియన్లు) గా ఉండి ప్రపంచంలో అత్యధిక జాతీయ ఆదాయం గల దేశాలలో అనగా అతిపెద్ద ఆర్థికవ్యవస్థలలో <u>12</u> వ స్థానాన్ని ఆక్రమించింది.

1. USA (12.46 ట్రిలియన్ డాలర్లు)
2. Japan
3. Jarmany
4. chaina
5. UK
6. France
7. Italy
8. Spain
9. Kanada
10. Brejile
11. Russia
12. India

world bank అంచనా ప్రకారం 2010 చివరి నాటికి ప్రపంచ అత్యధిక జాతీయ ఆదాయం గల దేశాలలో "<u>1.78 T.D</u>" జాతీయ ఆదాయంతో <u>9 వ</u> స్థానాన్ని పొందింది.

(1. USA 2nd chaina)

* 2011 చివరినాటికి భారత్ 10వ స్థానానికి పడిపోయింది.
* 2012 చివరినాటికి భారత్ 1.86 TD జాతీయ ఆదాయంతో 10వ స్థానానికి చేరి ఉంది. (1. USA = 16.2 TD)
  2. chaina = 8.2 TD)
  తేడాలు = 0.004 TD (అతి తక్కువ జాతీయ ఆదాయం)

* 2013 చివరినాటికి భారత్ 1.88 TD జాతీయ ఆదాయంతో ప్రపంచంలో ఉత్తమ జాతీయ ఆదాయం గల దేశాలలో 10వ స్థానంలో వెల్లడి. (1st USA = 16.77 TD)
  2nd chaina = 9.24 TD) ✓
  తేడాలు = 0.0037 (అతి తక్కువ Lost)

* 2014 చివరినాటికి world bank అంచనాలు ప్రకారం ప్రపంచంలో ఉత్తమ జాతీయం గల దేశాలలో భారత్ 9వ స్థానాకి చేరింది.

1st USA = 17.4 TD
2nd chain = 10.36 TD
3rd Japan – 4.60 TD
4th Jermany – 3.85 TD
5th U.K. – 2.94 TD
6th France – 2.83 TD
7th Brezil – 2.35 TD
8th Italy – 2.14 TD
9th India = 2.06 TD
10th Russia = 1.86 TD
11th canada = 1.79 TD

చివరిస్థానం (189 దేశాలు) తువాలు = 0.0036 TD

* world bank అంచనాల ప్రకారం 2020 నాటికి ఆర్థిక వ్యవస్థలు
Ist, USA 2nd, chaina 3rd. Japan 4th. Rushya 5th india.

* IMF అంచనా ప్రకారం 2013 నాటికి ఆర్థిక వ్యవస్థల (GDP ప్రకారం) PPP (Purchasing power parity) లో పోల్చగా మొత్తం 182 దేశాలలో భారత్ "3 వ" స్థానంలో కలదు.

1. USA — 16.8 T. PPP డా.
2. చైనా — 13.4 ట్రి. PPP డా.
3. ఇండియా — 5.07 ట్రి. PPP డా
4 జపాన్ - 4.7 ట్రి PPP డా.
5th జర్మనీ - 3.2 ట్రి PPP డా.

lost (182) తువాలు = 0.0039 ట్రి. PPP. డా)

* IMF అంచనా ప్రకారం 2014 నాటికి ఆర్థిక వ్యవస్థల PPP డాలర్లలో పరిగణించగా 188 దేశాలలో

1st చైనా = 17.6 Trillion PPP Dollar
2nd USA = 17.42 " " "
3rd ఇండియా = 7.38 " " "
4th Japan = 4.75 " " "
5th జర్మనీ = 3.72 " " "

చివర స్థానం (188) తువాలు = 0.004 TPPD

భారత్‌లో జాతీయ ఆదాయ గణాంకాలు — CSO అంచనాల ప్రకారం

(2015 – 16) ఆర్థిక సర్వే అనుసరించి

* భారత $NNP_{mp}$ ( స్థిరధరలలో) 2011-12)

1950 – 51 = 2.70 లక్షల కోట్లు ( ప్రస్తుతధరలలో 9829 కోట్లు

2011 – 12 = 77.42 ల.కో. ( ప్రస్తుతధరలో 77.42 ల.కో)

2015 – 16AE = 99.34 ల.కో. ( ప్రస్తుతధరలో 119.62 లక్షల కో)

* భారత్‌లో $GDP_{mp}$ స్థిరధరలలో

2011 – 12 – 87.36 ల.కో

$2012 - 13_{SRE}$ – 92.27 ల.కో.

2013 – 14SRE – 98.39 లక్షల

$2014 - 15_{FRE}$ = 105.52 ల.కో

2015 – 16AE = 113.51 ల.కో

* భారత్‌లో జాతీయ ఆదాయ వృద్ధి ధోరణులు :-

* బ్రిటిష్ పాలనా కాలంలో భారత్‌లో జాతీయ ఆదాయ వృద్ధి రేటు = 1.2% మాత్రమే. తలసరి ఆదాయ వృద్ధి రేటు 0.5% కన్నా తక్కువ.

* స్వాతంత్ర్య అనంతరం జాతీయ ఆదాయ వృద్ధి

| దశాబ్దం | జాతీయ ఆదాయ వృద్ధి రేటు | తలసరి ఆదాయ వృద్ధి రేటు |
|---|---|---|
| 1950లో | 3.8% | 1.8% |
| 1960లో | 3.5% | 1.2% |
| 1970లో | 3.0% | 0.7% |
| 1980లో | 5.4% | 3.1% |
| 1990 | 5.5% | 3.5% |
| 2000-01 నుండి 2004-05 | 6.4% | 4.7% |
| 2004-05 - 2013-14 | 7.3% | 5.8% |

* స్వాతంత్ర్యం అనంతరం మొదటి 60 సం॥లలో (1951-2011) 4.7% 2.5%
* స్వాతంత్ర్యం అనంతరం మొదటి 30 సం॥లలో (1951-81) 3.4% 1.4%
* తరువాత 30 సంవత్సరాలలో (1981-2011) 5.9% 3.4%
* ఆర్థిక సంస్కరణల కాలంలో (1991-2011) 6.4% 4.8%
* 1980 ల ముందు భారత్‌లో జాతీయ ఆదాయ వృద్ధి రేటు 3%-3.5% మధ్యనే ఉండేది. అందుకే డా॥ రాజ్‌కృష్ణ అనే ఆర్థికవేత్త దీనిని "హిందూ వృద్ధి రేటు" అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించాడు.
* 1981 నుండి భారత్‌లో జనాభా పెరుగుతున్నప్పటికీ జనాభా పెరిగే వేగం తగ్గడం వలన తలసరి ఆదాయ వృద్ధి రేటు పెరుగుతోంది.

జాతీయ ఆదాయ వృద్ధిరేటు - తలసరి ఆదాయ వృద్ధిరేటు మధ్య వ్యత్యాసం తగ్గుతుంది

ఇటీవల సం॥లలో భారత్‌లో జాతీయ ఆదాయ వృద్ధిరేటు (స్థిరధరలలో):-

2004 - 05 — 7.7%

2005 - 06 — 9.2%

2006 - 07 — 9.8%

* 2007 - 08 — 10.1%

* 2008 - 09 — 3.0%

2009 - 10 — 8.1%

* 2010 - 11 — 9.8%

Base year 2011 - 12 — 6.5%    స్థిరధరలలో 77.42లక్షల    27.42

2012 - 13 SRE — 5.6%

2013 - 14 SRE — 6.6%

2014 - 15 TSRE — 7.2%

2015 - 16 AE — 7.6% → 99.34లక్షల    119.62లక్షల

* భారత్‌లో స్వాతంత్ర్యం నుండి ఇప్పటి వరకు జాతీయ ఆదాయ వృద్ధి రేటు సాధించినవి

అధిక * 1. 2007 - 08 — 10.1%

2. 1988 - 89 — 9.8%
2010 - 11

3. 1970 - 76 — 9.6%

4. 2005 - 06 — 9.2%

5. 2006 - 07 — 9.1%.

* భారత్‌లో ప్రతికూల వృద్ధి రేటు 1979 - 80

* 1st 1979 - 80 = -5.9%

ద్వితీయ 2nd 1965 - 66 = -3.2%

3rd 1972 - 73 = -0.8%

4th 1957 - 58 = -0.7%

5th 1966 - 67 = -0.5%

6th 1991 - 92 = 0.4%

భారత్ లో ఇప్పటి వరకు ఋణాత్మక వృద్ధిరేట్లు పైన గల 5 సంవత్సరాలు.

ఇటీవల ప్రణాళికలలో భారత్ సాధించిన వృద్ధిరేట్లు

| | | | |
|---|---|---|---|
| 9th plan | — | 5.6 | 3.4% |
| 10th plan | — | 7.6% | 5.9% |
| * 11th plan | — | 7.8% | 6.0% |

ఇటీవల సంవత్సరాలలో భారత్‌లో రంగాల వారీ వృద్ధి రేటు (2011 - 12 స్థిర ధరలలో)

వ్యవసాయ రంగ వృద్ధిరేటు

| | | |
|---|---|---|
| 2012 - 13 | — | 1.2 |
| 2013 - 14 | — | 4.2% |
| 2014 - 15 | — | -0.2% |
| 2015 - 16 | — | 1.1% |

పారిశ్రామిక

2012 - 13 = 2.3%

2013 - 14 - 5%

2014 - 15 - 5.9%

2015 - 16 - 7.3%

ప్రారిశ్రామిక రంగంలో ప్రధానమైన ఉత్పత్తి రంగం వృద్ధి రేటు.

2012 - 13 = 6.2%

2013 - 14 = 5.6%

2014 - 15 = 5.5%

2015 - 16 = 9.5%

సేవారంగం వృద్ధిరేట్లు :-

2012 - 13 - 8.1%

2013 - 14 - 9.8%

2014 - 15 - 10.3%

2015 - 16 - 9.2%

భారత్‌లో తలసరి ఆదాయం స్థిర ధరలలో మరియు ప్రస్తుత ధరలలో

| | | | |
|---|---|---|---|
| * | 1950 - 51 | 7513రూ. | 274 రూ. |
| * | 2011 - 12 | 63460రూ. | 63460రూ. |
| | 2012 - 13 | 65664 | 71,050 రూ. |
| | 2013 - 14 | 68,867 | 79412రూ. |
| | 2014 - 15 | 72889 | 86879 రూ. |
| * | 2015 - 16 | 77431రూ. | 93231 రూ. |

భారత్‌లో తలసరి ఆదాయం అధికంగా గల రాష్ట్ర (2015-16 ఆర్థిక సర్వే ప్రకారం 2013-14 సం॥ కి comparisions at current prices).

1. గోవా (2,24,138రు)
2. సిక్కిం (1,76,491రు)
3. మహారాష్ట్ర (1,17,091 రు)

* 4th తెలంగాణా — 1,14,669రు
* 5th తమిళనాడు - 1,12,664
* 6th గుజరాత్ ~~1,60~~8 10683)
* 7th కేరళ 1,03,820
* 8th ఉత్తరాఖండ్ 1,03,716
* 9th పంజాబ్ 92,350
* 10th హిమాచల్ 92,300
* 11 కర్ణాటక 89,545
* 12 అరుణాచల్‌ప్రదేశ్ 85468
* ✓ 13th ఆంధ్రప్రదేశ్ 84,579 ✓

** తలసరి ఆదాయం తక్కువగా గల రాష్ట్రం.

| | | |
|---|---|---|
| బీహార్ | — | 31,199 |
| UP | — | 36250 |
| మణిపూర్ | — | 41,573 |

భారతలో తలసరి ఆదాయం అధికంగా గల కేంద్రపాలిత ప్రాంతం 2015 - 16

1. ఢిల్లీ — 2,12,219
2. చండీఘర్ — 1,56,951
3. పాండిచ్చేరి — 1,43,677

తలసరి ఆదాయం తక్కువగా గల కేంద్రపాలిత ప్రాంతం

1. అండమాన్ నికోబార్ — 1,07,418

* ఇటీవల సం॥ రాలలో భారతలో తలసరి ఆదాయ వృద్ధి రేటు (స్థిర ధరలలో)

| | | | |
|---|---|---|---|
| 2005 - 06 | 7.5% | | 9.2 |
| 2006 - 07 | 7.6% | | 9.1 |
| * 2007 - 08 | 8.6% | అత్యధికం | 10.1% |
| 2008 - 09 | 1.6% | | 3.0 |
| 2009 - 10 | 6.7% | | |
| 2010 - 11 | 8.3% | | |
| 2011 - 12 | 5.1% | | 6.5 |
| 2012 - 13 | 3.5% | ప్రస్తుత ధరలలో | 12.0% |
| 2013 - 14 | 4.9% | " | 11.8% |
| 2014 - 15 | 5.8% | " | 9.2% |
| 2015 - 16 | 6.2% | | 7.3% |

* భారత్‌లో తలసరి ఆదాయ వృద్ధిరేటు అత్యధికంగా సాధించినవి

1. 2007-08 — 8.6%
2. 2010-11 — 8.3%
3. 2006-07 — 7.6%
4. 1988-89, 2005-06 — 7.5%
5. 1975-76, 1999-2000 — 7.0%

* అతి తక్కువ తలసరి ఆదాయ వృద్ధిరేటు — జాతీయ ఆదాయ వృద్ధిరేటు

1979-80 — -8.2% — -5.9

**పొదుపు రేటు - పెట్టుబడి రేటు :- imp**

ఒక సంవత్సర కాలంలో దేశంలో జరిగిన మొత్తం పొదుపును ఆ సంవత్సరపు జాతీయఆదాయంలో (GDP లో) శాతంగా చెప్పడాన్ని ~~పెట్టుబడి~~ పొదుపురేటు అంటారు. GDS Gross domistic saving

ఒక సంవత్సర కాలంలో దేశంలో జరిగిన పెట్టుబడిని ఆ సంవత్సరపు ఆదాయంలో (GDP లో) శాతంగా చెప్పడాన్ని పెట్టుబడి రేటు మూలధన కల్పనరేటు లేదా స్థూల మూలధన కల్పనరేటు (GCF Gross capital formation) అంటారు.

* ఒక దేశంలో పొదుపురేటుకన్నా పెట్టుబడిరేటు తక్కువగా ఉంటే "ఉద్యమిత్వ లోపం" ఉందని అర్థం.

* ఒక దేశంలో పెట్టుబడి రేటుకన్నా పొదుపురేటు తక్కువగా ఉంటే దేశంలో పొదుపును సేకరించగల్గే సమర్థవంతమైన

సంస్థలు సంఖ్య తక్కువగా ఉందని విదేశీపెట్టుబడులు రావల్సి ఉన్నాయని అర్థం.

ప్రస్తుతం భారత్‌లో పొదుపురేటు కన్న పెట్టుబడి రేటు ఎక్కువగా ఉంది. స్వాతంత్ర్యం నాటికి భారత్‌లో పొదుపురేటు, పెట్టుబడిరేట్లు సుమారు 5% మాత్రమే

* అభివృద్ధి చెందుతున్న దేశాలలో పొదుపు, పెట్టుబడిరేట్లు 10-15% వరకు వుంటాయి.

* బాగా అభివృద్ధి చెందిన దేశాలలో పొదుపు పెట్టుబడి రేట్లు 40% వరకు ఉంటాయి.

* భారత్‌లో --

| సం॥ | పొ॥రేటు | పె॥రే |
|---|---|---|
| 2000 – 01 | 22.5% | 24% |
| 2005 – 06 | 33.4% | 34.3% |
| 2007 – 06 | 34.6% | 35.9% |
| 2007 – 08 | 36.8% | 38.0% |
| 2008 – 09 | 32.0% | 35.5% |
| 2009 – 10 | 33.7% | 36.3% |
| 2010 – 11 | 34.0% | 36.5% |
| 2011 – 12 | 34.6% | 39.6% |

| | | |
|---|---|---|
| 2012 – 13 | 33.8 % | 38.3 % |
| 2013 – 14 | 33.0% | 34.7% |
| * 2014 – 15 | 33.0% | 34.1% |

**భారత్‌లో పొదుపు చేస్తున్న వర్గాలు** = 3.

1. కుటుంబాలు (House holds)
2. సంస్థలు (firms)
3. ప్రభుత్వం (Govt)

భారత మొత్తం పొదుపులో అధికవాటా కుటుంబాలది (2/3 వంతు)

భారత్‌లో కుటుంబాల పొదుపురేటు

| | | | |
|---|---|---|---|
| 1990లలో | 17.7 % | 2013-14 | 20.9% |
| 2000లలో | 23.1 % | ✓ 2014-15 | 19.1% |

| | |
|---|---|
| 2000 – 01 | ~~21~~ 21.3 % |
| 2005 – 06 | 23.5% |
| 2006 – 07 | 23.2% |
| 2007 – 08 | 22.4 % |
| 2008 – 09 | 23.6% |
| ** 2009 – 10 | 25.2% (చారిత్రక గరిష్ఠం) |
| 2010 – 11 | 23.1 % |
| 2011 – 12 | 23.6 % |
| 2012 – 13 | 22.4% |

## GFCF (Gross fixed Capital formation):-

**స్థూల స్థిర మూలధన కల్పనరేటు :-**

ఒక సంవత్సర కాలంలో దేశంలో జరిగిన స్థిర మూలధనం విలువను ఆ సంవత్సర జాతీయ ఆదాయంలో (GDP లో) శాతాలుగా చెప్పడాన్ని స్థూల స్థిర మూలధన కల్పన రేటు అంటారు..

* ఒక ఆర్థిక వ్యవస్థయొక్క ఉత్పాదకత శక్తి ప్రత్యక్షంగా దాని GFCF పై ఆధారపడి వుంటుంది.

యంత్రాలు, యంత్రపరికరాలు, factory భవనాలు మొదలగు ఉత్పత్తిలో కొంతకాలం పాటు ఉపయోగపడే వాటికోసం చేసి పెట్టుబడిని ~~స్థూల~~ 'స్థిర మూలధనం' అంటారు.

* ముడిసరుకు, ఇంధనం, శ్రామికులు ఇచ్చే వేతనాలు లాంటివి ఉత్పత్తిలో ఒకసారి మాత్రమే ఉపయోగపడే వాటికోసం చేసే పెట్టుబడిని "చర మూలధనం" అంటారు.

* భారత్‌లో GF, CF :-

| | |
|---|---|
| 2000 – 2001 | 22.7 % |
| 2005 – 06 | 30.3 % |
| 2006 – 07 | 31.3 % |
| 2007 – 08 | 32.9 % |
| 2008 – 09 | 32.3 % |
| 2009 – 10 | 31.7 % |

| | |
|---|---|
| 2010 - 11 | 30.9% |
| ✓ 2011 - 12 | 34.3% |
| 2012 - 13 | 33.4% |
| 2013 - 14 | 31.6% |
| 2014 - 15 | 30.8% |
| * 2015 - 16 AE | 29.4% ✓ |

**భారత జాతీయ ఆదాయంలో వివిధ రంగాల వాటా :-**

ఒక దేశం వెనుకబడి ఉన్నప్పుడు జాతీయ ఆదాయంలో వ్యవసాయ రంగం వాటా అధికంగా ఉండి పారిశ్రామిక సేవారంగాల వాటాలు తక్కువగా ఉంటాయి. ఒకదేశ

ఒక దేశం అభివృద్ధి చెందుతున్నప్పుడు వ్యవసాయ రంగం వాటా తగ్గుతూ పారిశ్రామిక సేవారంగాల వాటా పెరుగుతూ ఉంటాయి. ఒక దేశం పూర్తిగా అభివృద్ధిని సాధించిన తరువాత సేవారంగం అధిక ప్రాధాన్యత" కలిగి ఉంటుంది.

**భారత GDP లో వివిధ రంగాల వాటాలు :-(2015-16 ఎ॥ Survey)**

| సం॥ | వ్య॥రం | పా॥రం | సేవా॥రం |
|---|---|---|---|
| * 1950-51 | 55.4% | 15.0% | 29.6% |
| 2011-12 | 18.5% | 32.5% | 49.0% |
| 2012 - 13 | 18.3% | 31.7% | 50.0% |
| 2013 - 14 | 18.3% | 30.8% | 50.9% |
| 2014 - 15 | 17.4 | 30.0 | 52.6% |

2015-16   17.0%   29.7%   53.3%.

స్వాతంత్ర్యం నుండి నేటికి భారత జాతీయ ఆదాయంలో వ్యవసాయ రంగం వాటా భారీగా తగ్గింది అనగా 2 వంతులు తగ్గింది అనగా 3వ వంతుకు పడిపోయింది.

అనగా $\frac{1}{3}$ వంతు అయింది.

స్వాతంత్ర్యం నుండి నేటికి పారిశ్రామిక రంగం వాటా పెరిగి రెట్టింపు అయింది.

స్వాతంత్ర్యం నుండి ఇప్పటి వరకు జాతీయ ఆదాయంలో సేవారంగం వాటా పెరుగుతూనే ఉంది.

* న్యూ సిరీస్ బేస్ ఇయర్ ప్రకారం సేవారంగం వాటా 2012-13లో 50% చేరి అనంతరం మించింది.

* ప్రస్తుతం భారత జాతీయ ఆదాయంలో అధికవాటా గల రంగం సేవారంగం.

* ప్రస్తుతం భారత జాతీయ ఆదాయంలో తక్కువ వాటా గల రంగం వ్యవసాయం. ఈ తక్కువే అంతర్జాతీయంగా అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే చాలా ఎక్కువ.

* భారత జాతీయ ఆదాయంలో అధిక వాటా గల వ్యవసాయరంగ విభాగం వ్యవసాయం.

తక్కువ వాటా గలది - మత్స్య పరిశ్రమ.

** భారత GDP లో అధికవాటా గల పారిశ్రామిక రంగ విభాగం ఉత్పత్తి

తక్కువ వాటా గల - విద్యుత్ గ్యాస్ నీటిసరఫరా.

* భారత GDP లో అధిక వాటా గల సేవారంగ విభాగం

Real estate and Dwelling business service

* తర్వాత వాటా గలది - Banking and Insurance.

* భారత జాతీయ ఆదాయంలో :-

| | | |
|---|---|---|
| 1950-51 లో | ప్రభుత్వరంగం వాటా 8%. | ప్రైవేటు రంగం వాటా 92%. |
| 1993-94 → | 26% | 74% |
| 2010-11 | 20% | 80% |

* భారత జాతీయ ఆదాయంలో :-

| | | |
|---|---|---|
| 1970-71 | గ్రామీణ 62% | పట్టణ 38% |
| 2000-01 | 52% | 48% |
| 2010-11 | 47% | 53% |

* భారత జాతీయ ఆదాయంలో :-

| | | |
|---|---|---|
| 1980-81 | సంఘటితరంగం | అసంఘటితరంగం |
| 1980-81 | 30% | 70% |
| 2010-11 | 44% | 56% |

# ఆంధ్రప్రదేశ్ GSDP అంచనాలు :-

* ఆంధ్రప్రదేశ్‌లో GSDP ని గణించేది DES (Directorate of economics and Stastics) (ఆర్థిక గణాంక సంచాలక సంస్థ) 1971 స్థాపన
Head quarter - Hyderabad.

* DES వారు రాష్ట్రస్థూల ఆదాయగణనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 రంగాలుగా, 9 ప్రధాన విభాగాలుగా 17 ఉపవిభాగాలుగా విభజించి లెక్కిస్తున్నారు.

1. ప్రా. రం : (1) వ్యవసాయరంగం. ~~HTA~~. ~~వ్యవసాయం~~

   1.1A వ్యవసాయం (crops and heedy culture)

   1.1B పశుసంపద (animal husbandary live stock)

   1.2 అటవీ ఉత్పత్తులు (forestry and loging)

   1.3 మత్స్య పరిశ్రమ fishing and Aquacture

   (2) గనులు మరియు త్రవ్వకాలు

2. ద్వితీయరంగం :- 3. ఉత్పత్తులు

   3.1 Rigestered 3.2 unregistered.

   4. విద్యుత్ గ్యాస్ నీటి సరఫరా

   5. నిర్మాణాలు Constructions (1)

3. తృతీయరంగం :- 6. వర్తకం, హోటళ్ళు, రెస్టారెంట్లు (Trade repair services, hotels and restaurents)

   7. రవాణా, నిల్వ సమాచారం

   7.1 రైల్వే

   7.2 రైల్వే కాకుండా ఇతర రవాణా

   7.3 కమ్యూనికేషన్స్, and broadcasting services

8.1 ఫైనాన్స్, ఇన్సూరెన్స్, రియల్ ఎస్టేట్ డ్వెల్లింగ్ ప్రొఫెషనల్ సర్వీసెస్.

8.1 - బ్యాంకింగ్ అండ్ ఇన్స్యూరెన్స్

8.2 - రియల్ ఎస్టేట్స్ ownership Dwelling servises and profission Services.

9. community Social and personal services

9.1 public Administation.

9.2 other Services.

* పై వాటిలో 1 - 3 వరకు ఉత్పత్తి పద్ధతిని 4, 6, 7, 8, 9 లలో ఆదాయ పద్ధతిని 5 వ దానిలో వ్యయపద్ధతిని ఉపయోగించి రాష్ట్ర స్థూల ఆదాయన్ని తెలుస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రస్థూల ఆదాయ గణనలో ఉపయోగించే పద్ధతులు

1. ఉత్పత్తి పద్ధతి ✓
2. ఆదాయ పద్ధతి ✓
3. వ్యయ పద్ధతి ✓

* Railways, Communications, Banking and Insurance రంగాలలో సేవల విలువను దేశానికి అంతటికి CSO తెలిపించి రాష్ట్రాలకు "నైష్పత్తిక పద్ధతిలో" వాటాలను కేటాయిస్తుంది. అందుకే ఈ రంగాలను "Supra Regional Sectors" ("ప్రాంతీయేతర రంగాలు") అంటారు.

ఇటీవల సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థూల ఆదాయం (A.P socio economic survey 2015 - 16 ప్రకారం GSDP స్థిర ధరలలో)

GSDI

| | | |
|---|---|---|
| 2011 - 12 | – | 3.79 లక్షలు |
| 2012 - 13 | – | 3.80 లక్షలు |
| 2013 - 14 | – | 4.12 లక్షలు |
| 2014 - 15 | – | 4.45 లక్షలు |
| ✓ 2015 - $16_{AE}$ | – | 4.94 లక్షలు (తెలంగాణాలో = 4.69 లక్షలు |

**సంయుక్త ఆంధ్రప్రదేశ్‌లో వృద్ధిరేటు దశాబ్దాల వారీగా (స్థిరధరలలో) :-**

| | |
|---|---|
| 1961 - 71 | 3.16 % |
| 1971 - 81 | 3.49 % |
| 1981 - 91 | 5.91 % ✓ |
| 1991 - 2001 | 5.86 % |
| 2001 - 11 | 7.54 % |

ఇటీవల సం॥రాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వృద్ధి రేటు :- (GSDP వృద్ధిరేటు స్థిరధరలలో 2015 - 16 సర్వే ప్రకారం

| | |
|---|---|
| 2012 - 13 | 0.10 % |
| 2013 - 14 | 8.50 |
| 2014 - 15 | 7.98 (ప్రస్తుత ధరలలో 13.75 |
| 2015 - $16_{AE}$ | 10.99 % ( " 13.22 % |

(T.S లో స్థూల 9.2 % ప్ర.ధ 11.7 %)

ఇటీవల సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రంగాలు వారీ వృద్ధి రేటు.

| సంవత్సరం | వ్యవసాయరంగం | పారిశ్రామిక | సేవారంగం |
|---|---|---|---|
| 2012 - 13 | 4.03% | -13.86% | 8.5% |
| 2013 - 14 | 18.79 | 3.91 | 10.21 |
| 2014 - 15 | 2.99 | 8.90 | 11.54 |
| 2015 - 16 AE | 8.40 | 11.13 | 11.89 |

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో GDDP అధికంగా గల జిల్లా (2015-16 సర్వే ప్రకారం 2014-15 comparisions at constant prices)

✓1. విశాఖపట్నం ✓
2. కృష్ణా
3. తూర్పు గోదావరి ✓
4. గుంటూరు ✓
5. పశ్చిమ గోదావరి ✓

అతి తక్కువ 1. శ్రీకాకుళం ✓ * *
2. విజయనగరం ✓
3. Y.S.R కడప ✓

* ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తలసరి ఆదాయం 2015-16 ప్రకారం స్థిరధరలలో ప్రస్తుత ధరలలో

| | | |
|---|---|---|
| * 2011 - 12 | 68,866 రూ॥ | ప్రస్తుత ధరలో 68,866 రూ॥ |
| 2012 - 13 | 68730 | " 74639 |

| | | | | |
|---|---|---|---|---|
| 2013 - 14 | 74062 | ప్ర॥ దరలలో | 84579 |
| 2014 - 15 | 79441 | " " | 95689 |
| * 2015 - 16 AE | 87487 | " " | 1,07,532 |

* (T.S లో తలసరి ఆదాయం స్థిర 1,1421280
(ప్రస్తుత ధరలలో = 1,43,023.)

* <u>ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయ వృద్ధి రేటు</u> :- (స్థిరధరలలో - ప్రస్తుతధరలు

| S.NO | స్థిర ధరలలో | ప్రస్తుతధరలలో |
|---|---|---|
| 2012 - 13 | -0.20% | 8.38% |
| 2013 - 14 | 7.76% | 13.32% |
| 2014 - 15 | 7.26% | 13.14% |
| 2015 - 16 AE | 10.13% | 12.38% |

(T.S లో తలసరి వృద్ధిరేటు
స్థి॥ ధరలో = 8.3%. ప్ర॥ ధ = 10.7%

* ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తలసరి ఆదాయం అధికంగా గల జిల్లా
(2015 - 16 సర్వే ప్రకారం 2014 - 15 comparission at current prices)

1. విశాఖపట్నం 1,24,717
2. కృష్ణా 1,22,773
3. SPS నెల్లూరు 1,03,140
4. గుంటూరు 99,162
5. ప్రకాశం 97,104

అతి తక్కువ 1. శ్రీకాకుళం 64,971

2. విజయనగరం 76,623

3. కర్నూలు 79,781

* ఆంధ్రప్రదేశ్ GSDP లో వివిధ రంగాల వాటాలు 2015-16 సర్వే ప్రకారం

| సం॥ | వ్య॥రం॥వా | పారి॥రం॥వా | సేవా॥రం॥వా |
|---|---|---|---|
| 2011-12 | 27.1% | 32.0% | 40.9% |
| 2012-13 | 29% | 26% | 43.7 |
| 2013-14 | 30.0 | 24.9 | 45.1 |
| 2014-15 | 29.7 | 24.6 | 45.7 |
| ✓ * 2015-16 | 29.4 | 23.6 | 47.0 |
| in TS | 14.0 | 24.1 | 61.9 |

ఆంధ్రప్రదేశ్ GSDP లో అధిక వాటా గల రంగం సేవారంగం (
తెలంగాణాలో సేవారంగం

AP GSDP లో తక్కువ వాటా గల రంగం - పారిశ్రామిక రంగం
తెలంగాణలో - వ్యవసాయ రంగం

AP GSDP లో అధిక వాటా గల వ్యవసాయ రంగ ఉప భాగం - వ్యవసాయం
తెలంగాణా - ״

AP ״ తక్కువ వాటా గల వ్యవసాయరంగ ״ - అటవీ ఉత్పత్తులు
తెలంగాణ ״ - ״

ఆంధ్ర ప్రదేశ్ GSDP లో అధిక వాటా గల పారిశ్రామిక విభాగం — ఉత్పత్తులు

TS — "

AP GSDP లో తక్కువ వాటా పారిశ్రామిక — విద్యుత్ గ్యాస్ నీటి సరఫరా

TS — "

AP GSDP లో అధిక వాటా గల సేవారంగ విభాగం - రియల్ ఎస్టేట్స్ బిజినెస్ సర్వీసెస్

తెలంగాణ — "

AP తక్కువ వాటా గల సేవారంగ విభాగం — Railways

తెలంగాణ — "

సాంఘిక లెక్కలు లేదా చక్రీయ ఆదాయ ప్రవాహం :-

జాతీయ ఆదాయపు లెక్కలను ఆధునిక పద్ధతిలో రూపొందించబడిన "సాంఘిక లెక్కలు" లేదా సాంఘిక ఖాతాలు (Social acounting లేదా "చక్రీయ ఆదాయ ప్రవాహం" (circular flow of income) అంటారు.

సాంఘిక లెక్కలను మొదట రూపొందించినది J.R. హిక్స్ ఇతడు 1942 లో రచించిన Social frame work అనే గ్రంథంలో సాంఘిక లెక్కలను గూర్చి తెలియజేశాడు. సాంఘిక లెక్కలను తయారుచేయుటకు ఒక ఆర్థిక వ్యవస్థను 5 రంగాలుగా విభజించారు.

✓1. గృహ రంగం కుటుంబరంగం

✓2. వ్యాపార రంగం లేదా సంస్థల రంగం / ఉత్పత్తి రంగం / Corporate రంగం

3. ప్రభుత్వ రంగం (Government sector)

4. మూలధన రంగం (capital sector)

5. విదేశీ వ్యాపార రంగం (foreign trade sector)

* గృహరంగం :-

ఉత్పత్తి కారకాల సేవలను అందించడం ద్వారా రాబడిని పొంది వస్తుసేవల కొనుగోలుకు వ్యయం చేస్తుంది. ప్రత్యక్ష లేదా వ్యక్తి పన్నులను ప్రభుత్వానికి చెల్లిస్తుంది. ప్రభుత్వం నుండి బదిలీ చెల్లింపులను పొందుతుంది.

రాబడిలో మిగిలిన భాగాన్ని "మూలధన రంగంలో" పొదుపు చేస్తుంది.

వ్యాపార రంగం :-

వస్తుసేవలను గృహరంగానికి, ప్రభుత్వరంగానికి అమ్మడం ద్వారా రాబడిని పొందుతుంది మరియు ప్రభుత్వం నుండి "సబ్సిడీలు" ద్వారా రాబడిని పొందుతుంది.

ఉత్పత్తి కారకాల సేవల కొనుగోలుకు వ్యయం చేస్తుంది. ప్రభుత్వానికి "పరోక్ష పన్నులు" చెల్లిస్తుంది. మిగిలినది పొదుపు చేస్తుంది.

ప్రభుత్వరంగం :-

ప్రత్యక్ష, పరోక్ష పన్నుల ద్వారా రాబడిని పొంది వస్తుసేవల కొనుగోలు, సబ్సిడీలు, బదిలీ చెల్లింపులు వ్యయం చేస్తుంది. మిగిలినది పొదుపు.

మూలధన రంగం :-

వివిధ రంగాల పొదుపులను సేకరించి సమర్థ దేశాల పెట్టుబడిగా వ్యాపార రంగానికి అందజేస్తుంది.

విదేశీ వ్యాపార రంగం ఎగుమతి, దిగుమతులను నిర్వహిస్తుంది మరియు విదేశీ లావాదేవీలన్నీ దీనిలో భాగం.

విదేశీ వ్యాపార రంగం లేని నాలుగు రంగాల ఆర్థిక వ్యవస్థను "closed economy" (మూసి వేయబడిన ఆర్థిక వ్యవస్థ లేదా సంవృత ఆర్థిక వ్యవస్థ అంటారు.

విదేశీ వ్యాపార రంగం గల సాధారణ ఆర్థిక వ్యవస్థను బహిర్గత ఆర్థిక వ్యవస్థ opened economy అంటారు.

ఒక దేశం closed economy గా ఉంటే అనగా ఇతర దేశాలతో ఎలాంటి వ్యాపారంలో పాల్గొనకుండా ఉండే స్థితిని 'ఆటార్కీ' అంటారు.

* closed economy లో ఎగుమతులు, దిగుమతులు NFIA (CR-P) ఉండవు.

closed economy లో $GDP = GNP = C+I+G$ మాత్రమే

సాంఖ్యిక పెట్టెలో ఒక రంగం యొక్క వ్యయం మరొక రంగానికి ఆదాయంగా మారుతుంది. ఇలా ఆదాయం ఒక రంగం నుండి మరొక రంగానికి తరలడాన్ని "చక్రీయ ఆదాయ ప్రవాహం" అంటారు.

* చక్రీయ ఆదాయ ప్రవాహంలో కొన్ని లీకేజీస్ (ఉపసరణలు), కొన్ని ఇంజక్షన్స్ (జమలు) ఉంటాయి.

* చక్రీయ ఆదాయ ప్రవాహాన్ని తగ్గించే వాటిని 'లీకేజీస్' అంటారు. "చక్రీయ ఆదాయ ప్రవాహాన్ని పెంచే వాటిని ఇంజక్షన్స్" అంటారు.

| లీకేజెస్ | | ఇంజక్షన్స్ |
| --- | --- | --- |
| పొదుపు | — | పెట్టుబడి (2 రంగాలు ఉన్న వ్యవస్థలో) |
| పన్నులు | — | ప్రభుత్వ వ్యయం (3 రంగాలు " ") |
| దిగుమతులు | — | ఎగుమతులు (5 రంగాలు " ") |

* గృహరంగం, వ్యాపార రంగం మాత్రమే గల ఆర్థిక వ్యవస్థలో పొదుపు లేకుంటే దానిని సంపూర్ణ వ్యయ ఆర్థిక వ్యవస్థ అంటారు.
  పొదుపు ఉంటే దానిని "మిత వ్యయ ఆర్థిక వ్యవస్థ" అంటారు.

* ఒక ఆర్థిక వ్యవస్థలో లీకేజెస్ మరియు ఇంజక్షన్స్ సమానంగా ఉంటే "సమతూల్యం" ఏర్పడుతుంది.

* రెండు రంగాలు గల ఆర్థిక వ్యవస్థలో సమతూల్యం ఏర్పడాలంటే

  పొదుపు = పెట్టుబడి ఉండాలి.

* మూడు రంగాలు గల ఆర్థిక వ్యవస్థలో సమతుల్యం ఏర్పడాలంటే

  పొదుపు + పన్నులు = పెట్టుబడి + ప్రభుత్వ వ్యయం ఉండాలి.

* 5 రంగాలు గల ఆర్థిక వ్యవస్థలో సమతుల్యం ఏర్పడాలి అంటే

  పొదుపు + పన్నులు + దిగుమతులు = పెట్టుబడి + ప్రభుత్వ + ఎగుమతులు.

* మూలధన రంగంలో (4వ రంగం) సమతూల్యం స్వయంచాలితంగా జరుగుతుంది. (automatic) అందుకే కొందరు ఆర్థిక నిపుణులు మూలధన రంగాన్ని పరిగణించకుండా 5 రంగాల వ్యవస్థనే 4 రంగాల వ్యవస్థగా భావించి విశ్లేషిస్తారు. అలాంటప్పుడు 4 రంగాల వ్యవస్థలో సమతుల్యం ఏర్పడాలంటే

  పొ + ప + దిగుమతులు = పెట్టు + ప్రభుత్వ + ఎగుమతులు ఉండాలి

సాంఘిక లెక్కలను రెండుపద్ధతులలో రూపొందించవచ్చు.

1. జంటపద్దు విధానం

**జంటపద్దు పద్ధతి:-** 2. మాత్రికా పద్ధతి

ఒకే అంశాన్ని రెండు సార్లు నమోదు చేస్తే దానిని "జంటపద్దు విధానం" అంటారు.

Eg:- వస్త్రసేవల కొనుగోళ్లు కుటుంబరంగంలో ఒకసారి చెల్లింపుగా వ్యాపార రంగంలో మరొసారి రాబడిగా నమోదు చేస్తారు.

**మాత్రిక పద్ధతి:-**

కొన్ని నిలువ వరుసలను కొన్ని అడ్డవరుసలను ఉపయోగించి నిలువ వరుసలలో "చెల్లింపులను", అడ్డవరుసలలో "రాబడులను" నమోదు చేయడాన్ని మాత్రిక పద్ధతి కలిగిన లెక్క అంటారు.

మాత్రిక పద్ధతి వలన ఆర్థిక వ్యవస్థలో వివిధ రంగాల మధ్య "ఆదాయ ప్రవాహాలను" తెలుసుకోవచ్చును.